సంపుటము - VI
నెం· 1

20 ఏప్రిల్, 1995,
గురువారము,
(శక సం· 1917,
చైత్రం - 30)·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
## అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ నెం·


| | | |
|---|---|---|
| 1· | సభా కార్యక్రమము | .... 1 |
| 2· | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు· | .... 2 |
| | సభా కార్యక్రమము· | .... 22 |
| | అర్జీల సమర్పణ· | .... 23 |
| 5· | రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము: సింగరేణి కాలరీస్ కంపెనీలో సమ్మెను గూర్చి· | .... 26 |
| 5· | సభా సమక్షములో ఉంచిన పత్రములు· | .. 41 |


(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1995·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. కైలాస్ |
| | | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ పి. కాశిరాజు |

## ఆంధ్రప్రదేశ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(రెండవ సమావేశము : పందొమ్మిదవ రోజు)

గురువారము, ఏప్రిల్ 20, 1995.

సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

### సభా కార్యక్రమము.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెంబర్ 284 ....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి(ఖైరతాబాద్):- సార్ ...మేము ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం - మామిడి పండ్ల ఎగుమతి విషయం గురించి.

Mr. Speaker:- That has been rejected.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎందుకు అలా చేయలేదు?

Mr. Speaker:- No reasons can be assigned please.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నో రీజన్ అంటే ఎట్లా సార్? ఫైటో శానిటరీ సర్టిఫికేట్ రాష్ట్రప్రభుత్వం ఇవ్వకపోవడంవల్ల రాష్ట్ర ఆదాయం పోతున్నది.

Mr. Speaker:- You come in other form.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎందుకు అలా చేయడం లేదో చదివి వినిపించండి. మంత్రిగారు సర్టిఫికేట్ ఇవ్వకపోవడం వల్ల....

(Interruptions)

Mr. Speaker:- You please take your seat. I will read.

Adjournment Motion - given by Sri P. Janardhan Reddy and others, regarding non-issue of PIETO SANITARY CERTIFICATES by the Horticulture Department for exporting mangoes, is rejected.

Adjournment Motion - given by Sri Ch. Vidyasagara Rao and others regarding factional riots in Thathareddigaripalle,

*An asterisk before the name indicates confirmation by the Member.

in Lingala Mandal, in Cuddapah District, resulting in burning of an youngster alive on 18.4.1995, is also rejected.

Now, Question No. 284, Revenue Minister, please.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.- అధ్యక్షా, ఇక్కడ మిస్‌యూజ్ ఆఫ్ పవర్ ఉంది

Mr. Speaker:- Please come in other form.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- రైతుల్ని మోసం చేస్తున్నారు··

Mr. Speaker:- Once I have rejected, there is no discussion. Please take your seat.

శ్రీ పి· జనార్ధనరెడ్డి - *** ** ***

Mr. Speaker:- I am not allowing, except the Question Hour please. You give notice in another form. If it is important, you come in other form please. I am not allowing anything, except question-hour.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## మణుగూరు వద్ద సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం

147-

*284-సర్వశ్రీ కె· ఆర్ సురేష్‌రెడ్డి (బాల్కొండ), డి ఎల్· రవీంద్రారెడ్డి (మైదుకూరు), ఎన్· వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు), కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), డి నాగేందర్(ఆసిఫ్‌నగర్), జె·సి దివాకరరెడ్డి (తాడిపత్రి):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్టణం, కృష్ణపట్టణం థర్మల్ విద్యుత్ కేంద్రాలకంటే చాలా ముందుగానే మణుగూరువద్ద 2000 మెగావాట్ల సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని భావించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ ప్రాజెక్టు పనుల నిర్వహణను ఏదైనా ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించాలని ప్రభుత్వం యోచించుచున్నదా?

ముఖ్యమంత్రి తరపున రెవిన్యూ, ఆర్థికశాఖల మంత్రి (శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు):- (అ) అవునండి· కేంద్రప్రభుత్వ రంగ సంస్థ అయిన మెస్సర్స్ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషను 1988లోనే ఖమ్మం జిల్లాలోని మణుగూరు వద్ద 2000 మెగావాట్ల సామర్ధ్యంగల సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పాలని ఉద్దేశించింది·

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ కె· ఆర్· సురేష్‌రెడ్డి:- స్పీకర్ సార్, కరెంటు విషయంలో మినిస్టర్‌గారు రోజుకు ఒక షాక్ ఇస్తున్నారు· 1988లో ఎన్·టి పి·సి· వాళ్లు రెండు వేల మె వా పవర్ జనరేషన్ యూనిట్ ప్రపోజల్‌ను ఎన్విసేజ్ చేసిన తరువాత It is almost 8 to 9 years now Sir, in the meanwhile, recently, the Government has

*** Expunged as ordered by the chair.

also entered into MOUs with almost 23 firms. ఒక వైపున ప్రయివేట్ వాళ్లతో ఎం·ఓ·యు·ల మీద అంత తొందరగా·····

Mr. Speaker:- Please come to the point. Come to the subject.

Sri K.R. Suresh Reddy:- I am talking about he subject. It is the subject Sir. మరొక వైపున ప్రభుత్వానికి సంబంధించిన ఈ ప్రాజెక్టు విషయంలో ఇంత డిలే కావడానికి కారణం ఏమిటి? ఎన్·టి·పి·సి వాళ్ళు ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తారు? పూర్తి చేసేదాకా ఎన్·టి·పి·సి· వారికి ఇచ్చి, తరువాత ప్రయివేట్ రంగానికి ఏమైనా ఇస్తారా?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మణుగూరు వద్ద మొత్తం కోల్ పిట్ పెట్టి, థర్మల్ పవర్ స్టేషన్ పెట్టాలని ప్రయత్నం జరిగింది· ఈ ప్రాజెక్టు నిన్న, మొన్న స్టార్ట్ అయింది కాదు· 1976లో మొదట అనుకోవడం జరిగింది· తరువాత 1980లో ఎన్·టి·పి·సి·కి ఇవ్వాలనే ఆలోచన వచ్చింది· 1988లో ఎన్·టి·పి·సి· వారు టెక్నికల్ క్లియరెన్స్ కోసం సెంట్రల్ ఎలక్ట్రిక్ అథారిటీ వారికి లెటర్ వ్రాయడం జరిగింది· దానిని వారు ఇన్ ప్రిన్సిపుల్ యాక్సెప్ట్ చేసిన తరువాత మణుగూరు వద్ద ఎంత కోల్ ఉందో ఎస్టిమేట్ చేయడం జరిగింది· రెండు వేల మె·వాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంవత్సరానికి 9 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు కావాలి· అయితే మణుగూరు వద్ద ఉన్న బొగ్గు నిల్వలు కేవలం 30 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే· కాబట్టి ఈ బొగ్గు నిల్వలు కేవలం మూడు సంవత్సరాలకు మాత్రమే సరిపోతుంది· ఆ విధంగా ఆలోచిస్తే, ఈ ప్రాజెక్టు వయబుల్ కాదనే ఉద్దేశ్యంతోనూ, రా-మెటీరియల్ దొరకని పరిస్థితిలో ఈ ప్రాజెక్టు ఉందని చెబుతున్నాను·

డా· డి·ఎల్· రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, వయబుల్ కాదని మంత్రిగారు చెబుతున్నారు· బొగ్గు నిల్వల లెక్కలన్నీ చెప్పి, వయబుల్ కాదన్నారు· వయబుల్ కాకపోతే "షెల్వ్" చేశారా? అంటే ప్రాజెక్టును పూర్తిగా వదులుకున్నారా? లేదా, జపాన్ ఆర్థిక సంస్థ అయిన ఓ·ఇ·సి· ద్వారా ఏ·పి·ఎస్·ఇ·బి·కి· ఋణం ఇచ్చి, ఈ ప్రాజెక్టును మొదలు పెట్టడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు ఒక ఇన్ఫర్మేషన్ ఉంది· అది వాస్తవమా?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు చెప్పినట్లుగా జపాన్ ఎయిడ్‌తో ఈ ప్రాజెక్టును చేపట్టడం అన్నది వాస్తవం కాదు· అది కన్సిడరేషన్‌లో కూడ లేదు· ఇంతకుమునుపు సురేష్‌రెడ్డిగారు, కూడ ఎన్·టి·పి·సి·కి ఇవ్వడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకంగా ఉందని కూడ చెప్పారు· అది కూడ వాస్తవం కాదు· ఎన్·టి·పి·సి· ఎన్ని ప్రాజెక్టులు తీసుకొన్నా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది· అందుకే విశాఖపట్టణం వద్ద 500 మె·వా·×2 అంటే మొత్తం 1000 మె·వా· యూనిట్, హైదరాబాద్‌లో 650 మె·వాట్ల యూనిట్‌లను అప్పచెప్పడం జరిగింది· వాటిని వెంటనే స్టార్ట్ చేయమని చెప్పాం, అది ప్రాసెస్‌లో ఉందని కూడ చెపుతున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు(మధిర):- అధ్యక్షా, మణుగూరు ఖమ్మం జిల్లాలో ఉంది· దీనికి అవసరమైనటువంటి భూమిని కూడ సేకరించడం జరిగింది· సేకరించిన మాట

నిజమేనా, అది ఒకటి. రెండవది, గోదావరి బెల్ట్ పొడుగున కొన్ని వందల సంవత్సరాలకు సరిపడ కోల్ ఉందని ఒక నిపుణుల సంఘం అంచనా. దాని ప్రక్కనే ఉన్న చర్ల ప్రాంతంలోనూ అదే విధంగా మణుగూరు సమీపాన వరంగల్ జిల్లాలో కూడ ఒక కోల్ మైన్‌ను కనుక్కోవడం జరిగింది. అది ఓపెన్-కాస్ట్ మైనింగ్. లోపల త్రవ్వకుండానే, పైనేబొగ్గు దొరుకుతుంది. అందువల్ల ఇది అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తే ప్రాజెక్టును ప్రారంభించడానికి అవకాశం ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని, కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతుందా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఇంతకుమునుపే చెప్పాను. మణుగూరు వద్ద కేవలం 30 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు మాత్రమే ఉంది అని నిపుణులు అంచనా వేశారు. అందువల్ల ఈ ప్రాజెక్టును డ్రాప్ చేయడం జరిగింది. తరువాత ఇంతవరకు లాండ్ ఎక్వయిర్ చేయలేదు. చేశారనడం వాస్తవం కాదు. కోల్ లింకేజ్ కావాలన్నా, దానికి సంబంధించిన అనుమతి కోల్ ఇండియా అథారిటీ వారు ఇవ్వాలి. దానికోసం కూడ ప్రయత్నం చేస్తాం. ఏది ఏమైనా ఇక్కడ మాత్రం కోల్ లేదని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, రెండు వేల మె.వాట్ల విద్యుత్ ఉత్పత్తికి సరిపడ బొగ్గు సరఫరా లేదని డ్రాప్ చేశామని చెప్పారు. రెండు వేలకు సాధ్యం కాకపోతే దానిని ఏ 300, 400, 500 మె.వాట్లకు తగ్గించి, ప్రారంభించవచ్చు కదా! ఆ విధంగా సామర్థ్యాన్ని తగ్గించి, ప్రాజెక్టును మొదలుపెట్టేందుకు ఇప్పటికైనా మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో సంప్రదించి, విద్యుత్ కొరతను తీర్చేందుకు చొరవ తీసుకొంటుందా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా ఎకనామిక్‌గా బొగ్గు తీయాలంటే 7 వేల మెట్రిక్ టన్నుల బొగ్గును మాత్రమే తీయడానికి అవకాశం ఉంది. ఆ రేషియోలో మనం ఆలోచిస్తే, ప్రతి రోజు 30 మెట్రిక్ టన్నుల బొగ్గు కావాలి. ఆ 30 మెట్రిక్ టన్నుల బొగ్గు నుపయోగిస్తే, మనకు వచ్చేది కేవలం 60 మె.వా. విద్యుత్ మాత్రమే.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- పోనీ ఆ 60 మెగావాట్ల విద్యుత్ అయినా మంచిదే కదా!

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఓ.కే. దానిని కూడ ఎగ్జామిన్ చేస్తాం.

ఉ.40 ని. | శ్రీ కె. నాగేశ్వరరావు(కొత్తగూడెం):- మంత్రిగారు 60 మెగావాట్లకు అనుకూలంగా వుందన్నారు. అది కరెక్టుకాదు. 1986వ సంవత్సరంలోనే అక్కడ స్థలసేకరణ చేశారు. 20-25 లక్షల ఖర్చుతో షెడ్లులు వేశారు. దగ్గరలో గోదావరి నీరు, కోల్ కూడా అందు బాటులో ఉంది. వరంగల్లు వరకూ కోల్ ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం తర్వాతవారు కావాలని దానిని పట్టించుకోలేదు. ఇప్పటికైనా, అక్కడ నీరు, కోల్, స్పేటు వున్నందువల్ల ప్రాజెక్టు ఎందుకు టేకప్ చేయడంలేదు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అక్కడకోల్ వుందని అనుమానం ఉంది. రీ ఎగ్జామిన్ చేస్తాము. ఎగ్జామిన్ చేయించి నిజంగా అక్కడ కోల్ వుంటే తప్పకుండా ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మనకు హైడల్ ప్రాజెక్టులు కట్టుకునే అవకాశం లేదు. ఉన్నదానిలో థర్మల్ స్టేషన్స్ తప్ప మార్గం లేదు. కేంద్రప్రభుత్వం వీటిని నిర్మించే అవకాశం ఉంది. వెర్ల ప్రాంతంలో 100 సంవత్సరాలకు సరిపడా కోల్ ఉంది. హైడల్ స్టేషన్సు కట్టుకునే పరిస్థితి లేదు. థర్మల్ మీదనే ఆధారపడాలి. గత రెండు సంవత్సరాలనుంచి రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నామని చెబుతోంది. దానిని పరిశీలిస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- తప్పకుండా పరిశీలిస్తాము. రీ ఎగ్జామిన్ చేయిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):- జనరల్‌గా ప్రజలలో ఒక అభిప్రాయం ఉంది. కొత్తగూడెం థర్మల్ స్టేషను తర్వాత దాని అభివృద్ధి గురించి పెద్దగా చర్యలు తీసుకోలేదనే భావం ప్రజలలో ఉంది. సింగరేణి కాలనే దీనికి దగ్గర. మణుగూరు, వెర్ల వద్ద వున్న బొగ్గును తీసుకుని, అది చాలకపోతే తాల్చేరు నుంచి, అలాగే జపాను నుంచి తీసుకో వచ్చును. ఇతర దేశాల నుంచి లింకేజి యిస్తున్నప్పుడు, తక్కువ అయినా యితర ప్రాంతాలనుంచి తీసుకుని, ఎలక్ట్రిసిటీ బోర్డుద్వారా డిబెంచర్సు యిష్యూచేసి అయినా రాష్ట్ర రంగంలో ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏ ప్రాజెక్టు పెట్టాలన్నా కోల్ ఇండియా ద్వారా కోల్ లింకేజి తీసుకోవాలి. అడిషనల్ ప్రాజెక్టుకి లింకేజి అడుగుతున్నాం. వాటికోసం ప్రయత్నిస్తున్నాం.

శ్రీ వంకా సత్యనారాయణ:- కేవలం మణుగూరులో వున్న కోల్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుని దీనికి సెర్వే చేస్తామంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం కోల్ ఎంత ఉంది? కన్‌సాలిడేటెడ్‌గా ప్రాజెక్టుకు ఉపయోగించాలి కదా? కేవలం మణుగూరునే తీసుకోవడం న్యాయం కాదు. తర్వాత, విశాఖపట్నంలోను, హైదరాబాదులోను కూడా ఎన్.టి.పి.సి. వాళ్ళు యాక్సెప్ట్ చేశామంటున్నారు. వాటి వివరాలు, ప్రొడక్షను జరిగిందా తెలియ జేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇంతకుముందు చెప్పినట్లు, ఏ యూనిట్ స్టార్టు చేయాలన్నా కోల్ ఇండియా లింకేజి కావాలి. హైదరాబాదుకు ట్రై చేస్తున్నారు. వైజాగ్‌కు యింతకు ముందు వున్నందువల్ల తాల్చేరునుంచి వచ్చే అవకాశం ఉంది. అడిషనల్ ప్రాజెక్టు కొరకు లింకేజి నిమిత్తం ట్రై చేస్తున్నాము. ముద్దనూరుకు లింకేజి ఉంది. మన రాష్ట్రానికి మహారాష్ట్ర, కర్నాటకలో వారు సప్లై చేస్తున్నారు. తాల్చేరు ద్వారా యిస్తున్నారు. దీనివల్ల ట్రాన్స్‌పోర్టేషను కాస్టు ఎక్కువ అవుతుంది. మాగ్జిమం డెలివర్లు చేస్తున్నారు. ఇంకా ఎక్స్‌పోర్టు చేస్తేనే తప్ప మనం డైరెక్టుగా తీసుకోవడానికి లేదు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

## మత్స్యకారుల గ్రామాలు

148–

*442–శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– పశుసంవర్ధన, మత్స్యాగారముల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర కోస్తాతీరం వెంట ఇప్పుడు ఉన్న మత్స్యకారుల గ్రామాలు, శివారు గ్రామాల సంఖ్య ఎంత;

(ఆ) చాలామంది మత్స్యకారులకు యాంత్రిక పడవలు, నైలాను వలలు వంటి ఆధునిక సాధన సామగ్రిలేని విషయం వాస్తవమేనా;

(ఇ) ఆధునిక పద్ధతులలో చేపలవేట పరిశ్రమను అభివృద్ధి చేసేందుకుగాను జాతీయ సహకారాభివృద్ధి సంస్థ (ఎన్.సి.డి.సి.) యొక్క ఆర్థిక సహాయంతో పథకాలను ప్రభుత్వం మంజూరు చేసిందా;

(ఈ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేమి?

పశుసంవర్ధన, పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమ శాఖామంత్రి (శ్రీ పి. రామారావు):– (అ) రాష్ట్రంలోని కోస్తాతీరం వెంబడి ప్రస్తుతం 170 మత్స్యకారుల గ్రామాలు 416 శివార్లు ఉన్నాయి.

(ఆ) మొత్తం మీద, అనేకమంది మత్స్యకారుల వద్ద నైలాను వలలున్నాయి. వారిలో కొంతమంది దగ్గర వివిధ పథకాల క్రింద సరఫరా చేసిన యాంత్రిక పడవలున్నాయి.

(ఇ) అవునండి.

(ఈ) 5 జిల్లాలలోని, అంటే ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాలలోని మొత్తం 72 మత్స్యకారుల సహకార సంఘాల ప్రయోజనంకోసం, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ సహాయంతో మొత్తం రూ.24 లక్షల వ్యయంతో ఐ.ఎం.ఎఫ్.పి. 1వ దశ, ఐ.ఎం.ఎఫ్.పి. 2వ దశ అనే రెండు పథకాలను చేపట్టడం జరిగింది. ఈ పథకాలు ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడు ద్వారా అమలు జరుగుతున్నాయి. 56 మత్స్యకారుల సహకార సంఘాలకు గోదాముల నిమిత్తం, చేప విత్తనం, నైలాను వలలు మొదలైన వాటిని కొనుగోలు చేయడానికి రూ. 93.00 లక్షల విలువగల వాటా మూలధన సహాయం, సబ్సిడీ, రుణం సమకూర్చడం అనే రెండు పథకాలను ఈ శాఖ 1వ దశలో అమలుపరచడం కూడ జరిగింది

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులకు ఈ సహకార సంఘాల నుంచి లోన్సు యిస్తున్నారు. మత్స్యకారులు వేటాడిన చేపలను ఈ సహకార సంఘాలు అమ్ముతున్నప్పుడు లాభం వస్తోందా నష్టం వస్తోందా? ఎంతసేపూ జాతీయ సహకారసంఘాల గురించే చెప్పారు. ఈ సహకార సంఘాలలో నష్టాలకు గురవుతున్నప్పుడు కార్మికులను తీసివేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. దీనిని విరమించుకుంటారా? కార్పొరేషనును మూసివేయడానికి గాని ప్రయత్నిస్తున్నారా?

శ్రీ పి. రామారావు:– ఈ యొక్క యాక్టివిటీస్‌ను ఫిషరీస్ కార్పొరేషను చేపడుతోందని అంటున్నారు. కార్పొరేషనుకు ఫెడరేషను యాక్టివిటీస్‌కు ఎలాంటి సంబంధం లేదు.

శ్రీ టి. సత్యలింగనాయకర్ (సంపర):– ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కోఆపరేటివ్ ఫెడరేషన్ సప్లై చేసిన న్యైలాను బోట్స్, గ్లాస్ బోట్స్, ప్రకాశం జిల్లాలోను, నెల్లూరు జిల్లాలోను సొసైటీలకు సప్లై చేసినవి యితరులకు అమ్ముకున్నారా? ఇది వాస్తవమేనా? దానివనల్ల ఫెడరేషను నష్టాలలో వున్న మాట వాస్తవమా? ఇంతకు ముందు 20 శాతం సబ్సిడీ యిచ్చేవారు. న్యైలాన్, ఫైబరు బోట్స్ కొనుక్కోడానికి యిచ్చే ఈ సబ్సిడీని తీసివేశారు. భవిష్యత్తులో సప్లై చేసేవాటికి సబ్సిడీ యిచ్చి, ఫిషర్‌మెన్ సొసైటీలు, మత్స్యకారులకు యిచ్చే సబ్సిడీని కొనసాగిస్తారా?

8.50 ఉ. శ్రీ పి. రామారావు.– అధ్యక్షా, ఫెడరేషన్ ద్వారా బోట్లు పొందినవారు తిరిగి అమ్ముకుంటున్నట్లు మాకు ఎటువంటి సమాచారం రాలేదు. మా దృష్టికివస్తే, దాని పైన సరైన చర్య తీసుకుంటాము. ఇకపోతే ఫెడరేషన్ ఏమంత నష్టాలలో లేదు. ఇవన్నీ దాదాపు ఎన్.టి.డి.సి. ద్వారా తీసుకున్న రుణాలు 75 శాతం వరకు రీకలెక్ట్ చేసుకున్నాము. ఎక్కువ శాతం తిరిగి కడుతున్నారు. అందువలన పెద్ద నష్టం ఏమీ లేదని తెలియజేస్తున్నాను. సబ్సిడీ విషయానికి వస్తే గతంలో 20 శాతం సబ్సిడీ వుంటే, ప్రస్తుతం 25 శాతం సబ్సిడీ ఇస్తున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, నెల్లూరు, గుంటూరు, ప్రకాశం, విశాఖపట్నం, పరిసర ప్రాంతాలలో ప్రభుత్వం ఇచ్చే సహాయం ఒకవైపు ఇస్తూనే, మరొకవైపు రొయ్యల చెరువులకు పెట్టుబడిదారులకు పర్మిషన్ ఇవ్వడంవలన, మత్స్యకారులకు ఇచ్చే రుణసౌకర్యం నిరుపయోగం కావడమే కాకుండా, కొన్ని వందల గ్రామాలలో వున్న ఫిషర్‌మెన్‌కు నష్టం వాటిల్లుతోంది. వీళ్లు ఆ ప్రాంతం నుండి తరలి పోతున్నారనేది వాస్తవమా? రెండవది ఎక్కడయితే ఫిషర్‌మెన్ చేపలు పట్టుకుంటున్నారో అక్కడ రొయ్యల చెరువులు వేసినవాళ్లు రొయ్యలు మాత్రమే తీసుకొని మిగిలిన చేపలను వదిలివేయడం వలన అవి చనిపోయినందున ఎకలాజికల్‌గా వాతావరణ కాలుష్యం ఏర్పడుతున్నది. దానికి ప్రత్యామ్నాయ చర్యలు ఏమిటి? ఫిషర్‌మెన్ హక్కులను పరిరక్షించడానికి ఏవిధమయిన చర్యలు తీసుకుంటున్నారు? కాలుష్యాన్ని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రామారావు:– అధ్యక్షా, పెద్దలు విద్యాసాగరరావుగారికి మీద్వారా తెలియజేసేది ఏమిటంటే, రొయ్యలపెంపకానికి కొంతమంది ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు ల్యాండ్ ఎలాట్ చేసినందువలన ఫిషర్‌మెన్‌కు ఎటువంటి నష్టము కలుగలేదు. వారికి సంబంధించిన పథకాలు వారు సక్రమంగానే వినియోగించుకుంటున్నారు. అధికారులు వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తూనే ఉన్నారు. ఈ ల్యాండ్ ఎలాట్‌మెంట్ గత ప్రభుత్వ హయాంలో జరిగిన మాట వాస్తవం. దీనిని రెగ్యులరైజ్ చేయడానికి, ఈ ఎంక్రోచ్‌మెంట్స్‌ను తొలగించడానికి ప్రభుత్వం సీరియస్‌గా దీనిమీద ఆలోచిస్తున్నది. పొల్యూషన్ సమస్యను కంట్రోల్ చేయడానికి ఒక యాక్టును తీసుకురాబోతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, ఈ ఫెడరేషన్‌లో, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో ఎన్ని సహకార సంఘాలు ఉన్నాయి? ఆ సహకార సంఘాలలో చెరువులు, కుంటలు, వర్షాలు లేక ఎండిపోయి మత్స్యపరిశ్రమ మూలపడే పరిస్థితి ఏర్పడుతోంది. దీనిని అభివృద్ధి చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఈ చెరువులు కుంటలలో వేసిన ప్రాన్, చేపపిల్లలు చనిపోకుండా రక్షించడానికి, వాటిలో నీరు వదిలిపెట్టడానికి తీసుకున్న చర్యలు సెలవిస్తారా?

శ్రీ పి. రామారావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు దీనికి సంబంధించి సెపరేట్‌గా ప్రశ్నవేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, లేకుంటే సమాచారం తెప్పించండి.

మిస్టర్ స్పీకర్.– సెపరేట్ క్వశ్చన్ వేయండి.

శ్రీ డి. అచ్యుతరామయ్య (ఇచ్ఛాపురం):– అధ్యక్షా, తీరప్రాంతాలలో, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలవద్ద మత్స్యకారులు ఒరిస్సా, వెస్ట్ బెంగాల్ నుండి మరబోట్లలో వచ్చి చేపలు పెట్టుకొని వెళుతున్నారు. దీనివలన ఇక్కడ వున్న మత్స్యకారులు నష్టపోతున్నారు. దీనిని ఆపడానికి అవకాశం ఉందా? ఇంకొకటి, మత్స్యకారుల గ్రామాలకు రోడ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికి ఏమయినా గ్రాంట్లు ఇచ్చి మత్స్యకారుల గ్రామాలకు రోడ్లు వేస్తారా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి. రామారావు:– అధ్యక్షా, ఇతర రాష్ట్రాలనుండి మరబోట్లలో వచ్చి చేపలు పట్టుకోవడం వలన మన సంప్రదాయ మత్స్యకారులు నష్టపోవడం గురించి ఇదివరలో చర్చించడం జరిగింది. దీనిని కంట్రోల్ వేయడం కోసం మెరైన్ ఫిషరీస్ రెగ్యులేషన్ యాక్టు తీసుకురాబోతున్నాము. ఇందులో ఉన్న ప్రొవిజన్స్ ఏమిటంటే, వాటర్ ఫిషింగ్ చేయాలంటే వారు ఇక్కడ రిజిస్టర్డ్ సొసైటీవారు అయివుండాలి. రూల్స్‌ను అతిగమించినట్లయితే చట్టబద్ధమయిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మత్స్యకారుల గ్రామాలకు లింక్‌రోడ్స్ ప్రొవైడ్ చేయడంకోసం, ట్రెడ్జెస్‌లాంటి సౌకర్యాలు కల్పించడం కోసం 32 కోట్ల ఎస్టిమేషన్‌తో వరల్డ్‌బ్యాంక్‌కు ప్రపోజల్స్ పంపడం జరిగింది. అది వరల్డ్‌బ్యాంక్ కన్సిడరేషన్‌లో ఉంది

## పామ్ ఆయిల్ తోటలు

149–

*547–(ఎమ్)–సర్వశ్రీ పిడతల రామ్ భూపాల్ రెడ్డి (గిద్దలూరు):– ముక్కు కాశిరెడ్డి (కనిగిరి), జంకె వెంకటరెడ్డి (మార్కాపూర్):– వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రస్తుతం పామ్ ఆయిల్ తోటలు (పామోలిన్) ఉన్న ప్రాంతం ఎంత; పెంపకందార్లకు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలు ఏవి?

(అ) సదరు తోటలను పెంచుతున్న ప్రాంతాలలో నూనె తీయు యూనిట్లను నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఇ) అయినచో ప్రభుత్వం వారికి కల్పించే రాయితీల స్వభావం ఏమిటి;

(ఈ) ఎస్.సి.లకు, ఎస్.టి.లకు ఏవైనా ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇస్తారా?

వ్యవసాయం, తోటల పెంపకం, పట్టు పరిశ్రమల శాఖమంత్రి తరఫున ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు):– (అ) ప్రస్తుతం రాష్ట్రంలో 9400 హెక్టార్ల విస్తీర్ణంలో పామాయిలు తోటలు పెంచుతున్నారు. పామాయిలు రైతులకు ప్రభుత్వం ఈ క్రింది రాయితీలను ఇస్తున్నది;

(i) కాపుకువచ్చే 4 సంవత్సరాలకాలంలో హెక్టారుకు ఒక్కింటికి రూ. 12,500/–ల చొప్పున రైతులకు సాగుబడి సబ్సిడీ సమకూర్చడం జరుగుతుంది. 6 హెక్టార్ల గరిష్ఠ విస్తీర్ణం మేరకు ప్రతి పామాయిలు రైతు కుటుంబానికి రూ.75,000/–ల గరిష్ఠ సబ్సిడీ లభిస్తుంది.

(ii) హెక్టారుకు రూ.3,750/–ల గరిష్ఠ పరిమితికి లోబడి, సస్యసామగ్రికయ్యే ఖర్చులో 75 శాతం మొత్తం సస్యసామగ్రి సబ్సిడీగా ఉంటుంది. సస్యసామగ్రి సబ్సిడీకి విస్తీర్ణం విషయంలో ఎలాంటి గరిష్ఠ పరిమితి ఉండదు.

(ఆ) అవునండీ.

(ఇ) కంపెనీలకు ఎలాంటి రాయితీలను సమకూర్చలేదు:

(ఈ) లేదండీ.

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రంలో 9,600 హెక్టార్లలో పామాయిల్ తోటలు వున్నాయని మంత్రిగారు సెలవిచ్చారు. ఈ తోటలు వేసిన రైతులకు చిన్నకారు, సన్నకారు రైతులకే సబ్సిడీ ఉందా? ఎటువంటి విచక్షణా లేకుండా అందరికీ ఈ సబ్సిడీ ఇస్తున్నారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, చిన్నకారు రైతులకు గానీ, పెద్ద రైతులకు గానీ అందరికీ ఉంది.

శ్రీ పి. రాంభూపాల్ రెడ్డి:– అధ్యక్షా, ఈ పామాయిల్ తోటలు వేసే చోట్ల ముందే కర్మాగారాలు అక్కడ ప్రొవైడ్ చేస్తున్నారా? లేకపోతే వేసిన తరువాత స్కీమ్ ఉండదు. పండించిన రైతులు, ఈ పంట దగ్గర పెట్టుకొని, కర్మాగారాలు నిర్మించాలంటే నూనె దిగుబడి తగ్గుతుంది. సబ్సిడీకి కూడా ఆస్కారం ఉండదు. నా నియోజకవర్గంలో ఈ పామాయిల్. తోటలు వేసి రెండు మూడు నెలలు అయింది. ఈ రైతులను ఆదుకోడానికి కర్మాగారం నెలకొల్పే అభిప్రాయం ప్రభుత్వానికి ఉందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– అధ్యక్షా, ఎ.పి.ఆయిల్ పామ్ రెగ్యులేషన్ ఆఫ్ ప్రొడక్షన్ అండ్ ప్రొసెసింగ్ యాక్ట్ 1993 ప్రకారం ఇప్పటికే 9 జిల్లాలలో 21 కంపెనీలకు ఏరియా కూడా డీమార్క్ చేసి ఇవ్వడం జరిగింది. ఒక్క ప్రకాశం జిల్లాలోనే ఏ కంపెనీకి ఇంకా ఇంటిమేట్ చేయలేదు. ఇప్పుడే వేశారు కాబట్టి ఇంకా నాలుగేండ్లకు పంటకు వస్తుంది. అక్కడ ఉన్న ఈ ఫ్యాక్టరీలను పరిశీలించి ఏదో ఒక కంపెనీకి సెలక్ట్ చేయడం జరుగుతుంది.

## ఇరగవరం పి.ఎ.సి.లో దుర్వినియోగం

150–

*268–సర్వశ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ), సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– వెనుకబడిన తరగతుల సంక్షేమం, సహకారం, సంపూర్ణ మద్యనిషేధ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం, ఇరగవరం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు, అధికారులు 8 లక్షల మొత్తాన్ని దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ సంఘపు కొత్త అధ్యక్షునికి, 1993వ సంవత్సరపు నగదు (కాష్) పుస్తకం, రసీదు పుస్తకం, మినిట్స్ పుస్తకాలను అందజేయని విషయం కూడ వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమి?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, సహకారం, సంపూర్ణ మద్యనిషేధ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):– (అ) అవునండీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం లోని ప్రాథిక వ్యవసాయ సహకార సంఘంలో 5 లక్షల 83 వేల 3 వందల 33 రూపాయల పైన 52 పైసల మొత్తం దుర్వినియోగం జరిగినట్లు కనుగొనడమయింది.

(ఆ) అవునండీ.

(ఇ) ఈ మొత్తాన్ని రాబట్టేందుకు సివిలు చర్య ప్రారంభించడం జరిగింది. కాని, కోర్టుల నుంచి స్టే ఉత్తరువులను వారు పొందినందువల్ల, దానిని ఖరారు చేయడం జరగలేదు. ఉద్యోగులపై క్రిమినల్ చర్య, క్రమశిక్షణా చర్యలను ప్రారంభించడం జరిగింది. అవి కొనసాగుతున్నాయి.

9.00 ఉ. శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో సుమారు రు.6.00 లక్షలు దుర్వినియోగం అయిందని అంటున్నారు. నేను వేసిన ప్రశ్నలో రు.8.00 లక్షలని అన్నాను. ఇప్పుడు ప్రస్తుతం నాకు తెలిసిన విషయం ఏమిటంటే 6 లక్షలూ కాదు. 8 లక్షలూ కాదు. రు.25.00 లక్షలు వరకు దుర్వినియోగం అయిందని, ఇంక రెండవది, పాత ప్రెసిడెంటుగారు క్యాష్ పుస్తకాలు ఎత్తుకుపోయారని.

(3) క్రిమినల్ చర్యలు ప్రారంభించామంటున్నారు. ఇంతవరకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదు. అతనిని అరెస్టు చేయడానికి ఎటువంటి కార్యక్రమాలూ జరుగలేదు. ఇది నా నియోజకవర్గంలోని ప్రధానమైన గ్రామం. కనుక ఇటువంటి దుర్వినియోగ సమస్యలు ప్రభుత్వ దృష్టికి వచ్చినపుడు ఆడిట్ చేసినవారు ఎందుకు ఈ తప్పు చేశారు? ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురాకపోయినందుకు ఆడిట్ మీద చర్య తీసుకున్నారా? దుర్వినియోగం చేసిన సెక్రటరీ గాని, ప్రెసిడెంటు మీద గాని ..... ఈ విషయంలో స్టే ఇవ్వడం వేరు, వారి ఆస్తులు ఎటాచ్ చేయాలి. వీళ్లకు ఆస్తులు ఉన్నాయి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లుగా ఈ సొసైటీలో ఒక మిస్ అప్రాప్రియేషను జరిగిన మాట వాస్తవమే. అందులో ఆడిటర్‌పైన కాని, ఇతర అధికారులపైన కాని సరియైన చర్య తీసుకోలేదని చెప్పి మేము భావిస్తున్నాము. ఎందుకంటే, ఇక్కడ ఎంత ఘోరంగా చేశారంటే, క్యాష్ బ్యాలన్స్ రెడ్యూస్ బై రాంగ్ టోటల్స్. అది కూడా కరక్టుగా ఉందని చెప్పి ఆడిటర్ సర్టిఫై చేశారు. కనుక ఆడిటర్‌పై చర్య తీసుకోవాలి. వారు తీసుకోలేదు. కాబట్టి ఆడిటర్‌ను ఇమ్మీడియట్‌గా సస్పెండ్ చేయమని చెప్పాము. క్రిమినల్ యాక్షన్ పరిధిలోకి అతనిని కూడా తీసుకోమని చెప్పాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అయ్యా, ఆ అధ్యక్షుని పేరు చెబుతారా? ఆ అధ్యక్షుడు ఏ రాజకీయ పార్టీకి చెందినవాడు. (2) ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు, అవినీతి జరిగిన తరువాత ప్రభుత్వం ఏదో మామూలు క్రిమినల్ కేసులు పెట్టామని అంటున్నారు కాబట్టి మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. వెంటనే సి.బి.సి.ఐ.డి.కి అప్పజెప్పి అరెస్టు చేయించేందుకు మంత్రిగారు ఒప్పుకుంటారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, ఎక్స్ ప్రెసిడెండ్‌గారి పేరు బొక్కా భాస్కరరావు. ఇంక రాజకీయ పార్టీ అంటే కోఆపరేటివ్ సెక్టార్స్‌లో ఏ రాజకీయపార్టీయో తెలియదు కనుక.....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఇదేమిటండీ...

మిస్టర్ స్పీకర్:– రెడిమేడ్ ఇన్‌ఫర్మేషన్ లేదండీ. కోఆపరేటివ్ ఎలక్షన్స్ పార్టీమీద జరగవు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– పార్టీ చెప్పడానికి మీరు ఎందుకు భయపడాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– ఇంగులో భయపడేది లేదు. ఒక్కటి మాత్రం మేము స్పష్టంగా చెప్పదలచుకున్నాము. గత ప్రభుత్వ కాలంలో ఈ మిస్–అప్రాప్రియేషన్ జరిగింది చాలా స్లోగా దీంట్లో వారు ప్రొసీడ్ అయ్యారు. దీంట్లో మిస్ అప్రాప్రియేషను చాలా ఉందని మాకు అనుమానంగా ఉంది. అతను బుక్స్ ఇవ్వకపోతే, పోలీసు కంప్లయింటు ఇచ్చాము. ఇచ్చినా కూడా అతను బుక్స్ హ్యాండ్ఓవరు చేయలేదు, మొన్ననే క్రొత్తగా ప్రభుత్వం వచ్చిన తరువాత రెండవ సెలలోనే యాక్షన్ వారిపై మూవ్ చేయడం జరిగింది. మిస్ అప్రాప్రియేషన్ ఎక్కువగా జరిగి ఉంటుందని మాకు అనుమానంగా ఉంది.

గౌరవసభ్యులు కోరినట్లుగా తప్పనిసరిగా సి.బి.సి.ఐ.డి.కి రిఫర్ చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ సివెచ్. విఠల్‌రెడ్డి:– అరెస్టు చేయడానికి ఆదేశాలు ఇవ్వండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– మేము క్రిమినల్ యాక్షన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. మేము పోలీసు కంప్లయింటు ఇచ్చాము. క్రిమినల్ కేసులు బుక్ చేశాము. సి.బి.సి.ఐ.డి.కి కూడా మేము ఇస్తాము.

కందుకూరు, కొండెపి ప్రాంతాలకు నాగార్జునసాగర్ కుడికాలువ రెండవదశను పొడిగించుట.

151–

*547(కె)–సర్వశ్రీ దివి శివరామ్ (కందుకూరు), ముక్కు కాశిరెడ్డి – ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కందుకూరు, కొండెపి నియోజకవర్గాలకు నాగార్జునసాగర్ కుడికాలువ రెండవదశను పొడిగించడానికి అవకాశంలేని విషయం వాస్తవమేనా;

(ఆ) తొలుత నాగార్జునసాగర్ కుడికాలువ రెండవదశలో చేర్చి ఉన్న కందుకూరు, కొండెపి నియోజకవర్గాల ఆయకట్టును వెలిగొండ ప్రాజెక్టులో చేర్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఇ) అయినచో, దీర్ఘకాలంగా కరువుపీడిత ప్రాంతాలైన కందుకూరు, కొండెపి నియోజకవర్గాలకు ప్రభుత్వం ఏ విధంగా సహాయపడటానికి సంకల్పిస్తోంది?

ముఖ్యమంత్రి తరఫున మధ్యతరహా మరియు చిన్నతరహా నీటిశాఖ మంత్రి (డా. ఎం. పెదరత్తయ్య):– (అ) అవునండి.

(ఆ) వెలిగొండ ప్రాజెక్టు యొక్క జల సంబంధమయిన ఆర్థిక సంబంధమయిన విషయాలు పరిశీలనలో ఉన్నాయి. ఈ విషయాలను అధ్యయనం చేసిన తరువాత మాత్రమే నిర్దిష్టమయిన ఆయకట్టును ఖరారుచేయడం జరుగుతుంది.

శ్రీ డి. శివరాం:– అధ్యక్షా, ఇది చాలా విచారకరమైన విషయం. అనావృష్టి కరువుపీడిత ప్రాంతమైన ఒంగోలు జిల్లాలోని కందుకూరు, కొండపి నియోజకవర్గాలు రెండింటినీ మొట్టమొదట నాగార్జునసాగర్ రైట్ కెనాల్ ఆయకట్టులో చేర్చారు. తరువాత ఇప్పుడు ఫస్టు ఫేజ్‌లోనూ, సెకండ్ ఫేజ్‌లోనూ తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మంత్రిగారిని నేను అడిగేది ఇది ఎలా జరిగింది? మొట్టమొదట, ఈ ప్రాంతానికి ఇవ్వాలని ఒరిజినల్ ప్లాన్‌లో ఉంది. ఎందుకు ఎక్స్‌క్లూడ్ చేస్తున్నారని అడుగుతున్నాను.

డా. ఎం. పెదరత్తయ్య:– మొదట్లో అనుకున్న విధంగా 18.59 లక్షల ఎకరాలు రెండవ ఫేజ్‌లో ఎన్.ఎస్.పి. రైట్‌కెనాల్ క్రింద సాగులోకి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో

ఎస్టిమేట్స్ వేయడం జరిగింది· తరువాత, ఈ కానుమూరు, కావలి కెనాల్స్ క్రింద 1,78,000 ఎకారలు ఈ పరిధిలోకి వచ్చేది సోమశిల ప్రాజెక్టులో కలిసినందువల్ల మిగిలిన 16·71 లక్షల ఎకరాలు ఈ 2వ ఫేజ్‌లో చేపట్టాలని నిర్ణయం చేస్తే, తరువాత బచావత్ అవార్డు ప్రకారం ఈ రైట్‌కెనాల్‌కు 132 టి·ఎం·సి·ల నీరు ఎలాట్ చేసినందువల్ల 126 కి·మీ·వరకు ఆ 132 టి·ఎం·సి·ల నీరు వినియోగించుకోడానికి వీలు అవడంవల్ల దానిని 11·42 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావడం జరిగింది· అందువల్ల ఫేజ్–II ఎక్స్‌క్లూడ్ చేయడం జరిగింది· వాటర్ ఎవైలబిలిటీ లేనందువల్ల·

శ్రీ ముక్కు కాశిరెడ్డి:– సెంట్రల్ వాటర్ కమీషనే కరువు పీడిత ప్రాంతాలైన పుదిలి, కలిగిరి, కందుకూరు, కొండపి ప్రాంతాలను ఆదుకోవడానికి కోస్లా కమిటీనివేదిక ప్రకారమే నాగార్జునసాగర్ అనేది రూపొందించడం జరిగింది· అటువంటి అనావృష్టి పీడిత ప్రాంతాలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం జరిగింది· కాబట్టి వెలగొండ ప్రాజెక్టు తక్షణం అమలులోకి వస్తేనే ఆ ప్రాంతాలకు న్యాయం జరుగుతుంది· ఈ ప్రాంతంనుంచి దాదాపు ఇండియా మొత్తానికి మైగ్రేషను ఉంది· ప్రతి 10 సం·కు జరిగే సెన్సస్‌లో జనాభా పెరుగుదల సహజం కాని ఈ ప్రాంతంలో జనాభా తగ్గుతుంది· కనుక వెలుగొండ ప్రాజెక్టు రు·975·00 కోట్లతో అంచనా తయారైంది· ఆ విషయంలో మంత్రిగారు ఏమి చెబుతారో చెప్పవలసిందిగా కోరుతున్నాను·

9·10 ఉ· | డా· ఎం· పెదరత్తయ్య:– 45·3 టి·ఎం·సి· సర్‌ప్లస్ వాటర్ నుండి 4,30,000 ఎకరాలు సాగులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో డిజైన్ చేయబడుతోంది· దానికి మళ్లీ కొన్ని మార్పులు చేర్పులతో ఇంకా కొంత ప్రాంతాన్ని సాగులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఇన్వెస్టిగేషన్ స్టేజ్‌లో ఉంది·

శ్రీ చప్పిడి వెంగయ్య (కంభం):– అధ్యక్షా, 1970 సంవత్సరంలో ఆనాడు కొత్త జిల్లా ఏర్పాటు చేసేప్పుడు అప్పటి ప్రభుత్వం కందుకూరు, కొండపి ఇతర ప్రాంతాలన్నీ ఆ జిల్లాలో చేరిస్తే సస్యశ్యామలం చేస్తాము· నాగార్జునసాగర్ నీటిద్వారా ఇదంతా అవుతుందని హామీ ఇచ్చారు· తీరాచూస్తే ఈ కొండెపి, కందుకూరు ప్రాంతాలకు నీరు ఇవ్వలేదు· ఆనాడు ప్లాన్‌లో ఉన్న భూములన్నీ తొలగించారు· ఇప్పుడు వెలిగొండ ప్రాజెక్ట్‌లో చేర్చాలని గౌరవసభ్యులు అడిగారు· మంత్రిగారు మమ్మలను కన్‌ఫ్యూజ్ చేయకుండా చెప్పాలని కోరుతున్నాను· ఇంతకుముందు ప్రభుత్వంవారు నాగార్జునసాగర్ నీరు ఇస్తామని హామీ ఇచ్చారు, అవన్నీ పోయాయి· దయచేసి ఇప్పుడయినా ఈ ప్రాంతాలన్నింటినీ వెలిగొండ ప్రాజెక్ట్‌లో చేర్చి మెట్ట ప్రాంతాలన్నింటికీ నీరు అందించి కరువు పీడిత ప్రజానీకానికి తోడ్పడతారా అని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

డా· ఎం· పెదరత్తయ్య:– కొండెపి, కందుకూరులోని భూమి సాగులోకి తీసుకురావాలంటే అదనంగా 35 టి·ఎం·సి·ల నీరు అవసరం ఉంది· అదీకాక ఈ 35 టి·ఎం·సి· నీటితో 3,50,000 ఎకరాలను సాగులోకి తీసుకువస్తేనేగాని ఈ రెండు ప్రాంతాల పొలాలు ఆయకట్టులో చేర అవకాశం లేదని, కాబట్టి ఇంకా ఇన్వెస్టిగేషన్ స్టేజ్‌లో ఉందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ డి. ఆంజనేయులు (కొండెపి):- అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, నాగార్జునసాగర్ రెండవ దశలో చేయనందుకుగాను ఇప్పుడయినా వెలిగొండ ప్రాజెక్టులో చేసేందుకు ప్రభుత్వం పూనుకోవాలని తద్వారా వెనుకబడిన ప్రాంతాలయిన ఈ కొండెపి, కందుకూరు నియోజకవర్గాలను ఆదుకునేందుకు ముందుకురావాలని సవినయంగా మనవిచేస్తున్నాను.

డా. ఎం. పెదరత్తయ్య:- ఇంతకు ముందే చెప్పడం జరిగింది. మొదట ఇన్వెస్టిగేషన్‌లో దాదాపు 4.38 లక్షల ఎకరాలను 45.3 టి.ఎం.సి. నీటితో సాగులోకి తీసుకురావాలని ఉంది. ఇప్పుడు గౌరవసభ్యులు అడిగినది చేపట్టాలంటే ఇంకా మూడున్నర లక్షల ఎకరాల భూమికి అదనంగా 35 టి.ఎం.సి. నీరు కావాలి. ఇప్పటికే సర్‌ప్లస్ వాటర్, ఇంకా ఎక్స్‌ట్రా 35 టి.ఎం.సి. సర్‌ప్లస్ వాటర్ అవైలబిలిటీ ఉందా లేదా అనేది చూడాలి. దాని తరువాత ఈ భూమి అంతా సాగులోకి వస్తుందా లేదా అనేది ఇన్వెస్టిగేట్ చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ జె. వెంకటరెడ్డి:- అధ్యక్షా, సర్వే రిపోర్ట్సు వచ్చాయని చెప్పారు. ప్రకాశం జిల్లా శాసనసభ్యులు ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు అది ఇరిగేషన్ ప్లాన్‌లో చేరుస్తామని హామీ ఇచ్చారు. అది చేర్చారా లేదా అనేది గౌరవ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎం. పెదరత్తయ్య:- దానికిగాను ఈ సంవత్సరం బడ్జెట్‌లో కొంత నిధులు కేటాయించడం జరిగింది.

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు):- అధ్యక్షా, కందుకూరు, కొండెపి, పొదిలి ఎగువ ప్రాంతం ఉదయగిరి తాలూకాలకు నాగార్జునసాగర్ రెండవ దశలో కోస్తా కమిటీవారు 32 టి.ఎం.సి. నీరు కేటాయించారు. బచావత్ అవార్డు తరువాత ఈ రెండవ దశ లేదని చెప్పడం వల్ల ఆనాడు ఈ మెట్ట ప్రాంతాలకు అన్యాయం జరిగింది. ఆ మాట వాస్తవమా? దానిని పూడ్చడానికి బచావత్ అవార్డు ప్రకారం 2000వ సంవత్సరాలనాటికి ఉపయోగించుకునే అవకాశం ఉన్నా రాష్ట్రప్రభుత్వం ఎందుకు జారవిడుస్తుంది. కందుకూరు, కనిగిరి, పొదిలి, ఉదయగిరి వీటిని ప్రభుత్వం రెయిన్ షాడో ఏరియాస్ క్రింద నిర్ణయించిన మాట వాస్తవమా? వెలిగొండ పథకం క్రింద ఈ రెయిన్ షాడో ఏరియాస్ 1985 నుంచి పరిశీలనలో ఉందని చెప్పడంవల్ల ఏ విధంగా ఈ మెట్టప్రాంత ప్రజలకు లాభం చేకూరుస్తున్నారు? 1989 నాటికి పరిశీలన పూర్తిచేసి 4,30,000 ఎకరాలను సాగులోకి తీసుకువచ్చే అవకాశం ఉందని చెప్పారు ఈనాడు 3,85,000 ఎకరాలకు తగ్గించారు. పరిశీలన పూర్తయ్యేసరికల్లా కాలం పూర్తిగా అవుతుంది. ఇంతకీ వెలిగొండ పథకం చేపట్టే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా లేదా అనేది స్పష్టంగా తెలియజేయాలి. ఉదయగిరి తాలూకాకు ఈ పథకం రాకపోతే ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు శాశ్వతంగా లేకుండా కరువు ప్రాంతంగా ఉండే ప్రమాదం ఉంది. కాబట్టి దీనికి మంత్రిగారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

డా. ఎం. పెదరత్తయ్య:- 4,30,000 ఎకరాలను 3,50,000 ఎకారలకు తగ్గించలేదు. కొండెపి, కందుకూరు ఏరియాల్లో ఆయకట్టు పరిధిలోని భూమిని సాగులోకి తీసుకురావాలంటే ఈ రెండు ఏరియాలు ఇంక్లూడ్‌కావని చెప్పడం జరిగింది. సెకండ్ ఫేస్ గురించి అడిగారు. 18 లక్షల చిల్లర ఎకరాలను సాగులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో

ఈ స్కీమ్‌ను టేకప్ చేయడం జరిగింది. బచావత్ అవార్డ్ ప్రకారం 132 టి.ఎం.సి. నీరు ఎలాట్‌మెంట్ జరిగినందువల్ల ఈ ఫస్ట్ స్టేజ్‌కి 132 టి.ఎం.సి. నీరు సరిపోతుంది. అంత వరకూ దానిని కుదించడం జరిగింది. సెకండ్ ఫేస్ ఆపడం జరిగింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూర్) :– అధ్యక్షా, మొట్టమొదట ఈ కొండెపి, కనిగిరి అన్నీ నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లో చేర్చాలనే నిర్ణయం చేశారు. 1964లో సెకండ్ ఫేజ్ నాగార్జునసాగర్ ఎలిమినేట్ చేయాలని డిస్కస్ చేశారు. కనీసం ఈ వెలిగొండ ప్రాజెక్ట్‌లో అయినా చేర్చాలనే కోర్కె ఈ కొండెపి, కనిగిరి ప్రాంతాలవారికి ఉంది. ఇప్పటి మంత్రిగారి జవాబు ఏమిటంటే, సర్వే అయ్యింది. ఇన్వెస్టిగేషన్ అయ్యింది. ఏ ఏరియాలు కలపాలనేది, ఏ ఎస్టిమేట్స్‌లో కలపాలనేది రిపోర్ట్ అంతా ప్రభుత్వం వద్ద ఉంది. మరల ఎగ్జామినేషన్‌లో ఉందని అన్నారు. మళ్ళీ వెంటనే వెనుకకు పంపించి దీనిని ఇంక్లూడ్ చేసే అవకాశం ఉందా లేకపోతే వెలిగొండ ప్రాజెక్ట్‌కి సంబంధించినంతవరకూ ఇన్వెస్టిగేషన్ అయి ఏరియా అంతా ఇంక్లూడ్ అయిన తరువాత మరల రీ–ఇన్వెస్టిగేట్ కూడా చేయడానికి ప్రయత్నం ఏమయినా ఉందా అని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎం. పెదరత్తయ్య :– ఇది అయిన తరువాత ఇంకా కొంతమంది ఎక్స్‌పర్ట్స్ నుంచి సీతారామపురం రిజర్వాయరు కలిపితే బాగుంటుంది. ఆ ప్రాంతం భూమి కూడా సాగులోకి తీసుకురావాలనే కొన్ని సూచనలు రావడంతో అది కూడా ఇన్వెస్టిగేట్ చేయడం జరుగుతోందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. తరువాత ఇది కూడా పరిశీలనలో ఉందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ టి. చెంచయ్య (సంతనూతలపాడు) :– అధ్యక్షా, దాదాపు ఎంతోకాలం నుండి కనిగిరి, పొదిలి, కందుకూరు నియోజకవర్గాలు మంచినీటికి నోచుకోవడం లేదు. మొన్ననే ముఖ్యమంత్రిగారిని జిల్లా ఎం.ఎల్.ఏలు అంతా కలిసాము. ప్రైతాంగం సహకరిస్తే వెలిగొండ నుండి ఇచ్చేటట్లు ఏర్పాటు చేస్తామని వారు అన్నారు. ఆ విధంగా రైతాంగం నుండి కావలసిన సహాయం లభిస్తుంది. ఏమయినప్పటికీ ఈనాడు కనిగిరికి మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. సాగు భూమి లేక అనేక ప్రాంతాలవారు వలస పోతున్నారు. గతంలో ఎస్టిమేట్ చేసిన ప్రకారం దాదాపు 4,00,000 ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. తక్కువ ఖరీదుతో ఆ ప్రాజెక్ట్ వస్తుంది అని అన్నారు. దానికి ఖచ్చితంగా ఎప్పుడు శంకుస్థాపన చేస్తారో, ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎం. పెదరత్తయ్య :– ఇన్వెస్టిగేషన్ అంతా పూర్తయి క్లియరెన్స్ సి.డబ్ల్యు.సి. నుండి వచ్చిన తరువాత మొదలు పెడతాము. ఇందులో సందేహం ఏమీ లేదు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం రు. 25 కోట్లు దీనికి కేటాయించడం జరిగింది.

9.20 ఉ. శ్రీ కె. విజయరామిరెడ్డి (ఉదయగిరి) :– అధ్యక్షా, సీతారామపురం సాగర్ ప్రాజెక్టు నా నియోజకవర్గంలోని ఉదయగిరిలో ఉంది. ఇది వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమా? అంతర్భాగంగా చేయాలని నిర్ణయం తీసుకొన్నారా? ఇన్వెస్టిగేషన్స్ ఏమైనా చేశారా? ప్రభుత్వపరంగా ఏమైనా నిర్ణయాలు తీసుకొన్నారా? మంత్రిగారు సమాధానం చెప్తూ వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగంగా తీసుకోవడానికి నిర్ణయాలు తీసుకొంటామని అంటున్నారు. దీనిపైన స్పష్టమైన అభిప్రాయం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎం. పెదరత్తయ్య:– అధ్యక్షా, ఇది ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. కొంతమంది చేసిన సూచనల వల్ల దీనిపైన కూడా ఇన్వెస్టిగేషన్ చేయడం జరుగుతోంది.

శ్రీ సిహెచ్. విరల్‌రెడ్డి:– అధ్యక్షా, వెలిగొండ ప్రాజెక్టుని ఖరారు చేశారు కానీ ఎక్కడ ఇబ్బంది వస్తోందంటే ఆర్థిక సమస్యల గురించేనని వేరే చెప్పక్కరలేదు ఈ సంవత్సరం బడ్జెటులో 20 కోట్ల రూపాయలు కేటాయించిన మాట వాస్తవమే కానీ, కేంద్రప్రభుత్వం యొక్క క్లియరెన్స్ గురించి వెంటనే పంపించి క్లియరెన్స్ పొంది వెంటనే కార్యక్రమాలు నిర్వహిస్తారా?

డా. ఎం. పెదరత్తయ్య:– క్లియరెన్స్ గురించి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్ని స్తోంది. రీహాబిలిటేషన్ అవసరం ఉంది. దాని గురించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది

పెండింగు బిల్లుల చెల్లింపుకై వైద్య, ఆరోగ్య శాఖ సంచాలకునికి నిధుల విడుదల

152–

547–(ఎల్)–సర్వశ్రీ పి. సుబ్బయ్య (పలమనేర్):– డి.వి. రమణ (జగిత్యాల).– ఆరోగ్య, వైద్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వైద్య సర్జికల్ కాంట్రాక్టర్ల యొక్క పెండింగు బిల్లుల చెల్లింపులకొరకు, 28.10.94 తేదీగల ఆరోగ్య,వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ వారి జి.వో.ఎం.ఎస్.నెం.540, మరియు 13.2.1995 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖవారి జి.ఓ.ఆర్.టి. నెం. 392ల ద్వారా ఆరోగ్యశాఖ సంచాలకునికి, రూ.5.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) పెండింగు బిల్లులు చెల్లింపబడినవా;

(ఇ) లేనిచో, పెండింగు బిల్లులను చెల్లించకపోవడానికి కారణాలేమి;

(ఈ) పెండింగు బిల్లులను చెల్లించకుండా కొత్తగా ఏవైనా కొనుగోళ్లు చేశారా?

ఆరోగ్య, వైద్య, విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):– (అ) అవునండి.

(ఆ) రూ. 270 లక్షల మేరకు మాత్రమే పెండింగు బిల్లులను చెల్లించడం జరిగింది. జిల్లా వైద్య, ఆరోగ్య అధికార్లు రూ.230 లక్షల మేరకు పెండింగు వున్న బిల్లులను వివిధ కారణాల వల్ల చెల్లించలేదు.

(ఇ) పెండింగు బిల్లులను చెల్లించకపోవడానికి గల కొన్ని కారణాలు ఈ విధంగా ఉన్నాయి:

(i) కాల దోషం పట్టడం,

(ii) నాన్ రేట్ కంట్రాక్టు అంశాలు.

(iii) సంస్థ నుండి నిర్ణయించిన పరిధులకు మించిన అధిక పరిమాణంలో కొనుగోలు చేసిన అంశం మూలంగా సంబంధం లేకపోవడం.

(iv) రేటు కాంట్రాక్టులో లేనట్టి సర్జికల్ అంశాల కొనుగోలుపై బిల్లులు;

(v) ఆర్థికపరమైన పరిమితులకు మించిన కొనుగోళ్లపై బిల్లులు.

శ్రీ డి.వి. వెంకటరమణ.- అధ్యక్షా, డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌వారు పోయిన సంవత్సరం బడ్జెటులో కేటాయించిన నిధులలో సుమారు రెండు కోట్ల రూపాయల బిల్స్‌కి ఏర్పాటు చేసిన బడ్జెటుని దానికి వినియోగించకుండా కమీషన్‌కి ముడుపులు అందలేదని గత రెండు సంవత్సరాల నుండి బిల్స్ పెండింగ్‌లో ఉంచారు. అందువల్లనే అలా జరిగింది. వీటన్నిటిపైన ప్రభుత్వపరంగా తీసుకొన్న చర్యలు ఏమిటి? విచారణ జరిపించే ఉద్దేశ్యం ఏమైనా ఉందా? గౌరవ మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, దాదాపు 1988-89 నుంచే ఈ పెండింగ్ బిల్స్ ఉన్నాయి. ఒక్క గుంటూరు జిల్లాకి సంబంధించి 1976 నుంచి పెండింగ్ ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా అయిదు కోట్ల రూపాయలలో రెండుకోట్ల డెబ్బై లక్షల వరకు పేమెంటు జరిగింది. ఇంకా రెండు కోట్ల ముప్పై లక్షల బిల్లులు చెల్లించబడలేదు. ఆ విషయాన్ని కూడా పరిశీలించి పేమెంట్ చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ధరలు విపరీతంగా పెరగడం వల్లనూ, మీరు ఇచ్చిన బడ్జెటు సరిపడకపోవడంవల్లనూ, కొన్ని బిల్లులు చెల్లించవలసిన అవసరం ఉందని మంత్రిగారు గుర్తించారా? ఉస్మానియా ఆసుపత్రిలో 70 లక్షలకు పైగా పెండింగ్ బిల్స్ ఉన్నాయి. టీచింగ్ ఆసుపత్రులలో కూడా పెండింగ్ ఉన్నాయి. మన ఓల్డ్ ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో లక్షా నలభైవేల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ప్రభుత్వం ఎప్పుడు ఎలా తీరుస్తుందో చెప్పాలని కోరుతున్నాను. పేషెంట్స్ చాలా బాధలకు గురౌతున్నారు. బడ్జెట్‌ని పెంచాల్సిన అవసరం ఉంది. టీచింగ్ ఆసుపత్రులలో పేషంట్స్‌కి మందులు కొనుక్కోమని చిట్టీలు ఇస్తున్న విషయాలు మంత్రిగారికి తెలుసా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రాఘవరెడ్డిగారు చెప్పింది వాస్తవం. రోజురోజుకి మందుల ధరలు పెరగడం మనం చూస్తున్నాము. గతంలో కొన్ని సంవత్సరాల క్రితం పి.హెచ్.సి.కి 30వేల రూపాయలు సంవత్సరానికి ఇచ్చేవారం కానీ నేడు 70వేల రూపాయలకు పెంచడం జరిగింది. సబ్‌సెంటర్స్‌కి ఓన్లీ రెండువేల రూపాయలు సంవత్సరానికి ఉంటే ఈ రోజు అయిదు వేల వరకు పెంచడం జరిగింది. టీచింగ్ ఆసుపత్రులలో పర్ బెడ్, పర్ ఇయర్ కేవలం 6 వేల రూపాయలు ఉండగా ఇప్పుడు 10వేల రూపాయలకు పెంచడం జరిగింది. అదే విధంగా వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో, జిల్లా ఆసుపత్రులలో గతంలో మూడు వేల మూడు వందల వరకు బెడ్‌కి ఇచ్చేవారము. ఈ రోజు ఏడు వేల ఏడువందలకు పెంచుతున్నాము. తాలూకా ఆసుపత్రులలో పర్ బెడ్ పర్ ఇయర్ మూడు వేలు గతంలో ఇవ్వగా ఈ రోజు ఆరు వేల రూపాయలవరకు పెంచడం జరుగుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఇండియన్ మెడిసిన్ విషయానికి వచ్చినప్పుడు కేవలం మూడు వేల రూపాయలు ఉండేది. మొన్న ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకొని దానిని సంవత్సరానికి 10వేల రూపాయల వరకు పెంచారు. పెరుగుతున్న ధరలు, పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని మెడిసిన్స్‌కి పెంచాలని నిర్ణయం తీసుకొన్నాము. భవిష్యత్తులో ఆసుపత్రులలో మందుల కొరత ఉండకుండా చూడడానికి, పెండింగ్ బిల్స్ లేకుండా చూడడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని పని చేస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా ఆషామాషీగా ప్రభుత్వానికి ఏమీ బాధ్యత లేనట్లుగా కాలదోషం పట్టింది అనే పద్ధతిలో చెప్పారు. తమరు పరిశీలించండి. పెండింగ్ బిల్లులను చెల్లించకుండా ఏమైనా క్రొత్తగా కొనుగోల్లు జరిగాయా అని అడిగితే సమాధానంలో లేదండి అన్నారు. రెండు కోట్ల ముప్ఫై లక్షల రూపాయలు బాకీ ఉన్న తరువాత మనకు ఎవరు అయినా పరపతి పెడతారా అంటే దానికి ఏమిటి సమాధానం కాలదోషం పట్టింది అన్నారు. కాలదోషం పట్టడానికి కారణం ఏమిటి? ప్రభుత్వానికి బాధ్యత లేదా? ప్రభుత్వం దీనిని ఎందుకు చేసింది. కొంత అవసరాన్ని మించి కొన్నారు అని చెప్పారు అలా కొంటె చెకప్ చేసే అవసరం మరియు పరిశీలించే పని మీకు లేదా అని అడుగుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రులు ఏ విధంగా దయనీయంగా మారాయి అంటే చెప్పనలవి కాదు. సామాన్యుడికి రంగునీరు కూడా దొరికే పరిస్థితి లేదు. గత సంవత్సరం ఉస్మానియా ఆసుపత్రిలో మంచి నీటికి కూడా డబ్బు కట్టకపోతే ...మంచినీరు లేదండీ. ఎవరైన అక్రమంగా మందులు కొంటే వారిపై యాక్షన్ తీసుకోండి. ఉస్మానియా గాంధీ ఆసుపత్రుల వారికి అప్పుపెట్టే పరిస్థితి లేదు. వెంటనే బిల్లులు చెల్లించి
9.30 ఉ. కొనుగోళ్ళకు అవకాశం కల్పించాలని మనవిచేస్తున్నాను. మా ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ హాస్పటల్‌లో చాలామంది మంచిడాక్టర్స్ ఉన్నారు. ఈ ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్‌లో ఎంతమంది డాక్టర్ వున్నా వారు పనిచేసే స్థితిలోవున్నా, అక్కడ పని చేయడానికి వీలులేని పరిస్థితులున్నాయి. మా ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ హాస్పటల్‌వారు లక్షా 90వేల రూపాయలు మందులకు బాకీపడ్డారు. దానిపరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. తమ ద్వారా నేను చెప్పేదేమంటే మంత్రిగారు సరైన సమాధానం చెప్పడంలేదు. వారు ము॰మగా సమాధానం చెప్పాలి. ఈ బిల్లులను వెంటనే చెల్లించి, హాస్పటల్స్ ఫంక్షనింగ్ సక్రమంగా అయ్యేట్లు చూడాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ట్రిమ్ బార్ద్ అన్నాను. అంటే ఎ.సి. బి. వాళ్ళు ఎంక్వయిరీ చేస్తున్నారు. అవన్నీ అయిన తరువాత, వాస్తవంగా బిల్లు చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. అదే విధంగా మెడిసిన్స్ విషయంలో ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ హాస్పటల్ వారు 50వేల రూపాయలు కావాలన్నారు. వాటిని వెంటనే చెల్లిస్తాము అన్నాము. అంతేగాకుండా నేనిప్పుడే చెప్పాను. గతంలోకంటే ఈ సంవత్సరం మనం బడ్జెటును ఎన్‌హాన్స్ చేసుకున్నాము. భవిష్యత్తులో సాధ్యమైనంతవరకూ అన్ని హాస్పటల్స్‌లో మందులు అందుబాటులో వుండేట్లుగా ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ 2 కోట్ల 30 లక్షల రూపాయలు బకాయి పడటంతో మందుల కొరకు వారు పడే యిబ్బందులను పరిశీలించి అవి లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– 2 కోట్ల 30 లక్షల రూపాయలు అన్నది చాలా పెద్ద అమౌంటు. ఇంత మొత్తం ప్రభుత్వం బకాయి పడటంతో, ప్రభుత్వ హాస్పటల్స్‌లో మందుల సరఫరా లేక అక్కడి పేషెంట్స్ చాలా యిబ్బందులు పడుతున్నారు. అయితే ఉస్మానియా హాస్పటల్ చెల్లించవలసిన మందుల బకాయి ఎంత పెండింగులో ఉంది? గాంధీ హాస్పటల్ ఎంత పెండింగ్‌లో ఉంది? విశాఖపట్నం హాస్పటల్ ఎంత పెండింగులో వుంది అన్న విషయాలను సవివరంగా తెలియజేస్తారా? కొన్ని చోట్ల మందులు లేక పేషెంట్స్ అపరేషన్స్ జరుగక చాలా యిబ్బందులను ఎదుర్కొంటున్నారు. మరి మీ ప్రభుత్వం ఈ విషయమై తీసుకోబోయే చర్య ఏమిటి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఈ రెండు కోట్ల 30 లక్షల రూపాయల పెండింగు టీచింగ్ హాస్పిటల్స్ మాత్రమే కాదు. ఉస్మానియా, గాంధీ, హాస్పటల్స్‌లో రు. 18 లక్షలు పెండింగు బిల్స్ ఉన్నాయి. మిగతా హాస్పటల్స్‌లో రు. 2.12 లక్షలు జిల్లాలకు సంబంధించినవి. డి.ఎం.హెచ్.లకు సంబంధించిన పెండింగుల గూర్చిన వివరాలను తరువాత సభ్యులకు అందజేస్తాను.

(అంతరాయం)

జనార్ధనరెడ్డిగారూ, పర్ బెడ్, పర్ ఇయర్ ఇదివరకు 6 వేల రూపాయలు వుండేది. ఇప్పుడు దానిని 10,500 రూపాయలకు పెంచడం జరిగింది. గతంలో టీచింగ్ హాస్పటల్స్‌కు 7 కోట్ల 80 లక్షల రూపాయలు మందులకు యిచ్చేవారు ఇప్పుడు దానిని 13 కోట్ల 65 లక్షల రూపాయలు మందుల కొరకు పెంచడం జరిగింది. కనుక మందుల కొరత తీరుతుందని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

**జంటనగరాలలో ఆటస్థలాల దురాక్రమణ**

153–

*409–శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో పార్కులు, ఆటస్థలాలను అశ్రద్ధ చేయటంవల్ల నిరుపయోగంగా పడి ఉన్నందున, భూ దురాక్రమణదారులు ఆక్రమించుకున్న విషయం వాస్తవమేనా;

(ఆ) హైదరాబాదు పురపాలక సంస్థ అధికారుల ఉదాసీన వైఖరివల్ల క్రీడాపరికరాలు వృధాగా పడియున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, వాటిసి ఉపయోగకరమొనర్చి దురాక్రమణలనుండి వాటిని కాపాడటానికి తీసుకొన్న చర్యలేవి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ టి.వి. మోహన్ రెడ్డి):– (అ) లేదండీ.

(ఆ) లేదండీ.
(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, నేనడిగిన ప్రశ్నలు ప్రధానమైనవి. వాటికి మంత్రిగారు నో నో అన్నారు. హైదరాబాదు సిటీలో ఎన్నో పార్కులు, ఎన్నో ప్లే గ్రౌండ్స్ వున్నాయి. అసలు సిటీలో పార్కులు ఎన్ని? ప్లే గ్రౌండ్స్ ఎన్ని వున్నాయో చెప్పండి. వాటిని మీరు గుర్తించారా? ఈ మధ్య పేపర్లో ఒక వార్త వచ్చింది. మెహిదీపట్నంలో ఒక ప్లే గ్రౌండులో మన స్టేడియం కట్టారు. అయితే అది పోలీసులకు కేంద్రంగా మారింది. మరో విషయం టి.డి.పి. సభ్యులు మొన్న ఈ మధ్య పత్రికలో ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు. మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఇతరులతో చేరి పార్కులనూ, ప్లే గ్రౌండ్స్‌నూ, కబ్జా చేసుకుంటున్నారని. మరి ఈ విషయాలు తమ దృష్టికి వచ్చాయా? వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ఇకపోతే స్పోర్ట్స్‌కు సంబంధించిన మెటీరియల్స్ గురించి అడిగితే, అవన్నీ ఉపయోగించబడుతున్నాయనీ, మెటీరియల్ వుందనీ అంటున్నారు. మన రాష్ట్రంలో ఈ హైదరాబాదులోనే అనేక జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన క్రీడాకారులు వున్నారు. అయితే వారికి ఇదేందుకు మెటీరియల్ కావాలంటే, అడిగింది ఒకటి అయితే యిచ్చే మరొకటిగా ఉంది. ఉదాహరణకు క్రికెట్ మెటీరియల్ అడిగితే ఫుట్‌బాల్ మెటీరియల్ యిస్తున్నారు. అవి కూడా పనికిరాని మెటీరియల్. అసలు బడ్జెటులో ఈ మెటీరియల్‌కు ఎంత కేటాయించారు? అలాగే పార్కులు, ప్లే గ్రౌండ్స్ అభివృద్ధికి ఎంత కేటాయించారు? పార్కులలో గ్రీనరీ మేన్‌టేన్ చేస్తున్నారా? దానికి ఎంత బడ్జెటు కేటాయించారని నేను తెలుపవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:- మన జంటనగరాలలో మొత్తం 210 పార్కులు ఉన్నాయి. అలాగే 429 ప్లే గ్రౌండ్స్ వున్నాయి. సభ్యులు చెప్పినట్లు ఈ ప్లే గ్రౌండ్స్ ఆక్రమణ గురించి మా దృష్టికి రాలేదు. దానిపై తప్పక చర్య తీసుకుంటాము.

క్రీడలకు సంబంధించిన విషయాలకు వచ్చినట్లయితే మన దగ్గర జాతీయ స్థాయి కోచెస్ ఉన్నారు. దాదాపు 510 కేంద్రాలలో ఈ కోచింగ్ యివ్వబడుతోంది. 54 కోచెస్ వేసవి శిక్షణల నిమిత్తం నియమించడం జరిగింది. క్రీడా వస్తువులను ఎం.సి.హెచ్. వారు సరఫరా చేస్తున్నారు. మాకు తెలిసినంతవరకూ యిందులో ఎటువంటి అవకతవకలూ జరగ లేదు. ఏవైనా వుంటే మా దృష్టికి తెస్తే తగు చర్యలు తీసుకుంటాము. ఈ క్రీడల కొరకు దాదాపు 11 లక్షల రూపాయలు 1995-96 సంవత్సరానికి కేటాయించడం జరిగింది. మీరు చెప్పిన ఆ అక్రమ కబ్జాలను గూర్చి మాకు తెలుపండి. మేము తప్పకుండా పరిశీలిస్తాము.

**కర్నూలు, వరంగల్ పురపాలన సంస్థ కార్యాలయాలకు భవనాలు**

**154-**

*346-సర్వశ్రీ ఎం.ఎ. గఫూర్(కర్నూలు), కె. ఎర్రన్నాయుడు(హరిశ్చంద్రా పురం):- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వరంగల్లు, కర్నూలు, గుంటూరు పురపాలక సంస్థలను సుందరంగా తీర్చి దిద్దుటతోపాటు ఆ సంస్థల కార్యాలయాలకు వసతిని కల్పించుటకై కార్యాలయ సముదాయాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయినచో, ఆ వివరాలేమి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి):- (అ) గుంటూరులో మున్సిపలు కార్పొరేషను కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు ఒక ప్రతిపాదన ఉంది. కర్నూలు, వరంగల్లు మున్సిపలు కార్పొరేషన్లకు సంబంధించి అట్టి ప్రతిపాదనలు ఏవీ లేవు.

(ఆ) గుంటూరు పట్టణం, 18 నెంబరు వార్డు, 264వ బ్లాకు, సర్వే నెం. 4లోని ఒక భాగంలో 3 ఎకరాల 29 సెంట్ల విస్తీర్ణంగల ఖాళీ స్థలాన్ని కార్యాలయపు భవన నిర్మాణం కోసం ప్రత్యేకించడమయింది. ప్రతిపాదించిన భవనం కోసం ప్లాను డిజైనును రూపొందిస్తున్నారు. ఈ భవనం మొత్తం అంచనా ఖర్చు సుమారు రూ. 60.00 లక్షలు. ఈ మొత్తాన్ని మున్సిపలు కార్పొరేషను నిధుల నుండి ఖర్చు చేయవలసి ఉంటుంది. ఈ భవన నిర్మాణం 2 సంవత్సరాల కాలంలో పూర్తికాగలదని ఆశించడమయింది.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, కర్నూలు, వరంగల్ మునిసిపాలిటీలను ఈ మధ్యనే అప్‌గ్రేడ్ చేశారు. కార్పొరేషన్సుగా మార్చారు. వాటి భవన సముదాయం గురించి, ఆ సంస్థలను అందంగా తీర్చిదిద్దడం గూర్చి అడగడం జరిగింది. అయితే మంత్రిగారు సమాధానం సరిగా యివ్వలేదు. అప్‌గ్రేడ్ చేయడం అంటే బోర్డులను మార్చడం మాత్రమేనని వారి అభిప్రాయమా? కాకపోతే ఈ కార్పొరేషన్స్ యొక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసేందుకు ఏమైనా ప్రణాళిక వుందా? లేదా? కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్‌కు కనీసం మీటింగు హాలు కూడా లేదు. కనుక కర్నూలుకు కార్పొరేషన్ మీటింగు హాలునూ, ఫర్నిచరును సమీకరించేందుకు స్పెషల్ గ్రాంటు ఏదైనా యిస్తారా? గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ గూర్చి చెపుతూ మంత్రిగారు కార్పొరేషన్ నిధుల నుండి ఖర్చు చేయవలసి వుంటుందని అంటున్నారు. మరి గతంలో ఈ కార్పొరేషన్స్ కోసం ఎంత నిధిని యిచ్చారు? మరి హైదరాబాద్ మరియు ఇతర కార్పొరేషన్స్‌కు ఈ పర్పస్ కోసం ఎంత కేటాయించారు? అసలు కేటాయించారా? భవిష్యత్తులో కర్నూలు కార్పొరేషన్ అభివృద్ధి నిమిత్తం ఖర్చు పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? తెలుపవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

9.40 ఉ. శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, మా ప్రభుత్వం పారిశుధ్యానికి, డ్రింకింగు వాటరుకు, శానిటేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నది. బిల్డింగుకు కాదు. బిల్డింగుప్పు కట్టుకోదలుచుకుంటే అక్కడ ఉన్న మునిసిపల్‌కార్పొరేషన్ నిధులనుంచి ప్లాను గ్రాంటుప్పు కూడా కొన్ని ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి దాంట్లో కట్టుకోవచ్చు, ప్రభుత్వానికి ఏమీ సంబంధం ఉండదు. అవి అన్నీ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను. కార్పొరేషన్‌కు నిధులు ఎట్లా వస్తాయని అడిగారు. 74 రాజ్యాంగ సవరణ ప్రకారం స్టేట్ ఫైనాన్సు కమీషన్ ఏర్పాటు అయినది. స్థానిక సంస్థలకు, పంచాయతీరాజ్ సంస్థలకు ఒక కమిటీ ఏర్పడింది. వారి సూచనల ప్రకారం ఎట్లా గ్రాంట్లు ఇవ్వాలి అనేది

ప్రభుత్వానికి సూచనలు చేస్తుంది. ఆ సూచనలు వచ్చిన తరువాత తగిన నిర్ణయం చేస్తాము.

మిస్టర్ స్పీకర్:- ఎస్.ఎన్.క్యూ. పోస్టుపోను చేస్తున్నాను.

## సభా కార్యక్రమము.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్) :- అధ్యక్షా, విద్యాశాఖ మంత్రికి సంబంధించినది. ఈ రాష్ట్రంలో క్వాలిఫైడు టీచర్సుకు సంబంధించిన సమస్య. వీళ్ళు 1989లో డి.ఎస్.సి.లో క్వాలిఫైడు అయినారు. అన్ని పరీక్షలలో పాస్ అయినారు అనే మాట ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాము. మమ్ములను ఉద్యోగాలలో నియమించండని చెప్పి ఆనాడు మేము అధికారంలో ఉన్నప్పుడు కూడా చెప్పారు. ఇప్పుడు సెక్రటేరియట్ దగ్గర దాదాపుగా 16 రోజుల నుంచి నిరాహారదీక్షలు చేస్తున్నార్లు. గిన్నీస్ బుకులో ఎక్కేరకంగా 5 సంవత్సరాలుగా వాళ్ళు 561 రోజులు రిలే నిరాహారదీక్షలు చేశారు. చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. వాళ్లను ఉద్యోగాల్లో పెట్టుకోవాలని ఆనాడు ప్రభుత్వం ఎన్నికల ముందు నిర్ణయం తీసుకొన్నది. అప్పుడు, ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావుగారు రిలే నిరాహారదీక్షను సందర్శించినారు. ఫొటోలు నా దగ్గర ఉన్నాయి. మీ దగ్గరకు పంపిస్తున్నాను. ఇప్పుడు ఉన్న విద్యాశాఖమంత్రిగారు కూడా రిలే నిరాహార దీక్షను సందర్శించినారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీకు న్యాయం చేస్తామని ఆనాడు వాగ్దానం చేయడం జరిగింది. వాస్తవంగా వాళ్లకు అన్యాయం జరిగింది. ఆ రోజు ఎన్నికల ముందు మీరు వాగ్దానం చేశారు. సమాచారాన్ని అంతా కూడా మీకు అందచేస్తున్నాను. దయచేసి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చి వాళ్లకు వెంటనే న్యాయం చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. రామభూపాలరెడ్డి:- అధ్యక్షా, మార్చి నెలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పట్లో కంచెపల్లే అనే గ్రామంలో చిన్న కొట్లాటకు దారి తీసింది. దాని గురించి ఈ నెల 12న తారీఖున పట్టపగలు 9 గంటలప్పుడు ఒక యువకుడిని బాంబులు వేసి హత్యచేయడం జరిగింది. ఆ నియోజకవర్గం నుంచి నేను మొట్టమొదటిగా శాసన సభకు ఎన్నికై రావడం జరిగింది. కాంగ్రెసు వాళ్ళు మూడు నెలల నుంచి నీతి, నిజాయితీ, సంస్కృతి గురించి మాట్లాడుతున్నాను. నేను కూడా కొన్ని సంవత్సరాల నుంచి హైదరాబాదు పట్టణానికి వస్తున్నాను. గతంలో శాసనసభ్యులతో, మంత్రులతో పరిచయం ఉన్నది. సంస్కృతినే అరాచకంగా చేస్తున్నటువంటి కాంగ్రెస్ మరి ఈనాడు నీతి గురించి మాట్లాడుతున్నారు. నా నియోజకవర్గంలో సలకలవీడు అనే గ్రామం ఉన్నది. బాంబులతో ప్రతి రోజు విచ్చలవిడిగా ఈ కాంగ్రెస్ వాళ్ళు అక్కడ నానా భీభత్సం సృష్టిస్తున్నారు. మళ్లీ ఇక్కడ చిన్న కొట్లాట జరిగింది. కంచెపల్లి గ్రామంలో అప్పుడు అక్కడ ఉన్నటువంటి మాజీ శాసనసభ్యులు కొంతమంది పోలీసువారిని బెదిరించి తగిన రీతిలో సెక్షన్లు వేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయమని చెప్పడం బాధించడం జరిగింది. దాని తరువాత 3 రోజులకు ఈ హత్య జరిగింది. అక్కడ విషయాలు పేపరు కటింగ్సు మీ దృష్టికి

తెస్తున్నాను. దీనిని పరిశీలించి కఠినమైన చర్యలు తీసుకొని దీనిని ప్రోత్సహించినటువంటి నాయకులపైన కూడా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ఈ నెలలో నా నియోజకవర్గంలోని చిగురు మామిళ్ల మండలంలో కురిసిన వడగళ్ల వానవల్ల రైతులకు తీరని నష్టం జరిగింది. ఇదివరకే రైతులు కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కరువుకాటకాలకు గురై, మామూలుగా ఉన్న కరెంటు కోతవల్ల మడి, అరమడి పెట్టుకొన్నటువంటి రైతులు పంట అంతా తుడిచిపెట్టుకొని పోయింది. బొమ్మనపల్లిలో 139 ఎకరాలు, రేకుండలో 175 ఎకరాలు, చిగురుమామిడిలో 231 ఎకరాలు, పులకనూరులో 240 ఎకరాలు, రామంచిలో 72 ఎకరాలు, ముదిమాణిక్యంలో 102 ఎకరాలు, ఇందుర్తిలో 7.35 కుంటలు, మొత్తం 969 ఎకరాల భూమిలో పంటలు నష్టం జరిగింది. వరి జొన్న, తిరుగుడు, మొక్క, నువ్వులు, పెసలు, బత్తాయిలు, మామిడి, నిమ్మ, టమోటా, కరుబూజా మొదలైన పంటలు ఊడ్చిపెట్టుకొని పోయాయి. దాదాపు 40, 50 ఎలక్ట్రికల్ పోల్సు పడిపోయినాయి. విద్యుచ్ఛక్తి లేక చీకటిమయం అయిపోయింది. కోళ్లకు, గొర్రెలకు విపరీతంగా నష్టం వాటిల్లింది. వాళ్లు అందరు అప్పులతో సతమత మవుతున్నారు. సహకార సంఘాల వాళ్లు వసూళ్లకు పూనుకొంటున్నారు. ఈ అప్పులను రద్దు చేయాలని వాళ్లకి కావలసినటువంటి ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాలు సరఫరా చేసి తాత్కాలికంగా వెంటనే రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి(మిర్యాలగూడ):- అధ్యక్షా, ఎ.పి.ఎస్.ఐ.డి.సి. రంగంలో వందలాది మంది కార్మికులు 10, 12 సంవత్సరాలుగా పనిచేయడం జరుగుతున్నది. నూతనంగా ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే 5 సంవత్సరాలు పూర్తి చేసినటువంటి కార్మికుల నందరినీ కూడా రెగ్యులర్ చేస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగింది. రెగ్యులర్ చేయక పోవడంవలన కార్మికులు చాలా ఆందోళన చెందడం జరుగుతున్నది. ఈ కార్మికుల యొక్క జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఎ.పి.ఎస్.ఐ.డి.సి. రంగంలో పనిచేస్తునటువంటి వందలాది మంది కార్మికులను పర్మినెంటు చేయాలని కోరుతున్నాను. 212 జి.ఒ.కి. ఎమెండుమెంటు చేస్తూ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొంటుందని చెప్పి ప్రకటించడం జరిగింది. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొని వారికి న్యాయం కలుగ చేయాలని కోరుతున్నాను.

## అర్జీల సమర్పణ

9.50 ఉ.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది హోం మినిస్టరుగారికి సంబంధించింది. వారు లేరు. విద్యాశాఖామాత్యులవారున్నారు. వారిని చూడవలసిందిగా కోరు తున్నాను. ఉస్మానియా యూనివర్శిటీ జాతీయవాదులు, దేశభక్తులైన, ఏ.బి.వి.పి. విద్యార్థులపై, యూనివర్శిటీ పరిధిలోని పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు సంపత్‌కుమార్ రెడ్డి మానవత్వాన్నే మరిచి రాక్షసత్వంతో తప్పుడు కేసులు పెట్టి, పోలీసుస్టేషన్‌కు తీసుకొని వచ్చి విద్యార్థులపై థర్డ్ డిగ్రీ ట్రీట్‌మెంట్ యూజ్ చేస్తున్నారు. వాళ్లను లాకప్‌లో పెడుతున్నారు. విద్యార్థులకు బేడీలు వేయిస్తున్నారు. వారిపై పెట్టి కేసుల్ని

పెడుతున్నారు. బెయిల్ ఇవ్వకుండా, నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. ఎవరయితే దేశభక్తులు ఎ.బి.వి.పి. విద్యార్థులున్నారో వారిపై చర్యలు తీసుకొంటున్నారు కానీ ద్రోహులపై చర్యలు తీసుకోవడం లేదు. దేశభక్తులపైన చర్యలు తీసుకోవడం చాలా శోచనీయంగా ఉంది. దానికి నిరసనగా ఏప్రిల్ 14న ఉస్మానియా క్యాంపస్‌లో బంద్ పాటించారు. అన్ని కాలేజీల విద్యార్థులు బంద్‌లో పాల్గొన్నారు. సంపత్‌కుమార్ రెడ్డి విద్యార్థులపై విచక్షణారహితంగా దౌర్జన్యము చేస్తున్నారు. అటువంటి సర్కిల్ ఇన్‌స్పెక్టరు సంపత్‌కుమార్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండు చేస్తున్నాను.

(స్పీకరుగారికి పిటిషనును అందజేశారు).

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్ష మహాశయా, హెల్త్ మినిస్టరుగారు లేరండీ. నా నియోజకవర్గములో 30 పడకల ఆసుపత్రి బార్కాస్‌లో ఉంది. ముప్పయి పడకల ఆసుపత్రి అని పేరుకు మాత్రమే ఉంది. కానీ ఒక బెడ్ కూడా లేదు. ఆర్.ఎం.ఓ. లేరు, సివిల్ సర్జన్ లేరు. డాక్టర్సు లేరు, నర్సులు లేరు. ఇప్పుడు వైద్య శాఖ మంత్రిగారు మందులున్నాయని చెప్పారు. కానీ బార్కాస్‌లోని ఆసుపత్రిలో మందులు లేవు, ఏమీ లేవు. ఆ ఆసుపత్రికి సరౌండింగ్ ఏరియాస్ కొత్తపేట, బాలాపూర్‌ల నుండి బీదవాళ్లు వస్తున్నారు. సఫిషియెంట్‌గా మందుల ఏర్పాటు, 30 పడకల ఏర్పాటు, కావలసిన సిబ్బందిని వెంటనే నియామకం చేయడం అన్నీ జరిగేటట్లు చూడాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(స్పీకరుగారికి పిటిషనును అందజేశారు.)

Sri Asaduddin Owaisi (Charminar):- Sir, I want to bring to your kind attention one very important point, which falls under yourjurisdiction. No Minister, but you have to answer this.

Sir, in this State, we have many laws existing, to eradicate Child Labour. But in the very presincts of Assembly and right under our nose, such a type of lpractice is taking place. Sir, in our Canteen, I have seen four to five boys working as Child Labour. It is nothing but blatant abuse of the Law. As the Assembly Premises falls under your jurisdiction, I request you to take immediate action, so that such blatant abuse of Law will not t ake place in future. I request you to please answer this issue, right now.

Mr. Speaker:- I will verify and take necessary action.

శ్రీ ఎం. ఆంజనేయులు (పెందుర్తి):- అధ్యక్షా, నాలుగు వేల జనాభాకు సంబంధించిన పిటీషన్, వెయ్యి సంతకాలు చేయబడివున్నటువంటి పిటీషన్ ఇది. మీ దగ్గరకు పంపుతున్నాను.

మిస్టర్ స్పీకర్:— పిటిషన్‌ని చూపండి. చూపకపోతే ఎలా వేయను.

శ్రీ ఎం. ఆంజనేయులు:— అధ్యక్షా, జింక్ ఫ్యాక్టరీవల్ల ఉత్పన్నమైన విష వాయువువల్ల, నాలుగువేల జనాభా కలిగిన చినమల్లాడ, మల్లా, ఇందువారిపాలెం, చిక్కవానిపాలెం, ఈ నాలుగు గ్రామాల ప్రజలు ఆ ప్రాంతము నుండి తరలి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్య సిల్వర్ ఉత్పత్తి కూడా ప్రారంభమైన తరువాత ఆ గ్రామాల బావులలో నీరంతా చెడిపోయింది. పంటలు పండడం లేదు. పిల్లలు చనిపోతున్నారు.

(స్పీకరుగారికి పిటిషనును అందజేశారు).

శ్రీ ఎన్. వెంకటరామరాజు (కైకలూరు):— అధ్యక్షా, కైకలూరు నియోజకవర్గం లోని పెదలంక డ్రెయిన్ డ్రెడ్జింగ్ చేస్తూ వుంటే, వచ్చిన సల్ట్‌ను డ్రెయిన్ ముఖద్వారం ద్వారా విడుదల చేశారు. దీనివల్ల 1.5 కి.మీ. ముఖద్వారము పూడ్చివేశారు. ఈ డ్రెయిన్ క్రింద 21 వేల ఎకరాల భూమి సాగుచేస్తున్నారు. ఆ నీరు బయటికి పోకుండా, 21 వేల ఎకరాలు ఈ సంవత్సరం సాగు చేయటానికి అవకాశము కల్పించండి. తమద్వారా మంత్రిగారికి పిటిషన్ పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను స్పీకరుగారికి అందజేశారు).

శ్రీ డి. చినమల్లయ్య:— అధ్యక్షా, వికలాంగుల సంక్షేమ సంఘం వారి హక్కుల గురించిన సమస్యలపై ఇదివరకే పిటిషన్ ఇచ్చారు. దానిమీద ఏమీ చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు ప్రత్యేకంగా పిటిషన్ కమిటీకి పంపవలెనని వారు రెప్రజెంటేషన్ ఇచ్చివున్నారు. పిటిషన్ కమిటీ విచారించి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

(స్పీకరుగారికి పిటిషనును అందజేశారు.)

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ):— అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలో చెరకు ప్రధానమైన పంట. 1994-95 సీజన్‌లో చెరకు పండించిన రైతులు ఖండసారి ఫ్యాక్టరీకి చెరకు సప్లయి చేస్తే, బిల్స్ ఇంతవరకు చెల్లించలేదు. రైతుల కుటుంబాలు ఉరివేసుకునే పరిస్థితి వచ్చింది. వాళ్ళందరూ తీవ్రమైన బాధలతో నాకు తెలియజేశారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ ఏరియా నా నియోజకవర్గములోకి వస్తుంది. వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

(స్పీకరుగారికి పిటిషన్‌ను అందజేశారు.)

శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి):— అధ్యక్షా, ఇది కాళహస్తి నియోజక వర్గానికి సంబంధించిన పిటిషన్. సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన మినిస్టరుగారు తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ స్పీకరుగారికి అందజేశారు.)

శ్రీ ఆర్. సురేష్‌రెడ్డి:— అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలో, 'నాయక్‌పూర్' అనే వాళ్ళను ఎస్.టి.ల క్రింద ప్రభుత్వము గుర్తించింది. ఈ కులానికి సంబంధించి

డిస్క్రిమినేషన్ వచ్చినందున కొందరికి ఎస్.టి. సర్టిఫికెట్ ఇవ్వడం, మరికొందరికి ఇవ్వక పోవడంవల్ల, చాలామంది విద్యార్థులు, విద్యార్థినులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఎకడమిక్ ఇయర్‌లో వాళ్ళు ఎఫెక్ట్ అయ్యే ప్రమాదముంది. వీళ్ళందరిని మరొకసారి సర్వే చేసి, అందరికి సర్టిఫికెట్ వచ్చేలాగా చూడాలని ఈ పిటీషన్ అందజేస్తున్నాను.

(పిటిషన్ స్పీకర్‌గారికి అందజేశారు).

శ్రీ వెంకటరెడ్డి.– అధ్యక్షా, గ్రామ పంచాయతీలకు ఇంతకు ముందు లైటర్ పోస్టు ఉండేది. ఇప్పుడు దాన్ని ఎలక్ట్రిషియన్‌గా మార్చి చట్టముద్వారా-వారికి సరియైన భృతి కల్పించాలని కోరుతూ, గ్రామ పంచాయతీల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

(పిటిషన్ స్పీకర్‌గారికి అందజేశారు).

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):– అధ్యక్షా, ఈ సమస్యను పిటిషన్ రూపములో పంపిస్తున్నాను. 'అల్లుడా మజాకా' అను సినిమాలోని సన్నివేశాలు సభ్య సమాజము తలవంచుకొనేలా అశ్లీల దృశ్యాలు చూపడం జరిగింది. సినిమా తీసిన డైరెక్టరు, నిర్మాతలపై సివిల్ కేసు పెట్టాలని కోరుతూ ఈ పిటిషన్‌ని తమరికి అందజేస్తున్నాను. అశ్లీల నిరోధక చట్టాన్ని స్టేట్‌లో ప్రవేశపెట్టాలని, ఈ సినిమాను వెంటనే బ్యాన్‌చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్ స్పీకర్‌గారికి అందజేశారు.)

10.00 ఉ. శ్రీ వి. చందర్‌రావు(కోదాడ):– అధ్యక్షా, నాగార్జునసాగర్ ఎడమకాలవ క్రింద పూర్తిగా ఖమ్మం, కృష్ణాజిల్లాలకు పోవాలనే ఉద్దేశం చొప్పున ఇక్కడ 13వ నెంబరు కాలవ మొత్తం పూర్తిగా బంద్ చేశారు. వారం రోజులు అవుతోంది. ఇక్కడ లక్ష ఎకరాలలో వరి పైరు వేశారు. అది పూర్తిగా నష్టపడే ప్రమాదం ఉంది. కేవలం 1000 క్యూసెక్కులు ఇచ్చినట్లయితే ఆ పైరును రక్షించడానికి అవకాశం ఉంటుందని అలా మంత్రిగారు ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఇది మీకు పంపిస్తున్నాను.

(ఒక కాగితం స్పీకర్‌గారికి అందజేశారు.)

## రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము: సింగరేణి కాలరీస్ కంపెనీలో సమ్మెను గూర్చి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఈ నెల 14వ తేదీ నుంచి లక్షా ఇరవై ఐదు వేల మంది రాష్ట్రములో ఉన్నటువంటి బొగ్గుగని కార్మికులు సమ్మె చేస్తున్నారు. దాదాపు నూటికి తొంభై పాళ్ళు సమ్మె జరుగుతున్నటువంటి పరిస్థితి ఉంది. దక్షిణ భారతదేశములో ఉన్నటువంటి ఇలాంటి కీలకమైనటువంటి పరిశ్రమలో లక్షా ఇరవై అయిదు వేల మంది కార్మికులు ఈ సమ్మె చేస్తూ ఉంటే పరిష్కారం చేయడంకోసం ఈ ప్రభుత్వం చూపిన చొరవ ఏమిటని నేను ప్రశ్నిస్తున్నాను? అసలు మనము రాష్ట్రములో చాలా తీవ్ర విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్న ఈ దశలో దీనిమీద ఆధారపడినటువంటి అనేక పరిశ్రమలు బొగ్గు మీద

ఆధారపడిన పరిశ్రమలు ఉంటే ప్రభుత్వం దీనిని పరిష్కారం చేయడంలో చాలా విలంబనం చేస్తున్న స్థితి, ఏ రకంగానూ బాధ్యత తీసుకోవడం లేదు, బాధ్యతారహితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని చెప్పక తప్పదు. ముఖ్యంగా ఏ సమస్య పైన కార్మికులు సమ్మె చేస్తున్నారు? మూడు సంవత్సరాల నుంచి వేతన సవరణ సంఘం యొక్క సిఫార్సులు అమలుపరచమని, ఈలోగా ఇంటిరిమ్ రిలీఫ్ రు.100 వారు ఇస్తానంటే దానిని కనీసం రు. 150 అయినా ఇవ్వమని చెప్పి కోరుతూ ఉంటే ఈ మూడు సంవత్సరాల నుంచి సంప్రదింపులు, సంప్రదింపులు, సంప్రదింపులు అనేటటువంటి పేరుతో తాత్సారము చేసినందు వల్ల పరిస్థితి విషమించి ఈ దశకు తీసుకువచ్చినందువల్ల ఈ ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమిటి అనేది దీనిని బట్టి స్పష్టముగా అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంటిరిమ్ రిలీఫ్ కూడా పెంచిననాటి నుంచి వర్తింపచేయాలని వారు అంటూ ఉంటే ఏ రోజున అయితే పెంచామో ఈ రోజు నుంచే ఇస్తామని వీరు అంటున్నారు. తమరు పరిశీలించండి. సంవత్సరం సంవత్సరానికి ధరలు ఎలా పెరుగుతున్నాయో చెప్పడానికి వీలులేదు. నిరుడు రు.16 ఉన్న కందిపప్పు, ఈవేళ రు. 22 అయింది. నిరుడు రు.20 ఉన్నటువంటి మినపప్పు రు.35 అయింది. ప్రతి వస్తువు ధర చుక్కలకు అంటుతోంది. కేంద్ర ప్రభుత్వం యొక్క నూతన ఆర్థిక విధానం ఫలితమే ఇది. ఈ దేశములో అత్యంత కీలకమైనటువంటి పరిశ్రమల్లో పని చేస్తున్నటువంటి కార్మికుల పొట్ట కొట్టడం ఏరకమైన న్యాయమని నేను అడుగుతున్నాను. ఫ్రమ్ టైమ్ టు టైమ్ తన ఉద్యోగులకు పి.ఆర్.సి. ప్రకటించి వేతనాలు ఇచ్చేటటువంటి ప్రభుత్వం ఇలా చేయడం జరుగుతోంది. నిన్న కేంద్ర మంత్రిగారు మాట్లాడుతూ దీనిని తాత్సారం చేశారు. ఇప్పటికైనా అజిత్ పాంజాగారు శ్రద్ధ తీసుకొని దీనిని పరిష్కారం చేయాలని వెంకటస్వామిగారు ప్రకటించారు. అందుకని ఇది మనము ఒక మాట చెప్పు కోవాలంటే మన పాలకుల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా రోమ్ నగరం తగలబడిపోతూ ఉంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్లు ఉంది. లక్షా ఇరవై అయిదు వేల మంది అనివార్యంగా సమ్మెకు పోవలసినటువంటి స్థితి కల్పించిన ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. దీనిలో ముఖ్యమంత్రిగారు ఒక వివరణ ఇచ్చారు. ఆ వివరణలో ఒక నిషేధ సంస్థ లేదా మరికొన్ని ఉగ్రవాద సంస్థలు, వీరందరూ కూడా సమ్మెకు పిలుపు ఇచ్చారు. మద్దతు ఇస్తున్నారన్నారు. ఈవేళ సమస్య తీవ్రతను బట్టి కార్మికుడు తనంతట తానుగా తన పొట్ట మాడే పరిస్థితి తీసుకుతెచ్చుకోడు. తాను గత్యంతరం లేని స్థితిలో తాను చట్టబద్ధంగా పొందవలసిన న్యాయమైన హక్కుల కోసం డిమాండు చేస్తూ సంప్రదింపులు ఎప్పటికీ తెగనందువల్ల గత్యంతరం లేని దశకు నెట్టబడ్డాడు. ఆ రకంగా ఏ సంస్థలు బల పరిచినా అది న్యాయమవుతుంది. అందుకని - ముఖ్యంగా కలకత్తాలో మొన్న సమావేశం జరిగింది. ఆ సమావేశం విఫలమైనట్లు వార్త వస్తూ ఉంది. నిన్న రాష్ట్రములో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోబోతున్నారు ఇక్కడికి వారిని పిలిచారు అని వార్త వచ్చింది. ఏ రకమైన సంప్రదింపులు జరగలేదు. అందువల్ల నేను మనవి చేసేది ఏమిటంటే ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోకపోతే బొగ్గుపైన ఆధారపడినటువంటి కరంట్ ఉండదు కాబట్టి ఇప్పటికే అంధకారబంధురంగా ఉంది ఇక వ్యవసాయానికి కరంటు లేదు. కొద్ది రోజులు, నెల రోజుల పాటు మా దగ్గర బొగ్గు స్టాక్సు ఉన్నయని ఎన్.టి.పి.సి.వారు చెపుతూ ఉంటే ఇది చాలా బాధ్యతారాహిత్యమని తెలియజేస్తున్నాను. అందుకని రాష్ట్రప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వముతో సంప్రదింపులు జరిపి వెంటనే గుర్తింపు పొందిన యూనియన్స్‌ను, ఎవరైతే బాధ్యత వహిస్తున్నారో ఆ కార్మిక సంఘాలను కూర్చోపెట్టి వారియొక్క సమ్మెను పరిష్కారం చేయడానికి చొరవ తీసుకోవలసిన అవసరం ఉందని చెప్పి నేను మీద్వారా మనవి చేస్తున్నాను. గోరుచుట్టుపై రోకలిపోటు అన్నట్లుగా 7 వేల మంది కార్మికులు పవర్ జనరేషన్‌లో ఉన్నటువంటి కార్మికులు నిన్నటి నుంచి సమ్మెలోకి పోయారు. ఇది మరింత ఆందోళన కలిగిస్తున్న సమస్య. ఒకవైపున బొగ్గు ఉత్పత్తి గాక ఈ పరిశ్రమలు మూతపడే దుస్థితి ఉంటే పవర్ స్టేషన్స్ కూడా పనిచేయని పరిస్థితి వస్తూ ఉంది. ఇందులో విద్యుత్ కార్మికులు 28 వేల మంది ఉంటే అందులో కంట్రాక్ట్ లేబర్ 5 వేల మంది పైచిలుకు ఈ జనరేషన్ దగ్గర పనిచేసే వారు ఉన్నారు. వారు అదే పనిగా రిక్వెస్టు చేస్తున్నారు. ప్రభుత్వం ఒక ఒడంబడికకు వచ్చింది సంప్రదింపులు జరిగితే, సింగరేణి కాలరీస్‌తోపాటు బయట ఈ సమస్య కూడా ఉంది. వారిలో అయిదు సంవత్సరాలు నిండిన వారిని తీసుకో మంటున్నారు. మిగతా వారిని అయిదు సంవత్సరాలు నిండిన పరిస్థితిలో మేము తీసుకుంటా మని హామీ ఇస్తే ప్రభుత్వం అయిదు సంవత్సరాలు నిండిన తరువాత వారిని పెర్మనెంట్ చేయమని చెప్పి కోరుతున్నాను. ఇది న్యాయమైన పరిస్థితి. అందుకని ప్రభుత్వం ఈ సమస్యలపైన స్పందించి ఈ సమ్మెను వెంటనే నివారించవలసిన అవసరం ఎంతయినా ఉంది. న్యాయమైన కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందని చెప్పి మనవిచేస్తూ ప్రభుత్వం స్పందించి సరియనటువంటి పద్ధతిలో కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి సింగరేణి కార్మికుల సమస్య అదేవిధంగా విద్యుత్ కార్మికుల సమ్మెలో జోక్యం చేసుకొని కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను అంగీకరించి సమ్మెను ఆపుచేయించాలని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్:— అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం బొగ్గు గని కార్మికుల ఐదవ వేజ్ బోర్డు జీతాలను నిర్ణయించడములో తీవ్రమైన జాప్యం, నిర్లక్ష్యం చేసినందువల్ల నాలుగు సంవత్సరాల నుంచి వెయిట్ చేసినటువంటి బొగ్గు గని కార్మికులు నిరాశ నిస్పృహలకు గురయి అది ఎప్పుడు వస్తుందనేటటువంటిది లేకపోవడం వల్ల గత్యంతరం లేని పరిస్థితిలో గుర్తింపు లేని కొన్ని కార్మిక సంఘాలు చేసినటువంటి పిలుపు మేరకు ఈ సమ్మె జరుగుతూ ఉంది. ఈ సమ్మెకు సంబంధించినటువంటి విషయాలు కొంత అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. యావత్తు భారతదేశములో 20 లక్షల మంది ప్రభుత్వ రంగములోపనిచేసేటటువంటి కార్మికులు ఉన్నారు. ఈ బొగ్గు గనులలో పనిచేసేటటువంటి కార్మికులు 8.50 లక్షల మంది ఉన్నారు. మన రాష్ట్రములో సింగరేణి కాలరీస్‌లో సుమారుగా లక్షా ఇరవై వేల మంది కార్మికులు ఉన్నారు. దీనికి సంబంధించినటువంటి విషయాలను అన్ని జెబిసిసిఐలో జరగాలి. అయితే కేంద్ర ప్రభుత్వ నూతన ఆర్థిక పారిశ్రామిక విధానం అనేటటువంటిది కేంద్రములో కార్మిక వర్గ వ్యతిరేకమైనటువంటి ప్రభుత్వము కూర్చునున్నందువల్ల ఈ సమస్య పరిష్కారం కావడంలేదు. జెబిసిసిఐ ఏర్పాటు చేయాలనే దానిమీద ఎ.ఐ.టి.యు.సి. సిఐటియు, హెచ్ఎమ్ఎస్, బిఎమ్ఎస్ లాంటి కార్మిక సంఘాలు, పెద్ద ఎత్తున పోరాటాలు జరిపాయి. దాని ఫలితంగా జెబిసిసిఐ అనేటటువంటిది ఏర్పడ్డది.

10.10 ఉ. అయితే కొంత వెసులుబాటు అనేది ఉంది. బేసిక్ వేతనం 1500 ఉండాలని నిర్ణయించారు. అయితే ఏ కేటగిరీకి ఎంత ఉండాలి? పీస్ రేట్ కార్మికులక్కు

ఎంత ఉండాలి, భూగర్భంలో ఉత్పత్తి చేసేవారికి ఎంత ఉండాలన్న దానిమీద చర్చలు జరుగుతున్నాయి. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైసెస్ గైడ్లైన్స్కు అనుగుణంగా నిర్ణయం తీసుకోవలసి ఉన్నది, ఆ లైన్లో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదు. ఏమైనప్పటికీ రాష్ట్రప్రభుత్వం సింగరేణి కాలరీస్ గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మూడు సంవత్సరాలుగా సిక్ ఇండస్ట్రీస్ ఉన్న పరిశ్రమ ఇది. ఇది ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న పరిశ్రమ. ఈ పరిశ్రమను రక్షించడానికి భూగర్భంలో పనిచేసే కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి బాగా ఉత్పత్తి చేస్తున్నారు. అక్కడి కార్మికులు, యాజమాన్యంలో వుండేవారు కలిసికట్టుగా వున్నందువల్ల ఉత్పత్తి జరుగుతోంది. భారతదేశంలో బి.ఐ.ఎఫ్.ఆర్. నుంచి బయటపడిన ఘనత మన సింగరేణి కాలరీస్దేనన్న విషయం మనం మరచిపోవడానికి వీలులేదు. అయితే వేజ్బోర్డ్ సమస్య, జీతాల సమస్య ఇంకా పరిష్కారం కానందువల్ల కార్మికులలో అసంతృప్తి పెరిగిపోతోంది. దానిని ఆసరాగా తీసుకొని చిన్న చిన్న సంఘాలవారు కార్మికులను రెచ్చగొట్టి చేస్తున్నారు. కార్మికుల డిమాండ్ న్యాయమైంది; సముచితమైనటువంటిది. జాతీయ సంఘాలవారు ఈ సమస్యపై 18, 19 తారీఖులలో కలకత్తాలో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. కలకత్తా సమావేశం రిపోర్టు కూడా వచ్చింది. కాని అక్కడ ఏమీ జరగలేదు. వాయిదా పడిన పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వానికి నా మనవి ఏమిటంటే కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలి. కేంద్రంమీద పోరాటం చేయవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్ర శాసనసభ కేంద్ర విధానానికి గర్హించవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి ఐదవ వేజ్ బోర్డును ఏర్పాటుచేయాలని గనుల మంత్రిత్వ శాఖపై వత్తిడి తీసుకురావలసిన అవసరం ఉంది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారికి పి.వి. నరసింహారావుగారితో దగ్గరి సంబంధాలు ఉన్నాయి. మొన్ననే ఉగాదినాడు వారి ఇంటికి వచ్చి విందు ఆరగించి పోయిన విషయం మనకు తెలుసు. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న రామారావుగారు తన పలుకుబడిని ఉపయోగించి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ఈ సమస్యను పరిష్కారం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. లేకుంటే సమ్మెవల్ల విద్యుచ్ఛక్తి బంద్ అయిపోయే ప్రమాదం ఉంది. ఫలితంగా చిన్న చిన్న పరిశ్రమలన్నీ బంద్ అయిపోయే ప్రమాదం ఉంది. ఇది చాలా బాధాకరమైన విషయం. అందువల్ల ప్రభుత్వం తాత్కాలికంగా ఇంటీరిమ్ రిలీఫ్ క్రింద 200 రూపాయల చొప్పున ఇస్తే బాగుంటుంది. ఏమైనా ఎక్కువ తక్కువలు ఉంటే తరువాత చూసుకోవచ్చనే పద్ధతిలో కొంత డబ్బు ఇచ్చి ఈ సమస్యను పరిష్కరం చేయాలని నేను సూచిస్తున్నాను. గుర్తింపు పొందిన కార్మిక సంఘాలకు, కార్మికులకూ మధ్య వివాదాన్ని సృష్టించకుండా సమస్యను సున్నితంగా పరిష్కరించే పద్ధతులలో వ్యవహారం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. వెంటనే దీనిని పరిష్కరించకపోతే రెండు, మూడు రోజులలో తీవ్రమైన దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడతాయి. అలాంటి పరిస్థితులు ఏర్పడకముందే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, కేంద్రప్రభుత్వంపై వత్తిడి తెచ్చి సమస్యను పరిష్కరించాలని మనవిచేస్తున్నాను.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు రాబడిన విషయము: సింగరేణి కాలరీస్ కంపెనీలో సమ్మెను గూర్చి.

శ్రీ కోనేరు నాగేశ్వరరావు:- అధ్యక్షా, దక్షిణ భారతదేశంలోనే ఏకైక సంస్థగా ఉంది ఈ సింగరేణి కాలరీస్ సంస్థ. ఈ కాలరీస్ ద్వారా మన రాష్ట్ర ప్రయోజనాలకోసం బొగ్గును వెలికితీయడం జరగుతోంది. ఈ సంస్థలో సుమారు 1,12,156 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ జరగవలసి ఉంది. కాని గత 45 మాసాలుగా 5వ వేతన ఒప్పందం జరగకపోవడం మూలంగా ఈవేళ ఈ సమ్మె చేయడానికి అవకాశం ఏర్పడిందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ప్రస్తుతం 71 మైన్స్ వున్న సింగరేణి కాలరీస్‌లో 10 మైన్స్ మాత్రమే పార్షియల్‌గా పనిచేస్తుండడం మనం చూస్తున్నాం. దీని ఫలితంగా రోజుకు సుమారు 50వేల టన్నుల ఉత్పత్తి తగ్గిపోతున్నది. అందువల్ల రోజుకు 2 కోట్ల 75 లక్షల రూపాయల మేరకు సింగరేణి కాలరీస్‌కు నష్టం జరుగుతోందన్న విషయం కూడా మనం ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు - ఏ.ఐ.టి.యు.సి. ఐ.ఎన్.టి.యు.సి. హెచ్.ఎం.ఎస్. బీ.ఎమ్.ఎస్. సి.ఐ.టి.యు. వంటి సంఘాలు ఇందులో పాల్గొనకపోయినా చిన్న చిన్న యూనియన్స్ అన్నీ కలిసి సింగరేణి కాలరీస్ ఆల్ ఎసోసియేషన్స్ యాక్షన్ కమిటీగా (SAAJAC) ఏర్పడి ఆందోళన చేయడం జరుగుతోంది. సింగరేణి కాలరీస్ టెక్నికల్ స్టాఫ్ ఎసోసియేషన్, సింగరేణి కాలరీస్ క్లరికల్ స్టాఫ్ ఎసోసియేషన్, సింగరేని కాలరీస్ డ్రైవర్స్ ఎసోసియేషన్, సింగరేణి కాలరీస్ సర్వే పర్సనల్ యూనియన్, సింగరేని కాలరీస్ టామర్స్ ఎసోసియేషన్, సింగరేణి కాలరీస్ వ్యాన్స్ అండ్ జనరల్ మజ్దూర్స్ ఎసోసియేషన్, సింగరేణి కాలరీస్ ఓపెన్ కాస్ట్ ఇ.పి. ఆపరేటర్స్ ఎసోసియేషన్, టింబర్‌మెన్ ఎసోసియేషన్, పేరామెడికల్ ఎసోసియేషన్ తదితర ఎసోసియేషన్ల వారు సమ్మెలో ఉన్నారు. అయితే ఈ స్ట్రయిక్ వీరివల్లనే అవుతోందని మనం అనుకొనే వీలులేదు. రికగ్నైజ్డ్ యూనియన్స్‌వారు వీరికి మద్దతు ఇస్తున్నారు. మొత్తంమీద సింగరేణి కాలరీస్‌లో పని మొత్తం స్థంభించి కోట్లాది రూపాయల నష్టం జరుగుతోంది. ఎన్.టి.పి.సి. విషయానికి వస్తే అక్కడ 2100 మెగావాట్ల విద్యుదుత్పాదన కావలసివుంటే దానిని 1450 మెగావాట్లకు తగ్గించడం జరిగింది. మన రాష్ట్రానికి 893 మెగావాట్లు రావలసి ఉంటే బొగ్గు లేక ఉత్పత్తి తగ్గిపోయి మన రాష్ట్రానికి 550మెగావాట్లు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. సింగరేని కాలరీస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కార్మికులకు కొన్ని ఇన్సెంటివ్స్ ఇవ్వడం మూలంగా గత రెండు, మూడు సంవత్సరాలుగా గణనీయమైన ఉత్పత్తిని సాధించినప్పటికి వేతన ఒప్పందములో సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఇది కేంద్ర ప్రభుత్వం చేయవలసిన పని కేంద్రంపై ఈ విషయంలో వత్తిడి తీసుకురావలసిన బాధ్యత చైర్మన్‌పై ఉంది. ఇక ఇతర రాష్ట్రాలలో 50 రూపాయలు ఇంటీరిమ్ రిలీఫ్ ఇస్తే ఇక్కడ వంద రూపాయలు ఇవ్వడం జరిగింది. ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితులలో సమ్మె రావడం చాలా దురదృష్టకరం. కాబట్టి ఈ విషయమై కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులం ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారికి చెప్పాము. వారు వెంటనే స్పందించి చైర్మన్‌గారిని పిలిపించి మాట్లాడడం జరిగింది. ఇప్పుడు ఛైర్మన్‌గారు.. గౌరవ ముఖ్యమంత్రిగారు కార్మికులపై తగిన శ్రద్ధ తీసుకొని, ఈ సమ్మెను ఆపు చేయించి కార్మికులకు రావలసిన వేతన ఒప్పందాన్ని చేయించాలని సభాముఖంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సింగరేణి కాలరీస్‌లో లక్ష మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఇది దక్షిణ భారతదేశంలో అతి పెద్ద బొగ్గు పరిశ్రమ. రికగ్నిషన్ లేని చిన్న చిన్న యూనియన్స్ కలిసి ఏప్రిల్ 14వ తేదీనుంచి సమ్మె చేయడం జరుగుతోంది. వారికి తీవ్రవాద సంస్థలు గాని, కొన్ని ట్రేడ్ యూనియన్స్ గాని మద్దతు ఇస్తున్నాయని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన రిప్లయిలో ఉంది. నేను మనవిచేసేది మన దేశంలోని తాల్చేరు, నాగపూర్, కలకత్తా, తదితర చోట్ల బొగ్గు పరిశ్రమలు ఉన్నాయి ఈ విషయం సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించింది. ఈ శాఖను కేంద్ర మంత్రి అజిత్ పాంజాగారు చూస్తున్నారు. మొత్తం దేశంలోని కార్మికులకు సంబంధించి వేజ్ రివిజన్ జరుగుతోంది. అయితే ఇప్పటికే ఆలస్యం అయింది. తమకు ఇంటిరిమ్ రిలీఫ్ ఇవ్వలేదన్న అసంతృప్తి కార్మికులలో ఉంది. ఈ రోజున మనకు విద్యుచ్ఛక్తి అవసరం ఎంతగానో ఉంది. ప్రాజెక్టులలో నీరు లేక హైడల్ పవర్ జనరేట్ చేయలేకపోతున్నాం. మనం కేవలం బొగ్గుపై ఆధారపడి థర్మల్ పవర్‌ను జనరేట్ చేసుకొంటున్నాం. కాబట్టి బొగ్గు గనుల కార్మికుల సమ్మెవల్ల రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తగ్గిపోయి అనేక పరిశ్రమలలో కూడా ఉత్పత్తి ఆగిపోయి అక్కడి కార్మికులు లే ఆఫ్‌కు, రిట్రెంచ్‌మెంట్‌కు గురయ్యే ప్రమాదం ఉంది.. రాష్ట్రంలో కరెంట్‌తో సంబంధం ఉన్న పరిశ్రమలలో సుమారు కోటి మందిదాకా కార్మికులు పని చేస్తున్నారు. అలాంటి వారందరికీ ఇబ్బంది వస్తుంది.
10.20 ఉ. మనమందరం కూడా ఇబ్బందిపడే అవకాశం ఉంది కనుక ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతీసుకుని థర్మల్ పవర్‌స్టేషన్స్‌కు సరిగ్గా బొగ్గుసప్లయి అయ్యేట్లుచెయ్యాలి. కార్మికుల రికగ్నయిజ్డ్ యూనియన్స్‌తో చర్చలుజరిపి, సమస్యను ఏవిధంగా పరిష్కరించాలనే ఆలోచన చెయ్యాలి. చిన్న చిన్న యూనియన్స్ ఉన్నప్పుడు కొందరికి కావలసి వాటిని ఎంకరేజ్ చేసి, డిస్ట్రిబెన్స్ చెయ్యాలనే ఉద్దేశం కూడా ఉంటుంది. రికగ్నయిజ్డ్ యూనియన్స్-ఐ.ఎన్.టి., టి.ఎన్.టి., బి.ఎం.ఎస్., సి.ఐ.టి.యు, ఎ.ఐ.టి.యు. మొదలైన వాటిని పిలిచి మాట్లాడి, ఈ సమస్య ఎట్లా పరిష్కరించాలనేది చూసే ఉద్దేశ్యంతో ఉండాలి. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని కేంద్ర మంత్రులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించేందుకు చూడాలి. 5వ తేదీన బోర్డు వెంటనే కావాలంటే కష్టమైన పని, ఇంటిరిం రిలీఫ్ దొరికేట్లుగా చూడాలి. అక్కడ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నవారు ఇస్తారనే నమ్మకం మాకుంది. వారిని ముఖ్యమంత్రిగారు పిలిచి, కార్మిక సంఘాలను పిలిచి చర్చలు జరిపి, ఏ విధంగా ఇంటిరిం రిలీఫ్ అడుగుతున్నారో మాట్లాడి ఇస్తే బాగుంటుంది. ఫైనల్ వేజ్ బోర్డు త్వరలో వస్తుందనే ఆశ ఉంది కనుక ఈ సమ్మెను ఇంకా పొడిగించకుండా, కార్మికులకు నష్టం లేకుండా, ప్రజలకు నష్టం లేకుండా చూడాలి. దీనివల్ల ఇతర కర్మాగారాలలో పనిచేసే కార్మికులకు నష్టం లేకుండా ఉండాలంటే ఈ సమ్మెను ఏదో విధంగా - రాష్ట్రప్రభుత్వం మీద ఎక్కువ బాధ్యత ఉంది కనుక రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయి, కార్మిక నాయకులను పిలిచి, చర్చలు చేసి, సమ్మెను విరమించుకునేట్లు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సింగరేణి కార్మిక సోదరులు గతంలో కూడా 4వ వేజ్ బోర్డుకోసం చారిత్రాత్మకమైన పోరాటం చేసి సాధించారు. దీనివల్ల ప్రభుత్వానికి చాలా నష్టం వచ్చింది. అయినా కార్మికులు తమ హక్కులను పరి రక్షించుకో గలిగారు. సింగరేణి కార్మికులు 84 శాతం మంది 5వ వేతన బోర్డు ఏర్పాటుకోసం

సమ్మెను ఐక్య పోరాట సమితి పిలుపు మేరకు గత శుక్రవారం ప్రారంభించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా వివిధ థర్మల్ స్టేషన్స్ కానీ, కన్స్యూమర్స్ కానీ ఎఫ్.సి.ఐ. వంటి ఇండస్ట్రీలు చాలా ఆందోళనకరమైన పరిస్థితిని ఎదుర్కుంటున్నారు. ప్రభుత్వం ఈ సందర్భంగా ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలి. కార్మిక రంగంలో వివిధ కార్మిక సంఘాల నాయకుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేసి, లాభం పొందాలనేటటువంటి ఆలోచన ఉండడం చాలా ప్రమాదకరం అని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. రోజు రోజుకీ కార్మికులలో పోరాట క్రమం మారుతోంది. ఈ రకంగా మారిన పరిస్థితులలో ఇటువంటి రాజకీయాలు సత్ఫలితాలను ఇస్తాయని అనుకోను. చాలా జాగ్రత్తగా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరముంది. ముఖ్యంగా కార్మికులకు కావలసిన తాత్కాలిక భృతి కానీ పెన్షన్ తదితర సదుపాయాల కోసం పోరాడుతున్నారు. కార్మికులు సూచించిన డిమాండ్స్‌ను మేనేజిమెంటు తమ పరిధిలో లేదని కొట్టివేయడం జరిగింది. దీనివల్ల పరిస్థితి మరింత జటిలం కావడం జరిగింది. వారు పెట్టిన డిమాండ్స్ తమ పరిధి లోకి వస్తాయా, లేదా అనేది ముఖ్యమంత్రిగారు కానీ సంబంధిత మంత్రి కానీ ప్రజలకు లేదా కార్మికులకు స్పష్టం చెయ్యని పరిస్థితి మనకు తెలుసు. ఎం.డి. విలియమ్స్‌గారు జె.బి.సి.సి.ఐ.తో కార్మికుల సమస్యల మీద సహాయం చెయ్యడానికి కలకత్తా వెళ్ళారన్నారు. దీనిపై స్పష్టమైన జవాబు లేదు. ప్రతి రోజు రెండున్నర కోట్ల రూపాయల నష్టం వస్తోంది. ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఉత్పత్తి పెరిగిం దంటున్నారు. విచిత్రమైన ప్రకటన చేశారు. ఎన్.టి.పి.సి. 2,100 మెగావాట్ల ఉత్పత్తి చెయ్యాలంటే 1680 మెగావాట్లు మాత్రమే చేస్తున్నారు. ఇంకా తగ్గే అవకాశముంది. ఎన్.టి.పి.సి. నుంచి 29 శాతం వచ్చినా ఆందోళనకరమైన పరిస్థితి ఉంది. 71 గనుల నుంచి ఏటా 26.60 మిలియన్ టన్నుల బొగ్గు వస్తుంటే, ఈ 6 రోజులుగా సమ్మెవల్ల కోట్లాది రూపాయల నష్టం వచ్చింది. దీని గురించి మనం ఆలోచించాలి. 11 శాతం బొగ్గు సిమెంటుకు, 12 శాతం ఎరువులకు, 14 శాతం ఇతర పారిశ్రామిక వేత్తలకు, కన్స్యూమర్స్‌కు పోతుంది. 23 శాతం బొగ్గు వస్తుంటే విద్యుత్ ఉత్పత్తి ఎంత ప్రమాద కరమైందో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆలోచించాలి. రోజుకి 42 వేల టన్నులు కావాలి. 16 టన్నులకు తగ్గింది. షుమెంతో ఆందోళనకరమైన పరిస్థితి. లక్షలాది టన్నుల బొగ్గు నిలువ ఉంది. రామగుండం, పరిసర ప్రాంతాలలో 22 లక్షల టన్నులు నిలువ ఉంటే సమ్మె వల్ల లిఫ్ట్ చెయ్యలేని పరిస్థితి ఉంది. సమ్మె వల్ల టన్నుకు రు.500 నష్టం యాజమాన్యానికి వస్తే, రు. 150 కార్మికుడికి వస్తోంది. దీనివల్ల యాజమాన్యం కానీ కార్మికులు కానీ నష్టపడుతున్నారు. ఈ సందర్భంలో యాజమాన్యాన్ని కానీ కార్మికులను కానీ అభినందించక తప్పదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీని గురించి ఆలోచించాలి. యాజమాన్యానికి వస్తే విలియమ్స్ ఎం.డి.గారిని సభాముఖంగా అభినందించక తప్పదు. చాలా ఉత్సాహకరమైన ఫిగర్స్ ఇచ్చారు. ప్రొడక్షన్ ఆఫ్ కోల్ చూస్తే 1993లో 225.12 టన్నులుంటే, 1994లో 252.09 టన్నులకు పెరిగింది. సేల్స్ మేనేజింగ్ ఆపరేషన్స్ కోట్లలో చూస్తే 1993లో రు.856.30 కోట్లుంటే, 1994లో 1155.11 కోట్లకు పెరిగింది. ప్రాఫిట్ లాస్ చూస్తే 1993లో (–) రు.122.11 కోట్లుంటే 1994లో (+) రు.16.27 కోట్లుంది. క్యుములేటివ్ ప్రాఫిట్, లాస్‌లో చూపారు. 1993లో (–) రు.772.94 కోట్లుంటే

1994లో లాస్ తగ్గింది. (–) రు.397.64 కోట్లుంది. పేపర్‌లో వివిధ వార్తలొస్తున్నాయి. కనుక నేను చదువుతున్నాను. షేర్ క్యాపిటల్ ఆంధ్రప్రదేశ్‌ది ఎక్కువగా ఉంది కనుక ఎక్కువ బాధ్యత ఉంటుంది. 1993లో రు. 205.60 కోట్లు ఉంటే 1994లో రు.417.60 కోట్లుంది. కేంద్ర ప్రభుత్వానికి 1993లో కొంత తగ్గింది. 1993లో రు.188.05 కోట్లు అయితే 1994లో రు.398.05 కోట్లు అయింది. ఇట్లా పెట్టుబడులు ఉన్నాయి.

కాబట్టి నేను మీతో మనవిచేసేది ఆంధ్రప్రదేశ్ ఈనాడు కేంద్రప్రభుత్వం మీద 10.30 వత్తిడి తీసుకురావలసిన అవసరం ఉంది. అన్ని పార్టీల నాయకులను వివిధ సంస్థల ఉ. కార్మికుల నాయకులను సంప్రదించి 6 రోజులలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు కొంత మందిని విడుదల చేయడం, అరెస్టు చేయడం రకరకాల స్టేట్‌మెంట్స్ చేయడం తప్ప కార్మికుల హక్కుల పరిరక్షణకొరకు ఏ ఒక్క చర్య తీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యత ఉంది. మీరు ఒక రిజల్యూషన్ ప్రభుత్వం తరఫున మూవ్ చేయండి. ఏకగ్రీవంగా దానిని ఆమోదిద్దాము. సింగరేణిలో మేనేజ్‌మెంట్ చాలా సమర్థవంతంగా ఉత్పత్తిని కాని మన రాష్ట్ర ఆదాయాన్ని కాని పెంచుతున్నప్పుడు ఇలాంటి తీర్మానం చేయడం చాలా విచారకరమైన విషయం. ఈ జరుగుతున్న పరిణామాల వల్ల ఎఫ్.సి.ఐ. లాంటి ఎన్నో పరిశ్రమలు మూతపడ్డాయి. దీనివల్ల కోట్లాది రూపాయలు నష్టం అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి మంత్రిగారు వెంటనే చర్యలను తీసుకుంటూ ఒక తీర్మానం ఏకగ్రీవంగా ప్రవేశపెట్టాలని దానిని ఆమోదించి కేంద్ర ప్రభుత్వాన్ని వెంటనే 5వ వేజ్ బోర్డు కోసం కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం స్పందించాలని అందులో కోరుతూ మన సభ దానిని తీర్మానం చేసి ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం మల్లేష్ (మైదారం):– అధ్యక్షా, నేను ఎం.ఎల్.ఎ. కాకముందు సింగరేణి కంపెనీలో కార్మికునిగా పని చేసిన వ్యక్తిగా దానిలో జరిగిన అవకతవకలను గుర్తించిన వ్యక్తిగా నేను వివరంగా చెప్పాలి కాబట్టి నాకు కొంత సమయం ఇవ్వాలని తమరిని కోరుతున్నాను. వేజ్ బోర్డు సమస్యలు, సింగరేణి కంపెనీ సమస్యలు చెబుతాను. ఈ సింగరేణి కంపెనీ దాదాపు 100, 200 సంవత్సరాల జీవిత చరిత్ర కలిగి ఉంది. దానిలో పనిచేసే కార్మికులు లక్షా పదివేల మంది కరీంనగర్, ఖమ్మం, వరంగల్లు, ఆదిలాబాదు జిల్లాల నుంచి వచ్చి పనిచేస్తున్నారు. ఈ రోజు కేవలం 5వ వేజ్ బోర్డు కోసం వీరంతా సమ్మె చేయడం జరుగుతోంది. అంతేకాకుండా సింగరేణి బొగ్గుద్వారా నడిచే రామగుండం ఎన్.టి.పి.సి. 210మెగావాట్లు, ఎ.పి.ఎస్.ఇ.బి, పాలవంచ, విజయవాడ, నెల్లూరు, ముద్దనూరు నుంచి కాని కర్నాటక రాయచూరు, మహారాష్ట్రలో పల్లి పవర్ స్టేషన్‌లకు మన బొగ్గు అందజేయడం జరుగుతోంది. విద్యాసాగరరావుగారు చెప్పినట్లు ఒక టన్నుకు రు.500లు కాదు రు.550 లు ఒక రోజుకు 50 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతోంది. ఈ సమస్యను పెంచి ఎంతో బాధ్యతారహితంగా ఈ రోజు వరకూ వేజ్ బోర్డు నియామకం చేయనందున నా అంచనాల ప్రకారం ఈరోజువరకు రు. 20 కోట్లు నష్టం ప్రభుత్వానికి సంక్రమించింది. అంతేకాకుండా సింగరేణి కాలరీస్ గత మూడు సంవత్సరాల నుంచి లాభాలతో నడుస్తున్నది. 1993–94లో సింగరేణి కార్మికులు దాదాపు 22 లక్షల మెట్రిక్

టన్నుల బొగ్గును ఉత్పత్తి చేశారు. 1994–95 మార్చి వరకు 25.6 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడం జరిగింది. ఇంత లాభకరంగా జరుగుతున్న దానిని ఇన్ని రోజుల నుంచీ కష్టపడి కష్టించి పని చేసిన వ్యక్తులు ఎందుకు స్ట్రైక్ చేయవలసిన అవసరం వచ్చింది? తమరు ఒకసారి ఆలోచన చేయవలసినదిగా కోరుతున్నాను. ఈ సింగరేణి కాలరీలలో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వం షేర్ 49 శాతం కేంద్ర ప్రభుత్వం షేర్ ఉంది. 49 శాతం ఉన్న కేంద్ర ప్రభుత్వం అన్ని హక్కులు వారి చేతులలో ఉంచుకుంది. సేఫ్టీ విషయాలు కాని, ఆర్థిక విషయాలు కాని ఇతరత్రా అన్ని విషయాలు కేంద్ర ప్రభుత్వం తన చేతులలో ఉంచుకుంది. 51 శాతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి హక్కు లేదు. ఇది ఎంతో చింతించవలసిన విషయం. సిగ్గుపడవలసిన విషయం. ఈనాడు 51 శాతం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారాలు లేని పరిస్థితి గోచరించిన విషయం. రాష్ట్ర ప్రభుత్వమే అన్నీ తేసుకురావాలి అంటున్న శ్రీ వి. జనార్ధన్‌రెడ్డిగారు వారు మొన్నటి వరకు కార్మిక మంత్రిగా ఉన్నారు. సింగరేణి కాలరీస్ గురించి వారికి పూర్తిగా తెలుసు మరి వారేమి చేశారు? రెండు సంవత్సరాల నుంచీ అడుగుతున్నా పరిష్కారం ఉందా? ట్రేడ్ యూనియన్స్ అడుగుతున్నా పరిష్కారం ఉందా? అప్పుడున్న ప్రభుత్వం, అప్పుడున్న ట్రేడ్ యూనియన్స్ చేసిన పనుల వల్లే ఇలా జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ఎం. మల్లేష్:– అది నాకు సంబంధించి ఉంది నేను మాట్లాడకపోతే కష్టం అవుతుంది. కాబట్టి సమయం ఇవ్వండి సర్. ఈ వేజ్ బోర్డు తేసుకురావాలని మనమే కాకుండా ముఖ్యమంత్రిగారు కూడా అన్నారు. మేము ముఖ్యమంత్రిగారితో చర్చించాము. వారెంతో ఉదార స్వభావంతో జైలులో ఉన్న వారిని విడుదల చేయించారు. అప్పుడు మాట్లాడిన వ్యక్తులకు తెలియని విషయాలు సభ ముందు ఉంచుతున్నాను. అందరికీ తాత్కాలిక భృతి ఇవ్వడానికి ఒప్పుకున్నారు. సమస్య ఇక్కడిది కాదు. కేంద్ర ప్రభుత్వానిది. వారు చేయకపోగా విషయాన్ని తప్పుదారి పట్టించే విధంగా వస్తున్నది. వెంకటస్వామిగారు, బొగ్గుగనుల శాఖామంత్రి పాండ్యాగారు అక్కడికి వచ్చి మీటింగు జరిపారు. పాండ్యాగారు ముఖ్యమంత్రిగారికి సందేశం పంపించారు. 5వ వేజ్ బోర్డు సవరణ చట్టాన్ని 4 మాసాల్లో నిర్ణయం తేసుకోకపోవడం చాలా విచారించదగ్గ విషయం. కార్మికులు సమ్మెకు పూను కోవడంలో తప్పు లేదు. రాష్ట్రంలో పరిశ్రమలు మూతపడి కోట్లాది రూపాయల నష్టం వస్తుంది ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సింగరేణి కాలరీస్ వివాదాలను పరిష్కరించమని ముఖ్యమంత్రిగారికి వారు సందేశం పంపారు. ఇది సిగ్గు పడవలసిన విషయం. వెంకటస్వామిగారు సింగరేణి కాలరీస్ వారి 80 శాతం ఓట్లతో ఎన్నికైన విషయం వారు మర్చిపోయారు.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:– హౌసులో లేనివారి పేర్లను తేసుకురావడం సంప్రదాయం కాదు.

శ్రీ ఎం. మల్లేష్:– నేను అక్కడి ప్రజా ప్రతినిధిని, సెంట్రల్ గవర్నమెంటులో ఇద్దరు మంత్రుల చేతులలో ఉన్న విషయం. అక్కడ జరిగిన విషయాలు చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- పేర్లు తీసుకురాకుండా చెప్పండి.

శ్రీ ఎం. మల్లేష్:- వారు లేఖలు వ్రాయడం జరిగింది. పటిష్టతరం చేస్తామన్నారు. గత 6 నెలల క్రితం వాచ్చరు. వేజ్ బోర్డు వేస్తామన్నారు. న్యాయం చేస్తామన్నారు. అలాంటిది పాంజాగారు ఈరోజు ఏమి చేశారు? ట్రేడ్ యూనియన్స్, నాయకులు అని మాట్లాడుతున్నారే, రెండు సంవత్సరాల నుంచీ కేంద్ర ప్రభుత్వం ఏమి చేసింది? వారందరూ ఏమి చేశారు.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ఎం. మల్లేష్:- క్లర్కులు, వర్కర్స్, సివిల్‌వారు, డ్రైవర్లు, మేడియం ఆఫీసర్లు అందరూ స్ట్రైక్ చేస్తున్నారు. ఇటువంటి విషయం చిన్నగా తీసుకుంటే కాదు. దేశవ్యాప్తంగా తీసుకోవలసిన విషయం. కేంద్ర ప్రభుత్వం తప్పకుండా చేయవలసిన బాధ్యత కూడా ఉంది. నిన్న గాక మొన్న కేంద్రంలో మీటింగు పెట్టినప్పుడు దానిని నిర్ణయించలేదు. అంటే రాష్ట్ర ప్రభుత్వం నెత్తిన వేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యులను చేయాలనే ఉద్దేశ్యం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్.టి. రామారావుగారిని దించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈనాటికీ ఏ చర్యకూ పూనుకోలేదు.

(బెల్)

మన రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా రిజల్యూషన్ పాస్ చేయాలి. మిత్ర పక్షాల వారు కూడా ఉన్నారు. అందరూ రిజల్యూషన్ చేసి తప్పకుండా కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. రెండు సంవత్సరాల నుంచీ చాలా గట్టిగా చెబుతూ వచ్చింది. ఇక్కడున్న మేనేజ్‌మెంట్. టిఫిన్స్ ఇచ్చారు. స్వీకిల్స్ ఇచ్చారు. చివరకు బంగారం కూడా డొనేట్ చేశారు.

వేజ్ బోర్డు వేయకుండా రెండు సంవత్సరాల నుంచీ ఎందుకు పెండింగు పెట్టారు? కోల్‌మైన్స్ సింగరేణి కాలరీస్ ఒక్కటే కాదు. దేశంలో ఉన్న కోల్ మైన్స్‌కు సంబంధించిన యూనియన్స్ వాళ్లు ఉన్నారు. వారు కూడా ఇదే పరిస్థితిలో వస్తే దేశంలోనే కాదు, మన రాష్ట్రంలోనే కాదు ప్రక్కనే ఉన్న కర్నాటక, మహారాష్ట్ర కూడా దెబ్బ తినే పరిస్థితి ఉంది కాబట్టి ఈ సభ ఒక నిర్ణయం తీసుకుని దానిని కేంద్రానికి పంపించి కార్మికులకు న్యాయం చేస్తారని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు - అధ్యక్షా, సింగరేణి కాలరీస్‌లో 1995వ 10.40
సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీ నుంచి సమ్మె జరుగుతున్నది. సింగరేణి ఐక్యపోరాట ఉ.
సమితి ఈ సమ్మెకు పిలుపు ఇవ్వగా సింగరేణి అఖిలసంఘాల సంయుక్త కార్యాచరణ సమితి అనేది చిన్న చిన్న యూనియన్ల సంఘాలతో కూడినప్పటికి గుర్తింపు పొందని సంఘం ఈ సమ్మెకు నాయకత్వం వహిస్తున్నది. ఈ సమ్మెకు ప్రజా పోరాట వర్గం, తీవ్రవాదుల ట్రేడ్ యూనియన్ ఒక నిషేధ సంస్థ అయిన సింగరేణి కార్మిక సమాఖ్య మద్దతు తెలిపింది. జాతీయ బొగ్గు పరిశ్రమ వేతన సంఘం ఏర్పాటు ఖరారు చేయాలనేది వారి ముఖ్యమైన డిమాండ్. సింగరేణి కాలరీస్‌తో సహా దేశం అంతటా బొగ్గు పరిశ్రమల వేతన నిర్ణయం

విధానం బొగ్గు పరిశ్రమ సంయుక్త ఉభయ పక్ష సంఘం కుదుర్చుకున్న ఒప్పందం అనుసరించి వుంటుంది. జె.బి.సి.సి.ఐ. ప్రస్తుతం కలకత్తాలో సమావేశం జరుపుతున్నది. లేటెస్టు పొజిషన్ నిన్న సాయంత్రం కూడా మీట్ అయ్యారు. 9.10 గంటలు డిస్కస్ చేశారు. అయితే ఫైనల్‌గా డెసిషన్ తీసుకోలేక 27వ తేదీకి ఈ మీటింగ్‌ను పోస్ట్‌పోన్ చేశారని తెలియ జేస్తున్నాను. ఈ లోగా ఈ విషయం మీద సత్వరమే పరిష్కారం కుదిరేటట్లు చూడడానికి. తమ పలుకుబడి ఉపయోగించవలసిందిగా కోరుతూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగారికి ముఖ్యమంత్రిగారు లేఖ వ్రాశారు. సమ్మె విరమించి విధులకు హాజరుకావలసిందిగా ముఖ్యమంత్రిగారు కార్మికులకు ఇంతకు మునుపే విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమ్మై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తూనే ఉన్నది. కోల్ ఇండియా నుంచి రాష్ట్రంలోని విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా అయ్యేటట్లు చూడడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే ఇంతకు మునుపు మాట్లాడినప్పుడు బోడేపూడి వెంకటేశ్వర రావుగారు, సి.పి.ఐ. నాయకులు, అదే విధంగా కోనేరు నాగేశ్వరరావుగారు, జనార్ధన్ రెడ్డిగారు, విద్యాసాగరరావుగారు, ఎం. మల్లేష్‌గారు కూడా వారియొక్క తీవ్ర ఆందోళనను తెలియజేయడం జరిగింది. వారి ఆందోళనతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ సమస్య చాలా జటిలమైన సమస్య. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ సమస్యకు పరిష్కార మార్గం కనుగొనవలసిన అవసరం ఉన్నది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు కూడా కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాసి ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తూ వస్తున్నారు. విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు కానీ, ప్రభుత్వం కానీ ప్రొవకేట్ చర్యలు తీసుకుంటున్నారనేది వాస్తవం కాదు. అరెస్ట్‌చేసిన లీడర్స్‌ను కొంతమందిని రిలీజ్ చేయాలని అనుకుంటే కూడా ముఖ్యమంత్రిగారు అందరినీ రిలీజ్ చేయమని కూడా చెప్పడం జరిగింది. బెయిల్ కూడా అబ్జెక్టు చేయకుండా వారందరినీ రిలీజ్ చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఈ సమస్యను పరిష్కరించాలనే ప్రయత్నం చేస్తున్నది. ఈ సమస్య మీద జె.బి.సి.సి.ఐ. డెసిషన్ తీసుకోవలసిన అవసరం ఉన్నది. ముఖ్యమంత్రి కూడా చాలామందితో మాట్లాడారు. కొంతమంది యూనియన్ లీడర్స్‌తో మాట్లాడారు. అయితే కొంతమంది వచ్చారు. ఇంకా అందరిని పిలిపించవలసిన అవసరం ఉన్నది. లీడర్స్ అందరినీ పిలిపించి దీనిప్పైన చర్య తీసుకుంటారని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఇంకో విషయం కూడా వారు ఆలోచించాలి. జె.బి.సి.సి.ఐ. డెసిషన్ తీసుకోకుంటే మనమే రిలీజ్ ఇచ్చుకుంటూ పోతే రేపు రాబోయే రోజులలో కోల్ ధర ఫిక్స్ చేసేప్పుడు వాళ్ళు ఏ రేటు అయితే ఇస్తారో ఆ రేటు ప్రకారమే వర్తిస్తుంది కానీ మనం తీసుకున్న రేటు వర్తించదు. ఒకవేళ వాళ్ళు రిలీజ్ ఇచ్చిన దానికంటే తక్కువ పే చేసినట్లయితే ఆ డిఫరెన్స్ సింగరేణి కాలరీస్ భరించవలసిన అవసరం ఉంటుంది. వారందరు చెప్పినట్లుగా మొన్నటివరకు ఈ రేటు బి.ఐ.ఎఫ్.ఆర్‌లో ఉన్నది. విద్యాసాగరరావుగారు కొన్ని డిటైల్స్ చెప్పడం జరిగింది. 1991-92, 1992-1993 ఈ రెండు సంవత్సరాలు మాత్రం లాభాలు వచ్చాయి. అవి కూడా పెద్ద లాభాలు కాదు. 1989-90వ సంవత్సరంలో రు.35 కోట్లు నష్టం వస్తే, 1990-91 సంవత్సరంలో రు.163.81 లక్షలు నష్టం వచ్చింది. 1991-92వ సంవత్సరంలో రు.205 కోట్లు నష్టం రావడం జరిగింది. 1992-93వ సంవత్సరంలో రు.121.10 కోట్ల నష్టం వచ్చింది.

1993-94వ సంవత్సరంలో రు. 16 కోట్ల 20 లక్షలు ప్రాఫిట్ వచ్చింది. 1994-95వ సంవత్సరంలో రు. 12 కోట్లు ప్రొవిజన్‌గా లాభాలు. అని మాత్రం ఎక్స్‌పెక్ట్ చేయడం జరుగుతూ వున్నదని తెలియజేసుకుంటున్నాను. కోల్ ప్రొడక్షన్ బాగా పెరిగింది. 1990-91వ సంవత్సరంలో 225 లక్షల టన్నులు వుంటే 1991-92వ సంవత్సరంలో 205 లక్షల టన్నులు వచ్చింది. 1992-93వ సంవత్సరంలో 214 లక్షల టన్నులు వుండగా 1993-94వ సంవత్సరంలో 240 లక్షల టన్నులకు పెరిగింది. 1994-95వ సంవత్సరంలో 256 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి పెరిగింది. ఏది ఏమయినా ఈ సమస్యను మనం పరిష్కరించుకోవలసిన అవసరం ఉన్నది. ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు ఈ సమస్య పైన మానిటర్ చేస్తున్నారు. వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరించాలని వున్నారు. మరల మీటింగ్ 27వ తేదీకి పోస్టుపోన్ కావడంతో కొంతమంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. పవర్ ప్రొడక్షన్ పడిపోయిందన్నారు. కోల్ ఇండియా నుంచి వచ్చే కోల్ మనకు తాల్చేర్ నుంచి, ఇంక వేరే ప్లేస్ నుంచి లింకేజి యివ్వడం జరిగింది. ఆ విధంగా ఈ రోజు పవర్ ప్రొడక్షన్ పడిపోకుండా మేనేజ్ చేస్తున్నాము. ఏది ఏమయినా ఈ సమస్య పరిష్కారం కోసం అందరం కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రిజల్యూషన్ మూవ్ చేయమనండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇంటిరేం రిలీఫ్ ఇప్పించండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, నాల్గవ వేజ్ బోర్డు ప్రకారంగా కార్మికులకు వేతనాలు ఇవ్వలేదు. మూడు సంవత్సరాల నుంచి నష్టం వస్తున్నదని కార్మికులకు సహాయం అందివ్వలేదు. అయిదవ వేజ్ బోర్డు నిర్ణయించిన ప్రకారం కూడా వేతనాలు యివ్వలేదు. కేంద్రం నుండి వైఖరి అనుసరిస్తున్నది. అందుకే 1 లక్షా 50 వేల మంది కార్మికులు సమ్మెకు దిగవలసి వచ్చింది. కలకత్తాలో చర్చలు కూడా వాయిదా పడ్డాయి. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి ఫలితంగా ఇవాళ కార్మికులు సమ్మెకు దిగవలసిన పరిస్థితి వచ్చింది. దాని పర్యవసానంగా రామగుండం, విజయవాడ థర్మల్ స్టేషన్స్‌కు బొగ్గు సరఫరా కాక విద్యుత్ నిలిచిపోయే పరిస్థితి ఉన్నది. ఒరిస్సా నుంచి కోల్ సప్లయ్ చేస్తున్నామని మంత్రిగారు అంటున్నారు. ఇది కార్మికులను విడదీసే పద్ధతి కాబట్టి నేను మనవిచేసేది ఏమిటంటే మనం ఈ అసెంబ్లీ నుంచి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా ఒక తీర్మానం చేయవలసిన బాధ్యత వున్నది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి నాల్గవ వేజ్ బోర్డు నిర్ణయం చేసినది. అయిదవ వేజ్ బోర్డు ఎంత నిర్ణయం చేసినదో అవి కార్మికులకు చెల్లించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన వున్నది. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఈ సమస్యను పరిష్కరించడానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, ఈ విషయంలో మా ప్రభుత్వం ఏదో మొండి వైఖరి వహిస్తున్నదని అన్నారు. దాని విషయంలో వారికి తెలియజేయడానికి నేను నిలుచున్నాను. దీని విషయంలో మేము శ్రద్ధ చూపిస్తున్నాము. ముందు నుంచే సింగరేణి

కాలరీస్ విషయంలో ఏవిధంగా తెలుగుదేశ ప్రభుత్వం శ్రద్ధ వహించిందో అందరికి మనవి చేస్తున్నాను. షేర్లు కేంద్రానికి అమ్మతామంటే కూడా అమ్మనీయకుండా చేసింది మేము. మనకి సింగరేణి కాలరీస్ఏ బొగ్గు గని కాబట్టి దీనిని అట్టే పెట్టుకోవాలి. ఈ నల్ల బంగారం మన రాష్ట్ర అభివృద్ధికి చాలా అవసరం అయిందనే భావంతోనే ఆనాడు నిర్ణయం చేయడం జరిగింది అందుచేత ఇప్పుడు 51 శాతం మనకు షేర్స్ వున్నాయని సవినయంగా మనవిచేస్తున్నాను. మా ఉద్దేశ్యం ఏదయినా సరే ఇప్పటికే సింగరేణి కాలరీస్ మనకు అనుకున్నంతగా మన రాష్ట్ర అభివృద్ధికి సహాయం చేయడం లేదనేది అందరికీ తెలుసు. మన దగ్గర ఇంత నల్ల బంగారం ఉన్నదని చెప్పుకుంటున్నాము కానీ మనకు తగినంతగా విద్యుత్ ఉత్పత్తి కానీ, పారిశ్రామిక అభివృద్ధికి కానీ ఏ మాత్రం సహాయం పడడం లేదు. ప్రతి విషయంలో కూడా మనం కేంద్ర ప్రభుత్వం వారియొక్క అధికారానికి లోబడి వారి ఉత్తర్వుల ప్రకారం ఆచరించవలసి వస్తుంది. కానీ ఇంతవరకు స్వయంగా మనం ఈ నిర్ణయం చేద్దాము, ఇది చెద్దాము, ఈ విధంగా మనకు వున్న ఈ సౌలభ్యాన్ని వాడుకుంటాము అనే నిర్ణయం పూర్తిగా మనకు స్వేచ్ఛ లేని విధంగా జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. నాలుగు సంవత్సరాల పైబడికుగా వారికి పే రివిజన్ ఏ మాత్రం పాటించలేదు. అప్పుడు మా ప్రభుత్వం లేదు. దయచేసి అది గుర్తించాలి. శ్రామికుల అభ్యున్నతికి పాటుపడడమే మా ఆదర్శంగా ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని స్వయంగా మనవిచేస్తున్నాను. కాబట్టి ఎప్పుడయితే వార్త తెలిసిందో వెంటనే అరెస్టు చేసిన వారిని రిలీజ్ చేయవలసిందిగా ఉత్తర్వులు యివ్వడం జరిగింది. అదే విధంగా వెంటనే కేంద్ర ప్రభుత్వానికి కూడా దీని విషయంలో పరిష్కారం చేయాలని కోరాము. ఇంతవరకు పే రివిజన్ చేయకపోవడం వలన వారు ఎంతో బాధలు పడుతున్నారు. ఈనాడు వున్న సామాజిక పరిస్థితులను అనుసరించి వారికి సౌలభ్యం కల్పించాలని నేను స్వయంగా చెప్పడం

10.50 ఉ. జరిగింది. నాకు కూడా ఉత్తరాలు వచ్చాయి. మీరు వ్రాసింది పూర్తిగా గమనించాము. (యిది నిజమే. వెంటనే చేసినట్లు తగిన చర్య తీసుకుంటామని కేంద్ర) ప్రభుత్వం నుంచి వచ్చిందని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. ఇప్పుడే శ్రామికులు కూడా వచ్చారు. ఎవరు అయితే విడుదలై వచ్చారో వారు యీ విషయం మాట్లాడారు. ఏమైనా సరే కృతనిశ్చయముతో వున్నాయి. ప్రభుత్వం పే రివిజన్ రావాలని విశ్వాసంతో, నమ్మకంతో వున్నాము. ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కొరకు వున్నది We are for them. అందరి కార్మికుల శ్రేయస్సుకోసం పూర్తిగా కృషిచేస్తుండడం ప్రభుత్వ ధ్యేయంగా మనవి చేస్తున్నాను. సరిగ్గా సమయానికి మన యొక్క అసెంబ్లీ సమావేశము కూడా జరుగుతున్నది. ప్రభుత్వం రెజల్యూషన్ ప్రవేశపెడుతున్నది. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని శ్రామికుల ఇక్కట్లను తొలగించాలి. వారికి పే రివిజన్ లభించాలి. 100-150 రూపాయలు యిచ్చారు. అప్పటి కప్పుడు పబ్బం గడుపుకున్నది. కేంద్రప్రభుత్వం నుండి పెద్దవారికి రావలసినవి, న్యాయ సమ్మతంగా యివ్వవలసింది నిర్ణయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కృషి చేస్తామని మనవి చేస్తున్నాను. పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఏదో మంచి పని జరిగింది. శ్రామికులకు, పేదవారికి మేము దూరము కావడం లేదు. We are moving the Resolution. మేము ప్రవేశపెడుతున్నాము. కాబట్టి, యిది మా ధర్మము. మా బాధ్యత మేము గుర్తించాము. ఇప్పుడు శ్రామికులు వచ్చారు. సుముఖంగా, సానుభూతిగా

వున్నాము కాబట్టి మేము నిర్ణయించే విధంగా మేము ప్రవేశపెడుతున్నామని చెప్పుతూ మనవి చేస్తున్నాను. అందరూ అన్ని పక్షాలవారూ దయచేసి సహకరించాలి. భేదము ఏమీ లేదు అందరూ ఒక్కటే. ఎవరు అయితే శ్రామికులుగా వున్నారో వారి సంక్షేమం కోరు తున్నాము కాబట్టి, పూర్తిగా వారి సంక్షేమం కోసం ప్రభుత్వంతో ఏకీభవించవలసిందిగా వారికి సవినయంగా మనవిచేస్తూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తీర్మానాన్ని బలపరచ వలసిందిగా మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. సరైన విధానంలో, శ్రామికులకు సహాయం కలిగేటట్లు చూడవలసిందిగా అందరికీ నేను సవినంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్, ఐదవ వేతన ఒప్పందం విషయంలో బొగ్గు యాజమాన్యంతో నెగోషియేషన్స్ జరుగుతున్నాయి. అతి తొందరగా చర్చలు జరిపి సెటిల్ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టే తీర్మానానికి మేము కూడా మద్దతు యిస్తున్నాము. ఎందుకంటే, కార్మికుల సమస్య తొందరగా పరిష్కారము కావాలని కోరుకుంటున్నాం. యిది పూర్తిగా ఆల్ ఇండియా లెవెల్‌లో నెగోషియేషన్స్ జరుగుతున్నాయి. అక్కడ ఉన్న సింగరేణి ఛైర్మన్ వారితో మాట్లాడి చర్చలు జరిపి, రికగ్నయిజ్డ్ యూనియన్స్‌తో, ఇతర యూనియన్లతో, సమ్మెలో వున్న యూనియన్‌వారిని పిలిపించి వారితో చర్చ జరిపించి ఇంటిరియమ్ రిలీఫ్ అయినా ఇప్పిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. బొగ్గు ఉత్పత్తి 1991 నుంచి బాగా జరుగుతుందని లాభం వస్తున్నదని మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారికి పెంచడం బాధ్యత కాబట్టి, వారికి ఇంటిరియమ్ రిలీఫ్ రు. 200 అడుగుతున్నారు. చెల్లించినట్లయితే బాగుంటుందని మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. సార్, యీ సమస్య వల్ల కార్మికులకు నష్టమే కాకుండా రాష్ట్రంలోని ప్రజలకు కూడా నష్టము జరుగుతుంది. పవర్ లేకుంటే, ప్రజలకు నష్టం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు సానుభూతిని తెలియచేస్తున్నారు కార్మికులకు. కాబట్టి, వారికి ఇంటిరియమ్ రిలీఫ్ యిస్తే బాగుంటుంది అని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టే తీర్మానాన్ని నేను బల పరుస్తున్నాను. ఈలోగా తమతో మనవిచేసేది ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు ఇంటిరియమ్ రిలీఫ్ 100–150 రూపాయలు యిస్తామన్నారు. ఇవాళ పెరిగిన ధరల ప్రకారం రు.300 అయినా యివ్వాలి. అందుకని తమరు అక్కడ ఉన్న మేనేజింగు డైరెక్టరుతో మాట్లాడి ఇంటిరియం రిలీఫ్ యిచ్చి, సమ్మెను ఉపసంహరించుకోవడానికి ప్రయత్నం చేయాలి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దానితోపాటు అధ్యక్షా, తమతో మనవిచేసేది ఏమిటంటే, చంద్రబాబునాయుడుగారు చాలా వివరంగా చెప్పారు. దానితోపాటు కరెంటు కార్మికులు నోటీసు ఇచ్చారు. ఆ సమ్మెను ఉపసంహరింపు డానికి సంప్రదింపులు జరిపి అది కూడా పరిష్కారము చేస్తే బాగుంటుంది. వారివి జెన్యుయన్ డిమాండ్స్ ఉన్నాయి. ఆ సంఘం కార్మికుల తరఫున చేస్తున్నారు. ఆ విషయం కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్లా):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నందుకు సంతోషము. కార్మికులు లక్షలాది మంది సమ్మెలో పాల్గొన్నవారు, పాల్గొనని వారు అంతా కూడా చాలా తీవ్రంగా సమస్య పరిష్కారం కొరకు బాధపడుతున్నారు. ఇంటిరియం రిలీఫ్ పరిష్కారం వచ్చింది. ఇంటిరియం రిలీఫ్ అధికారం రాష్ట్రప్రభుత్వం తీసుకుంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ, కార్మికులు 50; 60; 70 రూపాయల కొరకు సమ్మెచేయడం లేదు. వారి ఆందోళన ఏమిటంటే, అయిదవ వేజ్ బోర్డు ద్వారా తక్షణమే నిర్ణయం చేసి వారికి రావలసిన బకాయీలు యిస్తారా? యిది ప్రధానమైన ఇష్యూ. న్యాయమైందిగా తక్షణమే ఇప్పటిలాగా మానిటర్ చేసుకుంటూ, వచ్చేవారం, పది రోజులలో ఇది నిర్ణయం కావాలని - అయిదవ వేతన బోర్డు నిర్ణయం కావాలని, న్యాయమైన నిర్ణయాన్ని ప్రత్యేకించి తీర్మానంలో పెట్టాలని, కార్మికుల అభిప్రాయమని మా పార్టీ తరఫున మనవిచేస్తున్నాను.

శ్రీ బి. హనుమంతరావు (లక్సెట్టిపేట):- ఈ సమ్మె సందర్భంగా అరెస్టు అయిన కార్మికులను తొందరగా విడుదల చేయాలన్ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి నా యొక్క కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. నాలుగు సంవత్సరాల నుంచి ఐదవ వేతన బోర్డు అమలు కాకుండా వున్న సందర్భంలో రికగ్నయిజ్డ్ యూనియన్స్‌గా వున్న కార్మికులు సమ్మెకు పిలుపు యివ్వకపోయినప్పటికి అన్ని సంఘాలు ఒక్కటై 90 శాతం కార్మికులు సమ్మెలో ఉన్నారు. వారు సమ్మె విరమించడానికి ఇంటిరియం రిలీఫ్ తొందరగా యిప్పించాలని కోరుతున్నాను. అదేవిధంగా, విలియమ్స్‌గారు దాదాపు రెండు సంవత్సరాల నుంచి ఉత్పత్తిని పెంచడానికి గిఫ్టు స్కీమ్స్ పెట్టారు. సింగరేణి కాలరీస్‌లో కార్మికులకు వెల్‌ఫేర్ స్కీమ్స్ కూడా కొన్ని చేపడితే బాగుంటుందని సూచనగా మనవిచేస్తున్నాను. అప్పుడు కార్మికులు సమ్మెను విరమించి పనిలో జాయిన్ అవుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మీ అనుమతితో తీర్మానాన్ని ప్రవేశపెడు తున్నాను.

"ఐదవ వేజ్ బోర్డు రికమండేషన్స్‌ను సింగరేణి కార్మికులకు సత్వరమే అమలు చేయాలని ఈ సభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది."

మిస్టర్ స్పీకర్:- తీర్మానము ప్రవేశపెట్టబడినది.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, అందరూ సానుభూతితో వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూడా దాని విషయంలో తీవ్రతను తెలియజేస్తూ ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతోంది. దీనియొక్క తీవ్రతను గుర్తించి వెంటనే వారు కార్మికులకు తగినటువంటి సదుపాయాలను యివ్వవలసిందిగా కోరుతూ ఈ తీర్మానాన్ని పంపించడం జరుగుతుంది. అందరూ ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా నేను తెలియజేస్తున్నాను. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం దీనియొక్క తీవ్రతను గుర్తించి తక్షణమే వారు కార్మికులకు చేయవలసిన సదుపాయాలను అందిస్తుందని ఆ విషయం వారు తెలియజేస్తారని పూర్తిగా నేను నమ్ముతూ, విశ్వసిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker:- The question is:

"ఐదవ వేజ్ బోర్డు రికమండేషన్స్‌ను సింగరేణి కార్మికులకు సత్వరమే అమలుచేయాలని ఈ సభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది·"

(సభ తీర్మానమును ఏకగ్రీవంగా ఆమోదించినది)

శ్రీ ఎన్·టి· రామారావు:- అధ్యక్షా, అందరూ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మేము తీర్మానాన్ని ఆమోదించాము సార్ - కాని ఇంటీరియం రిలీఫ్ యివ్వమనండి?···

శ్రీ ఎన్·టి· రామారావు:- అందరూ చెప్పింది నేను విన్నాను· ఇంటీరియం రిలీఫ్ కోరారు· ప్రభుత్వం ఏ విధంగా ఎంతవరకు ఇంటీరియం రిలీఫ్ నిర్ణయించాలో ఇప్పుడే చెప్పాను· పూర్తిగా మేము కృషిచేస్తున్నామని చెప్పాను· కాబట్టి, దీని విషయం ఆలోచించి, తక్షణమే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మీ అందరికీ నేను తెలియచేస్తున్నాను·

Mr. Speaker:- All the papers to be laid on the Table, are deemed to have been laid.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. Re-Annual Report of M/s. Praga Tools for 93-94.

Copy of the 50th Annual Report of M/s. Praga Tools for the year 1993-94, in compliance with Section 619(A)(3) of the Companies Act, 1956.

2. Re-Annual Report of A.P.S.T.C. Ltd., for 1993-94.

....

Copy of the 24th Annual Report of Andhra Pradesh State Trading Corporation Limited for the year 1993-94 together with the Audit Report and comments of the Comptroller and Auditor General of India, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

......

Mr. Speaker:- House in adjourned for tea-break for fifteen minutes.

(The House then adjourned at 10.59 a.m.)

11-10 ఉ. (టీ విరామం తరువాత సభ తిరిగి ఉ. 11-19 నిముషములకు ప్రారంభమైనది )

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

సభా కార్యక్రమము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు - అధ్యక్షా, ..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టరుగారూ, డిమాండ్స్ మూవ్ చేయండి

11 20 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- అధ్యక్షా, ఈ రోజు ఉదయం శాసనసభలో అశ్లీల పోస్టర్ల గురించి చర్చ జరిగింది కాని ప్రభుత్వం నుండి సరైన స్పందన వచ్చినట్లు రికార్డులో లేదు. హైదరాబాదులోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఈ విషయమై చాల ఆందోళనలు జరుగుతున్నాయి. ఒక అన్నా-చెల్లి గాని, ఒక తండ్రి-కూతురు గాని కలిసి వెళ్ళే పరిస్థితి లేదు ఈ రోజు మహిళలకు 30 శాతం రిజర్వేషన్స్ కల్పించాం అని చెప్పుకొన్నప్పటికీ, ఈ అశ్లీల పోస్టర్ల గురించి, ప్రభుత్వం నుండి స్పందన రాలేదు. ఇది చాల ప్రాధాన్యమైన విషయం.

శ్రీ కె. ఎర్రన్నాయుడు.- రేపు జీరో అవర్‌లో ప్రస్తావనన చేయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- రేపు జీరో అవర్ ఎందుకండీ? ఇప్పుడు Let the Government take action straight away. యూనివర్సిటీల్లో కూడ నగ్నమైన పోస్టర్లు అతికిస్తున్నారు. ఆఖరికి ఎం.ఎల్.ఏ. క్వార్టర్సులో కూడ.

**1995-96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన**

| | |
|---|---|
| అభ్యర్థన నెం. XXI | పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన నెం. XLIX | స్థానిక సంస్థలకు, పంచాయతీ రాజ్యసంస్థలకు నష్ట పరిహారములు మరియు కేటాయింపులు. |
| అభ్యర్థన నెం. XXXVI | గ్రామీణాభివృద్ధి |

(ప్రతిపాదింపబడినవి)

Sri B.V. Mohan Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.201,17,30,000/- under Demand No. XXI - Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs.37,83,40,000/- under Demand No. XLIX-Compensation and Assignments to Local Bodies and Panchayati Institutions."

Sri K. RAmachander Rao:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.761,95,72,000/- under Demand No. XXXVI - Rural Development."

Mr. Deputy Speaker:- Demands moved. All the cut motions are deemed to have been moved.

DEMAND No. XXI - URBAN DEVELOPMENT - Rs.201,17,30,000/-.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

For not providing sufficient funds to drinking water problem of twin cities and also for altering the approved schemes by the Government on political consideration to the detriment of people of twin cities.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-.

విజయవాడ నగరపాలక సంస్థ అభివృద్ధికి ప్రత్యేకగ్రాంట్లను అదనపు కేటాయింపులు లేనందున

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

విజయవాడ నగరంలో రోడ్ల విస్తరణ, పార్కులు, నగర విస్తరణకు ప్రత్యేక కేటాయింపులు లేనందుకు.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

మునిసిపాలిటీలలో పారిశుధ్యం, మంచినీటి వసతి లేక ఇబ్బంది పడుచున్నా గ్రాంట్లు పెంచనిదానికి నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

నల్లగొండ మునిసిపాలిటీలో రెగ్యులర్ కమీషనర్‌ను గత నాలుగు నెలలుగా నియమించకుండా ఉన్నదానికి నిరసనగా, మరియు మున్సిపాలిటీలకు ఉద్యోగులకు ప్రొవెన్స్‌లైజ్ చేయనందుకు నిరసనగా.

Sri M.A. Gafoor:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

కర్నూలు పట్టణంలోని, ఇందిరాగాంధీనగర్, జంపాల శివయ్యనగర్, జంపాల నారాయణనగర్, బండిమెట్ట, రోజా, గుమ్మజీగడ్డ తదితర ప్రాంతాలలోని పేదప్రజలకు అవసరమైన మంచినీరు, మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రభుత్వం వైఫల్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

కర్నూలు పట్టణానికి మురికివాడల అభివృద్ధి పథకం క్రింద నిధులు మంజూరులో రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

కర్నూలు పట్టణానికి మంచినీటి సరఫరాకు, సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరీలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

అర్బన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ద్వారా నల్లగొండ పట్టణం పానగల్లులో 162 ఇండ్లు నిర్మించి అక్కడ నీరు, రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయకుండా వున్నందుకు నిరసనగా.

Sri Baddam Bal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాదులోని అన్ని పార్కులను అన్ని క్రీడామైదానాలను అన్ని వసతులతో క్రీడాకారులను ప్రోత్సహించుటకై అభివృద్ధి పరచనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాదులోని అన్ని స్లాటర్‌హౌసును ఆధునికముగా యింతవరకు అభివృద్ధిపరచనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

రాష్ట్రంలోని పబ్లిక్ హెల్త్‌లోని ఖాళీ ఇంజనీర్లను ఖాళీలలో యింతవరకు నియమించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజకవర్గంలోని పురానాపూల్‌నుండి లంగర్‌హౌజ్‌వరకు 100' వెడల్పుగల రోడ్డు యింతవరకు పూర్తిచేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్‌నుండి మాసాబ్‌ట్యాంక్ వయా విజయనగర్ నుండి 80' వెడల్పు రోడ్డును యింతవరకు పూర్తిచేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాదులోని వాటర్‌పైప్‌లైన్స్‌లేని అన్ని మురికివాడలలో (స్లమ్స్) నీళ్లట్యాంకర్స్ లతో నీళ్లు అందించడానికి ఏర్పాట్లు పూర్తిచేయనందుకు నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని బోజగుట్టపైన రిజర్వాయర్ నిర్మించనందుకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్‌హౌజ్ (గోల్కొండ) వార్డులో అండర్‌గ్రౌండ్ పైపులైనును యింతవరకు పూర్తిచేయనందులకు నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకమండలంలోని సబ్జీమండిలో ఎమ్.సి.హెచ్. ద్వారా మినీ మార్కెట్‌ను యింతవరకు నిర్మించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కులీకుతుబ్‌షా అభివృద్ధి సంస్థకు ఈ సంవత్సరానికి 10 కోట్లు బడ్జెట్ కేటాయించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్‌గుట్టపై రిజర్వాయర్ (నీళ్లట్యాంక్) యింతవరకు నిర్మించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్‌హౌజ్ ప్రశాంత్‌నగర్ మరియు బాపునగర్ డిఫెన్స్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్‌లో యింతవరకు డ్రైనేజ్ మరియు రోడ్డులు వేయనందుకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని జియాగూడ ఎమ్.సి.హెచ్ క్వార్టర్స్ మరియు సంజయ్‌నగర్‌లో బి.టి. హాట్‌మిక్స్ రోడ్లను యింతవరకు వేయనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములో రాజ్‌ధార్‌ఖాన్‌పేట్‌నుండి సీతారామ్‌బాగ్ చౌరస్తావరకు యింతవరకు సి.సి. రోడ్డు వేయనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

కృష్ణానుంచి జంటనగరాలకు నాగార్జునసాగర్‌నుండి హైదరాబాద్‌కు త్రాగేనీరు యింతవరకు అందించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని ఎమ్.సి.హెచ్. క్వార్టర్స్, జియాగూడలో ఓవర్‌హెడ్ ట్యాంక్ (నీళ్ల)ను యింతవరకు, మెట్రోవాటర్‌వర్క్స్‌వారు స్వాధీనము చేసుకొని నీళ్ళ కాలనీకి అందించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని జోషివాడలో ఓవర్‌హెడ్‌ట్యాంక్ మెట్రో వాటర్‌వర్క్సువారు వాటర్‌ట్యాంక్ యింతవరకు నిర్మించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని దబీర్‌పురా ఓవర్‌బ్రిడ్జిను యింతవరకు పూర్తిచేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని దారుల్‌షిఫా నుండి కట్టాతలాబ్ 100' రోడ్డు వెడల్పు చేయనందుకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని గుల్జార్‌హౌస్‌నుండి యాకుత్‌పురావరకు 100' రోడ్డు వెడల్పు కార్యక్రమమును యింతవరకు పూర్తిచేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్‌కాలనీనుండి రాయిదుర్గంవరకు వయా టోలీచౌకీ 150' రోడ్డు వెడల్పు కార్యక్రమము యింతవరకు ప్రారంభించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో యింతవరకు హాట్ మిక్స్ రోడ్లను పూర్తిచేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని టప్పాచబుత్రా నుండి ఆసిఫ్‌నగర్‌వరకు సి.సి. రోడ్డు వెడల్పు యింతవరకు పూర్తిచేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని పురానాపూల్‌నుండి వయా జియాగూడా స్లాటర్‌హౌజ్‌వరకు సి.సి. రోడ్డును పూర్తిచేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని చార్మినార్‌నుండి ఫలక్‌నామావరకు 100' రోడ్డు వెడల్పు యింత వరకు పూర్తి చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 201,17,30,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని స్లమ్స్‌లలో డ్రైనేజ్, వాటర్ పైప్‌లైన్స్ రోడ్లు పూర్తిచేయనందుకు నిరసన తెలుపుచున్నాము.

DEMAND No. XXXVI - RURAL DEVELOPMENT - Rs. 761,95,72,000/-.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

For not releasing the funds by the State share from Decemebr 1984 upto 1995 thus virtually stoppage of development works in rural areas.

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని తీవ్రమైన త్రాగునీరు సమస్య పరిష్కరించేటందుకు అవసరమైన నిధులు 1995-96వ సంవత్సరంలో బడ్జెట్‌లో కేటాయించనందుకు నిరసనగా.

B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గము పోడూరు మండలము కొమ్ము చిక్కాల గ్రామ శివారు కాంచనపేటకు మంచినీటి అవసరం రీత్యా నియోజకవర్గం అభివృద్ధి నిధులనుండి 50 వేలు, మాచింగ్ గ్రాంటు 50 వేలు కలిపి మొత్త ఒక లక్ష రూపాయలు మంజూరుకోరినను యింతవరకు జిల్లా అభివృద్ధి అధికారి, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతీరాజ్, నర్సాపురం వర్క్స్ ఆర్డరు యివ్వనందుకు నిరసనగా.

Sri P. Ramayya:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటమండలం శేషయ్యచెరువు గ్రామములో ప్రజలు త్రాగడానికి మంచినీరు లేనందున మంచినీటి పథకమును మంజూరుచేయమని కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri D. Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలము వోడేరు గ్రామనులో ప్రజలకు త్రాగడానికి మంచినీరు లేనందున మంచినీటి పథకము గ్రాంటుచేయమని అనేకసార్లు కోరినను యింతవరకు మంచినీరు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలము చింతదిబ్బ గ్రామపంచాయితీలో ప్రజలకు త్రాగడానికి మంచినీరు లేనందున మినీవాటర్ స్కీము మంజూరు చేయమని కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా ఆచంట నియోజకవర్గములో అగ్నిప్రమాదానికి గురయిన కొంతమందికి కొన్ని గ్రామాలలో ఇందిర అవాసయోజన స్కీము క్రింద గృహాలు మంజూరు చేయమని కోరినను యింతవరకు జిల్లా మేనేజరు హౌసింగ్, ఏలూరు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలము వడ్లవాని పాలెం గ్రామపంచాయతీ గొల్లవానిచెరువులో ప్రజలకు త్రాగడానికి మంచినీరు లేనందున మినీవాటర్ స్కీము మంజూరు చేయమని కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలము జిన్నూరు గ్రామ పంచాయతీ జిన్నూరుపాలెంలో ప్రజలకు త్రాగడానికి మంచినీరు లేనందున మినీవాటర్ స్కీము మంజూరు చేయమని కోరినను యింతవరకు మంజూరుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోడూరుమండలము వేడంగి పంచాయతీ వేడంగిపాలెంలో మంచినీటికొరతగా ఉన్నందున మినీవాటరు స్కీము మంజూరు చేయమని కోరినను యింత వరకు గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పండితవిల్లూరునుండి పోడూరు వరకు (మండలారోడ్డు) రోడ్డు వేయమని కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పోడూరునుండి తూర్పుపాలెంవరకు రోడ్డు అధ్వాన్నంగా పాడయినందున వెంటనే రోడ్డు (జెడ్.పి.రోడ్డు) వేయమనికోరినను అధికార్లు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు నుండి(వయా పెనుమాడా) పాలకొల్లు ఆచంటరోడ్డువరకు రోడ్డు వేయమని కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

**Sri N. Raghava Reddy:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

నోటిఫైడ్ పంచాయతీ ఉద్యోగులకు జీతాలు ప్రభుత్వమే చెల్లిస్తూ, చిన్న పంచాయతీల జీతాలు పంచాయతీలే ఇవ్వాలని నిర్ణయించినదానికి నిరసనగా.

**Sri N. Narasimha reddy:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

నల్లగొండ నియోజకవర్గములోని దోరేపల్లివాగుపై కాజువే, నర్సింగబట్లవాగుపై కాజువే నిర్మించనందుకు నిరసనగా

Sri N. Rammohan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

మంగళగిరి మతిడాలం (గుంటూరు జిల్లా)లో పెనుమాకనుండి కృష్ణాయపాలెం రోడ్డులో 18 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మించినా, సరైన రోడ్డు సౌకర్యము కల్గ చేయులేదు. రోడ్డు కనెక్షను కానందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గములోని మండలరోడ్లు, జిల్లా పరిషత్ రోడ్లు మరమ్మత్తు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గములో నీటి పరిమాణము తగ్గి, త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుచున్నా, శాశ్వత పరిష్కారము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గములోని 97 గ్రామాల్లో ఫ్లోరైడ్ నీరువల్ల ప్రజలు బాధపడుచున్నందువల్ల సెంట్రల్ గవర్నమెంట్ 3.77 కోట్లు మంజూరు చేసినా సర్వేమాత్రమే జరిపి, 97 గ్రామాలకు ఫ్లోరైట్‌నీటిని త్రాగకుండా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గములోని నాగార్జునసాగర్ లింక్ రోడ్డు యాచారంనుండి కందుకూరు మండలము ఉన్న రోడ్డు 27 కి.మీ. దూరము మరమ్మత్తు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కంధుకూర్ మండలములోని దాహూద్‌గూడ గిరిజన తండా గ్రామానికి, 47 సం. స్వాతంత్ర్యానంతరంకూడ రహదారి నిర్మాణములేక గిరిజనులు అవస్థపడుచు, బాధ పడుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మండలములో జబ్బార్‌గూడ గ్రామానికి 47 సం. స్వాతంత్ర్యము తరువాత కూడ రహదారి నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

Sri Kunja Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామాలకు కనీసం మంచినీటి వసతికల్పించకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

భద్రాచలం పట్టణంలో నీళ్లటాంక్ మంజూరయ్యి సుమారు ఒక్క సంవత్సరం గడిచినా ఇంతవరకు పని జరగనందుకు నిరసనగా.

Sri B. Chowhan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 761,95,72,000/- for Rural Development by Rs. 100/-

JRY, IJRY, DRAP, IRDP, EAS లక్ష్య ఉద్దేశించిన గ్రామీణాభివృద్ధికి కేటాయించిన కేటాయింపు సరిపడనందుకు నిరసనగా.

DEMAND No. XLIX - COMPENSATIONS AND ASSIGNMENTS TO LOCAL BODIES AND PANCHAYATI RAJ INSTITUTIONS - Rs.37,83,40,000/-.

Sri K.R. Suresh Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

For not holding Gram Panchayati Elections alongwith Mandal and Zilla Paishad thus loss to exchequer about 70 crores additionally.

Sri Puvvada Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

మెదక జిల్లా కాజలపల్లి పర్సన్ ఇన్‌ఛార్జ్ సర్పంచ్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, JRY అండ్ పంచాయతీ నిధులు, లక్షలాది నిధులు దుర్వినియోగం చేసినందుకు నిరసనగా.

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

మెదక్ జిల్లా శివపేట మండలంలో గోమారం గ్రామ సర్పంచిగారు JRY & PANCHAYATI నిధులు అత్యధికంగా అపహరణ దుర్వినియోగం దుబారావ్యయం చేసిన, సంబంధించిన అధికారులు చర్యలు తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

మెదక్ జిల్లా హతికూర మండలము, తుర్కబాగుపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గారు 5వ సం. పదవీకాలములో JRY & Panchayati నిధులు గోప్యంగా అపహరించినప్పటికీ చర్యలు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

తీవ్రమైన దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం జిల్లాను తుంగభద్ర ప్రాజెక్టు నుండి High-level Canalనిర్మాణము చేసి సస్యశ్యామలం చేయడంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

మెదక్‌జిల్లా నర్సాపూర్ మండలం కేంద్రములలో నర్సాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గారు పంచాయతీనిధులు JRY & పంచాయతీలు దుర్వినియోగం అవకతవకలు చేసినప్పటికీ ఏమీ చర్యలు లేనందున నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

Panchayati Institutions నుండి Special Grameena Abhivridhi (రహదారులు) Grants నుండి (R.M.) 25 కోట్లు గతంలో స్కోన్ను అరికట్టు టకు బదులు తీసికొని ప్రపంచబ్యాంక్ నుండి విడుదలైన డబ్బులు తగు నిధులు ఇవ్వటానికి నిర్ణయము తీసికోనందుకు నిరసనగా.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

కొన్ని జిల్లాలలోని పంచాయతీలకు ప్రత్యేక అభివృద్ధి గ్రాంటులకు అదనపు కేటాయింపులు లేనందున.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండమండలము ములపర్రు గ్రామము పేతానికారి పాలెం, రాజమ్మ చెర్వు, సీతారామునిచెర్వు కాలనీలలో రోడ్లువేయు నిమిత్తము గ్రాంట్లు మంజూరు చేయమని కోరినను యింతవరకు గ్రాంట్లు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలము పూలపల్లి గ్రామపంచాయతీ నేను నివసిస్తున్న యింటివైపు రోడ్డు తారురోడ్డువేయమని అనేకసార్లు కోరినను యింత వరకు తారురోడ్డు వేయనందుకు నిరసనగా.

Sri P. Ramayya:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా వల్లూరునుండి కరుగోరుమిల్లివరకు జెడ్.పి. రోడ్డు.చాలా అధ్వాన్నంగా పాడయినందున యింతవరకు వేయనందుకు నిరసనగా.

Sri D. Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా వల్లూరునుండి భీమలాపురంవరకు జెడ్.పి. రోడ్డు పాడయి బస్సులు ఆగినందున వెంటనే రోడ్డువేయమని కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా గుమ్ములూరునుండి వద్దిపర్రుమీదుగా వల్లూరువరకు జెడ్.పి. రోడ్డు అధ్వాన్నంగా పాడయి బస్సులు ఆగినందున వెంటనే రోడ్డు వేయమని కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పోడూరు మండలం మట్టపర్రు గ్రామపంచాయతీ బొల్లేటిగుంట హారిజనపేటనుండి మట్టపర్రు పాఠశాలవరకు రోడ్డువేయమని కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం జగన్నాథపురం గ్రామపంచాయతీ మంగలిగుంటవద్ద చించినాడ చానల్‌పై బ్రిడ్జి నిర్మాణం వేయమని అనేకసార్లు కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలము అబ్బిరాజుపాలెం పంచాయతీ ఏటిగట్టు ప్రక్కనే హారిజనపేట ప్రజల వారి నిమిత్తం చిన్న బ్రిడ్జి నిర్మాణం చేయమని కోరినను యింతవరకు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటమండలము భీమలాపురం గ్రామపంచాయతీ సాధువు ఆశ్రమము ఏరియావద్ద ఏటిగట్టుప్రక్కనే చిన్నబ్రిడ్జి నిర్మాణంచేయమని కోరినను యింత వరకు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలము వద్దిపర్రు గ్రామపంచాయతీవద్ద తాడేరు డ్రైనుపై కార్టుబ్రిడ్జి నిర్మాణం చేయుటకు గ్రాంటు మంజూరు చేయమని కోరినను యింతవరకు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరిజిల్లా ఆచంటమండలము ఆచంట గ్రామము దొడ్డివారి యిండ్ల వద్ద పంటకాల్వపై బ్రిడ్జినిర్మాణం చేయమని అనేకసార్లు కోరినను యింతవరకు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలము కంచుస్థంభంపాలెం గ్రామము నెంబరువద్ద బ్యాంక్ కెనాల్‌పై ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణముకొరకు శంకుస్థాపన చేసినప్పటికీ యింతవరకు గ్రాంట్లు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం అబ్బిరాజుపాలెం గ్రామపంచాయతీ ఫేముల కాంచనపేట వద్ద బ్యాంక్‌కెనాల్‌పై ఫుట్‌పాత్ బ్రిడ్జినిర్మాణం గ్రాంటు మంజూరు చేయమని కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

ఆచంట మండలం కోడూరు గ్రామము ఉత్తరపాలెం వద్ద బ్యాంక్ కెనాల్‌పై ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తము గ్రాంట్లు మంజూరు చేయమని కోరినను యింతవరకు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట గ్రామము లిమిట్స్ నుండి ములపర్రు లిమిట్స్ వరకు (జె.పి. రోడ్డు) రోడ్డు బాగా పాడయినందున వెంటనే రోడ్డు వేయమని కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం దేవ గ్రామపంచాయతీ ఆఫీసునుండి కొఠాలపర్రు క్రేనుపై కొత్తగా నిర్మించిన బ్రిడ్జివరకు ఎప్రోచ్ రోడ్డు వేయమని కోరినను వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలము దేవ గ్రామము నుండి ఆచంట సిద్ధాంతం రోడ్డువరకు రోడ్డు బాగా పాడయినందున రోడ్డు వేయమని కోరినను (జెడ్.పి. రోడ్డు) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ కొవ్వూరు యింతవరకు రోడ్డు వేయుటకు చర్య తీసికోనందుకు నిరసనగా.

Sri Kunja Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 37,83,40,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలోని పి.ఆర్.పురం యన్.డి.ఓ.గా పనిచేస్తున్న అవినీతికి పాల్పడుతున్నా చర్య తీసుకోనిదానికి నిరసనగా.

## లఘుచర్చ
## రాష్ట్రంలోని కరువు పరిస్థితి మరియు త్రాగునీటి కొరతపై

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డి.ఎల్.రవీంద్రారెడ్డిగారు మాట్లాడండి. కరువు గురించి రెండు గంటలు అలోకేట్ చేయడం జరిగింది మెంబర్స్‌కందరికి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, మీకు తెలుసు. సౌత్-వెస్ట్ మాన్‌సూన్స్ ఆలస్యంగా రావడంవల్ల, వచ్చినవి కూడ చాల వీక్‌గా ఉండటం వల్ల రాష్ట్రంలో జూన్ నుండి ఆగష్టు వరకు వర్షపాతం చాల తక్కువగా ఉంది. దానికి తోడు రిజర్వాయర్స్‌లోకి నీరు రాకుండా పోవడం, భూగర్భజలాలు రీఛార్జ్ కాకుండా, ఇంకిపోవడంవల్ల రాష్ట్రంలో ఊహించని విధంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడి దాదాపు కరువు ఏర్పడింది...

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, కరువు మీద చర్చ జరుగుతుంటే, రెవిన్యూ మినిస్టర్‌గారు హౌసులో లేరు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- రెవెన్యూ మినిస్టర్‌గారు వస్తున్నారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి:- అయిదు నిమిషాలలో వస్తారు. నేను నోట్ చేసుకొంటు న్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కొద్దిగా మైక్ ఇవ్వండి... పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్..

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- డ్రౌట్‌మీద చర్చ జరుగుతుంటూ రెవెన్యూ మినిస్టర్‌గారు ఇక్కడ లేకుండా, బయట ఏమి పనండీ?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కరువు మీద చర్చ జరగాలని మూడు రోజుల నుండి కోరుతున్నాం. ప్రభుత్వానికి అశలు శ్రద్ధ లేదు. ఈ కరువు గురించి ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోవడం లేదు. ముఖ్యమంత్రిగారికి పట్టింపు లేదు. మంత్రిగారికి పట్టింపు లేదు. ఒక్క మంత్రికూడ శ్రద్ధ తీసుకోవడం లేదు. జంటనగరాల్లో మంచినీటికి ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- మంత్రిగారు వస్తున్నారు. ఈ లోపల నేను నోట్ చేసుకొంటాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇదేమి పద్ధతి అధ్యక్షా? ముఖ్యమంత్రిగారిని పిలవండి. రెవెన్యూ మినిస్టర్‌ను పిలవండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి ఇంటరప్ట్ చేయకండి...

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- స్పీకర్ సార్....

శ్రీ కె. బాపిరాజు(అత్తిలి):- ఏంటి?...ఏంటి అధ్యక్షా...నేవు (శ్రీ జి. బుచ్చయ్య చౌదరి నుద్దేశించి) చెప్పేది ఏమిటి? నేవు మాట్లాడావు కదా నిన్న, మొన్న సివిల్ సప్లయిస్ మీద. నేవు ఏంటి మాట్లాడేది? కరువు గురించి నేవు కాదు చెప్పేది...రెవెన్యూ మినిస్టర్ ఎక్కడ?

(ఈ దశలో రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు సభలో ప్రవేశించారు.)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు లేవనెత్తిన సింగరేణి స్ట్రయిక్ గురించే అధికారులతో మాట్లాడుతున్నాను తప్ప వేరే పని మీద లేను. దయచేసి సభ్యులు దానిని అర్థం చేసుకోవాలి. అధ్యక్షా, ఇది మంచి పద్ధతి కాదు. గౌరవ ప్రతిపక్ష స్థానంలో ఉండి ఈ విధంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదు. నేను సింగరేణి కాలరీస్

కంపెనీ వారితో మాట్లాడుతూ ఉండగా, విని వెంటనే ఇక్కడకు వచ్చాను. ఈ విధంగా విమర్శించడం హుందాతనం కాదు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, రెవెన్యూ మినిస్టర్‌గారు వచ్చారు చాలా సంతోషం. అధ్యక్షా, వర్షపాతం లేక తెలంగాణా, రాయలసీమ, కోస్తా జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో దాదాపు కరువు పరిస్థితులేర్పడ్డాయి. రాష్ట్రంలో సౌత్–వెస్ట్ మాన్‌సూన్‌వల్ల 485 మి.మీ. వర్షపాతం నమోదు అయితే, రాయలసీమలో మరి ముఖ్యంగా కడప జిల్లాలో 430 ఎం.ఎం. మాత్రమే పడింది. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే, రాష్ట్రమంతటికీ తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు ఎక్కువగా దెబ్బతిన్నాయని మీ దృష్టికి తీసుకొని రావడంకోసమే. తెలంగాణా ప్రాంతంలో మహబూబ్‌నగర్ జిల్లా రాయలసీమలో అనంతపురం జిల్లా వర్షాభావంవల్ల బాగా దెబ్బ తిన్నాయి. కడప జిల్లాలో మెట్టు బాగా దెబ్బతిన్నాయి. అయితే ఒకటి, ప్రభుత్వం పాత డ్రాట్ మాన్యువల్ కాకుండా, ఏ యే జిల్లాల్లో వర్షం పడింది. ఏ యే జిల్లాల్లో పడలేదో యాక్చువల్‌గా, ప్రాక్టికల్‌గా సర్వే చేయించి, సరైన నిర్ణయాలు తీసుకొని ఉండవలసింది. ఆ నిర్ణయాలు తీసుకోనందుకు బాధగా ఉంది. ఏది ఏమైనా అధ్యక్షా, పడిన దగ్గరే వర్షం పడింది. పడని దగ్గర అసలు పడలేదు. గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ కావడం కాని, వాగులు, వంకలు గాని నిండలేదు.

అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో కాకపోయినా, రాయలసీమ ప్రాంతంలో ఉన్న పరిస్థితికి తోడు తక్కువ వర్షపాతం తోడై విపరీతమైన కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దేశంలో అతి తక్కువ వర్షపాతం వచ్చే ప్రదేశం జైసల్మేర్ అయితే, రాయలసీమలో అనంతపురం జిల్లా. అంతేకాకుండా రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలను కంపేరిటివ్‌గా

11.30 ఉ. తీసుకుంటే తెలంగాణాలోని మహబూబనగరు, నల్గొండ ప్రాంతాలు వర్షపాతం పరంగా కాస్త మెరుగు. రాయలసీమలో ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రైతులు, ప్రజలు అన్ని విధాలు దెబ్బతిన్నారు. దీనికి తోడు ముఠాకక్షలు కూడా కారణమయ్యాయి. అధ్యక్షా, సౌత్‌వెస్ట్ మాన్‌సూన్ సరిగ్గా లేదు. దీని ప్రభావం వల్ల వర్షాలు సరిగ్గా పడలేదనుకుంటే, నార్త్‌ఈస్ట్ మాన్‌సూన్‌లో కూడా ఈవెన్‌గా వర్షాలు పడటం జరగలేదు. అన్‌ఈవెన్‌గా పడటంవల్ల గ్రౌండు వాటర్ రీఛార్జ్ కాలేదు. వర్షపాతం యిలా వుంటే పంటల పరిస్థితి యింకా ఘోరంగా ఉంది. రాష్ట్రంలో దాదాపు 85 లక్షల ఎకరాలకంటే ఎక్కువగా మెట్ట మాగాణి వుంటే 62 లక్షల ఎకరాలలో మాత్రమే పైరు పెట్టడం జరిగింది. గవర్నమెంటు యిచ్చిన నోట్ ప్రకారం దాదాపు 23 లక్షల ఎకరాలలో పంట ఎండిపోయింది. రబీ విషయానికొస్తే దాదాపు 20 లక్షల ఎకరాలలో సాగు కావాల్సి వుంటే యింకా ఎక్కువ మొత్తం ఎకరాలలో సాగు అయ్యింది కానీ రబీలో కూడా పంటల పరిస్థితి బాగాలేదు. అధ్యక్షా, ఖరీఫ్‌లో రాయలసీమలో 5 లక్షల ఎకరాలలో వరి వేయాల్సి వుండగా 3 లక్షల ఎకరాలలో మాత్రమే వేశారు. అయితే 2 లక్షల ఎకరాలు వాటిల్లోనివే ఎండిపోయాయి. మెట్టపైర్లు 50 లక్షల ఎకరాలలో వేయాల్సివుండగా 40 లక్షల ఎకరాలలో మాత్రమే విత్తనాలు వేయడం జరిగింది. అవి కూడా వర్షాలు లేక చెరువులలో వున్న యిరిగేషను సోర్సెస్‌ద్వారా కూడా నీరు అందక ఎండిపోయాయి. అధ్యక్షా, ఈ కరువు, వరదల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ప్రభుత్వం కాంప్రెహెన్సివ్‌గా

లఘుచర్చ: రాష్ట్రంలోని కరువు పరిస్థితి
మరియు త్రాగునీటి కొరతపై:

పరిగణనలోకి తీసుకుని కరువు నివారణ పథకాలు చేపట్టాలని. అదే విధంగా తాత్కాలికంగా కొన్ని పథకాలు చేపట్టాలి. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ఈ కరువు పరిస్థితినిగాని, మంచినీటి పరిస్థితిని గాని సరిగ్గా పరిగణనలోకి తీసుకోకుండా నిర్లక్ష్యం చేసిందని నా అభిప్రాయం. ప్రత్యక్షంగా అది కనబడుతోంది. మంత్రిగారు యిచ్చిన నోట్‌లోనే ఎప్పుడో అక్టోబరు 1994లో ప్రభుత్వం వివిధ జిల్లా కలెక్టర్లకు లేఖలు వ్రాసి పైరుల్లు ఎలా వున్నాయని, ఏ ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా డిక్లేరు చెయాలని కోరినట్లు చెప్పారు. దానికి అనంతపురం, కడప, మెదక్ జిల్లా కలెక్టర్లు మాత్రమే రిపోర్టు పంపేరు. ఏఏ మండలాలను కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేయాలనేది వ్రాశారు. I do not understand why the Government is indifferent and why the Government has not taken any action against the reports sent by the District Collectors at least. మిగతా జిల్లాల కలెక్టర్లు రిపోర్ట్లు పంపించ లేదని, ఈ మూడు జిల్లాలనుంచే రిపోర్ట్లు వచ్చాయని, Please kindly declare them as drought-hit areas. అని రిక్వెస్టు చేయడం జరిగిందని చెప్పడమే తప్ప ప్రభుత్వం చాల ఇన్‌డిఫరెంట్‌గా వుంది. ప్రభుత్వం మేలుకొని రికమెండు చేసిన ఆయా మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. డ్రాటుగా డిక్లేరు చేసే విషయంలో ఎన్నోసార్లు ఈ శాసనసభలో చర్చించుకున్నాం. డ్రాట్ మాన్యువల్ విషయానికొస్తే అది ఎప్పటికో బ్రిటిష్ వాళ్ల హయాములో రూపొందించింది. 'హాండ్ బుక్ ఫర్ మేనేజ్‌మెంట్ ఆఫ్ డ్రాడ్, 1981 గాని, ఫామిన్‌కోడ్ గాని అవుట్ డేటెడ్ అయిపోయి నందువల్ల ప్రజలకు వాటితో మేలు చేయలేము. ఎ.పి.ఎస్.రెడ్డిగారి అధ్యక్షతన కరువు నిర్ధారణకు నూతన విధానాలు అవలంభించడానికి ప్రభుత్వం ఒక కమిటీని 2 సంవత్సరాల క్రితం ఎపాయింటు చేసింది. రిపోర్టు యిచ్చినారనే, రికమెండేషన్సు చేశారనే పేపర్లలో వచ్చింది. మారిన పరిస్థితులకు అనుగుణంగా యిప్పుడున్న పరిస్థితులలో తీసుకోవాల్సిన నిర్ణయాలకు అని అనుగునంగా వున్నాయని మీద్వారా తెలియజేసుకుంటున్నాను అధ్యక్షా, డ్రాటు మాన్యువలులో సగటు వర్షపాతాన్ని తీసుకోవాలని ఉంది. కాని ఈ కమిటీ ప్రపోజ్ చేసింది, పంట పెట్టుబడిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. ఇది చాలా న్యాయమైన రికమండేషను. అలాగే సగటు వర్షపాతం కాకుండా జిల్లాను కూడా యూనిట్‌గా తీసుకోకుండా ప్రతి మండలాన్ని యూనిట్‌గా తీసుకుని వర్షపాతాన్ని దృష్టిలో వుంచుకుని, భూమిలో వున్న తేమను, ఆ సమయాన్ని ఆధారం చేసుకుని కరువు ప్రాంతంగా ప్రకటించాలని మంచి సూచన చేశారు. దీనిని అమలు చేయాలని కోరుతున్నాను. అలాగే ప్రతి మండల హెడ్ క్వార్టర్సులోనూ రెయిన్‌గార్జు పెట్టాలని వారు వారు ప్రతిపక్షంలో ఉండగా కోరారు. దానికి అతీగతీ లేదు. దయచేసి దీనిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను. డ్రాటుగా డిక్లేరు చేయమని, గతంలో ఫామిన్ కోడ్‌గాని, హాండ్‌బుక్ ఫర్ మేనేజిమెంటు ఆఫ్ డ్రాటును దృష్టిలో ఉంచుకుని చేయాలని, అంతే కాకుండా ఎ.పి.ఎస్ రెడ్డిగారి సిఫారసు చేసిన పరిస్థితులను దృష్టిలో వుంచుకుని ఈ 1994-95 సంవత్సరానికి కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను.

11.40 ఉ. | ఇదేకాకుండా డ్రింకింగ్‌వాటర్ గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఉంది భూగర్భజలాలను రాయలసీమ ప్రాంతంలోగానీ, తెలంగాణా ప్రాంతంలో గాన్నీ,

కోస్తాలోని మెట్ట ప్రాంతాలలో గానీ దాదాపు 7, 8 వందల అడుగుల లోతుకు త్రవ్వుతున్నారు. కోస్తాలో వారు ఆర్థికంగా బాగానేవున్నారు కాబట్టి తట్టుకోగలుగుతారు. ఈ రెండు ప్రాంతాలలో అది లేదు. భూగర్భ జలాలను వినియోగించుకోడానికి గత ప్రభుత్వం 5 మంది సభ్యులతో ఒక కమిటీని వేసింది. ఆ విషయాన్ని మంత్రిగారు దృష్టికి తెస్తున్నాను. ఈ భూగర్భ జలాలకు సంబంధించి ఒక నియంత్రణ చట్టం లేనందువలన విచ్చలవిడిగా బోర్లు వేయడం వలన అవి సక్రమంగా లేక త్రాగునీటికి, సాగునీటికి చాలా ఇబ్బంది వచ్చింది. దీనిని అధ్యయనం చేయడానికి ఒక కమిటీ వేశారు. వారు ఈ చట్టాన్ని ఉపయోగించుకొని ఏ విధంగా ఎక్స్‌ప్లాయిటేషన్ లేకుండా చేయగలమో ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. వారు సూచనలు ఇచ్చినా అవి ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. ఇది చాలా ముఖ్యం. ఒక శాసనసభ్యునికి, లేకపోతే ఒక మండలానికి అన్ని బోర్లు ఇచ్చాము తీసుకోండి అనేది మంచి పద్ధతి కాదు. త్రాగునీటికోసం యుద్ధాలు జరగకుండా ఉండడానికి భూగర్భ జలాలను వెలికితీసి ఇన్నిబోర్లు వేసుకోండి అని మనమే ఒక మాట చెప్పడం సమంజసం కాదు. కాబట్టి ఆ కమిటీ రిపోర్టును వెలికితీసి, ఈ సెషన్‌లోనే భూగర్భజలాల నియంత్రణకు సంబంధించిన చట్టాలను తేవాలని కోరుతున్నాను. భూగర్భజలాలు అడుగంటిపోయి మన ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి తేవద్దని కోరుతున్నాను.

ఇక్కడ ఇంకొక విషయం మనవిచేస్తున్నాను. ఒకసారి ప్లానింగ్ కమీషన్ బోర్డ్ మెంబర్ శ్రీ స్వామినాథన్ అనంతపూర్ జిల్లాను, కడప జిల్లాను సందర్శించడం జరిగింది. వర్షపు నీరు వృధాకాకుండా, సబ్‌సాయిల్ వాటర్ పెంచే విధానం గురించి జిల్లా అధికారులతో కూడా వారు చర్చించారు. ఊట చెరువు నిర్మాణం, పూడిపోయిన చెరువులలో పూడిక తీయడం వీలయినంతవరకు పడిన వర్షం నీటిని వేస్ట్ కాకుండా చూడడానికి చిన్న చిన్న చెక్‌డ్యామ్‌లను పెట్టాలని చెప్పడం జరిగింది. దీనిని కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

డ్రింకింగ్ వాటర్ గురించి చెప్పవలసి వస్తే, ఇప్పుడు మనం విచ్చలవిడిగా బోర్లు వేస్తున్నాము. కరువువస్తే, వర్షాభావ పరిస్థితి వుంటే ఏదో ఇన్ని కోట్లు కేటాయిస్తే సరిపోతుంది అనుకొని ఆలోచిస్తున్నాము. అక్కడ పులివెందల కానిస్టిట్యూయెన్సీలో చిత్రావతి నది వద్ద రిజర్వాయరు ఏర్పాటుచేసి, నీరు సరఫరా చేయడం జరుగుతోంది. అలాగే కడప జిల్లాలో కుందు నది, పెన్నానది ఉన్నాయి. ఈ నదీపరివాహక ప్రాంతాలలో కూడా అదేవిధంగా చేస్తే బాగుంటుంది.

బోర్లు వేసేప్పుడు క్రిందికి వెళ్ళినకొద్దీ ఫ్లోరెన్ వాటర్ వస్తుంది. దీనివలన చాలా అనర్థాలు ఉన్నాయి. కాబట్టి నదీ పరివాహక ప్రాంతాలలో బోర్లు వేసి అక్కడ నుండి సరఫరా చేయాలని కోరుతున్నాను. తాత్కాలిక ఉపశమనం కోసం నాలుగయిదు మందికి మేలు చేసేకన్నా దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద, ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్.ద్వారా గానీ, మినిమం నీడ్స్ ప్రోగ్రాంద్వారా గానీ డైవర్ట్ చేసి, శాశ్వత పథకాలకు రూపకల్పన చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇంకొక బాధాకరమయిన విషయం మనవిచేస్తున్నాను. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలోనూ, కోస్తాలోని మెట్టప్రాంతాలలోనూ చాలామంది వ్యవసాయకూలీలు పనిలేక మైగ్రేట్ అవుతున్నారు. మరి జె.ఆర్.వై. ద్వారాను, ఇ.ఏ.ఎస్.ద్వారాను ఫండ్స్ ఇస్తున్నామని చెబుతున్నారు. ఇ.ఎ.ఎస్.గానీ, ఇన్సెంటివ్ జెఆర్‌వై గానీ కొన్ని ప్రాంతాలకే పరిమితం అయినప్పటికీ, జె.ఆర్.వై. మాత్రం అన్ని ప్రాంతాలకూ ఉంది. ఎం.ఎం.టి. ఉన్నా కొన్ని ప్రాంతాలకే పరిమితమై ఉంది. గత ప్రభుత్వం, ఎక్కడయితే గ్రామీణ ఉపాధి పథకాలు అమలు జరగలేదో అక్కడ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ అని పెట్టారు. ఈ వర్షాభావ పరిస్థితులు ఏర్పడినచోట ఆ కూలీలకు ఈ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ కంటిన్యూ చేయండి. నీటి సమస్య గురించి నేను ముందే చెప్పినట్లుగా తాత్కాలిక ఉపశమనం కాకుండా, సెంట్రల్ గవర్నమెంట్ వారి 'కెలామిటీ పండ్'కు మనం ఇచ్చే డబ్బు కూడా కలిపి కాంప్రహెన్సివ్‌గా తక్కువ వర్షపాతం కలిగిన మహబూబ్‌నగర్, అనంతపూర్, కడప ప్రాంతాలలో శాశ్వతంగా మంచినీటి కొరతను నివారించడానికి ప్రయత్నించండి. అక్కడ వర్షపాతం తక్కువ ఉంది. ఇది ఏదో రాజకీయంగా కొంతమందికే ప్రయోజనం వచ్చే విధంగా అనడం కాదు. రికార్డులు వున్నాయి. స్టాటిస్టిక్స్ వున్నాయి. రాయలసీమ మొత్తం 4 జిల్లాలలో కలిపి 1.92 లక్షల హెక్టార్లు సాగుకావలసి ఉండగా, 1.16 లక్షల హెక్టార్లలో మాత్రమే వేసినట్లుగా నోటులో ఉంది. కోస్తా ప్రాంతంలో శ్రీకాకుళం జిల్లాను చూస్తే – నేను శ్రీకాకుళం జిల్లాకు వ్యతిరేకిని కాదు. 2.20 లక్షల హెక్టార్లలో నార్మల్‌గా వారు సాగుచేయడం జరుగుతోంది. అంటే రాయలసీమ నాలుగు జిల్లాలలో కలిపి ఆ ఒక్క జిల్లా అంత ఉంది. శ్రీకాకుళంలో సగటు వర్షపాతం ఎక్కువ ఉంది. ఈ జిల్లాలలో తక్కువ ఉంది. కాబట్టి సగటు వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకొని మీరు ఖర్చు పెట్టే డబ్బు రెయిన్‌ఫెడ్ ఏరియాలకు త్రాగునీటికి గానీ, సాగునీటికి గానీ ఖర్చు పెట్టాలని కోరుతున్నాను.

11.50 ఉ. ఇక పంటలు విషయానికివస్తే, గవర్నమెంటు ఇచ్చిన నోట్‌లో సత్యదూరమైన కామెంట్స్ కొన్ని చేశారు. ఇప్పుడు రబీలో పంటలపరిస్థితి బాగా ఉందని చెప్పారు. మనం ఈమధ్య జరుగుతున్న 20రోజుల సమావేశాల చర్చలలో ఏ ఏ ప్రాంతాలలో పైర్లు ఎండి పోయాయి. ఎక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయి అని చెప్పుకున్నాము. హెచ్.ఎల్.సి., కె.సి.కెనాల్, ఎల్.ఎల్.సి. గురించి కూడా చెప్పడం జరిగింది. గవర్నమెంటు నోట్‌లో కూడా చెప్పారు. దాదాపు రబీలో హెచ్.ఎల్.సి., కె.సి.కెనాల్, ఎల్.ఎల్.సి. క్రింద రెండు లక్షల ఎకరాలలో వరి పైరు పెడితే 1.4 లక్షల ఎకరాలలో పంట ఎండిపోయింది. మనం ఓవరాల్‌గా తీసుకున్నప్పుడు సాగు చేయవలసిన 85 లక్షల ఎకరాలలో ఖరీఫ్‌లో 23 లక్షల ఎకరాలు ఎండిపోయింది. 65 లక్షల ఎకరాలలో మాత్రమే వరి పైరు కాని, మెట్టపైరు కాని సాగు చేయడం జరిగింది. రబీలో కూడా దాదాపు అదే పర్సెంటేజ్ – 70 శాతం ఎండి పోయిన పరిస్థితి ఉంది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని, మొత్తం రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో పంట దెబ్బ తింది కాబట్టి కరువుగా డిక్లేర్ చేయడం. ముఖ్యంగా ఆ రిపోర్టులు వచ్చిన మూడు జిల్లాలలో. రాష్ట్రంలో మిగతా ప్రాంతాలలో ఎందుకో కలెక్టర్లు రిపోర్టులు పంపించలేదు. బహుశా ఈ పాటికి వచ్చే ఉంటాయని అనుకుంటున్నాను. అది డిక్లేర్ చేయడమే కాక నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మీకు

తెలుసు, పెచ్.ఎల్.సి., కె.సి.కెనాల్, ఎల్.ఎల్.సి. ప్రాంతాలలో, తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో బావులలో నీరు లేక చాలా మేరకు పంటలు ఎండిపోయాయి. దాదాపు Seventy per cent of the crops withered away. రిపోర్టులలో నష్టం జరిగిందని ఉంది. ఈ నష్టానికి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుకుంటున్నాను. (1) కడప, అనంతపూర్, మెదక్ జిల్లాలకు సంబంధించి ఆల్రెడీ రిపోర్టులు అందాయి కాబట్టి, రిపోర్టులు అందిన మేరకు On the floor of the House, I request the Revenue Minister to declare them as drought hit.(2) రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో రిపోర్టులు వచ్చి ఉన్నాయి. కాబట్టి వాటిని కూడా పరిశీలించి కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేయడం, (3) పంట ఎక్కడైతే బాగా నష్టం జరిగిందో, ఆ పంటను అంచనా వేసి, వీలైనంత వరకు నష్టపరిహారం రైతులకు ఇప్పించాలి. (4) డ్రింకింగ్ వాటర్ స్కీమ్సుతో రాజకీయ కారణాలతో సంబంధం లేకుండా, రెయిన్ఫాల్ను బట్టి ఈ నిధులను అన్నిటిని సమీకరించి, ఎక్కడైతే ఇబ్బంది ఉందో, అక్కడ శాశ్వతంగా మంచి నీటికి ఇబ్బందిలేకుండా చేయాలని కోరుకుంటూ, ప్రభుత్వంవారికి ఇవి అన్నీ తెలిసినా కూడా సరియైన సమయంలో నిర్ణయం తీసుకోక సాగు నీరుకు కాని, త్రాగు నీటికి కాని ఏర్పడిన ఇబ్బంది గుర్తించలేనందుకు నేను తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాను. ఇప్పుడైనా ప్రభుత్వం తప్పకుండా ఈ నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామకృష్ణ(అనంతపూర్):- అధ్యక్షా, రాష్ట్రంలో కరువు వాతపడి లక్షలాది మంది ప్రజలు పడుతున్న కష్ట సుఖాలు గురించి ఇంత ఆలస్యంగా అయినా సరే చెప్పుకోడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రాయలసీమ జిల్లాలలో అనంతపురం, కర్నూలు, కడప, అదే విధంగా తెలంగాణా జిల్లాలలో మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, కరీంనగర్, రంగారెడ్డి, వరంగల్లు జిల్లాలలో, అదే విధంగా సర్కారు జిల్లాలలో కొన్ని మెట్ట ప్రాంతాలలో కూడా అత్యధిక మండలాలు కరువు వాతకు గురైన విషయం ప్రభుత్వానికి తెలుసు. ఇందులో కొన్ని మండలాలలో గత సంవత్సరం కూడా కరువుకు గురి అయి ఇబ్బందులు పడడం జరిగింది. ఈ సందర్భంగా పోయిన సంవత్సరం కూడా మహబూబ్‌నగర్ జిల్లాలో 61 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు తప్ప సక్రమంగా సహాయక చర్యలు చేపట్టకపోయినందువల్ల వేలాదిమంది జిల్లాకు చెందిన వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

త్రాగునీటి సమస్యకు వస్తే, దాదాపు 250, 300 అడుగుల లోతు బోర్లు వేసినా, నీరు దొరకని పరిస్థితి ఉంది. హరిజనులకు, గిరిజనులకు బోర్లు వేస్తే, ఆ బోర్లకు ఇప్పటికీ కరెంటు సప్లయి చేయకపోవడంవల్ల పంటలు పెట్టుకోలేని పరిస్థితి ఆ జిల్లాల నుంచి వచ్చిన శాసన సభ్యులందరికీ తెలుసు. అదే విధంగా నల్గొండ జిల్లాలో దేవరకొండ, మునుగోడు, రామన్నపేట, నల్గొండలలో సాగునీటి వనరులు లేనందువల్ల అవి కరువువాత పడ్డాయి. పైర్లు ఎండిపోయాయి. త్రాగడానికి కూడా ఫ్లోరైడ్ నీరు ఉన్నందువల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ జిల్లాలోనూ అదే పరిస్థితి.

ప్రభుత్వంవారు మెదక్ జిల్లాలో ఉన్న 45 మండలాలలోనూ కరువు పరిస్థితులు ఉన్నాయని చెబుతున్నారు. కలెక్టరుగారు రిపోర్టు పంపించడం కూడా జరిగింది. ఇంత దారుణమైన కరువు పరిస్థితులున్న తెలంగాణా ప్రాంతాలలో వడగండ్లవాన కురిసినందువల్ల రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. కడప జిల్లాలో దాదాపు 41 మండలాలలో కరువు వుందని జిల్లా కలెక్టరు రిపోర్టు పంపించారు. కడప జిల్లాలో దాదాపు లక్షలాది ఎకరాలలో పంటలు పెట్టారు. పెట్టిన పంటలు ఎండిపోవడం జరిగింది. రబీ క్రాప్ క్రింద వేసిన పొద్దు తిరుగుడు పువ్వు పంట ఎండిపోవడం జరిగింది. పశుగ్రాసం కొరత ఎక్కువగా ఉంది. కె.సి.కెనాల్ క్రింద – మీకు తెలుసు, కె.సి. కెనాల్ ఆధునీకరణ వల్ల మొదట పంట పెట్టే అవకాశం లేదు. రెండవ పంటలో టెయిల్ ఎండ్ ల్యాండ్స్‌కు సక్రమంగా నీరు రాకపోవడం వల్ల పంట ఎండిపోయింది.

అదే విధంగా కర్నూలు జిల్లా గురించి మంత్రిగారి ప్రకటనలో ఏమీ లేదు. కర్నూలు జిల్లాలో ఆలూరు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, ద్రోణాచలం ప్రాంతాలలో కరువు తీవ్రంగా ఉంది. బి.వి.మోహన్‌రెడ్డిగారు ఎమ్మిగనూరు నుంచి వచ్చారు. వారికి బాగా తెలుసు. ఈ ప్రాంతాలలో ఇంత తీవ్రమైన కొరత ఉన్నప్పటికీ మంత్రిగారు రిపోర్టులో అది పేర్కొనలేదు; అని నేను మనవిచేస్తున్నాను. నేను కూడా కర్నూలు జిల్లా ప్రాంతం వాడినే. 300 అడుగుల లోతు వేసినా పత్తికొండ తదితర ప్రాంతాలలో నీరు పడడం లేదు. వేలాది మంది కర్నూలు జిల్లాకు చెందిన వ్యవసాయ కూలీలు ఇదే హైదరాబాదు నగరంలో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. మా ఒక్క ఊరి నుంచే దాదాపు వెయ్యి మందికి పైగా వ్యవసాయ కూలీలు బిల్డింగులు కడుతూ అందులో పనిచేస్తున్నారు. అటువంటి దారుణమైన పరిస్థితులున్న కర్నూలు జిల్లా గురించి మంత్రిగారు రిపోర్టులో చెప్పలేదు. జిల్లా కలెక్టర్ల నుంచి రిపోర్టులు తెప్పించి అక్కడ ఉన్న పరిస్థితులను గమనించి వాటిని కూడా కరువు ప్రాంతాలుగా ప్రకటించడానికి పూనుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనంతపురం జిల్లాలో మాకు ఎప్పుడూ కరువే. ఏ సంవత్సరం పంట పండుతుందో ఎవ్వరికీ తెలియదు. సౌత్ వెస్ట్ మాన్‌సూన్ 296 మి.మీ. వర్షపాతం రావలసి ఉండగా 128 మి.మీ. వర్షపాతం కురిసింది. దాదాపు 63 మండలాలకు గాను, 58 మండలాలలో మైనస్ రెయిన్‌ఫాల్ ఉందని జిల్లా కలెక్టరు తెలియజేయడం జరిగింది. స్వయానా మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో హిందూపురం మండలంలో కనీస మాత్రమైనా, సగం పంట కూడా పండలేదు. మా జిల్లాలో దాదాపు 17 లక్షల ఎకరాలలో వేరుశనగ పంట వేస్తున్నారు. ఒక హెక్టారుకు 988 కిలోల పంట పండవలసి ఉండగా, హిందూపూర్‌లో 150 కిలోలు మాత్రమే పంట పండుతోందని చెబుతున్నారు. అదే విధంగా మంత్రి పరిటాల రవీంద్రగారి ఊరు చిన్న కొత్తపల్లిలో ఈనాడు 988 కిలోలకుగాను, 143 కిలోలు మాత్రమే పంట పండుతోందని చెబుతున్నారు. అనంతపురం జిల్లాలో 126 కిలోలు మాత్రమే, అంటే పండాల్సిన దాంట్లో 86, 87 శాతం మైనస్ పంట పండుతోంది. ఇంత దారుణమైన, తీవ్రమైన కరువు పరిస్థితులు ఉంటే ఈ రోజు వరకు కూడా ఎటువంటి సహాయక చర్యలూ చేపట్టలేదని చెప్పడానికి చింతిస్తున్నాను.

ఎందుకంటే, అనంతపురం జిల్లాలో దాదాపు 3,000 చెరువులు ఉంటే ఏ ఒక్క చెరువులో కూడా కనీసం 15 రోజులకు అవసరమైన నీరు రాలేదు. అదే విధంగా బావులు ఎండిపోయాయి. అక్కడక్కడ బోర్లదగ్గర నీరు ఉంటే, ఆ బోర్లకు కరెంటు సక్రమంగా లేనందువల్ల ఆ బోర్ల వద్ద పంట పెట్టుకోలేని పరిస్థితి ఉంది. మన ముఖ్యమంత్రిగారు, చంద్రబాబునాయుడుగారు పదే పదే ప్రకటనలు చేశారు. అసెంబ్లీలో ఎం.ఎల్.ఎ లు అందరికీ ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌లో రోజుకు 14 గంటలు ఫీడర్స్ క్రింద కరెంటు వస్తుందని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా అనంతపురం జిల్లాలో ఏ ఒక్క ఫీడర్స్‌లో 13 గంటలు కరెంటు రావడంలేదు. అందువల్ల వేలాది ఎకరాలలో పంటలు ఎండి పోయి రైతులు ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా అనంతపురం జిల్లాలో ఒక్క హెచ్.ఎల్.సి. మాత్రమే ఉంది. దాని క్రింద లక్ష ఎకరాలలో పంట పెట్టుకోవలసి ఉండగా విద్యుత్ కొరత కారణంగా పంట రాని పరిస్థితి ఉంది. రెండవ పంటకు నీరు ఇవ్వకుండా
12.00 మ. ఫిబ్రవరి రెండవతేదీకి బందీచేయడంవల్ల మొత్తం లక్ష ఎకరాలు పంట నష్టపోయారు రైతులు ఈరోజు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. వేలాదిమంది వ్యవసాయ కూలీలు ఇతరప్రాంతాలకు వలసవెళ్లడం జరుగుతోంది. పశువులకు పశుగ్రాసం లేనందువల్ల వేలాది పశువులు గోరంట్ల సంతలో అమ్మితే వాటన్నింటినీ కర్నాటక మార్కెట్‌కి తరలించారు. రైతుల కళ్ల ఎదురుగానే ఆ పశువులను కొని వాటి కాళ్లు నరికేసి లారీల్లో తీసుకువెళుతూ ఉంటే రైతులంతా విలపిస్తున్నారు తప్ప ప్రభుత్వంవారు ఎవరూ పట్టించుకునే పాపాన పోలేదని మనవిచేస్తున్నాను. గతంలో వ్యవసాయ కూలీలకు ఏమైతే ఉపాధి హామీ పథకాలు చేపట్టారో వాటన్నింటినీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నిలిపి వేశారు. ఈనాడు అంతో ఇంతో సత్యసాయిబాబా పుణ్యాన అయినా పనులు జరుగుతున్నాయి తప్ప ప్రభుత్వం ఉపాధి హామీ పథకాలను చేపట్టకుండా నిలిపివేశారు. ఇప్పటికీ వారి వద్ద కోటి రూపాయలు ఉన్నాయని చెబుతున్నారు. 20వ తేదీ నుండి పనులు ప్రారంభిస్తామన్నారు. అవి కూడా ప్రారంభిస్తారో లేదో అనే అనుమానం మాకుంది. రైతులు, వ్యవసాయ కూలీలు ఇబ్బంది పడుతూ ఉంటే, మరో వైపు బ్యాంకులు, ఇతర సొసైటీలు వీరి వద్దకు వెళ్లి అప్పులు కట్టమని లేదా బలవంతంగా జప్తు చేస్తామని బెదిరిస్తున్నారు. ఇంత దారుణమయిన పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితి గత 10 సంవత్సరాలలో ఎప్పుడూ లేదని తమద్వారా మనవిచేస్తున్నాను. అన్నిచర్యలు చేపడతామని ప్రభుత్వం చెబుతోంది. మంచినీటి సమస్య తీరుస్తామంటున్నారు. ముఖ్యమంత్రి రామారావుగారు జిల్లాకు ఒకటిన్నర కోటి రూపాయలు, మహబూబ్‌నగర్‌లాంటి జిల్లాకు రెండుకోట్ల రూపాయలు మాత్రమే ప్రకటించడం జరిగింది. కానీ మంచినీటి సమస్య చాలా దారుణంగా ఉంది. గుంతకల్ పట్టణంలో 8 రోజులకోసారి నీరు విడుదల చేస్తున్నారు. అనంతపురం పట్టణంలో 3 రోజులకోసారి నీరు దొరకడం గగనంగా ఉంది. తిరుపతి పుణ్యక్షేత్రంలో కళ్యాణి డ్యాంలో నీరు అయిపోతుంది కాబట్టి అక్కడ నీరు ఉండదని చెబుతున్నారు. నా నియోజకవర్గం అనంతపురానికి 15 కి.మీ. దూరంలో ఉన్నా, త్రాగడానికి మంచినీరు దొరకకపోతే నెలలపాటు కలెక్టర్ చుట్టూ, ఎం.పి. చుట్టూ, ఎం.ఎల్.ఎ. చుట్టూ తిరిగినాసరే అక్కడ

బోర్ వేయడానికి ప్రయత్నం చేయడం లేదు. అనంతపురం 5 కి.మీ దూరంలో మన్నేల్ అనే గ్రామంలో బోర్ వేయమని 20 రోజులపాటు కలెక్టర్‌ని, పంచాయతీరాజ్ ఎస్.ఇ.ని. అడిగాము. నేను కూడా చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా బోర్ వేయడానికి డబ్బు లేదని చెబుతున్నారు. మన్నేల్‌లో 3,000 మంది జనాభా ఉంటారు ఆ గ్రామంవారు ఏమీ కోరడం లేదు. 3,000 జనాభా ఉన్నాము. బోర్స్ లేవు కాబట్టి రోజుకు రెండు ట్యాంకర్స్ పంపమని కలెక్టర్‌గారికి చెబితే ఒక ట్యాంకర్ మాత్రమే పంపుతున్నారు. ఇక్కడ కూర్చుని ఏమైనా చెప్పవచ్చుకానీ అక్కడకు వెళితే పరిస్థితి తెలుస్తుంది. 3,000 మంది జనాభాకు రెండు ట్యాంకర్స్ ఒక రోజుకు పంపమని చెబితే పంపలేని దుర్భరమయిన పరిస్థితి ఈనాడు ఉంది అని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఒకటిన్నర కోటి రూపాయలలో రు.35,00,000/- మాత్రమే డబ్బు రిలీజు చేశామని చెబుతున్నారు. పోయిన సంవత్సరం రు.90,00,000/- మంచినీటి కోసం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇస్తే రు.95,00,000/- వరకూ పనులు అక్కడ చేశారు. ఇప్పుడు వాటికి డబ్బులు చెల్లించలేదు. ఈ ఒకటిన్నర కోటి రూపాయలు వస్తే ఆ పాత బాకీ రు. 95,00,000/- చెల్లిస్తే ఇంక డబ్బు ఏమి ఉంటుంది అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఐదారు కోట్లరూపాయలతో అయినా జిల్లాలోని మంచినీటి సమస్యను పరిష్కరించాలి. ఎక్కడయితే బోర్స్ వేయడానికి అవకాశం ఉందో అక్కడ బోర్స్ వేసినా నీరు లేని పరిస్థితిలో తాత్కాలికంగా ట్యాంకర్స్ ద్వారా నీటిసప్లయి చేయాలి. కనీసం వాటికయినా చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. జనవరి మూడవ తేదీనాటికి ప్రభుత్వానికి రిపోర్ట్స్ పంపారు. ఇప్పటికి 3 నెలల 16 రోజులయ్యింది కలెక్టర్‌గారు పంపిన రిపోర్ట్ పక్కన పెట్టి ఈనాడు కరువు ప్రాంతాలుగాప్రకటించకుండా ఉండడం అనేది వెనుకబడిన ప్రాంతాలపట్ల, కరువు ప్రాంతాల పట్ల, ప్రజల పట్ల ప్రభుత్వం వైఖరి అర్థమవుతుంది. ఇప్పటికే ఎంతో ఆలస్యం అయ్యింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెవెన్యూ మంత్రి కమతం రామిరెడ్డిగారు వచ్చి రెవ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. కొన్ని చర్యలు చేపడతామని చెప్పారు. అవి జరగలేదు. ఇప్పుడు కలెక్టర్ రిపోర్ట్ ఇచ్చి 3 నెలల 16 రోజులయినా అతీగతీ లేదు. మొన్ననే రూరల్ డెవలప్‌మెంట్ కమీషనర్ ఏ.కె. గోయల్‌గారు వచ్చారు. వారు వచ్చినప్పుడు నేను, మిత్రులు తెలుగుదేశం ఎం.ఎల్.ఎ., ఎం.పి. అందరం ముక్త కంఠంతో ఈ పరిస్థితుల గురించి వివరించడం జరిగింది. ఎప్పుడూ కరువు పీడిత ప్రాంత ప్రజలుగా మేము ఉండకుండా ఉండాలంటే సరయిన చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం ఏదయినా ప్రకటిస్తుందో దానిని సక్రమంగా అమలు జరపాలని కోరుతున్నాను. ప్రధాన మంత్రిగారు పి.వి. నరసింహారావుగారు కడప జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు పంటల భీమా పథకాన్ని మండలం ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి మొత్తం అన్ని చోట్ల వర్తింప చేస్తామని చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే అది చేస్తేనే తప్ప ఈ ప్రాంత ప్రజలకు లాభం లేదు. కరువు వచ్చిన 4 నెలల తరువాత ప్రకటించి తరువాత నెలయ్యాక వర్షాలు వచ్చినప్పుడు ఒకటో, రెండో కోట్లు ఖర్చు పెట్టమని ప్రకటించామని చెబితే రైతుల పరిస్థితులు బాగుపడవు. ప్రధానమంత్రి వద్దకు రాష్ట్రప్రభుత్వం తరఫున వెళ్ళి ఈ పంటల భీమా పథకాన్ని మండలాన్ని ఒక యూనిట్‌గా ఏర్పాటుచేసి అందులో కురిసిన వర్షపాతం, పండిన పంటను, పంటకు పెట్టిన పెట్టుబడిని దృష్టిలో పెట్టుకొని

అన్నీ కాలిక్యులేట్ చేసి పంటల భీమా పథకం వర్తింపచేయడానికి చర్యలు చేపట్టవలసిందిగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఏ.వి ఎస్. రెడ్డిగారు రిపోర్ట్ ఇచ్చారు. డ్రౌట్ ప్రూఫ్ అవుట్‌డేటెడ్. దీనివల్ల 4 మూటల వేరుశనగ పండితే వీరికి పంట పండిందని చెబుతారు. వర్షపాత విషయంలో కూడా ఒకవైపు 900 మిల్లీ మీటర్లు, 1000 మి.మీటర్లు సగటు వర్షపాతం ఉంటుంది. కానీ మాకు సగటు వర్షపాతం 490 మిల్లీమీటర్లు. మాకు 400 మిల్లీ మీటర్లు వర్షం పడినా పంట రాదు. ఎ.వి.ఎస్.రెడ్డిగారు రిపోర్ట్ పంపారు. అది సభ ముందు ఉంచాలని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను

12·10 మ. త్రాగునీటి గురించి డబ్బు కేటాయించాలి. అంతేకాకుండా మా ప్రాంతం రైతులకు రేషన్ కార్డ్స్ ఇచ్చి రెండు రూపాయల కిలో బియ్యం ఇవ్వాలని కోరుతున్నాను. కరువు ప్రాంతముగా ప్రకటించిన గ్రామాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులకు ఇచ్చిన ఋణాల వసూలు ఆపుచేసి ఈ సంవత్సరం మాఫీ చేయాలని కోరుతున్నాను. పశుగ్రాసం గురించి లక్షల రూపాలయలు ఇస్తే రిపోర్టు. డెల్టా ఏరియాలలో ఎక్కడైతే వరి బాగా పడుతుందో అక్కడ నుండి రైల్వే వ్యాగన్లతో తరలించి ప్రతి మండల హెడ్ క్వార్టర్స్‌లో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఉచితంగా వారికి సప్లయి చేస్తేనే పశువులు బ్రతికే అవకాశం ఉంటుంది. అలా కాకపోతే రైతులు వర్షాలు పడ్డప్పుడు సేద్యం చేసుకోవడానికి పశువులు ఉండవని చెపుతున్నాను. వృద్ధులకు, వితంతువులకు, వ్యవసాయ కూలీలకు ఎవరైతే పెన్షన్ గురించి అప్లయిచేశారో మిగతా జిల్లాల వారితో పోటీ పెట్టకుండా ఈ కరువు ప్రాంతాలలోని వారికి పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ముఖ్యంగా మా అనంతపురం జిల్లాలో అయిదు లక్షల మంది వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. వారు పనులుచేయడానికి సిద్ధంగా ఉన్నారు. అలాగే శ్రీ సత్యసాయి బాబాగారు కొన్ని పనులు కల్పిస్తున్నారు. కనీసం రెండులక్షల మందికైనా మన ప్రభుత్వం రాబోయే వంద రోజులలో వారికి పనులు కల్పించాలని కోరుతున్నాను. కరువు నిధులు విడుదల చేయడంలో జాప్యం జరుగుతోంది కాబట్టి వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విత్తనాలు, ఎరువులు కొనడానికి రైతుల వద్ద డబ్బులు లేవు కాబట్టి ప్రభుత్వం ఋణాలు మంజూరు చేసి సబ్సిడీ రేట్లపైన నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాల్సిన బాధ్యత ఉందని మనవిచేస్తున్నాను. కరెంటుకి సంబంధించి చంద్రబాబు నాయుడుగారు పదే పదే 13 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని చెపుతున్నారు. ఇస్తారో లేదో తెలియదు కానీ కరెంటు ఇస్తారని నేను చెప్పినప్పుడు అక్కడ వారు నమ్మే పరిస్థితులలో లేరు. కరెంటు సక్రమంగా లేక బోర్స్ ఎండిపోయినాయి. నష్టపోయిన రైతులకు కనీసం కరెంటు బిల్లు మాఫ్ చేయడానికైనా ప్రభుత్వం ఒప్పుకోవాలని మనవిచేస్తున్నాను. క్రాప్ లోన్స్ ఎక్కడైతే బ్యాంకులలో తీసుకొన్నారో వాటిని మాఫీ చేయాలి. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో మూడు జిల్లాలు మాత్రమే కరువు ప్రాంతాలని ప్రకటించారు. ఇతర ప్రాంతాలలో కూడా కరువు ఉంది. వాటిని కూడా ఈ హౌస్‌లో ప్రకటించాలని కోరుతున్నాను. కరువు పీడిత ప్రాంతం అయిన మహబూబ్‌నగర్, ఇతర తెలంగాణా జిల్లాలలోని కర్నూల్‌ని

వదిలి పెడితే న్యాయం జరుగదు. కాబట్టి వెంటనే రిపోర్ట్సు తెప్పించుకొని ఆ జిల్లాలో ఏ ఏ మండలాలలో కరువు ఉందో వాటిని కూడా కరువు మండలాలుగా ప్రకటించాలి. ఇప్పటికే చాలా ఆలస్యం జరిగినందున రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామాలకు వెళితే ఆ సిబ్బందిపై దాడి చేస్తున్న సంఘటనలు ఉన్నాయి ఇక ఆలస్యం జరిగితే మీకు కూడా మరొక మార్గం లేదు. నేనే కాదు ప్రజా ప్రతినిధులు గ్రామాలకు వెళ్ళి తిరిగే పరిస్థితి లేదు. మేము ఎం.ఎల్.ఎ.గా ఉన్నాము కాబట్టి అసెంబ్లీలో ధర్నా చేసే పరిస్థితి వస్తుంది. వెంటనే ప్రభుత్వంవారు కరువు ప్రాంత ప్రజలపై ప్రత్యేక శ్రద్ధ వహించి కరువు ప్రాంతాలుగా ప్రకటించి, సరైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, కరువు సమస్యపైన మన రెవిన్యూశాఖ మంత్రిగారు ఇచ్చిన లెక్కల నివేదిక ఒక లెక్కల భాండాగారముగా మాత్రమే ఉంది కానీ వాస్తవాన్ని ప్రతిబింబించే విధంగా ఏమి చర్యలు తీసుకొన్నారో చెప్పేవిధంగా లేదు. తెలంగాణాలో ఒక సామెత ఉంది. పట్వారీలు పహాణీలు వ్రాస్తారు. భవచే కిల్లతే బారిష్ ఇస్ సాల్, తాలాబ్ లోనికి కాఫీ నీరు రానందున గుత్తాగా ఉంచన్నైనది అని వ్రాస్తారు. అంటే ఆ రకంగా ఉంది అని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. దాని అర్థం తెలుగులో సంవత్సరం వర్షాలు లేక చెరువులలోకి రానందున చాలినంత నీరు రానందున ఉత్తగా ఖాళీగా ఉంచడం జరిగింది. అది మొత్తం సారాంశం చూస్తే కనిపిస్తుంది. అన్నపూర్ణ అని పిలువబడే ఈ రాష్ట్రం ఇటీవల తరచుగా కరువుకి గురౌతోంది. గత మూడు సంవత్సరాలలో దారుణమైన క్షామానికి గురైనది. మూడు జిల్లాలకు మాత్రమే కరువు వచ్చిందని చెప్పారు. దీనిని చూస్తే క్షామం పట్ల ఎంత బాధ్యత ఉందో అర్థమౌతోంది. గవర్నమెంట్‌కి ఏజంటుగా వ్యవహరించాల్సిన కలెక్టర్ జిల్లాలు వరుసగా మూడు సంవత్సరాల నుండి కరువుకి గురౌతూ ఉంటే నిద్రపోతున్నారా? అని అడుగుతున్నాను. ఈ విషయం పైన గత ప్రభుత్వం కానీ, మీ ప్రభుత్వం కానీ ఏమి చర్యలు తీసుకోలేదు. 14 జిల్లాలలో క్షామం ఎఫెక్టు అయినది. రెవిన్యూ శాఖని ప్రక్షాళనం చేయాలి. జూన్, సెప్టెంబరు మాసములలో నైరుతీ ఋతుపవనముల వల్ల 634 మిల్లీ మీటర్ల వర్షపాతము నమోదు కావలసి ఉండగా 485 మిల్లీ మీటర్లే కురిసింది. అంతే 23 శాతం తక్కువ. నైరుతీ ఋతుపవనాల వల్ల ఖరీఫ్ పంటలు, ఈశాన్య ఋతుపవనాల వల్ల రబీ పంటలు పండుతాయి. ఇవి ప్రధానముగా నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లాలలో కొంత భాగము తప్ప మిగతా రాష్ట్రమంతటా ఉండదు. తుఫాను వగైరాలు వస్తాయి. జనవరి నుంచి కురిసిన వర్షాలు లెక్కకట్టి, మొత్తం రాష్ట్రంలో కురిసిన వర్షపాతంగా లెక్క కట్టడం అశాస్త్రీయం అని చెప్పదలచుకొన్నాను. ఎందుకంటే ప్రధానంగా మెట్ట ప్రాంతాలలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు కురిసిన వర్షాలు మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. అప్పుడే పునాస పంటలు పండేవి. కేవలం రెండు జిల్లాలలో పడ్డ వర్షపాతాన్ని తీసుకొని లెక్క కట్టడం అన్నది అశాస్త్రీయం అని మీద్వారా తెలియజేస్తున్నాను. ప్రకాశం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల నుండి నివేదికలు రాలేదు. ప్రజల బాగోగులను గురించి పట్టించుకొనే అధికారులు

ఏమి చేస్తున్నారు· కేటాయించిన డబ్బులు ఖర్చు పెట్టడం లేదని మనవి చేస్తున్నాను· అట్లాంటి లెక్కలు చెప్పవలసినవి చాలా ఉన్నాయి· ప్రభుత్వ లెక్కల ప్రకారం మన రాష్ట్రములో 16 లక్షల పంపుసెట్స్ ఉన్నాయి· ఇందులో రెండు లక్షలు లెక్కలోనికి రానివి ఉన్నాయి· 9 లక్షల పంపుసెట్లు తెలంగాణా ప్రాంతములో, 4 లక్షలు రాయలసీమ ప్రాంతములో, 3 లక్షలు కోస్తా, ఆంధ్ర ప్రాంతములో ఉన్నాయి· కరెంటు కొరత, నీరు ఇంకిపోవడం – వీటివల్ల నష్టపడ్డా, ఇవన్నీ ఆ లెక్కలలో చూపించలేదని తెలియజేస్తున్నాను·

12·20 మ· అందువల్ల ఒక్కో జిల్లా నుండి లక్షల కొద్దీ వలసపోయారు· మన ప్రక్కనే ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాలో ఏడు లక్షల మంది వలసపోయారు· పేపర్లలో వచ్చింది· నల్గొండ జిల్లా నుండి కూడా వలసపోయారు, ప్రకాశం జిల్లా నుండి వలస పోయారు· నిజామాబాద్, మెదక్ జిల్లాలు తీవ్రంగా క్షామానికి గురయి లక్షలాది మంది వలసపోయారు· వారికి ఏమయినా భృతి కల్పించారా? నివేదికలో ఒక్క మాట కూడా చెప్ప లేదు· కరువు మీద నివేదిక అంటే ఆకలి బాధలు ఎలా ఉన్నాయి, కరువు పరిస్థితి ఏమిటి, వారికి ఉపాధి ఎలా కల్పించారు అనేవి లెక్కలు ఇందులో ఇవ్వవలసి ఉంది; కానీ ఇవ్వలేదని అంటున్నాను· వరుసగా 3 సంవత్సరాలు కరువుకు గురయిన ఈ జిల్లాల్లో ప్రభుత్వం ఏమి ఖర్చు పెట్టింది? రాష్ట్ర ప్రభుత్వంకానీ, కేంద్ర ప్రభుత్వంకానీ ఇచ్చిన నిధులు ఎన్ని? ప్రత్యేకించి జె·ఆర్·వై·, ఐ·ఆర్·వై· మొదలైన పథకాల క్రింద ఇచ్చిన కాకుల లెక్కలు చూపారు తప్ప కరువు నివారణ కోసం వేరు ప్రకటించిన నిధులు ఉన్నాయా? దానికి మీరు ఖర్చు పెట్టింది చెప్పమనండి· వీరు ఇచ్చింది ఒక భాగం అని చెబుతాను· కరువును తీర్చేందుకు 1994–95 సంవత్సరంలో రు· 48 కోట్లు ఇచ్చారు· ఈ రు·48 కోట్లలో అధిక భాగం రు· 35 కోట్లు మంచినీటి కొరకు ఖర్చుపెట్టారు· 14 జిల్లాలలో దారుణంగా పంట నష్టపోయింది· లక్షలాది మంది నష్టపోతే వారికి పనికి ఆహారం పథకం క్రింద ఏమి చేశారు? ఆ లెక్కల వివరాలు చెప్పమనండి, వాటిని వివరించమనండి· గత ప్రభుత్వం జె·ఆర్·వై· ఐ·జె·ఆర్·వై· క్రింద లెక్కలు చెప్పలేదు· ఈ ప్రభుత్వం అయినా ఆ లెక్కలు చెప్పాలి· పిల్ల పోయినా పురుటి వాసన పోలేదని పదే పదే చెబుతూ ఉంటారు· పరాయి ప్రభుత్వం పోయినా, వారి ప్రభుత్వ ఛాయలు పోలేదు· ఈ పంటలు లెక్క కట్టే పద్ధతి ఎలా ఉందంటే, అణాలు, మూడు అణాలు, నాలుగు అణాలు అని అణా లెక్కలు లెక్క కడతారు· ఆనాడు ఉన్న లెక్కలే తీసుకుంటారా? స్వరాజ్యం వచ్చి 45 సంవత్సరాలు అయ్యింది· ఇప్పటికీ అది మారలేదు· 1985లో, 1993లో కమిటీ వేశారు· ఆ కమిటీ ప్రతిపాదనలన్నీ పరిశీలించాలి· క్రొత్త కొలబద్దలు 1981 మాన్యువల్‌వి పున: పరిశీలించి నేటి పరిస్థితులకు అనుగుణంగా సిఫారసు చేయాలని చెప్పి ఎ·వి·ఎస్·రెడ్డిగారి ఆధ్వర్యంలో కమిటీ వేశారు· వారు సూచనలు చేశారు· ఈ నివేదికలో ఆ సూచనలు ఆమోదించవచ్చు· అవి ఆమోదయోగ్యంగా ఉన్నాయి కానీ వర్షపాతం లెక్క కట్టే పద్ధతి మాత్రం ఈశాన్య ఋతుపవనాలలో వచ్చిన వర్షాన్ని, నైరుతీ ఋతుపవనాలలో వచ్చిన వర్షాన్ని కలగాపులగం చేసి మొత్తం లెక్క కట్టి సగటు వర్షపాతంగా లెక్క తీసుకోవడం ఏ రకంగానూ సరయినది

కాదు. ప్రభుత్వం ఈ వర్షపాతం లెక్క కట్టడం కోసం రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మండల తాలూకా కేంద్రాలలో ఏర్పాటు చేశారు. మెటలర్జికల్ డిపార్ట్‌మెంట్‌వారు ఏర్పాటు చేస్తారు. రెండిటి మధ్య వ్యత్యాసం ఉంది. దేనిని ప్రామాణికంగా తీసుకుంటారు? ఏది ఏమయినప్పటికీ వర్షపాతం లెక్క కట్టేప్పుడు ఈ ఋతుపవనాలు జనవరిలో కురిస్తే లెక్క తీసుకొని రాష్ట్రం మొత్తం సగటు అని నిర్ణయించడం అనేది సహేతుకమని మనవిచేస్తున్నాను. వర్షం 25శాతం పైబడితే వర్షం పడుతున్నట్లుగా లెక్క 25 శాతం లోపు అయితే కరువు ప్రాంతంగా గుర్తించాలని అన్నారు. ఇటువంటి కొన్ని సూచనలు అంగీకరించవచ్చు. మొత్తం ఆ రకంగా లెక్క కట్టవద్దని మనవిచేస్తున్నాను. మంచినీటి సమస్య గురించి ఒక మాట చెప్పారు. అసలు ఇది ఎలా ఉంది అంటే కొంప తగలబడుతూ ఉంటే బావి త్రవ్వి చల్లారుస్తామన్నట్లు ప్రభుత్వ చర్యలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రు. 24 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పుడు లెక్కలు తీస్తారు. మళ్లీ జూన్ నెల వచ్చేసరికి ఎం.ఆర్.ఒ., ఎం.డి.ఓస్. లెక్కలు పరిశీలించేసరికి జూన్ వస్తుంది. తరువాత వర్షం కురిస్తే కరువు సమస్య పరిష్కారం అయ్యిందని చెప్పే లెక్క తప్ప ముందు చూపు ఏమాత్రం లేదని చెప్పక తప్పదు. బోర్స్‌కి సంబంధించినంతవరకూ లెక్కలు ఇచ్చారు. ఇందులో ఎన్ని సహేతుకంగా లేవో చెప్పకతప్పదు. ఇచ్చిన లెక్కలలో 24,000 బోర్స్‌మాత్రమే పని చేయడం లేదన్నారు. మరొక లెక్క 35 శాతం పని చేయడం లేదన్నారు. ఆ లెక్కల ప్రకారం 75,000 బోర్స్‌వరకూ పనిచేయడం లేదని తెలుసుకోవాలి. అసలు మొత్తం 2,00,000 బోర్స్. మా జిల్లాను ఉదాహరణంగా తీసుకుంటే ప్రభుత్వ లెక్క ప్రకారం అక్కడ వేయబడిన బోర్స్ 12,400 పనిచేస్తున్న బోర్స్ 9,000 లోపు. అసలు 800 పనికిరాకుండా పోయాయన్నారు. వీటిలో ఏ ఒక్కటి కూడా మరమ్మత్తు చేయడంకోసం తీసుకోలేదు. పదే పదే శాసనసభలో చెబుతున్నాము. బోర్స్ చెడిపోతే పట్టించుకునే నాధుడే లేడు. 9,000 బోర్స్ పని చేస్తున్నాయంటే 50 మందికి మెకానిక్స్ చెడిపోయిన బోర్స్ రిపేరు చేయడానికి ఉన్నారు. అంటే సగటున 50 బోర్స్‌కి ఒక మెకానిక్ ఉండాలి లేదా కనీసం 100 బోర్స్‌కి. 250 బోర్స్‌కి సగటున ఒక మనిషి చొప్పున ఉన్నాడు. అదే విధంగా రాష్ట్రం అంతా ఉంటుంది. అంతకన్నా తక్కువ ఉంటే ఆశ్చర్యం లేదు. ఇందులో ప్రభుత్వానికి ఉన్న ముందు జాగ్రత్త ఏమిటి? ఈ కరువు ప్రాంతానికి 1994-95లో కేటాయించింది. రు. 48 కోట్లయితే అందులో రు.35 కోట్లు మంచినీరుకి ఖర్చుపెడితే మంచినీటి పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో అని మనవిచేస్తున్నాను. కావున ప్రభుత్వానికి ముందుచూపు ఉండాలని కోరుతున్నాను. నేషనల్ కెలామిటీస్ వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని తీసుకోవలసిన జాగ్రత్తల గురించి 10వ ఫైనాన్స్ కమీషన్ ఒక సూచన చేసింది. దానిని ప్రభుత్వం చదివే ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే రెవిన్యూలో ఒకటవ వంతు వీటికోసం ఖర్చు పెట్టాలనుంది. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను. అంతేకాకుండా పదే పదే పెండింగ్ ప్రాజెక్ట్‌ల గురించి చెబుతున్నాము. వాటిని పట్టించుకున్నట్లు లేదు. వీటిమీద ఆలోచించడం లేదు. కరువు పీడిత ప్రాంతం వారిని వారి ఖర్మకు వారిని వదిలిపెట్టడం న్యాయం కాదు. సహేతుకమయ్యింది కాదు. ఇప్పటికయినా వరుసగా కరువు ప్రాంతాలలో

అయిన నష్టం ఎంత అనేది అంచనా వేయమనండి. అసలు అది ఏమీ లేదు. ఎన్ని వందల కోట్లు నష్టం అనేది చెప్పలేదు. నిరుద్యోగులకు కల్పించే ఉపాధి పథకాలు లెక్క వేయలేదు. ఇందులో మొట్టమొదటగా గురయ్యేది వ్యవసాయ కూలీలు, రైతులు.

12.30 మ. నేను చెప్పాను, మన రాష్ట్రం నుంచి ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 7 లక్షల మంది వలసపోయారు అని చెప్పాను. అదేరకంగా రంగారెడ్డి జిల్లా, నల్గొండ జిల్లా వరంగల్ జిల్లాలోని జనగామ ప్రాంతం, ఆఖరికి బాగా నీరుండే ఖమ్మం జిల్లాలో కూచిమంచి వగ్గిరా ఇలాంటి మండలాలలో ప్రజలు దెబ్బతిన్నటువంటి పరిస్థితి ఉన్నది. అందుకని వీళ్లకు ఉపాధి కల్పించడం ప్రథమ కర్తవ్యంగా ప్రభుత్వం భావించాలి. ఇప్పటికైనా రెవెన్యూ మంత్రిగారు స్పష్టంగా ప్రకటించాలి. ఈ జిల్లాలలో ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోకపోతే ఎట్లా? ఇప్పటికే కరువుకు గురైనటువంటి రైతాంగానికి కల్పించే అటువంటి రెమిడీ ఏమిటో చెప్పమని కోరుతున్నాను. వరదలు వచ్చినప్పుడు కరువు వచ్చినప్పుడు చెబుతూ ఉంటారు, లెక్కలు, విత్తనాలు ఇస్తే విత్తనాలు మొలవవని చెబితే వారిమీద చర్యలు తీసుకొంటామని అంటారుకాని అది జరగడం లేదు. అందుకని రైతాంగాన్ని ఆదుకోడానికి, క్షామ పరిస్థితులు ఏర్పడినప్పుడు అంతకు పూర్వం ఉన్నటువంటి అప్పులను వాయిదా వేయమని తిరిగి అప్పులు ఇప్పించమని కోరుతున్నాను. రెవెన్యూ వసూలు చేయ వద్దు అని అనడం లేదు, నీటి తీరువాను వసూలు చేయాలి. అయితే దెబ్బ తిన్న వాళ్లను గోళ్లమీద కొట్టినట్లు రెవెన్యూ వసూలు చేశారు. ఉదాహరణ చెబుతున్నాను; గత సంవత్సరం శ్రీకాకుళం జిల్లాలో, విజయనగరం జిల్లాలో, విశాఖపట్టణం జిల్లాలో, మహబూబ్‌నగర్ జిల్లాలో మీరు ఆస్తులు జప్తు చేసి వసూలుకు పూనుకొన్నారు. ఇది చాలా దారుణం కాదా అని నేను అడుగుతున్నాను. అందువల్ల ఇలాంటి వాటిని రీషెడ్యూలు చేసి రైతాంగానికి అప్పులు ఇప్పించాలని నేను మనవిచేస్తున్నాను. ఎలాంటి పనిపాటలు లేక వలస పోయిన వాళ్లను తిరిగి రప్పించడానికి పూనుకోవాలి వాళ్లకి అవసరమైనటువంటి ఆర్థిక సహాయం ఉపాధి కల్పించాలి. జె.ఆర్.వై. ఐ.జె.ఆర్.వై. పథకాల క్రింద వాళ్లకి ఉపాధి కల్పించడంలేదు. ఇలాంటి కరువు వచ్చిన చోట పనులు జరిపించాలి వాళ్లకి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. ఒక పేరాలో ఇచ్చారు మీరు దురదృష్టం పశువులు తినే గడ్డినే కొంతమంది మేశారు. ఆ మాట మనం అనలేము. ఇప్పటికే పశువుల మేత లేక రైతులు అల్లాడిపోతున్నారు మీరు ఇచ్చిన లెక్కలో ఉన్నాయి. అధికారుల పైన మీరు తీసుకొన్న చర్య ఏమిటి అని నేను అడుగుతున్నాను. వారిపైన చర్యలు తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు మనం ఏమి చేయగల్గుతామని ఒక సామెత మాత్రంచెబుతారు వాస్తవమే. ప్రకృతి వైపరీత్యాలు రాకముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటే మనం ఏది చేయవచ్చో తెలుసుకోవచ్చు. ఉదాహరణకు తెలంగాణా ప్రాంతంలో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఉంది. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువ పేరుతో కొంతదూరం 60 కిలో మీటర్లు త్రవ్వితే నల్గొండ జిల్లాలోని సూర్యాపేట డివిజన్, ఖమ్మం, వరంగల్ జిల్లాలో కరువుకు గురైన 3 లక్షల ఎకరాలు సేద్యం చేయడానికి

అవకాశం ఉంది. ముఖ్యంగా 650 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మనం ఆధునిక దేవాలయంగా పిలుస్తున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 3 లక్షల ఎకరాలు సేద్యం చేస్తున్న కాలువ చివరి భూములకు ఇప్పటికి నీరు పోకపోవడం జరుగుతున్నది. అలాంటి చోట్ల కాలువల మరమ్మత్తులకోసం గత ప్రభుత్వం మనం ప్రతిపక్షంలో ఉండి గోలచేస్తే, ఇదుగో చేస్తున్నాము అని రోశయ్యగారు ఊరించి, ఊరించి 15 కోట్లు అని చెప్పి చివరికి రెండు కాలవలకు కలిపి 10 కోట్ల రూపాయలు ఇస్తూ 10 కోట్ల రూపాయలతో ఎక్కడ మరమ్మత్తు చేశారో ఏమో ఇప్పటి పరిస్థితి ఏమిటి అనేది తెలియదు. ఆ రకంగా కట్టించిన ప్రాజెక్టులలో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా కాలువ చివరి భూములకు నీరు అం అందించేదానికి చర్యలు తీసుకోవాలి. అందుకు రెమిడీ ఏమిటి అని నేను అడుగుతున్నాను? చాలా చోట్ల పెర్క్యులేషన్ ట్యాంకున్ని చిన్న చిన్న చెరువులు బాగు చేయాలని చెప్పారు. కాని పనులు కాక, ఆ రకంగా వందలాది వేలాది చెరువులు మిగిలిపోయినాయి. వాటి మరమ్మత్తులని పేరు చెప్పి డబ్బులు ఖర్చు అయినాయి. పనులు మాత్రం కాలేదు. ఇపుడైనా అందుకు పూనుకోవలసిన అవసరం ఉంది అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. నేను కోరేది ఏమిటంటే నివేదికలు పంపించని కలక్టర్లపైన కఠిన చర్యలు తీసుకోవాలని వాళ్ళు ఎంత గొప్పవాళ్ళు అయినా సరే చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. జిల్లాలలో జరిగిన నష్టం ఎంతో అంచనా వేసి చెప్పండి? వలసపోయిన వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాలని మనవిచేస్తున్నాను. రైతాంగానికి ఇచ్చిన అప్పులను రీషెడ్యూలు చేసి తిరిగి అప్పులు ఇప్పించి వ్యవసాయం చేసుకొనేందుకు అవకాశం కల్పించాలని నేను మనవి చేస్తున్నాను. మీరు ఇచ్చిన లెక్కలు ఉన్నాయి. రెవిన్యూ మంత్రిగారు వివరంగా చెబుతారని ఆశిస్తూ మీరు నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, మామూలుగా కరువుకు గురైన జిల్లాల్లో మహబూబ్‌నగర్ జిల్లా ఒకటి; అనంతపూర్ జిల్లా ఒకటి. మహబూబ్‌నగర్, అనంతపూర్ జిల్లాల్లోని కరువు పరిస్థితి గురించి మాకు ఎట్లా అనిపిస్తుంది అంటే ఒకసారి ఒక పేషెంటు డాక్టరు దగ్గరకు వెళ్ళి నాకు కడుపు నొప్పి వచ్చింది అంటే 6 నెలలకు మందులు రాశాడు. ఆరు నెలలు మందులు వాడి డాక్టర్లను కలిస్తే తగ్గడానికి రాయలేదు అలవాటు పడడానికి రాశాను అని చెప్పాడు అట్లా మాకు కరువు అలవాటై పోయింది. కరువురావడం శాశ్వతం అయిపోయింది, మహబూబ్‌నగర్ జిల్లాకు. అదే విధంగా 40 సంవత్సరాలు సుదీర్ఘంగా రాష్ట్రాన్ని, దేశాన్ని, మా జిల్లాను పరిపాలించిన వాళ్ళు ప్రత్యేకించి నాలుగు నెలలు ప్రాయం ఉన్న ఈ ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోలేదని విమర్శించడం సబబుకాదు. ఈ ప్రభుత్వం మొన్న దాదాపు 31 కోట్ల రూపాయలు మంచినీటి కొరకు విడుదల చేసినందుకు అభినందిస్తున్నాను; ప్రత్యేకించి మహబూబునగర్ జిల్లాలో దాదాపు 31 లక్షల జనాభా ఉంది; 12 లక్షల 97 వేల పశుసంపద. అదే సంఖ్యలో 12 లక్షల 60 వేల మేకలు, గొర్రెల సంపద ఉన్నది; మా జిల్లాలో దాదాపు 30 లక్షలు ఎకరాలు వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్నది; శాశ్వత కరువు నివారణ చర్యలు ఏమీ

తీసుకోని కారణంగా వ్యవసాయం అనేది మరిచే పరిస్థితిలో మహబూబునగర్ జిల్లా ప్రజానీకం ఉన్నారు. మీకు తెలుసు ప్రత్యేకించి నీటి పారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేయడంవల్ల ఎప్పుడో నిజాం పరిపాలన సందర్భంగా కాని అంతకు ముందు నిర్మించిన చిన్న, చిన్న చెరువులు 6,500 ఉన్నాయి. అయితే వాటి మెయిన్‌టెనెన్సు కాని డిసిల్టింగు కాని చేయకపోవడం వలన దాదాపు 75 శాతం చెరువులు నిరుపయోగంగా ఉన్నాయి. ఈనాడు చిన్న నీటివనరులు కూడా 25 శాతం ఆయకట్టుకు నీరు ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి మహబూబునగర్ జిల్లాలో నీటివనరులు లేకపోవడం వలన వ్యవసాయ పనులు లేకపోవడం వలన రైతులు బయట ప్రాంతాలకు వలస పోవడం జరుగుతున్నది. మా జిల్లా ప్రజానీకం దేశంలోకాని, ప్రపంచంలో ఏ ప్రాజెక్టు కట్టినా వీళ్ళు రాళ్ళు ఎత్తడానికి తట్ట బుట్ట పట్టుకొని సిద్ధమైపోతున్న పరిస్థితిని చాలా సంవత్సరాలుగా చూస్తున్నామని మనవి చేస్తున్నాను. హైదరాబాదులో ఎక్కడైనా సరే ఊడ్చే వాళ్ళు, తుడిచే వాళ్ళు, హోటల్ క్లీనర్లు వున్నారంటే డెఫినెట్‌గా మహబూబునగర్ జిల్లా, వాడైఉంటాడని మనవిచేస్తున్నాను. నిన్న నాకు అనారోగ్యంగా ఉండి నిజాం ఆసుపత్రికి వెడితే నేను ఉన్న రెండు గంటల్లో ముగ్గురు పేషెంట్సు వచ్చారు. ఆ ముగ్గురు కూడా పలు అంతస్తుల భవన నిర్మాణంలో పనిచేస్తున్నవాళ్ళే. పడిపోయి వచ్చిన ఆ ముగ్గురు మహబూబునగర్ జిల్లాకు చెందిన వాళ్ళేనని మీకు తెలియచేస్తున్నాను. దీనినిబట్టి చాలా స్పష్టంగా వలసపోతున్నవారు ఈ చిన్న చిన్న కూలి పనులు చేసే వాళ్ళు అందరూ కూడా మహబూబునగర్ జిల్లాకు సంబంధించిన వాళ్ళే అని మీకు మనవిచేస్తున్నాను. ఈ దేశంలో కట్టిన ప్రాజెక్టు ఏదైనా ఉందంటే అది బాక్రానంగల్ మొదలుకొని నాగార్జునసాగర్ కాని, శ్రీశైలం ప్రాజెక్టు కాని, అప్పర్ కృష్ణా కాని, హాస్పెటు డ్యామ్ కాని వీటి అన్నిటి నిర్మాణంలోను రాళ్ళు ఎత్తిన కూలీలు మహబూబునగర్ జిల్లావాళ్ళే.

12.40 మ. అయితే దురదృష్టవశాత్తు మా జిల్లాలో రెండు నదులు కృష్ణా, తుంగభద్ర పారుతున్నాయి. కృష్ణానది మొదట మహబూబ్‌నగర్‌లో ఎంటరయి పారుతుంది. అయితే ఒక భారీ ప్రాజెక్టు లేకపోవడం వల్ల, వివిధ ప్రాంతాలలో రాళ్ళెత్తిన కూలీలు తమ స్వంత జిల్లాలో ఒక ప్రాజెక్టుకు కూడా రాళ్ళెత్తిన పరిస్థితులు లేకుండా పోయాయి. కారణం, గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంవల్లనే అది జరిగింది. మహబూబు నగర్‌జిల్లాలో వున్న కరువు పరిస్థితి ప్రకృతి శాపంవల్ల ఏర్పడింది కాదు. గత పాలకుల నిర్లక్ష్యంవల్ల వచ్చింది. మహబూబునగర్ జిల్లాలో వాళ్ళు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఎన్నో ప్రాజెక్టులను నిర్మాణము చేసిన వాళ్ళు, వరదలొస్తే వాళ్ళే బాధితులవుతారు. తుంగభద్ర నది కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల మధ్యలో పారుతుంది. ఆ నది వరద బాధితులు పాలమూరువారే. చాలా సంవత్సరాలుగా వర్షపాత పరిస్థితులను గమనిస్తే మహబూబునగర్‌లో నార్మల్ రెయిన్‌ఫాల్ అతి తక్కువ ఉన్నది. 1993–94లో 383.1 ఎం.ఎం.వుంటే (–) 37.9 శాతం, 1994–95లో 245 ఎం.ఎం. వర్షపాతం ఉంటే (–) 69.8 శాతం ఉంది. దీనికి కారణము గత ప్రభుత్వము వ్యవహరించిన విధానం అని తమరి

దృష్టికి తెస్తున్నాను. ఇది మరచి పోకూడదని మనవిచేస్తున్నాను. తమరికి తెలుసు, కేంద్ర ప్రభుత్వంవారు, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీద్వారా సర్వే చేస్తే, ఈ రాష్ట్రములో 5 జిల్లాలు ఎడారిగా మారే అవకాశముందని తేలింది. ఐదు జిల్లాల్లో మహబూబునగర్, అనంతపురం కూడా వున్నాయని తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా మహబూబునగర్ జిల్లాలో పోయిన 1992వ సంవత్సరంలో ఐదుగురు రైతులు ఆత్మహత్య చేసుకొన్నారు. ఆత్మహత్య చేసుకొన్న ఒక కుటుంబంలో బిజినేపల్లి మండలంలోని కానాపూర్ గ్రామంలో రాకాశి నరసింహారెడ్డి 30 సంవత్సరముల వయస్సుగల యువకుడు, వేసిన పైరు ఎండిపోతే, అప్పు కట్టలేక, అర్ధరాత్రి తన స్వంత చేనులోనే చెట్టుకు వురివేసుకొని చనిపోయాడు. అక్కడే వున్న ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యము వహించినప్పటికీ, ఈనాటి రెవిన్యూ మంత్రిగారు, ఆనాటి ప్రతిపక్ష నాయకుడిగా అక్కడికి వచ్చి, ఆ కుటుంబానికి, ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయంలేకపోతే, 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్వయంగా అందించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అంతేకాదు. సేవియానాయక్ అను మరొక రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు. లక్ష్మయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు. లక్ష్మమ్మ అనే మహిళ పులికల్ గ్రామానికి చెందిన ఈమె ఆత్మహత్య చేసుకొన్నది. ఈ విధంగా ఐదుగురు ఆత్మహత్య చేసుకుంటే, ముఖ్యమంత్రిగారు మహబూబునగర్ జిల్లాకు రావడం జరిగింది. మేమందరం పోయి కలవాలని అనుకుంటే, ఆయన విహారయాత్ర పేరుమీద హెలికాప్టర్‌లో కరువు ప్రాంతాలను చూడటంకోసం రావడం జరిగింది. ఎక్కడయినా వరదలు వస్తే హెలికాప్టర్‌లో తిరుగుతారు కానీ, కరువు ప్రాంతాలను చూడటానికి హెలికాప్టర్‌లో ఇంతవరకు ఎవరూ రాలేదు. ఎవరు ఏమి చేసినా, నాలుగు కాలాలపాటు గుర్తుంచుకొనే విధంగా పనులు చేస్తారు. అయితే అది రికార్డు స్థాయిలో 3-11-93లో మహబూబునగర్ జిల్లాలో జరిగింది.

(ఇంటరప్షన్)

శ్రీ వంకా సత్యనారాయణ:- గిన్నీస్ బుక్‌లోకి తేవాలి.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- ఇప్పటికే గిన్నీస్ బుక్కులో వ్రాయడానికి స్థలం లేదు. అప్పటికే వారు చాలా రికార్డులను సృష్టించారు. నవంబరు 13వ తేదీన మరల 13 నిముషముల కొరకు హెలికాప్టర్ వచ్చింది. మూరుబయట నడింపల్లి అనే గ్రామం దగ్గర దిగినారు. వూరు దూరంగా వుందని చెప్పి, కారులో ముఖ్యమంత్రిగారు పోలేరని చెప్పి, అక్కడే కాగితాలివ్వండని లాక్కొని పోయిన పరిస్థితి మీ దృష్టికి తెస్తున్నాను. అయితే మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రజలు చాలా అమాయకులు. ఏమి చెప్పినా వింటారు. ఏమి చేసిన సహిస్తారు. ప్రజలు అమాయకులు అని అనటానికి ఒక ఉదాహరణ చెబుతాను. పోయినసారి 2/3 నెలల క్రితం నాదగ్గరకు, నేను ఎం.ఎల్.ఎ.ను కాను అప్పుడు. ఒక యువకుడు వచ్చాడు. ఈ మధ్య హైదరాబాదు పోయినానని చెప్పాడు. ఏమి చూసినావని అడిగితే, చార్మినార్ దగ్గర 4-5 బిల్డింగులు చూసుకుంటూ పోతూ వుంటే ఒకాయన వచ్చి, ఎన్ని చూసినావని అడిగితే, నాలుగు బిల్డింగులే చూసాను అంటే, అయితే నాలుగురూపాయలు ఇమ్మని అన్నాడట. నాలుగు రూపాయలు ఇచ్చి, యింకొద్ది ముందుకు పోగా యింకొక

ఆయన వచ్చి, నీవు ఏమి చూశావని అడిగితే, నేను పది బిల్డింగులు చూసి, నాలుగు బిల్డింగులేనని చెప్పి, నాలుగు రూపాయలే ఇచ్చాను. ఆరు రూపాయలు మిగిలిందని సంతోషపడ్డాను. అలాంటి అమాయకులైన మహబూబ్‌నగర్ వాసులు, హైదరాబాద్‌లాంటి మహానగరములో దోపిడీకి గురవుతున్నారు. దీని విషయంలో ప్రత్యేకంగా అక్కడ పని చేసుకొనడానికి వసతి, నీటివనరులు కల్పిస్తే బాగుంటుంది. వ్యవసాయయోగ్యమైన భూమి వుంది, నదులు పారుతున్నాయి. అయినా గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంవల్ల ఏ సదుపాయం కల్పించలేదు. ఈ నిర్లక్ష్యవైఖరి వల్ల రైతు కూలీలు తట్టా బుట్టా పట్టుకొని ఇతర ప్రాంతాలకు వలస పోయే విధానానికి అలవాటు పడిపోయారని మనవి చేస్తున్నాను. ఎప్పుడయినా కరువులో వాడుకోడానికి కొంత ధాన్యాన్ని నిల్వ వుంచు కొంటాము. ఎక్కడయినా ప్రాజెక్టు కట్టవలసి వస్తే లేబరు దొరకరనేది లేదు. మహబూబు నగర్ జిల్లా లేబర్ స్టాక్ జిల్లాగా అందరి మనస్సులో నిలిచిపోయింది.

1986–87లో ఒకసారి కరువు వచ్చింది. ఆనాటి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా హెలికాప్టర్‌లో రాలేదు. రోడ్డు మార్గముద్వారా ప్రయాణము చేసి ఆ ప్రాంతము వచ్చి, అక్కడికక్కడే నిర్దిష్టమైన చర్యలు చేపట్టడం జరిగింది. ప్రజానీకాన్ని ఆదుకొనడానికి కొన్ని కార్యక్రమాలు ప్రకటించడం జరిగింది. 10 వేల మంది డెస్టిట్యూట్స్‌కు పెన్షన్ ఇవ్వడం జరిగింది. 10వేల అదనపు ఇండ్లు మంజూరు చేశారు. 10వేల వ్యవసాయ కనెక్షన్స్ మంజూరు చేశారు. జిల్లాలో ఎక్కడయితే నదులున్నాయో, నీటి వనరులున్నాయో, అక్కడ ఫాడర్ బ్యాంక్స్ పెట్టి, పశువులను అక్కడకు తీసుకొని వచ్చి, వారితోపాటు వచ్చిన వారికి రు. 2 ల కే.జి. బియ్యాన్ని అక్కడికక్కడే సరఫరా చేశారు. ఆనాడు పశుసంపదను కాపాడిన ఉదంతాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. హైదరాబాదు నుండి కర్నూలు దూరం 210 కి.మీ ఉంది. గట్టిగా ప్రయాణము చేస్తే 4 గంటలలో పూర్తి చేయవచ్చు. కాని 5.30 గం.లు పడుతుంది. కారణము వందలాది పశువులు రోడ్డుకు అడ్డదిడ్డంగా వస్తూ ట్రాఫిక్‌కి అంతరాయం కలుగజేస్తూ ఉంటాయి. అవి హైదరాబాదుకు కబేళాలకు తరలి వస్తూ ఉంటాయి. ఇటువంటి దుర్భరమైన పరిస్థితి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. అక్కడి నదులను వినియోగములోకి తీసుకొని రావలెనని 1983–89 మధ్యకాలములో ఆనాటి ప్రభుత్వము ఎన్.టి.ఆర్. నాయకత్వములో ఆరు భారీ ప్రాజెక్టుల కోసము సర్వే చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఆ ప్రాజెక్టులు కార్యరూపము దాల్చలేదు. జూరాల ప్రాజెక్టు ఇటీవలనే వేగంగా పూర్తి చేయటానికి చర్యలు తీసుకొన్నారు. 10 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. పోయిన సంవత్సరము ఎలోకేట్ చేసిన దాన్ని నిర్లక్ష్యము చేసినప్పటికీ, 12 కోట్లు జనవరిలో శ్రీ ఎన్.టి. రామారావుగారు విడుదల చేసి, ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తి కావడానికి దోహదము చేస్తున్నారు. మిగతా ప్రాజెక్టులు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాని నెట్టెంపాడు హెచ్.ఎల్.కెనాల్ గాని, జూరాల ఫేస్, 1,2 లిఫ్టు ఇరిగేషన్ స్కీము తీసుకున్నట్లయితే 10 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని మనవిచేస్తున్నాను. 1986–87లో చర్యలు తీసుకొన్నట్లుగా రిలీఫ్ మెజర్స్ ఇప్పుడు తీసుకొన్నట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. దీర్ఘకాలిక ప్రాజెక్టులను పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవలసి వుంది. 20 వేల మందికి తాత్కాలిక కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు. ఫాడర్ బ్యాంక్స్ పెట్టాలి. హౌసింగ్ స్కీమ్స్ ఇతర జిల్లాలలో పోల్చకోకుండా,

అదనంగా 10 వేల ఇండ్లు ఇవ్వాలని కోరుతున్నాను. వారికి వ్యవసాయ కనెక్షన్స్ ఇవ్వాలి. రెవెన్యూ శాఖమంత్రిగారు అదృష్టవశాత్తు సహృదయుడు, జిల్లా అంతా విస్తారంగా తిరిగారు. 1989-94 మధ్యకాలములో మారుమూల ప్రాంతాలను సందర్శించిన అనుభవ ముంది. మా జిల్లా ప్రజీనీకం గురించి మా కంటే ఎక్కువ అవగాహన చేసుకొన్న వ్యక్తిగా వారు మా హృదయాల్లో వున్నారు. ఈ రోజు వారి పుట్టిన రోజు అయినందుకు సంతోషంగా ఉంది. మా జిల్లాలో నెలకొని వున్న దుర్భిక్ష పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక వరాల జల్లును కనీసం మమ్మలను ఆదుకోడానికి, జీవించడానికి, కొన్ని నిర్ధిష్టమైన చర్యలు ప్రకటించాలనిన కోరుతున్నాను. మా జిల్లా వెనుకబడిన జిల్లా. దానికి తగ్గట్టుగా మా రిపోర్ట్సు పంపడంలో కూడా వెనకబడి పోయాము. మూడు జిల్లాల నుండి రిపోర్ట్సు వచ్చాయి మా జిల్లా యంత్రాంగము ఏమి చేస్తున్నదో ఏమో తెలియదు. నేను ఎ.వి.ఎస్. రెడ్డిగారిని అడిగాను. మీ జిల్లానుండి రిపోర్టు రాలేదని అన్నారు. కలెక్టరు పంపాలని అంటున్నారు. మీ జిల్లా వెనుకబడిన జిల్లా కదా. రిపోర్టులు కూడా వెనక వస్తాయే మోననే భావన వస్తున్నది. మా పరిస్థితులను తీవ్రముగా ఆలోచించి, జిల్లా ప్రజానీకాన్ని ఆదుకోడానికి నిర్ధిష్టమైన కార్యక్రమాన్ని ప్రకటించాలని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Deputy Speaker:- Here is an announcement.

**ANNOUNCEMENT**

I am to announce to the House that Hon'ble Chief Minister will inaugurate the Andhra Pradesh Legislators' Annual Sports and Games Meet on 21st April, 1995 at 5.00 P.M. in Lal Bahadur Indoor Stadium, Hyderabad. Hon'ble Speaker will preside over the function. All the Members are requested to attend the inaugural function. The Members are also requested to collect the Programme Papers and Entry Forms from the Counter.

12.50 మ. శ్రీ కర్రా సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల) :- అధ్యక్షా, ప్రతి అసెంబ్లీ సెషన్‌లోను క్షామనివారణ చర్యలగురించి, కరువునివారణ చర్యల గురించి డిస్కస్‌చేయడం వల్ల ఫేషనయిపోయింది. ఈ విధంగా మనము ప్రతి అసెంబ్లీ సెషన్‌లోను చేసుకుంటూ పోతే దీని వల్ల అర్థం ఏమిటి - ప్రభుత్వాలకు క్షామ ప్రాంతాలకు పెర్మనెంట్ క్షామ నివారణ చర్యలు తీసుకొని వాటికి పెర్మనెంట్ సొల్యూషన్ ఇద్దామని ఏ ప్రభుత్వాలకు లేదనే అర్థం తప్ప వేరే అర్థం చెప్పడానికి లేదు. క్షామం అనేది, కరువు అనేది, డ్రౌట్ అనేది పది కాలాలకు నిలిచేదానికి తగినటువంటి డెఫినిషన్ ఈ గవర్నమెంట్ ఇస్తే తప్ప కరువు అంటే ఏమిటి, క్షామం అంటే ఏమిటి అనేది ఎప్పుడు ఎక్కడ ఏ ప్రాంతాన్ని, ఏ గ్రామాన్ని, ఏ మండలాన్ని కరువు ప్రాంతముగా డిక్లేర్ చేయాలనే దానికి ఒక డెఫినిషన్ లేదు. అందుకని ఇంత కన్‌ఫ్యూజన్ ఏర్పడుతోంది. ప్రజా ప్రతినిధులు అయ్యా మా ప్రాంతములో కరువు

తాండవిస్తోందని అని అర్జీ ఇచ్చినప్పుడు, లేదా అసెంబ్లీలో దాని విషయమై ప్రస్తావన వచ్చినప్పుడే గవర్నమెంటు దానికి సంబంధించినటువంటి స్టాటిస్టిక్స్ తెప్పించుకోడానికి అప్పుడు మొదలుపెడితే ఇది ఏమి దౌర్భాగ్యం? 365 రోజులు గవర్నమెంటు సిబ్బంది పని చేస్తుంది. ప్రతి ఫోర్ట్‌నైట్‌కి ఫీరు రెయిన్‌ఫాల్ ఆ ప్రాంతములో ఎంత ఉన్నది, క్రాప్ ఎలా ఉంది అనేది తెప్పించుకుంటూనే ఉండిరి. ఆ సమాచారం ఎప్పటికప్పుడు ప్రభుత్వం దగ్గర ఉన్నప్పుడు మళ్లీ కరువు గురించి చెప్పినప్పుడు తెప్పించుకోవలసిన అవసరం లేకుండా మీరు ఒక ప్రాంతాన్ని కరువు ప్రాంతములో డిక్లేర్ చేయాలా లేదా అనేది ఇక్కడే వెంటనే గంట లోపల తీర్మానం చేయడానికి అవకాశం ఉంటుంది. బడ్జెట్ సెషన్ అయిపోయిన తరువాత, ఆర్థిక సంవత్సరం అయిపోయిన తరువాత గ్రాంట్స్ రావడం వెనక్కు పోవడం ఉండదు. దయచేసి వెంటనే ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకోవడం మంచిదని ప్రత్యేకంగా మీ దృష్టికి తెస్తున్నాను. ఒక ప్రాంతములో కరువు రావడానికి కారణం ఒక ప్రాంతములో త్రాగునీటి సమస్య ఏర్పడడానికి గాని, ఈ రెండు సమస్యలు – సాగునీటి సమస్య, త్రాగునీటి సమస్య ఒక దానికి ఒకటి ముడిపడి ఉన్నాయి. సాగునీటి విషయంలో లేదా ఒక ప్రాంతము కరువుకి గురికావడం విషయములో నేచర్‌కోపరేట్ చేయక, సహాయం చేయక కొన్ని ప్రాంతాలు క్షామప్రాంతాలుగా ఉన్నాయి. రాయలసీమలో ఏ సంవత్సరంలో కరువు లేదో వివరించమని నేను ప్రభుత్వ అధికారులను అడుగుతున్నాను. ఏదో ఒక జిల్లాలో, ఏదో ఒక ప్రాంతములో ప్రతి సంవత్సరం కరువు తాండవిస్తూనే ఉంది. ఇది నేచర్ కల్పిస్తున్నటువంటి చర్య అయితే మనుష్యులు, ప్రభుత్వాలు కల్పించేటటువంటి చర్యలు కూడా కరువుకు, క్షామానికి దారి తీస్తున్నాయి. ఇంతకుమునుపు రాయలసీమ ప్రాంతములో తుంగభద్ర నుంచి నీరు, ఎ.సి. సుబ్బారెడ్డిగారు నెల్లూరు జిల్లాకు కర్నూలు జిల్లా ప్రతినిధులను, కడప జిల్లా ప్రతినిధులను, ఎవరినీ కన్‌సల్ట్ చేయకుండా అక్కడి పరిస్థితులు లెక్కలోకి తీసుకోకుండా డైవర్ట్ చేయడం జరిగింది. అదే విధంగా శ్రీనివాసుల్‌రెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు అదే విధంగా డైవర్ట్ చేయడం జరిగింది. దివాకరరెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు తుంగభద్ర నీటిని కర్నూలు ఎల్.ఎల్.సి. నుంచి నీటిని ఈ విధంగా మరలించడం, ఇలా జరుగుతూ ఉంది. ఈ విధంగా కొంతమంది వ్యక్తుల వల్ల, ప్రభుత్వాలు దానిని ఆమోదించడం వల్ల ఆ ప్రాంతాలకు, సాగునీటి ప్రాంతాలకు మనుష్యులు, ప్రభుత్వాలు కరువును, క్షామాన్ని కల్పిస్తున్నారు. ఇది ప్రభుత్వములలో ఉన్నటువంటి బలహీనత. ఇలాంటి చర్యలు జరగకుండా చూడవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఇవి జరిగిన సత్యాలు. ఈ సంవత్సరం కూడా కె.సి. కెనాల్ సాగునీటి ప్రాంతములో ఎల్.ఎల్.సి. సాగునీటి ప్రాంతములో ఎందుకు కరువు వస్తుంది? అక్కడ ప్రజాప్రతినిధులను అడక్కుండా, అక్కడి ప్రజలయొక్క పరిస్థితిని గమనించకుండా, అక్కడ పంటల యొక్క పరిస్థితి గమనించకుండా నీళ్ళు డైవర్ట్ చేయడం జరిగింది. ఇలా చేస్తూ పోతే మీరు కల్పించిన కరువు, నేచర్ కల్పించిన కరువును తట్టుకోవడం కష్టముగా ఉంది. మళ్ళీ మానవులు కల్పించే చర్యలను కూడా తట్టుకోవడం చాలా కష్టం. ఇలాంటి చర్యలు చేయరాదని, ఒకవేళ ఒక ప్రాంతానికి నీరు అవసరం అయితే ఆ ప్రాంతము యొక్క పరిస్థితిని గమనించి ఆ ప్రాంత ప్రతినిధులను కన్‌సల్ట్ చేసి అలా నీరు ఇవ్వడములో తప్పులేదు.

ఎక్కడ అవసరం అయితే అక్కడికి నీటిని తీసుకుపోవలసిన అవసరం ఉంది. ఎక్కువ నీరు ఉన్న చోట, అవసరం లేని చోట నుంచి ఇతర ప్రాంతాలకు నీరు ఇవ్వాలి. మానవతా దృక్పథముతో మనమంతా మానవులం కనుక, ఇది దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు మానవులు కల్పించినటువంటి క్షామాన్ని నివారించడానికి ముందు ప్రయత్నాలు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రజా ప్రతినిధులు కూడా చాలా జాగ్రత్తగా ఉండి ఇలాంటి చర్యలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనపైన ఉందని తమరికి గుర్తుచేస్తున్నాను. రాయలసీమ ప్రాంతానికి గాని, తెలంగాణాలోని నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కరువు వస్తుంది అన్న విషయం, దానికి ప్రతి నిత్యం స్టేటిస్టిక్స్ తెప్పించుకోవలసిన అవసరం లేదు. ఈ ప్రాంతాలు క్షామ ప్రాంతాలని, కరువు ప్రాంతాలని, ఈ మెట్ట ప్రాంతాలకు సాగునీటి ద్వారానే పెర్మనెంట్‌గా క్షామాన్ని నివారించడానికి అవకాశం ఉంది తప్ప వేరే విధానం లేదు. సాగునీటి విషయం కాని, త్రాగునీటి విషయం కాని మనము రెండు విధాలుగా ప్రయత్నం చేసి నివారించడానికి అవకాశాలు ఉన్నాయి. త్రాగునీనటి విషయములో ఈ మధ్య ప్రభుత్వాలు కాని ప్రజలు కాని ఎక్కువగా భూగర్భ జలాలమీద ఆధారపడి వాటిని టాప్ చేస్తున్నారు. భూగర్భ జలాలను టేప్ చేయడం ఎక్కువ అయింది. ఇప్పటికే ఎకలాజికల్ ఇంబాలెన్స్ క్రియేట్ చేయడం అయింది. మనము ప్రతి సంవత్సరం బోర్స్ వేస్తూ ఉంటే మొదట 200 అడుగుల లోతు బోర్ వేస్తే వచ్చే సంవత్సరం 300 అడుగులకు పోతుందికనుక ఈ సంవత్సరం వేసిన బోర్స్ వచ్చే సంవత్సరానికి పని చేయడం లేదు. మళ్లీ కొత్తగా బోర్ వేసుకోవలసిన అవసరం వస్తోంది. ఈ విధంగా ప్రజలు, ప్రభుత్వాలు భూగర్భజలాలను పైకి తీసుకొనే చర్యలలో ఖర్చు పెడుతున్నటువంటి డబ్బులు వేస్టు అవుతున్నాయి. ఒక సంవత్సరం కూడా పనిచేయడం లేదు. కనుక మనము పూర్తిగా త్రాగునీటి కొసమైనా, సాగునీటికోసమైనా భూగర్భజలాల మీద ఆధారపడితే దానివల్ల ప్రయోజనం లేదు. డబ్బులు వృధా అవుతున్నాయి. కనుక ఉపరితల జలాలను ఉపయోగించుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈనాడు పూర్తిగా ఉపరితల జలాలను త్రాగునీటికి గాని, సాగు నీటికి గాని ఇచ్చుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఇది ఏనాడో గుర్తించాము కాని మనము అమలుజరపడం లేదు. సాగునీటి ఉపరితల జలాల ద్వారా సాగునీటి ప్రాజక్టులు కట్టి తెలంగాణా జిల్లాలకు, రాయలసీమ జిల్లాలకు ఆ ప్రాజక్టుల ద్వారా భూములను సాగులోని తెచ్చి ఆ ప్రాంతాన్ని సారవంతము చేసి, సస్యశ్యామలం చేసి కరువు నివారించ వలసిన అవసరం ఉంది. అలా సాగునీటి ద్వారా రాయలసీమ, తెలంగాణా జిల్లాలకు నీరు అందించే అవకాశం ఉందా? మన ప్రాజక్టులలో నీరు ఉందా, మన నదులలో నీరు ఉందా–

1:00 మ. లేదంటే నేను ఇంతకుముందే క్లియర్‌చేశాను. ఇంతకుముందు బచావత్‌అవార్డు ప్రకారం వున్న 800 టిఎంసిలు కాక కృష్ణానదిలో 320 టిఎంసిల మేరకు అదనంగా జలాలు ఉన్నాయని, ఆ అదనపు జలాలను కృష్ణాడెల్టాలోని నాన్–ఆయకట్టుకు వాడుకోవడం జరుగుతోందని చెప్పాను. కాబట్టి మొట్టమొదటినుంచీ ప్రభుత్వాలు చెప్పే మాటలు, అధిక జలాలపై ఫ్లడ్ వాటర్‌పై ఆధారపడి మీకు నీరు ఇస్తాము. రాయలసీమలోగాని, తెలంగాణాలో గాని ప్రాజెక్టులు కడతామనే మాటలు చెల్లవు. కాబట్టి బచావత్ ఎవార్డు ప్రకారం వున్న 800 టిఎంసిల నికర జలాలను రాయలసీమ, తెలంగాణాలోని ప్రాజెక్టులకు ఎలాట్ చేసి

అక్కడ కరువు నివారణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఏ విధంగా ఆ ప్రాంతాలను క్షామ ప్రాంతాలుగా కాకుండా చేస్తారో ప్రభుత్వం తరఫున తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. వేరే దారి లేదు. 800 టిఎంసి.ల నికర జలాలనుంచి రాయలసీమ, తెలంగాణా ప్రాంతంలోని ప్రాజెక్టులకు కేటాయించి అక్కడ ప్రాజెక్టులు కట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే తెలంగాణా సోదరులు హ్యూమనిటేరియన్ ఔట్‌లుక్‌తో చూస్తే గోదావరి నదిలో 500 టిఎంసి.ల నీరు సముద్రంలోకి వృధాగా పోతున్నది. దానిని వాడుకోవడం లేదు. కనక తెలంగాణా ప్రాంతానికి, రాయలసీమ ప్రాంతానికి ఉపయోగ పడేటట్టుగా ఇచ్చంపల్లి దగ్గర గోదావరి నదిపై ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి, అక్కడ ప్రాజెక్టు కట్టి, తెలంగాణా ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు ఇచ్చి, అదే విధంగా కృష్ణా నదికి దక్షిణ దిశగా వున్న రాయలసీమ ప్రాంతానికి నీరు ఇచ్చే అవకాశం ఉంది. అందువల్ల గోదావరి నీటిని డైవర్ట్‌చేసే విషయమై తక్షణం ఆలోచన చేసి ఇన్వెస్టిగేషన్ కూడా చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మొన్న 16వ తారీఖున కర్నూలు జిల్లాపరిషత్ మీటింగ్‌కు జిల్లా నలుమూలలనుంచి ప్రతినిధులు వచ్చి జిల్లాలో క్షామ నివారణకు 10 కోట్ల రూపాయలు కేటాయించాలనీ, అదేవిధంగా త్రాగునీటి ఎద్దడినుంచి ప్రజలను ఆదుకొనడానికి 10కోట్ల రూపాయలు కేటాయించాలనీ – జిల్లాలో మొత్తం 20 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయాలని యునానిమస్‌గా ఒక రెజల్యూషన్‌ను పాస్ చేసి పంపారు. అది చాలా అవసరం. కాబట్టి ఈ ప్రభుత్వం కర్నూలు జిల్లాలో క్షామనివారణకు 10 కోట్లు, త్రాగునీటి కొరకు 10 కోట్లు తప్పక గ్రాంట్ చేయాలని విన్నవించుకొంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మిమ్ముల్ని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

## ANNOUNCEMENT

**Mr. Deputy Speaker:- I am to announce to the House that Lunch has been arranged to the Hon'ble Members at 1.30 PM. today by the side of the Committee Room No. 1. All the Members are requested to participate in the Lunch. The Press is also invited to the Lunch.**

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, పోలీసులకు కూడా లంచ్ అరేంజ్ చేయమని ఇదివరకు చెప్పాం. కాని ఇప్పటిదాకా అరేంజ్ చేయలేదు... వారు మార్నింగ్ ఆరున్నరకు వస్తారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు డ్యూటీ మీద ఉంటారు. కాబట్టి తెచ్చుకొంటారు.

శ్రీ కె. బాపిరాజు:– కూర్చీమీద కూర్చోగానే ఇట్లా అంటే ఎట్లా? ఈ రోజు బాబుగారి పుట్టిన రోజు...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నా పుట్టిన రోజు గురించి నేను పట్టించుకోను. కాని మీరు అడిగింది ఏమిటి?..

శ్రీ కె· బాపిరాజు:– పోలీసువారు ఉదయం ఆరున్నరకు వస్తున్నారు· వారికి మనలాగా బయటికి వెళ్లి వ్యైరవేలు చేసుకొనే వేలు ఉండదు· ఇక్కడే ఉండాలి· కాబట్టి వారికి లంచ్ అరేంజ్ చేయమంటే స్పీకర్‌గారు చూస్తామన్నారు· ఇప్పటివరకూ చేయలేదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఎం·ఎల్·ఏ·లు పర్మనెంట్‌గా ఇక్కడే ఉండాలి· పోలీసువారికి రిలీఫ్ ఉంటుంది· కాబట్టి వారు రొటేషన్‌లో భోజనం చేసి వస్తారు· ఏమీ బాధ లేదు··

శ్రీ బద్దం బాల్‌రెడ్డి.– అధ్యక్షా, మన రాష్ట్రంలో కరువు తాండవిస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం ఏమీ పట్టించుకొన్నట్లు కనిపించడం లేదు· ఇంతకుముందు మాట్లాడిన పెద్దలు ప్రభుత్వ దృష్టికి ఒక విషయం తీసుకువచ్చారు· అదేమిటంటే 14 జిల్లాలలో కరువు విలయతాండవం చేస్తున్నా కేవలం మూడు జిల్లాలనుంచి మాత్రమే అధికారులు రిపోర్టు పంపించారంటే ప్రభుత్వ యంత్రాంగం ఏవిధంగా పనిచేస్తుందో చెప్పడానికి ఇది ఒక నిదర్శనం· మన రాష్ట్రం అన్నపూర్ణగా పేరు పొందిన రాష్ట్రం· మన రాష్ట్రంలో గత సెప్టెంబరులో ప్రాంతాలవారీగా రికార్డయిన వర్షపాతాన్ని బట్టి చూస్తే వర్షపాతం ఎంతగానో తగ్గిపోయింది· దానిని బట్టి చూస్తే మన పంటలు ఎంత నష్టమయ్యాయో తెలుసుకోవచ్చు· మన రాష్ట్రంలో సగటు వర్షపాతం 539 మిల్లీమీటర్లు నమోదు కావలసి వుండగా కేవలం 464 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదు అయింది· ప్రాంతాల వారీగా చూస్తే కోస్తా ఆంధ్రలో 507 మిల్లీమీటర్లకుగాను 472 మిల్లీమీటర్లు మాత్రమే నమోదు అయింది· అంటే 35 మిల్లీమీటర్ల వర్షపాతం తగ్గిపోయింది· అదే విధంగా రాయలసీమలో 297 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావలసివుండగా కేవలం 197 మిల్లీమీటర్లు నమోదు అయింది· అంటే వంద మిల్లీమీటర్లు తగ్గింది· అదేవిధంగా తెలంగాణా ప్రాంతంలో 664 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావలసివుంటే 567 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదు అయింది· అంటే 97 మిల్లీమీటర్ల వర్షపాతం తగ్గింది· ఈ రకంగా వర్షపాతం తగ్గిపోవడంవల్ల మనుషులకు త్రాగునీరు కరువైపోయింది· పశువులకు పశుగ్రాసం లేకుండా పోయింది· కరువుతో మనుషులు ఆకలి చావులకు గురి అవుతుంటే మేత లేక పశువులకు కబేళాలకు పంపించవలసిన పరిస్థితి ఏర్పడింది· రాష్ట్రానికి ఈ రకమైన దౌర్భాగ్యం పట్టడం చాలా విచారకరమైన విషయం· ఏ ప్రభుత్వం వచ్చినా– ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని కాకుండా ప్రభుత్వానికి ఒక యంత్రాంగం ఉంది· అదే సెక్రటేరియట్, అలాగే జిల్లాలలో జిల్లాకలక్టర్ల అధీనంలో కలక్టరేట్లు ఉన్నాయి· అయితే వారు అక్కడి కరువుపరిస్థితులను అవగాహనచేసుకొని, అక్కడి ప్రజాప్రతినిధులతోగాని, మండలాధికారులతోగాని, ఆర్·డి·ఓ·లతోగానే కరువుపరిస్థితిపై చర్చించకుండా కాలయాపన
1·10 మ· చేస్తున్నారు· ఇన్నిరోజులవుతోంది· ఈ ప్రభుత్వంవచ్చి, అయినప్పటికీకూడా ఏ జిల్లాలో ఎక్కడాకూడా అఖిలపక్ష సమావేశాలు జరగలేదని సభ్యులందరు ఆందోళన

వ్యక్తంచేస్తున్నారు. కలెక్టర్లతో అఖిలపక్షసమావేశం పెట్టుకునే ఓపికా, సమయంలేదు. కరువు గురించి పట్టించుకునే నాథుడే లేడు. సెక్రటేరియట్‌లో ఈ విషయం చర్చించడానికి రెవెన్యూ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని అఖిల పక్ష పార్టీలతో కరువు పరిస్థితి మీద చర్చించడానికి అవకాశం ఇచ్చి ఉండాల్సింది. ఈ నాలుగు నెలలలోను కరువు మీద చర్చించకపోవడం దురదృష్టకరం. కరువు సమస్య మీద అధికార యంత్రాంగం ఎంత శ్రద్ధ చూపుతోందనే దానికి ఇది అద్దం పడుతోంది. కరువు ఈ సంవత్సరం వచ్చింది కాదు. గత 3 సంవత్సరాల నుంచీ అన్ని జిల్లాలలో కరువు ఏ విధంగా ఉందో చూస్తున్నాము. రాయలసీమలోను, తెలంగాణాలో మహబూబ్‌నగర్ జిల్లాలోను కరువుపరిస్థితి తీవ్రంగా ఉంది: మహబూబ్‌నగర్‌లో ఆకలిచావులకు గుర్తి అయినారు. అది కరువు జిల్లాగా పేరు వచ్చిందని విప్ చంద్రశేఖర్‌గారు బాధతో చెప్పారు. రాయలసీమలో అనంతపూర్‌లో త్రాగడానికి నీరు కూడా లేని పరిస్థితి ఉందని ఆ ప్రాంత శాసనసభ్యుడు చెప్పారు. కరువు పైన అధ్యయనం చెయ్యడానికి గత ప్రభుత్వంలో విధానాలే ఈ ప్రభుత్వంలో కొనసాగిస్తున్నారు. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్, ఎ.వి.ఎస్. రెడ్డిగారిని కమీషనర్‌గా పెట్టారు. ఆయన కొన్ని సూచనలు ఇచ్చారు. అవి సూచనలుగానే ఉంటాయా లేక వాటిని ప్రభుత్వం అమలు చేస్తుందా అని అడుగుతున్నాను. గతంలో జిల్లాను యూనిట్‌గా చేశారన్నారు. ఇప్పుడు మండలాన్ని యూనిట్ అంటున్నారు. నిజంగా ఇది అభినందించదగిన విషయం. కానీ మండలాన్ని యూనిట్‌గా తీసుకున్న తరువాత కరువుకి గురి అయిన ప్రాంతాల ప్రజలకు అక్కడ ఏ వసతులను ఏర్పాటుచేశారు. ఏ ఏ సౌకర్యాలు కల్పించారని అడుగుతున్నాను. గతంలో విచారకరమయిన విషయం మనకు. ఎ.వి.ఎస్.రెడ్డిగారు ప్రభుత్వదృష్టికి తెచ్చారు. ఎంత బాధాకరం అంటే అనంతపురం జిల్లాకు రు. 70 కోట్లు, మహబూబ్‌నగర్‌కు రు. 48 కోట్లు మంజూరయితే, వాటిని ఖర్చు చెయ్యలేని పరిస్థితికి జిల్లా కలెక్టర్లు దిగజారారని నివేదికలో చెప్పారు. ఇదెంతో బాధాకరం. నిరుద్యోగ సమస్య ఉంది. కార్మికులు పనిలేక వలస పోతున్నారు. ఆకలిచావులకు గురి అవుతున్నారు. అనంతపూర్ జిల్లాలో రు.70 కోట్లు ఖర్చుచెయ్యకపోవడానికి కారణం ఎవరు? యంత్రాంగం ఏం చేస్తోంది? చిత్తశుద్ధితో పని చేస్తే ఖర్చు అయ్యేది. ఇదెవరి లోపం? మహబూబ్‌నగర్‌లో రు. 48 కోట్లు కూడా ఖర్చు చెయ్యలేని పరిస్థితికి దిగజారారు. అక్కడి కార్మికులు, రైతులు పట్టణాలకు, ఇతర రాష్ట్రాలలో గల పెద్ద పట్టణాలకు వలసపోవడం లేదా ఆకలిచావులకు గురి కావడం జరుగు తోంది. ఈ రోజు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఉంది. కష్టపడితే కానీ పూటగడవని స్థితి. ప్రభుత్వం ఈ రకంగా డబ్బు ఖర్చు చెయ్యకుండా అన్యాయం చేశారు. రామారావుగారు ఎప్పుడూ సమాజమే పవిత్ర దేవాలయం అంటూ ఉంటారు. మనుషులే దేవుళ్ళు అంటారు. అటువంటి మనుషులు ఆకలి చావులకు గురి అవుతున్నారు. త్రాగడానికి నీళ్ళు కూడా లేకపోతే ఈ నాలుగునెలల నుంచీ ఈ దేవుళ్ళకు – మనుషులకు ఏం చేస్తున్నారు? గతంలో కూడా మన ఆర్థిక మంత్రిగారు బడ్జెటు ప్రసంగంలో చెప్పారు. 'అభినవ భగీరథుడు' అన్నారు. మేము కూడా మిత్రపక్షంగా ఉన్నప్పుడు చూశాము. రామారావుగారు రాముడు, కృష్ణుడు, దేవుడు అంటూ ఆ రకంగా సినిమాలు తీశారు. అభినవ భగీరథుడయిన రామారావుగారు సినిమాలలో వేసినట్లు, కృష్ణ నీరు హైదరాబాదుకు తెచ్చి ఇవ్వాలి. గతంలో వారు 7 సంవత్సరాలు అధికారంలో ఉండి హైదరాబాదు పట్టణ

ప్రజలను ఎంతో ఏడిపించారు కానీ నీరు తేలేదు. ఎలక్షన్స్ వచ్చే ముందు 1987లో శంఖు స్థాపన చేశారు. కానీ కార్యరూపం మాత్రం దాల్చలేదు. అభినవ భగీరథుడని ఆర్థిక మంత్రిగారు పోలుస్తున్నారు. మన రాష్ట్రంలో కరువు ప్రాంతాలను అభివృద్ధి చెయ్యడానికి ఎంతవరకూ పనిచేస్తారని నేను అడుగుతున్నాను. ప్రభుత్వం ఉపాధికల్పన చేయించాలి. మన సి.ఎం.గారు చెబుతారు. తాను నేషనల్ ఫ్రంట్‌కు ఛైర్మన్‌గా ఉన్నానని. 1975లో మనదేశంలో ఎమర్జెన్సీ వచ్చిన తరువాత ఎలక్షన్స్ 1977లో వచ్చి, జనతా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ఏ రకంగా కరువు కాటకాలలోను, నిరుద్యోగ సమస్యను ఏ విధంగా ఆదుకుందో మనకు తెలుసు. 'పనికి ఆహారం' పథకం క్రింద ఆనాడు ఆదుకున్నారు. పని చేసినందుకు బియ్యం, గోధుమలు, జొన్నలు ఇచ్చిన పథకం మంచిది. గ్రామీణ ప్రాంతాలలో దీనిని అమలు చెయ్యాలి. ఎందుకు దీనిని గుర్తించలేక పోయారు? కాంగ్రెసేతర పార్టీ, ఇక్కడ అధికార పార్టీ. ఆనాటి జనతా ప్రభుత్వంలో గల ఆ పథకాన్ని చేపట్టవలసిన అవసరముంది. గ్రామాలలో స్కూలు భవనాలు లేవు. కాలువలు పూడిపోతున్నాయి. చెరువుల నుంచి ఇసుకను తీసేయాలి. రోడ్లు వేసే బాధ్యత ఉంది. ప్రాజెక్టులను కట్టే అవసరముంది. కరువు క్రింద కేటాయించబడిన డబ్బు సద్వినియోగం కావడం లేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద తెలుగుదేశం సభ్యులు ఆరోపించారు. ఇప్పుడు వారే అధికారంలో ఉన్నారు. కేంద్రం నుంచి రు. 154కోట్లు కరువుకు కేటాయిస్తే రు. 36 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని చెబుతున్నారు. ఆ రోజున తెలుగుదేశంలో ఉండి కాంగ్రెస్ మీద నిందలు వేశారు. రు. 118 కోట్లు ఎందుకు ఖర్చు చెయ్యలేదు? అది సభకు ఇప్పుడు చెప్పాలి. మైనర్ ఇరిగేషన్‌కు ఇచ్చిన రు. 100 కోట్లు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డబ్బు రెండు రూపాయల కిలో బియ్యం పథకానికి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఖర్చు చేసిన విషయం వాస్తవమా? ఒకనాడు వారిని విమర్శ చేసిన వ్యక్తులే ఈనాడు మైనర్ ఇరిగేషన్‌కు పెట్టిన డబ్బు రెండు రూపాయల బియ్యం పథకానికి ఖర్చు చెయ్యడం ఎంతవరకూ సమంజసం? రుణాల విషయం వస్తే, కరువు ప్రాంతాల ప్రజల నుంచి రుణాల వసూలు చెయ్యరాదు. ఆస్తులను జప్తు చెయ్యరాదు. ప్రతిరోజు రైతుల పరిస్థితి ఏ రకంగా బాధాకరంగా ఉందో చూస్తున్నాము. చర్చిస్తున్నాము. వారి ఆస్తులను-తలుపులను, వంటసామగ్రిని, వస్తువులను చివరకు వారి భార్యల మంగళసూత్రాలను కూడా జప్తు చేసే పరిస్థితికి దిగజారడం బాధాకరం. రుణాలు వసూలు చేయరాదని మనవి చేస్తున్నాను. కరువు ప్రాంతాలుగా గుర్తించబడిన మండలాలలో రు.500 కోట్లు రుణాలను రీషెడ్యూల్ జరపవలసిన అవసరముందని అంటున్నారు. ఈ విషయంలో రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి. పశుగ్రాసాన్ని గతంలో కరువు ప్రాంతాలుగా గుర్తించ బడిన ప్రాంతాలకు ఫ్రీగా ఇస్తామన్నారు. ఇవ్వవలసిన అవసరముంది. తప్పకుండా ఇవ్వాలి. గ్రామాలలో నిరుద్యోగులకు ఉపాధి పథకాలను తీసుకురావాలి. ఉపాధి హామీ పథకం క్రింద రు. 60 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. ఈ మొత్తాన్ని ఇంకా పెంచాల్సిన అవసరముంది. ఉపాధి హామీ క్రింద ఈ పథకానికి రు. 22.98 కోట్లు ఖర్చు చేశామని అన్నారు.

1.20 మ. | దీనినికూడా పెంచవలసిన అవసరం ఉంది. అందులో ముఖ్యంగా ఎ.వి.ఎస్. రెడ్డిగారు చెప్పారు. ప్రతి సంవత్సరం కేంద్రంనుంచి రు. 84 కోట్లు కరువు

బాధితులకు వస్తున్నది. కాబట్టి ఈ రు. 84 కోట్లు సరిపోవు. ఇంకో మూడింతలు పెంచమని చెప్పండి. రు. 250 కోట్లు కేంద్రాన్ని అడగండి. గత ప్రభుత్వం కేంద్రానికి రు. 620 కోట్ల గురించి ఒక నివేదిక పంపించింది. గత ప్రభుత్వం నీటి ఎద్దడి గురించి రు.300 కోట్లు ఖర్చు పెట్టాలని ఒక నివేదిక సమర్పించింది. ఆ రు.620 కోట్లలో కేంద్రం నుంచి ఎంత సహాయం ఇచ్చింది?

ఇక జంట నగరాల విషయం. స్లమ్స్‌లో ఉన్న బీద ప్రజానీకానికి నీళ్ళు దొరకడం లేదు. గతంలో బోర్‌వెల్స్ వేస్తే 100 అడుగుల లోతులో నీళ్ళు వచ్చేవి. ఇప్పుడు 4, 5 వందల అడుగుల లోతు పోయినా నీళ్ళు రావడం లేదు. నగరంలో మొత్తం 10 వేల బోర్స్ ఎండి పోయాయి. నీళ్ళు రావడం లేదు. ముఖ్యమంత్రిగారితో సమావేశం అయినప్పుడు ఒక్కో నియోజక వర్గానికి 30 బోర్స్ ఇస్తాము అన్నారు. హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స ద్వారా నీళ్ళు ట్యాంకుల ద్వారా పంపిస్తామన్నారు. 250 ట్యాంకులున్నాయి. 35, 40 లక్షల మన జనాభాకు ఈ ట్యాంకులు సరిపోవు. వాటిని ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. బోర్‌వెల్స్ ఇంకా ఎక్కువ ఇవ్వమని అంటే తరువాత చెబుతాము అన్నారు. అన్ని జిల్లాలు ఒక ఎత్తు. హైదరాబాదు జిల్లా ఒక ఎత్తు. హైదరాబాదు జిల్లాకు కరువు నిధులు కూడా ఉండవు. మా జిల్లాకలెక్టరుకు ఏమీ పని ఉండదు. హైదరాబాదులో ఒక రూపాయి పని తీసుకుందామంటే ఏమీ చెప్పలేమని సమాధానం ఇస్తున్నారు. అన్ని జిల్లాలకు గుర్తింపు ఉన్నట్లు హైదరాబాదు జిల్లాకు ఉండాలి. హైదరాబాదులో వర్షపాతం తగ్గింది. కాబట్టి హైదరాబాదు జిల్లాకు కూడా డబ్బు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ నీటి ఎద్దడి గురించి 30 సంవత్సరాల క్రితమే ఒక నిర్ణయానికి వచ్చేది ఉండె. కృష్ణా జలాలను మళ్లించాలని అన్నాము. హైదరాబాదులో ప్రజలు ఏమి పాపం చేశారని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. గత 7 సంవత్సరాలనుంచి చెబుతున్నారు. కృష్ణా జలాలు రాలేదు. క్లియరెన్సు రాలేదు అన్నారు. ఈ బడ్జెటులో వార్ ఫుటింగ్ మీద కృష్ణా జలాలను తరలించి ఈ సంవత్సరం రు. 200 కోట్లు ఖర్చు పెడితే హైదరాబాదు సిటీకి, 3, 4 సంవత్సర్వాలలో నీళ్ళు వస్తాయి. గతంలో శ్రీ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుకానీ, కాంగ్రెసు ప్రభుత్వంవారు కానీ తెలుగుగంగ పేరుతో కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాలను ఒక్క పైసా ఖర్చు పెట్టకపోవడం ఎంత వరకూ సమంజసం?

ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హైదరాబాదు జంట నగరాలకు కృష్ణా జలాలను తరలించేదానికి రు. 200 కోట్లు శాంక్షన్ చేయాలని కోరుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- ఒక్కో నియోజకవర్గంలో 30 బోర్లు వేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఇంతవరకూ ఎక్కడెక్కడ కావాలన్నది లిస్టు ఇవ్వలేదు. గౌరవసభ్యులు ఇస్తామన్నారు. లిస్టు రాలేదని కేవలం 40 బోర్లకు మాత్రమే వచ్చిందని నేను అధికారులను అడిగినప్పుడు చెప్పారు. నా దగ్గర రికార్డు ఉంది. నేను గౌరవ సభ్యులకు మనవిచేసేది లిస్టు ఇచ్చి వెంటనే బోర్స్ వేయించుకోండి. బాల్‌రెడ్డిగారు అడిగారని నేను ఇప్పుడు ఈ సమాధానం ఇస్తున్నాను. త్వరగా లిస్టు ఇవ్వండి.

جناب محمد امان اللہ خان (چندرائن گٹہ) : ۔ جناب ڈپٹی اسپیکر صاحب آج سارے آندھرا پردیش میں قحط سالی کے تعلق سے جو تکالیف ہورہی ہے اس پر بحث کرنیکے لئے آج وقت مختص کیا گیا ہے بڑی ہی اچھی بات ہے۔ سارے آندھرا پردیش میں کم سے کم ۴ یا ۵ سال سے بارش نہیں ہورہی ہے۔ کبھی بارش نہیں ہونیکی وجہ سے کبھی بارش زیادہ ہوکر طوفان آنیکی وجہ سے ہمارے پاس فصلیں تباہ و برباد ہورہی ہیں۔ اسکی وجہ سے سارے آندھرا پردیش کی عوام پریشان ہے۔ آپ نے ۱۴ اضلاع کو قحط زدہ علاقہ قرار دیئے ہیں۔ میں سمجھتا ہوں کہ آندھرا پردیش کے سارے اضلاع قحط سالی سے متاثر ہیں۔ اضلاع میں کسان لوگ پریشان ہیں شہروں میں پانی نہیں ہونیکی وجہ سے عوام پریشان ہیں۔ پانی نہیں ہونیکی وجہ سے فصلیں نہیں ہورہی ہیں۔ شہر میں رہنے والے لوگ بھی پانی نہیں ہونیکی وجہ سے پریشان ہیں۔ لوگ گاؤں کو چھوڑ کر بڑے بڑے شہروں کی طرف آرہے ہیں۔ گزشتہ ۵ سال سے پانی کیلئے سنجیدگی کے ساتھ غور نہیں کیا گیا۔ نئی حکومت کو سنجیدگی کے ساتھ غور کرنا چاہیئے۔ آپ حکومت سنبھال کر بھی ۶ مہینہ کا عرصہ ہوا۔ پانی کے مسئلہ پر غور نہیں کیا گیا۔ آپ نے ایک نوٹ میں ۱۴ اضلاع کو قحط زدہ علاقے قرار دیئے ہیں۔ ان اضلاع کو زیادہ سے زیادہ رقم الاٹ کئے ہیں لیکن تلنگانہ میں محبوب نگر ضلع کیلئے بہت ہی کم رقم الاٹ کئے ہیں۔ اس ناانصافی کو ختم کرنا چاہیئے۔ محبوب نگر اور نلگنڈہ کو بھی قحط زدہ علاقہ قرار دیئے ہیں وہاں پر کم رقم الاٹ کیگئی ہے۔ آپ نے ہر کلکٹر کو ۲، ۲ کروڑ روپیئے دیئے ہیں۔ شہر حیدرآباد کے کلکٹر کو کچھ بھی رقم نہیں دیگئی ہے۔ انٹر کنٹراکٹ کا مسئلہ ہے شہر حیدرآباد میں آندھرا پردیش کے مختلف اضلاع سے لیبر کام کرنے کیلئے آتے ہیں ابھی ہمارے وہپ مسٹر چندر شیکھر ریڈی صاحب نے کہا کہ عالم پور سے بھی کوئی لیبر حیدرآباد آئے ہیں۔ میں کہتا ہوں کہ نہ صرف عالمپور بلکہ سارے ہندوستان سے بھی لوگ آکر یہاں پر کام کررہے ہیں۔ ابھی وہپ نے کہا کہ چارمینار دیکھنے کیلئے ۴ روپیئے لیئے ہیں ۴ بلڈنگ دیکھنے کیلئے ۴ روپیئے دیئے ہیں۔ ۱۰ بلڈنگ دیکھنے کیلئے ۴ روپیئے دیئے ہیں۔ عالمپور سے لیبر لال بس میں آکر حیدرآباد میں بہت ہوشیار ہوجاتے ہیں۔ آپ ہم سے بھی زیادہ ہوشیار ہوگئے ہیں۔ آپ پہلی مرتبہ ایم ایل اے منتخب ہوکر حیدرآباد آئے ہیں اور آتے ہی وہپ ہوگئے ہیں۔ شہر حیدرآباد میں رہنے والے کبھی کو دھوکہ نہیں دیتے۔ سارے آندھرا پردیش کے لوگوں کا خیال حیدرآباد میں رہنا چاہتے ہیں۔ قحط سالی کے تعلق سے حکومت کو چاہیئے کہ سنجیدگی سے سوچے۔ یہاں پر کئی برسوں سے بارش نہیں ہورہی ہے۔ یہاں پر کس طریقہ سے مدد کرنا چاہیئے اسپر غور کرنا چاہیئے۔ ربیع اور خریف کی فصلیں ختم ہوچکی ہیں۔ ابھی میرے پیشرو ممبر مسٹر جی وینکٹیشور راؤ صاحب نے کہا کہ نظام حکومت کے زمانے میں جہاں کہیں بھی تالاب سوکھ جاتے تھے وہاں کے عوام سے کوئی محصول وصول نہیں کیا جاتا تھا بلکہ محصول کو معاف کردیا جاتا تھا لیکن یہاں پر اگر غریب عوام محصول نہیں دے سکتی ہے تو حکومت یہاں پر ان لوگوں کے گھروں کے سامان کو ضبط کرلیتی ہے۔ اسی طریقہ کو اپناتے ہوئے جن اضلاع میں قحط سالی آئی ہے وہاں کے غریب عوام بہت ہی پریشان ہیں حکومت کو چاہیئے کہ انسانی بنیادوں پر ان لوگوں کے پاس سے کوئی محصول وصول نہ کیا جائے بلکہ معاف کردیا جائے۔

" పంట వుంటేనే వంట వుంటుంది. వంట చేయాలంటే పంట కావాలి."

ہر انسان کیلئے پانی کی ضرورت ہوتی ہے۔ بعض اضلاع میں طوفان آنیکی وجہ سے وہاں کی فصلیں اور مکانات

وغیرہ تباہ و برباد ہوگئے ہیں۔ ان کی مدد کرنیکے تعلق سے سوچنا چاہئیے۔ شہر حیدرآباد میں بورویلس کے تعلق سے ابھی وزیر میونسپل نے کہا کہ ۲۰، ۳۰ بورویلس ہر اسمبلی حلقہ میں دینے کا اعلان کیا گیا لیکن متعلقہ ایم ایل ایز بورویلس ڈالنے کیلئے ابھی کوئی لسٹ نہیں دیئے ہیں ...........

1:30 మ. 6వ తేదీనాడు ముఖ్యమంత్రిగారు సమావేశం ఏర్పాటు చేసినప్పుడు 30 బోర్ వెల్స్ యిస్తున్నట్లు చెప్పారు. మేము 8వ తేదీనాడు ఒక లిస్టు పంపించాము. కానీ యిప్పటివరకు ఒక్క బోర్‌వెల్ కూడా వేయలేదు. మా నియోజకవర్గం గురించి ఎన్నోసార్లు చెప్పాను. ఈ ఎండాకాలంలో ఎంతగానో నీటికి కటకటగా వుంది. ఎండాకాలం అయిపోయిన తరువాత బోర్‌వెల్స్ వేసి ఏమి ప్రయోజనం? డబ్బు వ్యయం అయినప్పటికీ ప్రయోజనం వుండదు. ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో వాటర్ ట్యాంకర్స్ పంపుతున్నట్లుగా తెలిపారు. ప్రతి కాన్‌స్టిట్యుయెన్సీకి 213 ట్యాంకర్స్ పంపుతున్నట్లుగా చెప్పారు. నా నియోజకవర్గములో ఒక ట్యాంకర్ కూడా రావడం లేదు. వాటర్‌వర్క్స్ వారికి ఫోన్లు చేసి, చేసి విసిగిపోయాము. ఈ విషయంలో విచారణ చేయవలసిందిగా కోరుతున్నాను. ట్యాంకర్స్‌లో కొన్ని రిపెయిర్స్‌లో వుండగా, కొన్ని చెడిపోయి అసలే పని చేయడం లేదు. ట్యాంకర్స్ ద్వారా నీరు సరఫరా కావడం లేదు. అంతేకాకుండా నల్లాద్వారా వచ్చే నీరు ప్రెజర్‌తో రావడం లేదు. 82 జి.యం.డి. నీరు సరఫరా చేస్తున్నట్లుగా వారు చెబుతున్నారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ట్విన్ సిటీస్‌కు చేసే నీటిసరఫరా విషయంలో రాంగ్ ఫిగర్స్ యిచ్చారు. గత 17 సంవత్సరాలుగా శాసనసభలో చెబుతూ వున్నాను. జంటనగరాల సంఖ్య పెరిగింది. నీటిసరఫరా మాత్రం పెరగడం లేదు. కృష్ణానది నుండి తీసుకువస్తారో, గోదావరి నది నుండి తీసుకువస్తారో, మరెక్కడి నుండి తీసుకువస్తారో, జంటనగరాలకు మాత్రం నీటి సదుపాయం కల్పించవలసిందిగా కోరుతున్నాను. కాంగ్రెస్ హయాంలో సరియగు చర్యలు తీసుకోలేదు. మీ హయంలో కూడా పరిస్థితి అలాగే ఉంది. కృష్ణా నది నుండి లేదా గోదావరి నదినుండి, ఈ రెండింటిలో ఎక్కడ నుండి నీరు తీసుకురావాలనే విషయంలో కాంగ్రెస్ హయాంలోనే ఒక హైపవర్ కమిటీ వేశారు. కృష్ణ నుండి నీరు తీసుకురావడం కోసం 1988లో ఫౌండేషన్ స్టోన్ వేశారు. అందుకు కావలసిన రిక్వయిర్‌మెంట్ రు. 640 కోట్లు కాగా ఈ బడ్జెట్‌లో రు. 10 కోట్లు కేటాయిస్తే, ఆ పని ఎలా పూర్తి అవుతుంది? మునిసిపల్ శాఖామంత్రి మోహన్‌రెడ్డిగారు 2000 సంవత్సరం నాటికి కృష్ణానీరు నాగార్జునసాగర్‌ద్వారా 90 యం.జి.డి. పెర్ డే యివ్వబడుతుందని చెబుతున్నారు. ఆ నమ్మకం మాకు ఎలా కుదురుతుంది? సంవత్సరానికి రు. 8 కోట్లో, రు. 10 కోట్లో యిస్తే ఎప్పటికి పూర్తి అవుతుంది? దిస్ ప్రాజెక్టు విల్ బీ కంప్లీటెడ్ ఇన్ ది నెక్స్టు 3 – 4 యియర్స్ అని చెప్పారు. 3 అంకెకు 4 అంకెకు మధ్య చాలా చిన్న అడ్డగీత పెట్టారు. 3 లేక 4 సంవత్సరాలు అనుకోవాలా లేక 34 సంవత్సరాలు అని అనుకోవాలా?

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:– అధ్యక్షా, 4 సంవత్సరాలు అని యిప్పుడు చెబుతున్నాను. కృష్ణా జలాలు హైదరాబాదు జంటనగరాలకు 4 సంవత్సరాలలో ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో తప్పకుండా తీసుకువస్తున్నాము.

(అధికారపార్టీ సభ్యులనుండి హర్షధ్వానాలు).

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఈ రకంగా చప్పట్లు కొట్టే అలవాటు విడిచి పెట్టండి. ఆ జిలాలను తీసుకురావడానికి ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించారో చెప్ప మనండి.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:- మొన్న రెండు గంటలు డిస్కస్ చేసినప్పుడు చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నారు. ఎన్.టి.రామారావుగారు ఈ యిస్యూలో చాలా సీరియస్‌గా వున్నారు. 4 సంవత్సరాల్లో తీసుకువస్తున్నాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- బడ్జెట్‌లో ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించారు అని అడిగితే మంత్రిగారు సమాధానం చెప్పడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమానుల్లాఖాన్‌గారూ, కంప్లీట్ చేయండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, నా నియోజకవర్గంలో బోర్‌వెల్స్ యింకా ఎక్కువ కావాలి. 30 బోర్‌వెల్స్ ఏమాత్రం చాలవు. ముఖ్యమంత్రిగారు కూడా అవసరమైతే యింకా యిస్తాను అని వాగ్దానం కూడా చేశారు. మరొక 25 బోర్‌వెల్స్ యిప్పించవలసిందిగా కోరుతున్నాను. కొన్ని బోర్‌వెల్స్‌లో నీరు పడడం లేదు. నా నియోజకవర్గంలో 6 యించీల బోర్‌వెల్ ఒకటి కూడా లేదు. నాలుగున్నర యించెస్‌వి వస్తున్నాయి. ఓల్డ్ సిటీ పరిధిలో మూడు, నాలుగు కాన్‌స్టిట్యుయెన్సీలు వస్తాయి. ఓల్డ్ సిటీలో ఒక ఆఫీసును పెట్టి 24 గంటలు అజమాయిషీ చేసే విధంగా యస్.ఇ.లను పెట్టి చేస్తేనే నీటి సరఫరా అవుతుంది. వాటర్ ట్యాంకర్స్ కూడా రావడం లేదు. సిటీ ఎం.ఎల్.ఎ.లతో ఒక సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. సిటీ డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం విషయంలో చంద్రబాబునాయుడుగారిని, మోహన్‌రెడ్డిగారిని కూడా పరిష్కరించవలసిందిగా కోరడం జరిగింది. జిల్లాలను కరువు జిల్లాలుగా డిక్లేర్ చేస్తారు. హైదరాబాదు సిటీ విషయం ఏమిటి? కలెక్టర్‌గారి దగ్గర ఫండ్స్ లేక వారు ఐడిల్‌గా కూర్చుంటున్నారు. హైదరాబాదు కలెక్టర్‌గారికి కనీసం రు. 2కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేయవలసిందిగా కోరితే బాగుంటుంది. ఈ విషయంలో రెవిన్యూ మంత్రిగారిని, మునిసిపల్ శాఖ మంత్రిగారిని సహాయపడవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినతమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Deputy Speaker, Sir, as it has been already mentioned by various Members, the State is going through a drought. Various Hon. Members have put forward their proposals as to how this drought situation should be tackled. We cannot fight with nature. Whatever natural resources are there, they should be made full use of and the projects which have been started should be completed in time.

Sir, I request the Charminar constituency. There is drought problem in the whole state, but I have to be honest enough to say that my knowleldge is limited and confined to the Twin Cities. Government recently gave Rs. 30 crores towards solving this drinking water scarcity in the Twin Cities. The quantity of water that is being supplied to Hyderabad from Singoor comes toi 76 cusecs per day. The Government has stated that they would bring water from Krishna. We do not know at what stage the Krishna Water Project is. According to the previous Government and according to the newspapers, the Kodandapur Project was approved by the World Bank and the World Bank, in principle, agreed to finance it. It was approved by the Planning Commission. It was approved by the Environment Ministry and various other concerned Ministries. All the hurdles to this project were cleared. Moreover, this Kodandapur project was meant exclusively for drinking water needs of Twin Cities. Now, due to political expediency and because one political party is trying to go a step ahead of another party, the present Government wants to bring water from Akkampalli. In the Demand Note, it has been mentioned that there is no conclusive proof that the World Bank has approved this Project. It was said that the World Bank team has visited and approved. Even when the modalities are not completled, how can we expect that within three to four years drinking water will be brought to the City? We do not know whether the World Bank is going to finance this project or it is going to be privatised. If we do not have the revenues, I have a suggestion. Let the Government float bonds. They can get finances from various agencies like LIC.

From this Akkampalli Project, certain percentage of water is proposed to be given for irrigation purposes. I have no grudge against that. I also know that half of India lives in villages. But, common sense tells us that it is the first priority of any Government to quench the thirst of human beings rather than giving it for irrigation purposes.

Since the formation of the State, many people have been coming and living in Hyderabad. I have nothing against them. The population has risen very much. Why should the people of the City suffer? So many people are coming and living here. The Government has not grasped the situation. They do not understand the predicament in which the people of the Twin Cities are living. I would like to tell you that there is lava burning in the bodies of the people. The recent Telangana movement has come because of the injustice done to that region. History is there and we have to learn from it to make sure that in future we do not make this kind of mistakes. The people of the Twin Cities are suffering so much. There is scarcity of water. There is power shortage. The roads are not proper. There are no adequate infrastructure facilities. Moreover, the heart of the Twin Cities, the Old
1.40 మ: City is being ignored. The Capital is famous because of the Old City and the historical monuments there. What is the point of having a capital which does not provide drinking water to the people? It is better if it is shifted somewhere else because we are getting bad name.

The merger of nine municipalities is going to be an additional burden on the Hyderabad Metropolitan Water Supply and Sewerage Board. So many representations were made to them regarding completion of projects, regarding drinking water needs and regarding sending of tankers. The answer is lack of funds, lack of manpower and lack of coordination. By merging these nine municipalities, how are you going to solve the problems? It is administratively unworkable. How are you going to divide the functions? The population is increasing so much. We have the scarcity of water. On the top of it, there is pollution. It is the iceing on the cake. The Department people are quite insufficient. In my area, there is a place called Quilbat. The people of this area are not provided with drinking water for the last three months. The roads are spoiled and they cannot find a point free from pollution. In Quaja Pahadi, there is water reservoir and people do not get

water. Can the Minister tell me: How many new water lines are laid in the Old City? How many lines were taken up for remodelling? All the pipelines are 60 to 70 years old. There is a proposal to bring water to Asifnagar and then to Jahanuma to augment the water supply to the Old City. I request the Minister to answer this point.

In the Master Plan prepared by HUDA for the Hyderabad City, they have proposed for the perservation of lakes and water bodies. The bureaucracy should prepare an action plan. There are about 170 major lakes and kuntas in the City which could be utilised as water bodies, but they are being utilised for other purposes and they are being encroached upon.

In the last session, I raised the issue and demanded that if the consumers do not get water, they should not be made to pay the bills. The Hon' Minister was gracious enough to stand up and say that people need not pay the bills if they did not get water. But, what is happening is exactly opposite of it. People are getting exorbitant amounts as bills even though they are not provided with w ater. I request the Minister to give answer to this point during the course of reply.

Sir, the report that has been placed on the table of the House says that 82 MGD of water is being supplied to the City. Where is this water going? We are not getting water at all. I agree with my predecessor that they are absolutely wrong. 40 per cent of the water is wasted due to leakage. If we save 25 per cent of the water that is wasted, we will have a new Osmansagar. Why is the Government not concentrating on these issues? Roads are being spoiled on account of this.

Under the Eighth Plan, the Budget Estimates for the Polavaram Barrage are Rs. 2,030 crores, but the outlay is only Rs. one crore. For the Galeru Nagiri, the estimates are Rs.1,296 crores and the outlay is Rs. two crores. These outlays are quite unrealistic and these projects are taken up only to satisfy the regional sentiments. It is estimated that the

Government requires Rs. 7,000 crores to complete the projects already taken up. There is simply no way they can do it. Rs.4,000 crores are spent n salaries and another Rs. 1,000 crores are spent on servicing the debts. If we cannot complete the various projects by 2000 A.D. when the Bachwat Award on Krishna Water comes up for review, the Sate will loss. At that stage, there will be catastrophe. I request the Government to finish these projects.

Lastly Rs. 31 crores were given by the Government recently The Hon. Chief Minister gave Rs. 24 lakhs to Ranga Reddy District. Only seven weeks are left now in the curent summer season. I request the Government to play these sums right now so that the present situation can be solved to a certain extent.

Sir, a Government is best judged by the water it provides. The health of the people depends on the quality and quantity of water provided. The Minister has said there are 770 slums out of which 300 slums are occupied by SCs and STs. What about the remaining 400 and odd slums? Out of them 300 slums are occupied by the muslims. What is the Government going to do in this regard? A prisoner gets good facilities whereas an independent citizen in these slums do not get the basic facilities.

In Zahanuma, prople are not getting water for the last seven days. Despite so many representations nothing has been done. In this report, there is mention about complaint cell. The complaints fall on the deaf ears.

I request the Government to complete the Krishna Water Project either at Akkampalli or at Kodandapur and provide water. We want water. I thank you very much for giving me this opportunity.

Mr. Deputy Speaker:- Now i adjourn the House for half an hour for lunch.

(Then the House adjourned at 1.47 p.m. for lunch).

2·20 మ· (భోజన విరామం తరువాత సభ తిరిగి మధ్యాహ్నం 2·28 నిముషములకు ప్రారంభమైనది·)

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు·)

**లఘుచర్చ:**
**రాష్ట్రంలోని కరువు పరిస్థితి మరియు త్రాగునీటి కొరతపై**

శ్రీ పి· పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, కరువు మరియు మంచినీటి సమస్యలను గురించి మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు· ప్రభుత్వం వారు యిచ్చిన నోట్‌లో టెక్నికల్‌గా, వర్షపాతాన్ని ఆధారంగా చేసుకుని కరువు ప్రాంతాలు, కరువులేని ప్రాంతాలు వ్రాయడం జరిగింది· కానీ ప్రాక్టికల్‌గా చూసినప్పుడు కరువును ఏ విధంగా గుర్తించి, రైతులకు ఏ విధంగా సహాయం చేస్తారు? అతివృష్టి, అనావృష్టి, వడగండ్ల వాన, చలిగాలులు, వీటన్నింటివల్ల రైతులకు ఆస్తినష్టం, పంటనష్టం వాటిల్లి వారు ఎన్నో కష్టనష్టాలకు గురి అవుతున్నారు· కరువును ప్రభుత్వ పరంగా ప్రకటించినందువల్ల రైతుల నుండి శిస్తు వసూలు చేయడం జరుగుతోంది· వర్షపాతాన్ని మండల్ లెవెల్‌లో రికార్డుచేసి, ఫలానా మిల్లీమీటర్ల వర్షం పడింది కాబట్టి ఆ ప్రాంతంలో కరువు లేదు అని అంటారు· కలెక్టర్లు వ్రాసిన దాన్ని బట్టి యింత వర్షం పడింది కాబట్టి ఆయా జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించడానికి వీలు లేదని ప్రభుత్వం అంటుంది· ఒక్కొక్కసారి అకాల వర్షాలు పడతాయి· ఆ నీటిని స్టోరేజ్ చేయడానికి సరియగు సౌకర్యాలు ఉండవు· మా ఆదిలాబాదు జిల్లాలో తగినన్ని చెరువులు, రిజర్వాయర్లు లేనందున నీటిని నిల్వ చేసుకునే సౌకర్యం వుండడంలేదు· వర్షం నీరు గుట్టలమీద, చెట్లమీద పడి సముద్రంలో కలుస్తోంది· నీటిని స్టోరేజ్ చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి·

12·30 మ· అధ్యక్షా, వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకొంటే, తెలంగాణా మెట్టప్రాంతం దుర్భిక్ష ప్రాంతంగా తయారయింది· ప్రభుత్వంవారు మాత్రం మంచినీటి సమస్య లేదని, పంటలు దెబ్బ తినలేదని లెక్కలు వ్రాస్తున్నారు· ఈ విధమైన లోప భూయిష్టమైన విధానాలతో రైతులకు మనం ఏ విధంగానూ సహాయం చేయలేకపోతున్నాం· ప్రజలకు ఏ విధంగానూ సహాయం చేయలేకపోతున్నాం· డ్రాట్ మాన్యువల్‌ను మార్చాలి· ఈ సంవత్సరం ఆదిలాబాద్‌లో కల్గిన అతివృష్టి కాని, అనావృష్టి కాని లేదా చలిగాలులు వల్ల గాని కొన్ని లక్షల ఎకరాలు దెబ్బతిన్నాయి· మొన్న వడగళ్ల వాన వస్తే సంభవించిన నష్టాన్ని హెక్టారుకు రూ·200 చొప్పున ఇచ్చారు కాని మా ఆదిలాబాద్ జిల్లాకు సహాయం చేయలేదు·

ఏ ప్రాంతాన్ని అయినా కరువు ప్రాంతంగా డిక్లేర్ చేసేముందు వర్షపాతాన్ని లెక్కలోకి తీసుకోకుండా అక్కడ ఉన్న పరిస్థితులను స్థితిగతులను ప్రాక్టికల్‌గా సర్వే చేయిస్తే, ప్రజలకు ఏమైన లాభం చేయగల్గినవారమవుతాం· లేకపోతే ఏమీచేయలేం·

తరువాత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఉపాధికల్పనా కార్యక్రమాలకోసం అనేక స్కీమ్‌లను తీసుకొని వస్తున్నాయి. కాని వాటి ఇంప్లిమెంటేషన్‌లో అవకతవకలు జరుగుతున్నాయి. ప్రజలకు ఈ స్కీమ్స్‌వలన రావలసిన డబ్బు అందడం లేదు. అధ్యక్షా, మీకు తెలుసు, జె.ఆర్.వై. ఐ.జె.ఆర్.వై., ఐ.ఎ.వై. వంటి స్కీమ్‌లను ప్రవేశపెట్టి, మధ్యదళారీలకు డబ్బు అందకుండా, ప్రజలకే డైరక్టుగా డబ్బులిచ్చి సంవత్సరానికి కొన్ని లక్షల పనిదినాలు కల్పించామని చెప్పడం జరుగుతున్నది. కాని వాస్తవానికి అవి విరుద్ధంగా జరుగుతున్నాయి. కాని నిజానికి ఉపాధి కార్యక్రమాలు లేక, పనులు లేక, ఇండస్ట్రియల్ ఏరియాలైన గోదావరి ఖని, మంచిర్యాల ప్రాంతాలకు పనులకొరకు వలస పోతున్నారు. ఇప్పటికీ ఈ వలస కొనసాగుతున్నది. దానికి కారణం ఏమిటి? ఈవేళ ఈ స్కీమ్‌లన్నీ మధ్య దళారీలకే ఉపయోగపడుతున్నాయి కానీ, డైరక్టుగా ప్రజలకు ఉపయోగపడటం లేదు. కంట్రాక్టరులు అయినా కనీసం ఇ.ఎం.డి. పెట్టుకొని నాలుగు పైసలు సంపాదిస్తున్నారు కాని వారి దగ్గర పనిచేసే కార్మికులకు ఆ మాత్రం కూడా దక్కడం లేదు. మీకు తెలుసు అధ్యక్షా, డిపాజిట్ అవసరం లేకుండానే జె.ఆర్.వై. ఐ.జె.ఆర్.వై., ఐ.ఎ.వై. స్కీమ్‌ల ద్వారా కొన్ని పనులు చేపట్టవచ్చు. అయితే ఇందులో అధికారులకు 15, 20 శాతం మధ్య దళారీలకు 20, 25 శాతం పోగా, మిగిలిన 50 శాతం మాత్రమే దక్కుతున్నది. కాబట్టి మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమిటంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న స్వయం ఉపాధి కార్యక్రమాల అమలు మీద ఎంక్వయిరీ చేయించడి. అసలు ఈ స్కీమ్‌ల డబ్బు అంతా ఎక్కడికి పోతున్నది? ఇంజనీర్లు, అధికార్లు కేవలం బిల్లుల మీద సంతకాలు పెట్టి డబ్బులు తీసుకోవడం జరుగుతున్నది. ఈ విధంగా ప్రజలకు ఉపాధి దొరకడం లేదు కానీ, డబ్బులు మాత్రం ఖర్చు అయిపోతున్నాయి. ఇన్ని లక్షల మందికి ఉపాధి కల్పించామని లెక్కలు మాత్రం ఉంటున్నాయి. కాని వాస్తవంగా చూస్తే ప్రజలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలను మాత్రం చేపట్టడం లేదు.

మా దగ్గర ఏ ప్రాంతంలో ఏ పని చేయాలన్నా మ్యాన్‌పవర్ చేయాలి. కాని అక్కడ మ్యాన్‌పవర్ పనిచేయడం లేదు. కాని ఈ ఐ.ఎ.వై., జె.ఆర్.వై., ఐ.జె.ఆర్.వై. కార్యక్రమాల క్రింద నిర్వహిస్తున్న పనుల్లో ప్రొక్లెయిన్స్, బుల్‌డోజర్లు, ట్రాక్టర్స్, లారీలను ఉపయోగించి, మ్యాన్‌పవర్ తగ్గించి వేస్తున్నారు. మీరు మా దగ్గర ఏ చెరువుల వద్ద అయినా చూడండి. వీటిద్వారానే పనులు చేస్తున్నారు. 50 లక్షల రూ.లతో చెరువు పనులు చేపట్టితే, అందులో 10 లక్షల రూ.ల వరకు అయినా లోకల్ పీపుల్‌కు అందడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకొంటే, ఒక దిక్కు ప్రభుత్వం సహాయం చేయడం లేదు. మరో దిక్కు కార్మికులకు పని దొరకడం లేదు. తెలంగాణా ప్రాంతంలోని హరిజన, గిరిజన ప్రాంతాల్లో ఈ విధంగా ఎటూ చెప్పుకోలేని పరిస్థితి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని, ఇప్పటికైనా వర్షపాతాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి ఏది కరువు ప్రాంతమో, ఏది కాదో నిర్ణయించాలి అని మీద్వారా తెలియచేసుకొంటున్నాను

ఈ మధ్య మా ఏరియాలో చలిగాలులతో అనేక పశువులు చనిపోతే, నష్టపరిహారం కోసం అధికారులను అడిగితే "చలిగాలులు మీకు ఎందుకు వస్తాయి ఏ ఉత్తర భారత దేశంలోనో, ఏ జమ్ము-కాశ్మీర్‌లోనో వస్తాయి గాని" అంటూ అధికారులు అన్నారు. మొన్నటి చలిగాలుల వల్ల అనేక కోళ్ళు చనిపోయాయి. చలిగాలుల వల్ల కోళ్ళు చనిపోతే నష్టపరిహారం ఇచ్చేందుకు డ్రాట్ మాన్యువల్‌లో ప్రొవిజన్ లేదని. కాబట్టి ఎటువంటి

సహాయం చేయలేమని అధికారులు చెప్పడం జరుగుతున్నది. ఈ విషయాన్ని నేను మొన్న కూడ చెప్పడం జరిగింది. కాబట్టి డ్రాట్ మాన్యువల్‌ను మార్చవలసిన అవసరం ఉంది. వడగళ్ల వాన వల్ల కలిగే నష్టానికిగాను, హెక్టారుకు 200 రూ.ల చొప్పున అంటే ఎకరానికి 80, 100 రూ.లు కూడ ఆర్థిక సహాయం చేయడం లేదు. దీనిని కూడ పెంచవలసిన అవసరం ఉంది.

మంచినీటి విషయానికి వస్తే, మన ప్రభుత్వం కొన్ని నార్మ్స్ పెడుతుంది. ఇంతమంది పాపులేషన్‌కు ఇన్ని బోర్లు వేశాం కాబట్టి మంచినీటి సమస్య పరిష్కారం అయిపోయిందని చెపుతారు. మీకు తెలుసు అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాలు, గుట్టలు, శివారు గ్రామాలలో ఉండే జనాభా మూడు, నాలుగు కిలోమీటర్ల పరిధిలో 1000 మంది జనాభా విస్తరించి ఉన్నప్పటికీ, 1000 మంది జనాభా ఉంది కాబట్టి నాలుగు బోర్లు వేశామని ప్రభుత్వం చెపుతుంది కాని, ఎక్కడో దూరంగా ఉన్న తండా ప్రాంతప్రజలకు మాత్రం మంచినీటి సదుపాయం ఉండదు. కాబట్టి దీనిని కూడ మార్చవలసిన అవసరం ఉంది. పాపులేషన్ నార్మ్స్‌ను ఆధారంగా చేసుకొని బోర్లు వేయడం గాని చేస్తే, మంచినీటి కార్యక్రమాలు విజయవంతం కావని మీద్వారా తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లా కూడ శాశ్వత కరువు ప్రాంతం. అక్కడ కూడ మంచినీటి సదుపాయం కోసం ఎటువంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. ఎ.సి. రూములో కూర్చొని డ్రాట్ మాన్యువల్స్‌ను తయారుచేస్తున్నారు. ప్రాక్టికల్ ఆలోచన చేయకపోతే మనం ఏమి చేయలేము. మునిసిపాల్టీల పరిస్థితి మీకు తెలుసు అధ్యక్షా. నా నియోజకవర్గంలో ఇప్పటివరకు కూడ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ లేదు. రెండు సంవత్సరాల క్రిందట మంజూరు అయింది. దానికి నిధులను సరిగా ఇవ్వడం లేదు. ఇవి చెప్పడానికి నాకే సిగ్గుగా ఉంది. ఎక్కడో బిర్లా అని బయటనుండి తీసికొని వచ్చి చేయిస్తామంటున్నారు. మూడున్నర కోట్లు ఖర్చు అయ్యే ప్రాజెక్టుకు ఏదో 30, 40, 50 లక్షల రూపాయలు ఇస్తాం అంటున్నారు. ఆ విధంగా చేయడంవల్ల మూడున్నర కాస్త అయిదు కోట్ల రూ.లకు పెరిగిపోతున్నది. కాబట్టి ఈ సంవత్సరం లోపల అయినా నా నియోజకవర్గంలో ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ స్కీమ్‌ను పూర్తిచేయాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మంచినీటికోసం బోర్లు వేసే కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అలాగే ఉపాధి కొరకు వలస పోకుండా, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో స్వయం ఉపాధి కల్పనా పథకాలను స్ట్రిమ్‌లైన్ చేయాలి. ఉపాధి కల్పనా కార్యక్రమాల డబ్బులు మధ్యదళారీల చేతుల్లోకి పోకుండా చూడాలి. ఇందుకు అధికార యంత్రాంగపు సరైన సూపర్‌వైజింగ్ ఉండాలి. మంచినీటికోసం మొన్న మా ఆదిలాబాద్ జిల్లాకు ఒక కోటి రూపాయలు ఇచ్చారు. అధ్యక్షా, మీకు తెలుసు ఆదిలాబాద్ జిల్లా విస్తీర్ణం చాలా పెద్దది. ఎక్కడెక్కడో అనేక గ్రామాలు ఉన్నాయి కాబట్టి ఆదిలాబాద్ జిల్లా యొక్క ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇంకొక కోటి రూపాయలను ఈ ఎండాకాలం పూర్తి అయ్యేలోగా మంచినీటికోసం ఇవ్వమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పి. రాములు...

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇస్తానన్నారు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేసేది–మా సభ్యుడు రెండు నిమిషాలలో ముగిస్తాడు.

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్...సార్ తమరిద్వారా చీఫ్ విప్‌గారిని కోరేది ఏమిటంటే "మా సభ్యులు" అని మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో అందరూ ఒకటే. మీరు గాని, మీ అన్నగారు గాని అందరూ ఒకటే. ప్లీజ్...అందరం కలిసి ఉందాం.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– ఆ మాట తీసేసుకొంటున్నాను.

2.40 మ. శ్రీ పి. రాములు (అచ్చంపేట):– అధ్యక్షా, రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లాలో అచ్చంపేటకు సంబంధించి కొన్ని విషయాలు సభ దృష్టికి తేవడం నా ధర్మంగా భావిస్తున్నాను. ముఖ్యంగా మా జిల్లాలో దాదాపు 31 లక్షల జనాభా చావుబ్రతుకుల మధ్య జీవితాలు గడుపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక నిర్లక్ష్యానికి గురైన జిల్లాలలో మొట్టమొదటిది మహబూబనగరు జిల్లా. అధ్యక్షా, ఈనాడు మహబూబనగరు జిల్లాలో దాదాపు 300 కిలోమీటర్లు కృష్ణా, తుంగభద్రా నదులు పారుతూ ఉంటే కనీసం జిల్లాలో త్రాగడానికి, సాగుచేయడానికి నీళ్ళు లేక ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారు. గౌరవ సభ్యులు చాలామంది మహబూబనగరు జిల్లాయొక్క స్థితిగతుల గురించి మాట్లాడేరు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ జిల్లా కరువుతో వున్నందుకు శాశ్వతంగా నీటిపారుదల కల్పించాలంటే పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే అధికమొత్తంలో నిధులు కేటాయించి, అదేవిధంగా నాగర్‌కర్నూలు, అచ్చంపేట, కొల్లాపూరు, కల్వకుర్తి ప్రాంతాలలో 12 లక్షల మందికి జీవనోపాధి కల్పించడానికి కల్వకుర్తి ఎత్తిపోతల పధకానికి చర్యలు తీసుకుని దాదాపు 2 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని మనవిచేస్తున్నాను. గతంలో ఎన్.టి. రామారావుగారి ప్రభుత్వంలో దీని గురించి సర్వే చేయించడం జరిగింది. గత 5 సంవత్సరాలలో ఆ ఫైల్‌కు బూజు పట్టింది. ఈనాడు మన ప్రభుత్వం ఆ సర్వేపని పూర్తి చేయించి కరువుతో వున్న ప్రజలను ఆదుకోడానికి ముందుకు రావాలని, 7 లక్షల జనాభా కూలీలు యితర ప్రాంతాలకు, యితర రాష్ట్రాలకు వలసపోకుండా వారికి బ్రతుకు తెరువు కల్పించి, వారిని కాపాడడానికి కల్వకుర్తి ఎత్తిపోతల పధకానికి మన రెవెన్యూ మంత్రిగారు తన పుట్టిన రోజున హామీ ఇవ్వాలని, ఈ సంవత్సర కాలంలో ఈ పధకానికి 10 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి ప్రారంభించడానికి వారు సభద్వారా తెలియజేయాలని, కరువుకాటకాలతో వున్న పేదప్రజలకు వారే ఆశాజ్యోతులని మీద్వారా మనవిచేస్తున్నాను. అక్కడ ధర్నాలు, రాస్తారోకోలు, ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారు. నిన్న, మొన్న ఆ ప్రాంతాలకు వెళ్ళినపుడు ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వదృష్టికి తేవాలని, ఆర్థిక శాఖామాత్యులకు మీద్వారా తెలపాలని మా యొక్క 31 లక్షల జనాభా పక్షాన కోరుతున్నాను. అదే విధంగా కరువు ప్రాంతాల రైతులకు యితర పధకాలు చేపట్టి, ఈ జిల్లాకు ప్రత్యేకమైన రాయితీలు కల్పించాలని కోరుతున్నాను. వ్యవసాయదారులకు క్రిమిసంహారక మందులు, ఎరువులు, సబ్సిడీధరకు కేటాయించి ఆదుకుంటే తప్ప అక్కడి ప్రజలు మా ప్రజాప్రతినిధులను క్షమించరు. కొత్త ప్రభుత్వంద్వారా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎన్నికలలో అఖండవిజయంతో 50 వేల మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతగా, రాత్రింబవళ్ళు అహోరాత్రులు వారు మన విజయానికి శ్రమించినందుకు ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాల్సిన అవసరం ఉంది. జీవన్మరణ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు పెండింగు ప్రాజెక్టులు పూర్తిచేసి, 2 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని, మొలచింతల ఎత్తిపోతల

కల్వకుర్తి ప్రాజెక్టులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించి ప్రజల మన్ననలు పొందాలని కోరుతూ ధన్యవాదాలతో ముగిస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కరువు గురించి, మంచినీళ్ల గురించి ప్రజలు ఎంతో బాధలో ఉన్నారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులున్నారు. వాళ్లకు తలో ఐదు నిమిషాలు అవకాశం యివ్వండి. వారి వారి నియోజకవర్గాలలో సమస్యలు చెప్పుకోడానికి మరో అరగంట ఈ చర్చను పొడిగించండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను రైతును. గ్రామంనుంచి వచ్చాను. వ్యవసాయం చేశాను. చేస్తున్నాను కూడా. అధ్యక్షా, ఈ రోజు ఒక ప్రత్యేకత కనిపిస్తోంది. శాసనసభ ముఖద్వారంవద్ద, గౌరవ మంత్రివర్యులు చంద్రబాబునాయుడుగారి ఛాంబరు వద్ద వారి మిత్రులు సంతోషంగా, సంబరంగా చంద్రబాబునాయుడుగారి జన్మ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు కనిపిస్తోంది. మేము కూడా ప్రత్యేకంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. చంద్రబాబునాయుడుగారు రెండు శాఖలు రెవిన్యూ, ఆర్థిక శాఖలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో రెవిన్యూ యంత్రాంగం, సిబ్బంది ఉన్నారు. నిధుల పరిస్థితి ఏమిటంటే, కావలసినంత డబ్బు కేటాయించడానికి వారి వద్ద ఆర్థికశాఖ ఉంది. ఈ రెండు శాఖలూ వున్నందున వారు తప్పకుండా నిధుల కొరత లేకుండా చేస్తారని ఆశిస్తున్నాం. అధ్యక్షా, ఈ శాసనసభను. 21వ తేదీన ప్రారంభించాం. శాసనసభ మొదలుపెట్టిన రోజునే మా పార్టీ పక్షాన రాష్ట్రంలో వున్న కరువును గురించి, త్రాగు నీటిని గురించి చర్చించాలని బి.ఎ.సి.లో మా అభిప్రాయం చెప్పడం జరిగింది. చాలా ఆలస్యం యిప్పటికే జరిగింది. ఈ రోజునైనా చర్చకు వచ్చినందుకు నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

2.50 మ. | అధ్యక్షా, ఉదయం నుండి మాట్లాడిన చాలామంది గౌరవ శాసనసభ్యులు అనుభవంతో చాలా విషయాలు చెప్పారు. ఈ రాష్ట్రంలో గత 2, 3 సంవత్సరాల నుండి వర్షాలు సరిగా లేవు. రుతుపవనాల పరిస్థితి వర్షపాతం ఏ ఏ జిల్లాలలో ఏ పరిస్థితి ఉందనేది పెద్దలు చెప్పారు. ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో వున్న పరిస్థితి, మహబూబ్‌నగర్ జిల్లాలాంటి శాశ్వత కరువు జిల్లా గురించి చెప్పడం జరిగింది. కేవలం ఈ రెండు ప్రాంతాలేకాక కోస్తా ఆంధ్రలోని కొన్ని జిల్లాలలో కరువుతో ఇబ్బంది పడుతున్నారు. దాని వివరాల జోలికి పోకుండా దీనిమీద చర్చ మొదలయినప్పటి నుండి కొంతమంది గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ, గత ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగింది. నేను విమర్శల రూపంగా కాకుండా, రాజకీయం చేయకుండా పరిస్థితులను మీ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తాను. మీకు తెలియంది కాదు. గౌరవనీయులైన అమాత్యులకు తెలియంది కాదు. గత రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, రెండు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో వర్షాలు లేకపోవడం వలన కరువుకు గురయింది. ఆ సందర్భంగా ఆయా జిల్లాలను గుర్తించి వెంటనే కలెక్టర్ల సమావేశం ఏర్పాటుచేసి 1994లో 13 జిల్లాలను కరువు జిల్లాలుగా గుర్తించడమే కాక నాకు తెలిసినంతవరకు రు. 55 కోట్లు కేంద్రం నుండి డబ్బు మంజూరు చేయించి, ఆయా జిల్లాలను ఆదుకోవడం జరిగింది. పశుగ్రాసం గానీ, పనిలేనివాళ్లకు పని కల్పించడం, త్రాగునీటి సమస్య తీర్చడానికి, చెరువులు, కుంటలు, మరమ్మత్తు

చేయడానికి ఈ రకంగా అనేకవిధాలుగా ఆదుకోవడం జరిగింది. ఈ రోజు కూడా ఈ ప్రభుత్వం మీద ఆ బాధ్యత ఉంది. ఏ ప్రభుత్వం అయినా ఆదుకోవాల్సిందే. మీరు అనుభవజ్ఞులు. గతంలో కూడా రాష్ట్రాన్ని పరిపాలన చేశారు కాబట్టి, కరువు మన ఆంధ్ర రాష్ట్రానికి కొత్త కాదు. మనం ఎప్పుడూ కూడా తాత్కాలికంగా కరువు వచ్చినప్పుడు వెంటనే ఏ విధమయిన చర్యలు తీసుకోవాలనేదానికి ఒక నిర్ణయం తీసుకొని, అధికారులను తరలించి తగిన నిధులు ఏర్పాటుచేసి ఆ రకంగా ఆ సమస్యను తీర్చుకుంటున్నాము. నా మటుకు నేను అనుకొంటున్నాను. ఈ సంవత్సరం కూడా కరువు వుందని తెలుసు. డిసెంబరు నెలలో ఎన్నికలు జరిగాయి. 12వ తేదీన ఈ ప్రభుత్వం అధికారానికి వచ్చింది. తరువాత కలెక్టర్ల సమావేశం జరిగింది. ఆ సమావేశం జరిగినప్పుడు తెలుగుదేశం విధానాలు ఏమిటో, రెండు రూపాయలకు కిలో బియ్యం, మద్యపాన నిషేధం, రైతులకు ఇచ్చే రాయితీల గురించి చర్చించడం జరిగింది. ఇది నిజంగా అనుకొన్న రీతిగా దీని గురించి ప్రతిస్పందించలేదని నా భావన. నేను విమర్శించను గానీ కొంత కాలయాపన చేసి సమయం వృధా చేశారు.

1981 సంవత్సరంలో కీర్తిశేషులు శ్రీ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాద్ సిటీకి బోర్‌వెల్స్ వేసే కార్యక్రమం ప్రారంభించారు. అంటే 14 సంవత్సరాల నుండీ కరువు ఎదుర్కొంటూనే వున్నాము. అందువలన మనం ఎప్పుడయినా కూడా ఎండాకాలం వచ్చే రెండు మాసాల ముందే ప్రయత్నం చేస్తే తట్టుకోగలముగానీ, కరువు వచ్చి మీద పడ్డ తరువాత ప్రారంభం చేయడం అనేది ప్రజలకు ఇబ్బంది కాబట్టి వారి నుండి మనం విమర్శలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇప్పటికే ఆలస్యం జరిగింది. ఇప్పుడయినా త్వరత్వరగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. నాకు భయంగా ఉంది. ఎప్పుడయినా కరువు వచ్చినప్పుడు కరువు ఏ ప్రాంతంలో, ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏ గ్రామంలో ఉందో కొలమానం చేయడానికి కొన్ని పద్ధతులు వున్నాయి. కొన్ని నిర్ణయాలు వున్నాయి. వాటి ప్రకారం గుర్తిస్తాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గతంలో అయితే జిల్లాను యూనిట్‌గా తీసుకొని కరువు పరిస్థితిని గమనించేవారు. శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జిల్లాను యూనిట్‌గా తీసుకుంటే న్యాయం జరగదనే ఉద్దేశ్యంతో మండలాన్ని యూనిట్‌గా తీసుకొన్నారు. మండలం కూడా తీసుకోవడం సరైన పద్ధతి కాదు. ఒక్కొక్క గ్రామంలో ఒక్కోరకమయిన పరిస్థితి ఉంది. ఈ గ్రామంలో వర్షం పడితే పక్క గ్రామంలో లేదు. అందువలన తమతో మనవిచేసేది, గౌరవ అమాత్యులు చాలా సందర్భాలలో చెప్పారు. సైంటిఫిక్ పద్ధతులలో, కంప్యూటర్ ద్వారా దీనిని బాగుచేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. నేను మిమ్మలను అభినందిస్తున్నాను. కంప్యూటర్ సిస్టం అమలుపరుస్తున్నాము. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని సర్వే నంబరు ప్రకారం కాకుండా గ్రామం మొత్తం తీసుకొని ఆ గ్రామ పరిస్థితి ఏమిటి? త్రాగడానికి నీళ్ళు ఉన్నాయా? సాగు చేసుకోడానికి ఏమయినా చెరువులు, కుంటలు వున్నాయా? మరమ్మతులు చేయించాలా? ఊట చెరువులు త్రవ్వించాలా అనేది నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇంతేకాకుండా మీకు తెలియంది కాదు. ప్రకృతిరీత్యా మన ఆంధ్రరాష్ట్రంలోనివారం నాలుగయిదు సంవత్సరాల నుండీ ఇబ్బంది పడుతూనే ఉన్నాము. పైగా కొన్ని ప్రాంతాలలో, ఉదాహరణ చెప్పాలంటే, గ్రౌండ్‌వాటర్ వుంది. ఈ మధ్యకాలంలో బోర్‌వెల్స్ వేసుకొని, నీరు

పైకి తెస్తున్నారు. అటువంటిచోట నీరు పొలాలకు సాగుచేసుకొని పంటలు పండించుకోడానికి ఈ మధ్య కరెంటులేక చాలా ఇబ్బంది పడ్డారు. చాలా గ్రామాలలో మాకు గ్రౌండ్‌వాటర్ వుంది, బూట బావులు ఉన్నాయని చాలామంది వరి, వేరుశనగ, వేసుకుంటామని పంటలు వేసుకున్నారు. తప్పకుండా కరెంటు వుంటుందనే నమ్మకతో, దీనికి తోడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి వచ్చిన తరవాత 18 గంటలు కరెంటు ఇస్తామని వాగ్దానం చేసిన మేరకు ఇవ్వనందున వారు చాలా ఇబ్బంది పడ్డారు. అది కాక కొత్తగా మళ్లీ 13 గంటలు ఇస్తామని మరోమాట చెప్పారు. ప్రకృతి తమకు సహకరించకపోయినా ప్రభుత్వం కూడా సహకరించే పరిస్థితి కనిపించడం లేదు. ఈ విధంగా కరెంటు సప్లయి లేకపోవడం వలన వ్యవసాయదారులకు పంటలు బాగా దెబ్బతిన్నాయి. రైతులు ఇబ్బంది పడ్డారు. చాలా పంటలు పోయాయి. 1994లో ఆనాడు ఇదే పరిస్థితి వస్తే, ఆ ప్రభుత్వం కరువు జిల్లాలుగా అనంతపూర్, చిత్తూరు, కడప, ప్రకాశం, నల్గొండ, నిజామాబాద్, గుంటూరు, నెల్లూరు, కరీంనగర్, కర్నూలు, మహబూబ్‌నగర్ వంటి 13 జిల్లాలను గుర్తించడం జరిగింది. ఈనాడు కూడా అదే పరిస్థితి ఉంది. సుమారు 13.53 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితి మనకు తెలుసు. గత అనుభవం ఉంది. ప్రభుత్వం మారింది గానీ అధికారులు వారే వున్నారు. మారలేదు. అధికారుల వద్ద లెక్కలు ఉన్నాయి. నేను చెప్పేది ఏమిటంటే, డిసెంబరు నుండే ప్రభుత్వం చేయవలసిందిగానీ చేయలేకపోవడం వలన, కరెంటు లేకపోవడంవలన, కరువు రావడంవలన, వర్షాలు లేకపోవడంవలన రైతులు బాగా ఇబ్బంది పడ్డాయి. నాకంటే ముందు మాట్లాడిన చాలామంది అనంతపూర్ జిల్లాకు సంబంధించినవారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందినవారు మాట్లాడుతూ, రైతు కూలీలు వేరే ప్రాంతానికి వలస వెళ్లిపోతున్నారని వారి అనుభవాలు చెప్పారు. ఇవన్నీ వివరాలలోకి పోయేకంటే, ఇప్పటికిప్పుడు రేపో ఎల్లుండో వర్షాలు వస్తాయి. అతివృష్టి అవుతుంది అనే ప్రశ్న లేదు. మనం చాలా సంవత్సరాల నుండే అనావృష్టికి గురవుతున్నాము. సైంటిఫిక్‌గా చూస్తే అడవులు లేవు. వర్షపాతం ఆంధ్రరాష్ట్రంలో పెరిగే పరిస్థితి కనిపించడం లేదు.

3.00 మ. అందువల్ల దీనికి పర్మనెంట్ సొల్యూషన్ చూడాలని మనవిచేస్తున్నాను. పర్మనెంట్ సొల్యూషన్ గురించి గతంలో చిన్న నీటిపనరుల శాఖ చాలా ప్రయత్నం చేసింది. ప్రయత్నం చేసినంత మేరకు సఫలీకృతం అయ్యామని నేను అనడం లేదు. కృత్రిమ వర్షాలు కురిపించడానికి చెరువులు, గుంటలు మరమ్మత్తు చేసుకోడానికి, గ్రౌండ్‌వాటర్ ఎంత ఉంది, దానిని ఏ విధంగా ఉపయోగించాలి అనే దానికి ప్రయత్నాలు చేసి, దేశంలో వున్న ఎంతోమంది శాస్త్రజ్ఞులు కూడా సంప్రదించి, ఎన్నో సమావేశాలు నిర్వహించి, ఇన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కూడా, ఆ సంవత్సరానికి వందలాది కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ కూడా రైతులకు సరియైన న్యాయం చేకూర్చలేకపోయాము. అందుచేత ఒక పర్మనెంట్ ప్రాతిపదిక ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ మనం తయారు చేసుకోవాలి.

ఆంధ్ర రాష్ట్రంలో ఈ కరువు తట్టుకోవాలంటే, రైతులకు న్యాయం చేయాలంటే మన దగ్గర ఉన్న అన్ని డిపార్ట్‌మెంట్‌స్‌నూ — రెవిన్యూ డిపార్ట్‌మెంటు ఒకటే కాదు.

అగ్రికల్చర్ మరియు వ్యవసాయదారులకు సంబంధించిన ఇతరత్రా అన్ని శాఖలనూ సమన్వయపరచాలి. ఒకవేళ నీటి వసతి లేకపోతే, గ్రౌండ్‌వాటర్ లేకపోతే, చెరువులలో నీరు లేకపోతే ఏరకమైన పంటలువేసుకోవాలి. ఏరకమైన పంటలు వేసుకొంటే న్యాయం జరుగుతుంది అనేది ముందు మనం వారికి చెప్పాలి. అట్లా చెప్పకపోయినట్లయితే వారికి ఏమీ తెలియదు. ఏదో ఒక పెద్ద మనిషి చెబితేనే, లేకపోతే, ఉగాదినాడు పంచాంగం చెబితేనే పంటలు బాగా పండుతాయి, వర్షాలు బాగు పడతాయి అనుకుంటారు. ఉగాదినాడు పంచాంగం ఆధారంగా పంటలు వేసుకున్న సందర్భాలు ఉన్నాయి. కాని అలా కాదు. మనం సైంటిఫిక్‌గా బాగా పెరిగాము. ఇది చక్కని వ్యవస్థ ఉంది. అధికారులు ఉన్నారు. వారిని అందరినీ తరలించవలసిన అవసరం ఉంది. ఇప్పటికైనా శ్రద్ధ తీసుకోవాలి. ఈ వనరులను మనం సమీకరించుకోకపోతే పంట తక్కువ అవడమే కాదు...ఇండిపెండెంట్ సభ్యులు పురుషోత్తమరావుగారు అన్నట్లు – కొన్ని ప్రదేశాలలో బుల్‌డోజర్లు తెప్పించి పనిచేస్తున్నారని అన్నారు. బుల్‌డోజర్లతో పని చేయవద్దని కాదు. కొన్ని సందర్భాలలో, ఆయా ప్రాంతాలలో ఉండే పేదవారికి పని కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రోజ్‌గార్ యోజన వంటి నిధులు అన్నీ కూడా మీ దగ్గర చాలా నిధులు ఉన్నాయి. వాటిని అన్నిటినీ తరలించండి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు కూడా ఖర్చు పెట్టండి. ఈ ఎండా కాలం మొదలు అయ్యేటప్పటికే నిర్ణయాలు తీసుకోకపోతే, ఈ సంవత్సరమే కాదు, వచ్చే రోజులలో కూడా ఇదే పరిస్థితి ఉంటుంది. చివరగా రెండు మూడు సూచనలు చేసి నేను విరమించుకుంటాను.

అనావృష్టి మాన్యుయల్స్‌ను ఈ మధ్యనే సవరించారు. ఒక ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా గుర్తించేటప్పుడు ఏ కొలమానం తీసుకోవాలి అనేదానిలో మార్పు చేర్పులు చేశారు – మండలాలు కాకుండా ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోమని. ఈ గ్రౌండ్ వాటర్‌ను ఎక్కువ అధునాతనమైన యంత్రాలు పెట్టి వెలికి తీస్తున్నాము. ఒకప్పుడు 100 అడుగులకు నీరు బయటకు వచ్చేది కాని ఈ రోజు 600 అడుగుల లోతుకు పోయినా, నీరు అందే పరిస్థితులు లేవు. గతంలో కూడా చాలా సందర్భాలలో అనుకున్నారు, ఈ గ్రౌండ్ వాటర్ వెలికి తీసేచోట కాంపిటీషన్‌గా బోర్లు వేసుకుంటున్నారు; అని. ఈ గ్రౌండ్ వాటర్‌ను ఒక పద్ధతి ప్రకారం వాడుకునేలా చర్యలు తీసుకోకపోతే, ఒక చట్టాన్ని తీసుకురాకపోతే, రాబోయే కాలంలో చాలా ఉపద్రవం ఎదురవుతుంది, చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తాయి.

అనేక ప్రాంతాలలో రైతులు తోటల పెంపకానికి ఈ గ్రౌండ్ వాటర్‌ను వినియోగిస్తున్నారు మామిడి, జామ, నిమ్మ మొదలైన వాటన్నిటికీ గ్రౌండ్ వాటర్ వాడుతున్నారు. గ్రౌండ్ వాటర్ గురించి యాక్టు తీసుకురాకపోతే, హైదరాబాదులో కొంతమంది బోర్లు వేసి నీరు అమ్ముతున్నారు. ఈ పరిస్థితి రాకుండా దీనిపైన చట్టము తీసుకురావాలి; అనే అభిప్రాయాన్ని కొందరు విజ్ఞులు వెలిబుచ్చారు. దాని మీద నిర్ణయం తీసుకోమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఆంధ్రరాష్ట్రంలో 27,379 రెవిన్యూ గ్రామాలు ఉన్నట్లుగా మీ రిపోర్టులోనే ఉంది. దీంట్లో 22, 860 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించినట్లుగా చెప్పారు. ఈ 22,860 గ్రామాలకూ నీటి వసతి కల్పించడానికి ఏర్పాటు

చేయవలసిన అవసరం ఉంది. ఇంకా అప్పటికీ 3,000 గ్రామాలు రక్షిత మంచినీటి పథకం అమలు కాని గ్రామాలు ఉన్నాయి. మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ఇప్పుడు దానిని లేటెస్టుగా సర్వే చేయవలసిన అవసరం ఉంది. ఇది 1981లో తీసుకున్న సమాచారం. ఇప్పుడు సర్వే చేస్తే లెక్కల ప్రకారం కొన్ని వేల లక్షల బోర్లు ఎండిపోయాయి. హైదరాబాద్‌లోనే కొన్నివేల బోర్లు ఎండిపోయాయి. కాబట్టి నూతనంగా సర్వే చేయవలసిన అవసరం ఉంది. ఎక్కడ గ్రౌండ్ వాటర్ ఉంది, ఎక్కడెక్కడ బోర్లు ఎండిపోయాయి. ఇంకొక రకంగా నీరు ఏ విధంగా తీసుకురావాలి అనేది సర్వే చేయవలసిన అవసరం ఉంది.

హైదరాబాదు సిటీ విషయానికి వస్తే చాలా సందర్భాలలో మా అభిప్రాయాలు చెప్పాము. క్రొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. మొన్ననే ముఖ్యమంత్రిగారు అన్ని రాజకీయపార్టీల శాసనసభ్యుల సమావేశం ఏర్పాటు చేసి 400 బోర్లను మంజూరు చేశారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 30 చొప్పున ఇస్తే, అవి సరిపోవడంలేదనేది అందరి అభిప్రాయం. బోర్లపైనే ఆధారపడి ఉండాలని నేను చెప్పడంలేదు. మన వాటర్ పైప్‌లైన్స్ ఎప్పుడో 1930లోనో, 36లోనో వేసిన వాటర్ పైప్‌లైన్స్. అవి బిల్లులు పడి పూర్తిగా దాదాపు 60 శాతం వాటర్ భూమిలోనే ఇంకిపోతోంది. ఈ వాటర్ పైప్‌లైన్స్ పాతవాటిని మార్చి క్రొత్తవి వేయడానికి వరల్డ్ బ్యాంక్ రూ. 4.00 కోట్లు డబ్బు ఇచ్చింది. కాని హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ ఏమి చేస్తోందో తెలియదు. వేస్టుగా పోతున్న వాటర్ అన్నింటి కంటె ముఖ్యమైనది.

ఒకప్పుడు ఇళ్ళు కట్టుకోవాలి అంటే, చెట్లు చేమలు ఉన్న చోట్ల, ప్రశాంతమైన వాతావరణం ఉన్న చోట ఇళ్ళు కట్టుకోవాలి అని అనుకునేవాళ్ళం. ఇప్పుడు అలా కాదు. ఎక్కడ నీళ్ళు ఉంటే అక్కడకు పోయి ఇళ్ళు కట్టుకునే పరిస్థితి వచ్చింది. సెక్రటేరియట్‌ను శాసనసభను కూడా నాగార్జునసాగర్‌కు తరలించాల్సిన అవసరం వస్తే ఆశ్చర్యపోవలసిన పని లేదు. మీరు దానిని గ్రహించాలి. 60 శాతం నీరు భూమిలో లీకేజి ద్వారా కలిసిపోతోంది కాబట్టి, రీ మాడలింగ్ చేసి, క్రొత్త పైపులు వేయించమని కోరుతున్నాను.

(అంతరాయం)

నేను ప్రభుత్వాన్ని విమర్శించడానికి తయారుగా లేను: నేను అంటున్నాను, అయ్యా, మీరు అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు అయింది, మేము అనుభవరీత్యా చెబుతున్నాము, గత 5 సంవత్సరాలలో నేశాము కాబట్టి మా అనుభవాలు చెబుతున్నాము. సూచనలు చేస్తున్నాము, కాని మరొకటి కాదు.

హైదరాబాదు సిటీలో మీరు మంచినీరు అందించడానికి, పేద ప్రజలు ఉండే ప్రాంతాలకు నీరు అందించడానికి ట్యాంకులు ఏర్పాటు చేయమని కోరాము కాని ఇప్పటి దాకా వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు కనిపించలేదు.

అధ్యక్షా, మునిసిపల్ మినిస్టర్‌గారు లేరు, చంద్రబాబునాయుడుగారే నోట్ చేసుకుంటునట్లున్నారు.

3.10 మ. హైదరాబాదు పట్టణంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. నాగార్జునసాగర్ నీరు తీసుకురావడానికి వీరు ప్రయత్నం చేశారు. వీరికన్నా ఎక్కువ మేము ప్రయత్నం చేశాము. రంగారెడ్డి, నల్గొండ, హైదరాబాదుకు త్రాగడానికి మరియు ఇరిగేషన్‌కి నీరు ఇవ్వాలని అంటున్నాము. ఈ ప్రాజెక్టు నీరు ఇరిగేషన్‌కి అని లింక్ పెట్టుకుంటే ఆలస్యం అవుతుంది కాబట్టి సెపరేట్‌గా ఇరిగేషన్‌కి, త్రాగడానికి ఇవ్వమని చెబుతున్నాను. నల్గొండ జిల్లాలో ఫ్లోర్టైడ్ వాటర్ ఉన్న గ్రామాలు ఉన్నాయి. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలోనూ ఉన్నాయి. ఒక సమస్య అనే కాదు. వర్షాలు లేవు. వడగళ్ల వాన పడింది. రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్టణంలో మంచాల మండలం, మెదక్ జిల్లాలో కరీంనగర్ జిల్లాలో వడగళ్లవాన పడింది. ఒక రాయి కిలో బరువు ఉన్నది. పశువులు, పక్షులు చనిపోయాయి. ధాన్యం నష్టమే కాదు, ఆ వరి గడ్డి కూడా పశువులు తినవు. ఒక ప్రాబ్లమ్ పైన ఇంకో ప్రాబ్లమ్ ఇలా వస్తూనే ఉన్నాయి. వర్షాలు లేవు. కరెంటు సరిగా లేదు. వడగళ్ల వాన పడింది. ఇప్పటివరకూ ప్రభుత్వ అధికారులు కదిలినట్టుగా నాకు కనబడటం లేదు. వడగళ్లు వానపడితే కలెక్టర్ నామమాత్రంగా చూశారు తప్ప ఆ ప్రాంత రైతులను కాపాడడానికి చర్యలేమీ తీసుకోలేదు. వీటన్నింటినీ సక్రమంగా చేయాలంటే ఒక పర్మనెంట్ ప్రాసెస్‌లో ఇప్పటి నుండే ప్రయత్నం చేయమనండి. రాబోయే కాలంలో అంటే ఇంకా 4 సంవత్సరాల 9 మాసాల పరిపాలన చేయాలి కాబట్టి దానికిగాను నిర్ణయాలు తీసుకోమని తద్వారా కరువును ఎదుర్కొనే ప్రయత్నం చేయమని కోరుతున్నాను. మండలం కాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోమనండి. రెవిన్యూ, ఫైనాన్స్ ఈ మంత్రిగారి దగ్గరే ఉంది కాబట్టి చెబుతున్నాను. జిల్లాలవారీగా ప్రజా ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయమనండి. అధికారులను కూర్చోబెట్టి మాట్లాడమనండి. వెంటనే సమస్యలను పరిష్కారం చేయమనండి. ఈ విధంగా అయితే ఏ ఏ ప్రాంతాలలో ఇబ్బందులు ఉన్నాయనేది చెప్పుకోడానికి ప్రజా ప్రతినిధులకు అవకాశం ఉంటుంది. వివరగా ఒక మాట గతంలో ఇలాంటి ప్రత్యేకమయిన సందర్భాలు వచ్చినప్పుడు రు. 24 కోట్లు కరువు పీడిత ప్రాంతాలకు కేటాయించారు. ఈనాడు ట్రాన్స్‌ఫార్మర్స్ కూడా రీప్లేస్‌మెంట్ చేసే పరిస్థితులలో లేరు. వెంటనే అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం ఏర్పాటుచేసి, ఆ సమావేశాలకు ప్రజా ప్రతినిధులను పిలిస్తే ఏ ఏ ప్రాంతాల్లో ఏ ఏ సమస్యలు అనేవి తెలుస్తాయి. వెంటనే కరువును తీర్చడానికిగాను జిల్లాకు రు. 10 కోట్ల చొప్పున కేటాయించి ఈ సమస్యను పరిష్కరించనట్లయితే చాలా యిబ్బందులు వచ్చే పరిస్థితులున్నాయి. అధికార శాసనసభ్యులు మహబూబ్‌నగర్ జిల్లావారు మాట్లాడేటప్పుడు 30,000 మెజారిటీతో నన్ను ప్రజలు గెలిపించారు. ఏ మొఖం పెట్టుకుని నేను నా నియోజకవర్గానికి పోవాలనే బాధను వ్యక్తపరిచారు. అధికార పక్ష శాసనసభ్యులకు, మాకు అదే బాధ ఉందని తమద్వారా విన్నవిస్తున్నాను.

(అంతరాయం)

మేము 4 మాసాల నుండి విమర్శించడానికి తయారుగా లేము. ఇక్కడకు వచ్చి నాలుగు మాసాలయ్యింది. రాజకీయాలకు అతీతంగా మాట్లాడాము. కరువు గురించి మాట్లాడాము. ఈనాడు చంద్రబాబునాయుడిగారి పుట్టిన దినము. వారు రెండు శాఖలను నిర్వహిస్తున్నారు. ఉదార స్వభావంతో కరువు ఉన్న జిల్లాకు రు. 10 కోట్లు కేటాయించవలసిందిగా మా పార్టీ పక్షాన తమద్వారా వారికి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటయ్య(కొడంగల్):– అధ్యక్షా, ఈ రోజు జిల్లాలవారీగా చాలామంది శాసనసభ్యులు కరువు గురించి మాట్లాడడం జరిగింది. నేను ఆ విషయాలలోకి వెళ్ళదలచు కోలేదు. ఈరోజు సుదినం. మాట్లాడవలసిన అవసరం ఉంది కాబట్టి మాట్లాడుతున్నాను. ముఖ్యంగా చంద్రబాబునాయుడుగారికి జన్మదిన శుభాకాంక్షలను సభద్వారా తెలియ జేస్తున్నాను. వారికి భగవంతుడు చిరకాలం ఆయురారోగ్యాలను ఇచ్చి ఈ రాష్ట్రాన్ని సక్రమమయిన మార్గంలో నడిపించడానికి శక్తిని ప్రసాదించాలని కోరుతున్నాను. వారు ఈనాడు రెవిన్యూశాఖను నిర్వహిస్తున్నారు. బ్రిటిష్‌వారి పాలన ఉన్నప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నామో ఇప్పుడు కూడా.అదే మాదిరి ఈ రెవెన్యూ శాఖలో ఏ విధమయిన మార్పు లేకుండా లంచాల మధ్య ఉన్నాము. ఈ రెవెన్యూ శాఖను పూర్తిగా మార్చవలసిన అవసరం ఉంది. దీని రెవెన్యూ శాఖామాత్యులు మార్చవలసిన అవసరం ఉంది. ఈ మధ్యనే సబ్జెక్ట్ కమిటీలు వేయడం జరిగింది. అందులో ఎవరెవరికి ఇంట్రెస్ట్ ఉందో పేర్లను అడిగారు. ఆ కమిటీ సభ్యులద్వారా సలహాలను సేకరించి ఈ శాఖలో మార్పు తీసుకొనిరావాలి. అసలు కరువు అనేది బీదవారికి, రైతులకు ఉంది. ఇంకెవరికీ కరువు లేదు. రాజకీయ నాయకులకి కరువు లేదు. ఉద్యోగులకు కరువు లేదు. కంట్రాక్టర్లకు కరువు లేదు. కొందరు సమాజంలో దోచుకుతినడానికి చట్టాలు ఉపయోగపడుతున్నాయి. అటువంటి చట్టాలను మార్చవలసిన అవసరం ఎంతయినా ఉంది. చంద్రబాబునాయుడుగారు ఈ విషయాన్ని ఆలోచించవలసిన అవసరం ఉంది. రెవెన్యూ శాఖలో మార్పు తేవలసిన అవసరం ఉంది. ఎన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టినా, 30 శాతం వరకూ ఉద్యోగస్థులకు లంచాల రూపంలో ముడుతున్నాయి. చేరవలసిన వారికి పూర్తి డబ్బు చేరడం లేదు. కొన్నికోట్లయితే పనుల విషయంలో ఉదాహరణకి పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించినంతవరకూ రు.100/– ఖర్చు అయ్యే పని ఉంటే రు. 10/– మాత్రమే ఖర్చు పెట్టి పని జరిపిస్తారు. మిగతా రు. 90/– పని చేయకుండా ఆ డబ్బు తీసేసుకుంటారు. అటువంటి సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులుంటే గ్రామాలలో ఎప్పటికీ కరువు విలయతాండవం చేస్తూనే ఉంటుంది తప్ప గ్రామాల పరిస్థితి మెరుగుపడడానికి అవకాశం ఉండదు. అటువంటివి జరగకుండా చట్టపరమయిన మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను. రెవెన్యూ శాఖామాత్యులకు ఆ సమర్థత ఉందని, వారు మార్పు తీసుకురాగలరని, ఈ అక్రమ ధనార్జన పద్ధతులను రూపుమాపాలని, రెవెన్యూ శాఖలో మార్పులు తేవాలని కోరుతూ నాకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసు కుంటున్నాను. జైహింద్.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ):– అధ్యక్షా, ఉదయం నుండి అన్ని పక్షాల శాసన సభ్యులు రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులను తమ ఆవేదనలను, తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సభ్యులలో అన్ని ప్రాంతాలకూ చెందినవారు ఉన్నారు. మెట్ట, మాగాణి ప్రాంత శాసనసభ్యులు ఉన్నారు. కరువు పీడిత ప్రాంత ప్రతినిధులు మాట్లాడారు. రాష్ట్రంలో ఏకైక ఎడారి ప్రాంత ప్రతినిధిగా ఉన్న నాకు కూడా తగిన సమయాన్ని కేటాయించవలసిందిగా తమద్వారా విన్నవించుకుంటున్నాను. అనంతపురం జిల్లాకు సంబంధించి చాలామంది శాస్త్రవేత్తలు 20 సంవత్సరాల నుండి ఎడారిగా మారుతోంది. మారుతోందని చెబుతూ ఉన్నారు. ఈ రోజు నా నియోజకవర్గం మారింది. కొన్ని గ్రామాలకు వెళ్ళి చూస్తే, పచ్చని చెట్లు, పంటపొలాలు కాదు, అక్కడ మిల మిల

మెరిసే ఇసుక తిన్నెలు కనిపిస్తాయి. కాబట్టి ఇటువంటి సమయంలో మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించాలని మరొక్కసారి మనవిచేస్తున్నాను.

3.20 మ. అనంతపురం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర అనావృష్టి పరిస్థితులు నెలకొని ఉన్నాయి. నీటివనరులు ఎండిపోయాయి. స్టాండింగ్ క్రాప్స్ అన్నటువంటివి చేతికి రాకుండా ఎండిపోయిన పరిస్థితులు ఉన్నాయి. గత మూడు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరంలో కలిగిన అనావృష్టి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. సాధారణంగా వర్షపాతము 296 మిల్లీమీటర్లు ఉండగా ఈ సంవత్సరం కేవలం 128 మిల్లీమీటర్లు వచ్చినట్లు నమోదయిందని మీ దృష్టికి తెస్తున్నాను. దాదాపు 5 లక్షల మంది కూలీలు అనంతపురం జిల్లాలో పని లేకుండా ఉన్నారు. వారికి తక్షణమే ఉపాధి హామీ పథకం క్రింద కరువు పనులు చేపట్టాలని ఆర్థికమంత్రిగార్కి విన్నవించుకొంటున్నాను. పశువులకు మేత కూడా లభ్యం కాని పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం తమవంతు కర్తవ్యంగా ప్రతి మండలంలోనూ పశుగ్రాస కేంద్రాలను స్థాపించాలని కోరుతున్నాను. గత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన విధంగానే పెన్న అహోబిలం టెంపుల్ వద్ద ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రాయలసీమ ప్రాంతం నుంచి మన ముఖ్యమంత్రిగారు, ఈ ప్రాంతములోనే కరువు మాసములోనే జన్మించిన ఆర్థిక మరియు రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగార్కి ప్రత్యేకంగా కరువు గురించి చెప్పుకొనేది ఏమీ లేదు. కరువులోనే పుట్టాము. కరువులోనే పెరిగాము. కరువులోనే బ్రతుకుతున్నాము. పిలిస్తే పలికేది మాకు కరువే. కానీ, ప్రభుత్వం కాదు అన్న వాక్కు గత అయిదు సంవత్సరాల పాలనలో ప్రజలనానుడిగా ఉంది. కనీసం ఈ ప్రభుత్వమైనా పిలిస్తే పలుకుతుంది. కరువుని పారద్రోలుతుంది అనుకొంటున్నాన.

శ్రీ జె. వెంకటరెడ్డి:- అధ్యక్షా, కరువు ప్రాంతము అంటే ప్రకాశం జిల్లానే మొట్టమొదటగా వస్తుంది. మార్కాపురం డివిజన్‌లో మొట్టమొదటగా ఒక బక్కచిక్కిన రైతు ప్రతినిధిగా నేను వచ్చానని గర్వంగా చెప్పుకొంటున్నాను. ఎందుకంటే గత ఎన్నికలలో కూడా కరువు ఉండేది. గత సంవత్సరం 12 ఎకరాల నిమ్మతోట ఎండిపోయి ఈ రోజు తినడానికి తిండి లేదు. సంవత్సరానికి లక్ష రూపాయల ఆదాయం వచ్చే తోట ఎండబెట్టుకొని ప్రతినిదులంలా ఈ రోజు ఎన్నికలలో వెలిగొండ ప్రాజక్టు తీసుకువస్తామని దాని గురించి ప్రాణాలైనా త్యాగం చేసి, తీసుకొని వస్తామని చెప్పి ఈ శాసనసభలో అడుగుపెట్టాము. ఈ మార్కాపురంలోని 12 మండలాలలో త్రాగునీరు, సాగునీరు లేదు. కనీసం త్రాగునీరు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ఏమి చేస్తోందని నియోజకవర్గం పర్యటనకు వెళ్ళినప్పుడు ప్రజలు అడుగుతున్నారు. కాబట్టి ఈనాడు రెవిన్యూ మంత్రి వారి జన్మదిన కానుకగా ఈనాడు మా జిల్లాకి కోటి రూపాయిలు ఇచ్చారు. త్రాగునీటికి ఇంకో కోటి రూపాయలు ఇవ్వాలి. మా ప్రాంతానికి వెలిగొండ వరప్రసాది. కర్నూలు, కడప, ప్రకాశం మూడు జిల్లాలకు నాలుగు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎకరాల సాగుకి 978 కోట్ల ప్రాజక్టులో అన్ని ప్రాజక్టుల కంటే సులభమైనది. చాలా చౌక అయినది. ఈ వెలిగొండ ప్రాజక్టుని తీసుకురావాలి. కరువు ప్రతినిధులుగా ఉన్నందుకు మమ్మలను చూసి అయినా జన్మదిన కానుకగా వరాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జైహింద్.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, వరంగల్ జిల్లాలోని 50 మండలాలలో కరువు ఉంటే 25 మండలాలలో ఉంది అని రిపోర్ట్ జిల్లా కలెక్టర్‌గారు నివేదికలు పంపించారు. జనగాం సబ్ డివిజన్‌లో రెండు వందల ఫీట్ లోపలికి నీటిమట్టం పడిపోయినందువల్ల చాలా ఇబ్బందులకు గురౌతున్నాము. ఒక్క నవాబ్‌పేట సంతనుంచే ప్రతివారం 15 వందల పశువులను తీసుకువచ్చి కోతకు అమ్ముతున్నారు. ఆ విషయాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తెచ్చాను. పశువుల మేత గురించి డబ్బు ఇచ్చామని చెప్పారు. కానీ ఒక్క పైసా కేటాయించ లేదు. చెరువులలో ఒక్క నీటి చుక్క కూడా లేదు! పంటలు కూడా ఎండి పోయినాయని ఎం.ఆర్.ఓ. నివేదికలో అన్నారు. ఒక్క జనగాం మండలంలోనే 12వేల టన్నుల ఆహార ధాన్యాల దిగుమతి పడిపోయింది. ఇలా నష్టం జరుగుతోందని నివేదికలు పంపుతున్నా ప్రతి సంవత్సరం పర్యవేక్షకులు పర్యవేక్షించి కరువు ఉందని నివేదికలు పంపించుతున్నా కరువు లేదని అంటున్నారు. గత సంవత్సరం శ్రీ మునివెంకటప్పగారు, ఈ సంవత్సరం రెవిన్యూ శాఖ కార్యదర్శిగారు పర్యవేక్షించి నివేదికలు పంపాలా? మరి మీరు కరువు లేదంటుంటే నాకు అర్థము కావడం లేదు. మూడు, నాలుగు మండలాలకు ఒకటే రెయిన్ కేంద్రం ఉంది. ఆ మండలాలలో వర్షం పడితే మొత్తం నియోజకవర్గం అంతా పడినట్లే లెక్క. ప్రతి సంవత్సరం జిల్లాకి వచ్చి అధికారులకు చెపుతున్నాము. ఆ విషయంలో ఇంతవరకు సమస్య లేదు. కరువు క్రింద నివేదిక పెట్టేముందు గౌరవమంత్రిగారు గత ప్రభుత్వంయొక్క తప్పు ఒప్పుల పట్టిక పెట్టినట్లు ఉందే తప్ప క్రొత్త ప్రభుత్వం ఏమి చేస్తుందో చెప్పిందే లేదు. కోట్ల రూపాయలు కరువు ప్రాంతాలకు ఇస్తున్నామని చెప్పారు. అన్నిటినీ డైవర్ట్ చేశారా? లేక ఇచ్చారా అని అడుగుతున్నాను. మా వరంగల్ జిల్లాకి మాత్రంఒక్క పైసా రాలేదు. ఇ.ఎ.ఎస్.కి కేటాయించిన దానిని ఐ.జె.ఆర్.వై.కి మార్చారు. జనగామ జిల్లాలో 18 మండలాలలో కరువు ఉందని కలెక్టర్ రికమండ్ చేస్తే ఒక్క మండలంలో కూడా కరువు ఉందని మీరు ప్రకటించలేదు. వరంగల్ టౌన్‌లో 15వేల మందికి త్రాగానికి నీరు లేదు. కనీసం 30 లక్షల రూపాయలు మంజూరు చేస్తేనే తప్ప కనీసం నీరు త్రాగే పరిస్థితి లేదు. మంచినీటి సమస్య గురించి జిల్లాకి కోటి రూపాయలు ఇస్తే, నియోజక వర్గానికి 10 లక్షల రూపాయలు మంత్రిగారు ఇస్తామని అంటే ఎలా సరిపోతాయి. నేను గ్రామంవారీగా, తండాలవారీగా వివరాలు తీసుకువచ్చి చెప్పాను. అయినా ఏమీ చేయలేదు. ప్రస్తుతం మినిమం 45 లక్షల రూపాయలు రూరల్ ప్రాంతానికి ఇస్తే తప్ప మంచినీరు అంటే పరిస్థితి లేదని మంత్రిగార్కి వివరించాను. పశువులకు పశుగ్రాసం లేక రైతులు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా కరువు మండలాలుగా ప్రకటించకపోవడం చాలా విచారకరమైన విషయం. అందువల్ల మంత్రిగారు వరంగల్ జిల్లా కరువుకు సంబంధించి తప్పక చర్యలు తీసుకొంటారని ఆశిస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి(ఆత్మకూరు):- అధ్యక్షా, రాయలసీమ గురించి గౌరవసభ్యులు మాట్లాడుతూ కరువు ఏ విధంగా ఉందో, త్రాగేనీరు, సాగునీరు లేని పరిస్థితుల గురించి చెప్పారు. రాయలసీమ మొదటి నుంచి కరువు కాటకాలకు నిలయ మైనటువంటిది. ఇది ప్రకృతి వైపరీత్యాలవల్ల అయితేనేమి, అధికారుల నిర్లక్ష్యం వల్ల అయితేనేమి ఈ రోజు మా రైతాంగం ఎంతోనష్టపోతోంది. కష్టాలలో ఉంటున్నాము.

3.30 మ. ఏప్రిల్ 10 వరకు నీళ్ళు యిస్తాం అన్నారు. నీళ్ళు ఫిబ్రవరినుంచే రాకుండా పోయాయి. అలాగే త్రాగునీరు లేదు. అంతేగాక ఈ టెంపరరీ రిలీఫ్ కాకుండా, శాశ్వత రిలీఫ్ కావాలి. గౌరవసభ్యులు చెప్పినట్లుగాక నేను ఒక చిన్న ఉదాహరణ యిస్తాను. మా నియోజకవర్గంలో ఒక వ్యక్తి ఒక డాక్టరు దగ్గరకు వెళ్ళి నాకు కడుపు నొప్పిగా ఉంటున్నాదట. అందుకు డాక్టరు అతనితో ఏం లేదయ్యా? యింటికి వెళ్ళి ఒక 10 నిముషాలు చన్నీళ్ళతో, ఒక 10 నిమిషాలు వేడినీళ్ళతో నాలుగైదు సార్లు స్నానం చేయమన్నాడట. అయితే పేషెంటు అలా చేస్తే తగ్గుతుందని అడిగాడట. అప్పుడు ఆ డాక్టరు ఆ సంగతేమో నాకు తెలియదుగానీ నీకు న్యుమోనియా రావడం మాత్రం తథ్యం. ఆ రోగానికి మందు నేను యివ్వగలను అన్నాడట. అలా వుంది మీరు యిచ్చే డ్రౌట్ రిలీఫ్. కాబట్టి ఈ సమస్యకు బోర్లు వేయడం పరిష్కారం కాదు. శాశ్వత పరిష్కారంకోసం చర్యలు చేపట్టాలి. ఈ రోజు కర్నూలు జిల్లాలో 4,0వేల బోర్లు వున్నాయి. రెండు వేల బోర్లు పనిచేయడం లేదు. అసలు గ్రౌండు వాటర్ లేదు. గత సంవత్సరం 100 అడుగుల లోతున నీరు పడితే ఈ సంవత్సరం 200, 300 అడుగులు బోర్లు వేయవలసి వస్తున్నది. అయినా నీటి సమస్య తీరదు. మా నియోజకవర్గం మెట్టకింద డీప్ కట్ వలన 21 గ్రామాలలో తీవ్ర నీటి ఎద్దడికి గురి అవుతున్నది ఈ విషయాన్ని ప్రధానమంత్రిగారికి నివేదించడం జరిగింది. ప్రధానమంత్రిగారు దీనికోసం 2 కోట్ల రూపాయలు క్లస్టెడ్ వాటర్ స్కీమ్ యిచ్చారు. అందులో 70 శాతం పని పూర్తి అయింది. కానీ యింకా 60, 70 లక్షలు యిస్తే గానీ 14 గ్రామాలకు నీటి సమస్య తీరదు. ఈ విషయం ఇరిగేషన్ సెక్రటరీ దృష్టికి తేవడం జరిగింది. కలెక్టరుగారు ఇరిగేషన్ సెక్రటరీగారికి లెటర్ వ్రాశారు. 50 లక్షలు మీరు శాంక్షనుచేస్తే గానీ యిక్కడి నీటి సమస్య తీరదు. మాకు త్రాగునీరు కూడా లేదు. గత సంవత్సరం పడ్డ భారీవర్షాలవల్ల చెరువులు కట్టలు తెగి మంచినీరు లేకుండా పోయింది. పనులు చేయమన్నాము. పనులు చేపట్టారు. కానీ చేసిన పనులకు నిధులు కేటాయించలేదు. టెంపరరీగా రిపేరింగ్ వర్క్ చేయడం జరిగింది. పర్మనెంట్‌గా పనులు పూర్తిచేయకపోతే ట్యాంకుల్లో నీరు ఉండదు. మళ్ళీ భారీ వర్షాలు పడేవరకు మంచినీటి కరువు ఏర్పడుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వల్లనేతేనేమి, వరదరాజస్వామి ప్రాజెక్టువల్లనైతేనేమి సుమారు 30 వేల, 40 వేల గ్రామాలకు నీళ్ళు యివ్వడమే గాకుండా, మంచినీటి సమస్య పరిష్కరించవచ్చని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- గౌరవసభ్యులు చాలామంది కరువు గురించి వారివారి ఉపన్యాసాలు యిచ్చారు. మీ రిచ్చిన సమయం వృథా చేయకుండా తప్పకుండా సద్వినియోగం చేసుకుంటాను. ఈ రోజుల్లో రాష్ట్రంలోనిన నియోజకవర్గాల ప్రజలు మంచి తెలివి తేటలతో వున్నవారు. వారికి మనం నమ్మించాలనే ఏదో శాసనసభలో ఉపన్యసించి, పేపర్లో ఫోటోలు వేసుకుని, మేమేదో చేశామని చెపితే సరిపోదు. వారికి ప్రాక్టికల్‌గా పనులు జరిగినట్లు చూపిస్తేగానీ ఊరుకోరు. యుద్ధ ప్రాతిపదికన పనులు జరిగితేనే వారు హర్షిస్తారు. కనుక ఈ మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనే నిమిత్తం తక్షణ శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టవలసిందిగా తమద్వారా కోరుతున్నాను. ఇంతవరకూ రాఘవరెడ్డిగారూ, చౌహాన్‌గారూ మాకు రావలసిన నీరు మీరు తీసుకుంటున్నారు, మమ్మల్ని బాధకు గురిచేస్తున్నారని

అన్నారకు. వారిని బాధపడవద్దని చెపుతున్నాను. కోదండరెడ్డిగారు చెప్పినట్లు మంచినీటి గురించి అడుగుతున్నాము. ఇరిగేషన్‌కు కూడా నీరు ఇవ్వండి. హైదరాబాదు సిటీలో వెనుకటి జనాభాను దృష్టిలో పెట్టుకుని పైప్‌లైన్స్ 3 అంగుళాలవి వేశారు. అయితే యిప్పుడు అరున్నర అంగుళాలవి వేస్తే హైదరాబాదులో 82 మిలియన్ గ్యాలన్ల నీరు యివ్వడానికి, తీవ్ర నీటి ఎద్దడిని కొంతైనా పరిష్కరించడానికి వీలు వుంటుంది. ఈ విషయాలను మంత్రిగారు గమనించవలసిందిగా కోరుతున్నాను. మీరు సిటీలో ఎం.ఎల్.ఎల.కు 30, 30 వంతున బోర్లు యిచ్చారు. అది సరిపోదు. హైదరాబాదు సిటీకి యింకో 50, 60 చొప్పున యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):— అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో మంచినీటి ఎద్దడి, కరువు తీవ్రంగా ఉన్నాయి ప్రతి ఒక్కరూ దానిని గూర్చి చర్చించడం జరుగుతోంది. శాసనసభ్యులందరూ చర్చలో పాల్గొంటున్నారు. నాది 294వ నియోజకవర్గం. అందుకని నాకు చివరగా అవకాశం యిచ్చారు. ఈ విషయం మాట్లాడటానికి, అయితే ఈ చర్చలు యిలా చేయడం యిక్కడ మొదటిసారి కాదు. ప్రతీసారీ మాట్లాడుతూనే ఉన్నాం. ఈ సమస్య గత 5 సంవత్సరాలుగా కొనసాగుతోంది. చర్చా కొనసాగుతోంది. పోతే రాష్ట్రంలో కరువు కాటకాలు 3 ఏళ్లనుంచీ అతి తీవ్రంగా వున్నాయి. అసెంబ్లీలో రోజూ దీని గురించి గొడవలు జరుగుతున్న విషయం గౌరవనీయ మంత్రిగారికి తెలియనిది కాదు. కనీసం ఈ సారి అయినా ప్రశాంతంగా శాంతియుతంగా మాట్లాడుకుందాము అంటే, మేము ఎంతో సంబరపడితే మీరు యిలా తొందర పడడం మంచిది కాదు. ఇప్పుడు రెవిన్యూ అధికారులు 3 జిల్లాల గూర్చి కరువు ప్రాంతాలుగా పంపామని చెప్పారు. అది పేజీ నెం. 5 ప్రకారం అనంతపురం, కడప, మెదక్ జిల్లాల గూర్చి పంపారట. 3 ఏళ్ళుగా సర్వేలు సాగుతూనే ఉన్నాయి. ఈ సమస్య రాష్ట్రంలో తీవ్రంగా ఉంది. రాయలసీమలో 4 జిల్లాలు, తెలంగాణాలో 9 జిల్లాలను కలుపుకుంటే మొత్తం 13 జిల్లాలు. యింకా కోస్తాలో మెట్ట ప్రాంతాలు వుండవచ్చు. మా జిల్లాను మీరు చూడండి. నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద 12 మండలాలు తప్ప, 47 మండలాలు తీవ్ర కరువుతో నిండిపోయాయి. అక్కడ వారికి పంటలు పండక, పశుగ్రాసం లేక చాలా యిబ్బందులు పడుతున్నారు. ఆకలి చావులు ఎక్కువవుతున్నాయి. పశుగ్రాసం లేక పశువులన్నీ హైదరాబాదుకు తరలింపబడుతున్నాయి. మీరు మాహబూబ్‌నగర్ కారులో వెళతారు కాబోలు. అధ్యక్షా, ఒకసారి మీరు సోమ, మంగళ వారాలలో నాగార్జునసాగర్ వైపు పిక్‌నిక్‌కు వెళ్లండి. దారిలో రోడ్లను ఆక్రమించిన పశువుల మందలను మీరు చూడవచ్చు. ఎందుకంటే హైదరాబాదులో మాంసం తినేవారు ఎక్కువగా వున్నారనే, పశువుల మాంసం ఎగుమతి కూడా చేస్తారనే పశుగ్రాసం లభించక అవి యిక్కడ చచ్చేకన్నా ఋణమో, ఫణమో ముడుతుందని సిటీకి పంపడం జరుగుతోంది. కనుక దీనిని తమరు తప్పక పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయవలసిందిగా కోరు తున్నాను. కలెక్టర్లు నెల్లూరు జిల్లా పంపారనీ, విశాఖపట్టణం వారు పంపారనీ, కడప జిల్లావారు పంపారనీ అంటున్నారు. ఈ 3 జిల్లాలలోనే కరువు వుందా? మరి రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల సంగతి ఏమిటి? మన మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట ఎంత దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నాయో, మా దేవరకొండ కూడా అంత దారిద్ర్యాన్ని

అనుభవించే ప్రాంతం. వర్షపాతం కూడా ఆ ప్రాంతాలలోగానే యిక్కడా ఉంటుంది. అయ్యా ఈ నల్గొండ జిల్లాలకు గౌరవ ముఖ్యమంత్రిగారు మంచినీటికోసం ఒక కోటి 45 లక్షల రూపాయలు విడుదల చేశాం అంటున్నారు. మొన్న జరిగిన జిల్లా పరిషత్ మీటింగులో కలెక్టరుగారు 20 లక్షల రూపాయలను యిస్తూ అది కూడా అడ్వాన్సుగా శాంక్షను చేయడం జరిగింది అన్నారు. మాకు మంచినీళ్లు కూడా రావండి. జీరో శాతం నీరు వుంది మాకు. కనుక రెవిన్యూ శాఖమంత్రిగారికి నేను రెండు, మూడు సజెషన్స్ యిస్తాను. భూమికి భీమా వుంటుంది. కట్టిన భవనాలకు భీమా సౌకర్యం వుంటుంది. వాహనాలకు భీమా సౌకర్యం ఉంటుంది. మరి పంటలకు మాత్రం ఈ సౌకర్యంలేదు. పి.వి.గారు కూడా చెప్పారు – వీటికి కూడా భీమా వుండాలని. కనుక రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకుని ఈ భీమా పథకాన్ని పంటలకు కూడా ప్రవేశపెట్టాలి. తరువాత డ్రౌట్ ఏరియా మాన్యువల్‌ను కూడా రీ సర్వే చేయించాలి. రెవిన్యూ మీ చేతుల్లోనే ఉంది. ఫైనాన్స్ మీ చేతుల్లోనే ఉంది కనుక మంత్రిగారు ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

3.40 ம. 10వ ఫైనాన్స్ కమీషన్‌వారు కరువుకి ఒక శాతం ఇవ్వమన్నారు. కాబట్టి మీ చేతిలో గరిటె ఉంది కాబట్టి మీరు బడ్జెట్‌లో ఒకశాతం కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, చాలామంది సభ్యులు ఎంతో ఆందోళనగా రాష్ట్రంలో ఉండే కరువు పరిస్థితులగురించి అన్నీ చాలా వివరంగా చెప్పడం జరిగింది. అందులో కొంతమంది సభ్యులు జనరల్‌గా మాట్లాడినా చాలామంది సభ్యులు వాళ్ల నియోజకవర్గంలోను, జిల్లాలవారీగా చాలా వివరంగా సమాచారం చెప్పడం జరిగింది. ఆందోళన కూడా ఎక్స్‌ప్రెస్ చేశారు. ఇప్పుడే కాదు. గడచిన 2, 3 సంవత్సరాలుగా రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉన్నది. దానివల్ల ఈ సంవత్సరం కూడా కరువు ఉంది. కాబట్టి ఇంకా పరిస్థితులు నానాటికి దిగజారిపోయాయని చాలా వివరంగా చెప్పడం జరిగింది. అయితే కొన్ని జిల్లాల్లో తక్కువగా ఉండవచ్చు, కొన్ని జిల్లాల్లో ఎక్కువగా ఉండవచ్చు. కానీ అందరు కూడా యూనిఫారంగా వారి వారి ఆందోళన వెలిబుచ్చిన సభ్యులందరికి నా ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను. అయితే కొంచెము క్లారిటీ రావడానికి రాష్ట్రంలో 5 సంవత్సరాలలో రెయిన్‌ఫాల్ ఏ విధంగా ఉంది ఒక పిక్చర్ చెప్పాలని అనుకొంటున్నాను. సభకే కాకుండా బయట కూడా తెలిస్తే బాగుంటుందని నేను 1990–91, 1991–92, 1992–93, 1993–94, 1994–95లోని వివరాలు ఇస్తున్నాను. జిల్లాలో ఉన్న షార్టుఫాలు మాత్రం నేను మీకు తెలియచేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో మొదటి సంవత్సరం ప్లస్ 7, రెండవ సంవత్సరం ప్లస్ 6, మూడవ సంవత్సరం ప్లస్ 10, నాలుగవ సంవత్సరం మైనస్ 13, ఈ సంవత్సరం డిసెంబరు వరకు మైనస్ 15.

విజయనగరం జిల్లాలో 1st year – minus 16; 2nd year – minus 6;
3rd year – minus 8; 4th year – minus 27;

ఈ సంవత్సరం మైనస్ 20.

గుంటూరు జిల్లాలో 1st year - minus 3; 2nd year - plus 25;
3rd year - minus 3; 4th year - minus 18;

ఈ సంవత్సరం మైనస్ 8·

ప్రకాశం జిల్లాలో ఒక సంవత్సరం మాత్రమే మైనస్ ఉంది· అది కూడా 1992-93లో మైనస్ 16 ఉందని మీకు తెలియచేస్తున్నాను·

కర్నూలు జిల్లాలో 1st year - minus 3; 2nd year plus 3;
3rd year - minus 9; 4th year plus 7,

ఈ సంవత్సరం మైనస్ 12·

అనంతపూర్ జిల్లాలో 1st year - minus 7; 2nd year plus 10;
3rd year - minus 4; 4th year - plus 14;

ఈ సంవత్సరం మైనస్ 26·

కడప జిల్లాలో 1st year plus 22; 2nd year plus 17;
3rd year - minus 23; 4th year plus 2;

ఈ సంవత్సరం మైనస్ 25·

చిత్తూరు జిల్లాలో ఈక్వెల్ అయినది· 2nd year - plus 48; 3rd year- minus 23; 4th eyar - plus 22;

ఈ సంవత్సరం ప్లస్ 15·

రంగారెడ్డి జిల్లాలో 1st year - plus 20; 2nd year; minus 1;
3rd year - plus 1; 4th year minus 12;

ఈ సంవత్సరం మైనస్ 16·

హైదరాబాదు 1st year - minus 3; 2nd year - minus 12;
3rd year - minus 16; 4th year - minus 9;

ఈ సంవత్సరం మైనస్ 11·

నిజామాబాదు జిల్లాలో 1st year plus 16; 2nd year - minus 21;
3rd year minus 28; 4th year -·minus 16;

ఈ సంవత్సరం మైనస్ 19·

మెదక్ జిల్లాలో 1st year plus 16; 2nd year - minus 28;
3rd year - minus 18; 4th year - minus 23;

ఈ సంవత్సరం మైనస్ 21·

మహబూబునగర్ జిల్లాలో Ist year - minus 11: 2nd year - plus 8; 3rd year - minus 23; 4th year minus 18;

ఈ సంవత్సరం మైనస్ 32.

నల్గొండ జిల్లాలో 1st year minus 7; 2nd year - plus 17; 3rd year-minus 32; 4th year-minus 20;

ఈ సంవత్సరం మైనస్ 2.

వరంగల్ జిల్లాలో 1st year minus 4; 2nd year - minus 24; 3rd year-minus 24; 4th year - minus 17;

ఈ సంవత్సరం ఈక్వెల్.

కరీంనగర్ జిల్లాలో 1st year - 35; 2nd year - 23; 3rd year - minus 3; 4th year-minus 17;

ఈ సంవత్సరం 15.

ఆదిలాబాద్ జిల్లాలో 1st year - plus 55; 2nd year minus 20; 3rd year - minus 2; 4th year-minus 10;

ఈ సంవత్సరం ప్లస్ 11.

నేను ఇంతకుమునుపే ఖమ్మం గురించి చెప్పాను. ఈ విధంగా అన్ని జిల్లాలోకూడా సంవత్సరాలవారీగా మీకు తెలియచేసుకొంటున్నాను. ఎందుకంటే చాలామంది సభ్యులు ఆవేదన తెలియచేసినారు: వాస్తవ పరిస్థితులు తెలిస్తే ప్రభుత్వానికి కూడా ఏదయినా ఒక గట్టి డెసిషన్ తీసుకోడానికి వీలు కలుగుతుంది. మీకుకూడా క్లారిటీ ఉంటుంది. మన రాష్ట్రంలో ఎక్కువగా ఈ కరువు మీద కాన్‌సెంట్రేషన్ చేయడానికి అవకాశం ఉంటుందని మీకు తెలియచేస్తున్నాను. ఇవి అన్నీ మనం చూస్తే మాగ్జిమం ఇప్పటివరకు సఫర్ అయిన జిల్లాల్లో మహబూబ్‌నగరు జిల్లా ఉంది. తరువాత అనంతపురం జిల్లా ఉంది. ఆ విధంగా మిగిలిన జిల్లాలు కూడా వస్తాయని మీకు తెలియచేసుకొంటున్నాను. ఈ డౌట్ మీద చాలా మంది సభ్యులు చెప్పారు. "మీరు తాత్సారం చేశారు దానివల్ల ఈ సమస్యలు వచ్చినాయని". నేను ఒక వాస్తవం మీకు చెప్పాలి. ఎందుకంటే మేము వచ్చినప్పటినుంచి ముందు గవర్నమెంటు కమిట్‌మెంట్సు అన్నీ క్లియర్ చేయడం జరిగిందని మీకు తెలియచేసు కొంటున్నాను. ఇప్పటికైతే కొంచెము ప్లస్ పొజిషన్‌కు వచ్చాము. ఏ ఏ ప్రోగ్రాములు మనం చెప్పామో అవి ఇంప్లిమెంటు చేసే పరిస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వచ్చింది. చాలా మంది సభ్యులు రిమ్మెండు చేశారు మీరే ఫైనాన్సు మినిస్టరు, మీరే రెవెన్యూ మినిస్టరు కాబట్టి చాలా ఉదారంగా, ధారాళంగా ఫండ్సు ఇవ్వవచ్చు అని ఎక్స్‌ప్రెస్ చేశారు. అదే

కాకుండా సత్యనారాయణగారు చెప్పినట్లు మళ్లీ జ్ఞాపకం చేస్తున్నాను; నా పుట్టిన రోజు అని నేను ఇంపార్టెన్సు ఎప్పుడు ఇవ్వలేదు. మనం రాజకీయాలో ఉన్నామని కాబట్టి మన జీవితాలు మనకే కన్ఫైన్ కావు. కొంతమంది నాకు తెలియకుండానే వాళ్లు బ్యానర్లు కట్టివేయడం లేకపోతే ఎడ్వర్‌టైజ్ చేయడం వలన చాలామందికి తెలిసింది కాని లేకపోతే తెలియకుంటే బాగుండేది అనుకొన్నాను. ఏమైనా దానికి దీనికి లింకు కాదు. కాని ఏ ఇష్యూ అయినా ప్రజలకోసం మనం చేస్తున్నాము కాబట్టి తప్పకుండా వీలైనంత వరకు మనం చేయవలసిన అవసరం ఉంది. ఫైనాన్సు మినిస్టరుగా రెవెన్యూ మినిస్టరుగా నేను ఉన్నాను కాబట్టి ఎక్కడ ఖర్చు పెడుతున్నాము, ఏ ఏ డిపార్టుమెంటులో ఖర్చు అవుతోంది, ఎక్కడెక్కడ నుండి తెస్తున్నామో రెండింటికి లింకేజి ఉంటుందని నేను మీకు తెలియచేసుకొంటున్నాను. ఈ కరువు మీద చర్చ వచ్చినప్పుడు నేను వాస్తవ పరిస్థితులు అన్నీ మీ ముందర పెడుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ నేనే రెవెన్యూ మినిస్టరుగా ఉన్నాను. నేనే ఫైనాన్సు మినిస్టరుగా ఉన్నాను అని అన్నారు. చిన్న లిటిగేషన్ వస్తుంది ఇక్కడ. పూర్వం చీఫ్ ఇంజనీరు ఇరిగేషన్ సెక్రటరీగా కూడా ఉండేవారు. చీఫ్ ఇంజనీరుగా రికమెండు చేసేవారు. ఇరిగేషన్ సెక్రటరీగా ఫండ్స్ నాట్ ఎవైలబుల్ అనే వారు. అటువంటి తిప్పలు తీసుకురావద్దు, అందుకని చెబుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చాలా జాగ్రత్తగా చెప్పాను. ఎక్కడెక్కడ రిసీట్స్ వస్తున్నాయి, ఎక్కడెక్కడ ఖర్చు పెట్టాలనేది రెండు తెలుసు కాబట్టి బాలెన్సు చేసే అవకాశం ఉందని నేను మీకు తెలియచేసుకొంటున్నాను. ఎందుకంటే ఫాల్స్ ప్రామిస్‌లు చేసి రెవెన్యూ మినిస్టరుగా 20 కోట్లు రూపాయలు శాంక్షన్ చేస్తున్నాను అని చెప్పి, మళ్లీ ఫైనాన్సు మినిస్టరుగా వేరే వాళ్లయితే ఆయన చేయలేదు నన్ను ఏమి చేయమంటారు అనే పరిస్థితి ఉంటుంది. ఆ విధంగా కాకుండా ఏది అయితే మనం చెబుతున్నామో దానిని ఇంప్లిమెంటు చేసుకొనే విధంగా నేను ప్రయత్నం చేస్తున్నాను అని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను. మీరు అందరూ చెప్పిన తరువాత కొన్ని విషయాలు మీకు ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. తరువాత మీరందరూ ఏ విధంగా కావాలంటే ఆ విధంగా చేసుకోడానికి నాకు ఏమీ అబ్జెక్షన్ లేదు. నేను ఇంతకుమునుపే చెప్పాను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎప్పటికప్పుడు మీకే కాకుండా రాష్ట్రంలో అందరికి చెప్పి ఏ విధంగా రీఎలోకేటు చేసుకోవాలో ప్రయారిటీ డిస్పైడ్ చేసుకోవాలో ఈ సభ అంతా తలచుకుంటే మనం చేసుకొనే అవకాశం ఉంటుందని మీకు తెలియచేసుకొంటున్నాను. ఇటీవల ఈ కరువు మీద 11 మంది సీనియర్ ఆఫీసర్లను రాయలసీమ, తెలంగాణా జిల్లాలకు పంపించి ఫస్టు హ్యాండు ఇన్ఫర్మేషన్ కూడా తెప్పించడం జరిగింది. ఆ ఇన్ఫర్మేషన్ కూడా ప్రభుత్వం దగ్గర ఉన్నది. ఇప్పటివరకు ఈ కరువు మీద మూడు జిల్లాల కలెక్టర్లు రిపోర్టులు పంపించారు. అనంతపూర్, కడప, మెదక్, నిన్ననో మొన్నో చిత్తూరు జిల్లా రిపోర్టు కూడా వచ్చింది. మొత్తం నాలుగు జిల్లాల నుంచే రిపోర్టులు వచ్చాయని నేను మీకు తెలియచేసుకొంటున్నాను.

మనకు సెంట్రల్ గవర్నమెంట్ డబ్బులు వస్తున్నాయని కోదండరెడ్డిగారు చెప్పారు. 1994 సంవత్సరంలో సెంట్రల్ గవర్నమెంటు నుంచి 54 కోట్ల రూపాయలు తెచ్చాము అన్నారు. అది వాస్తవం కాదు. 1992లో నామరల్ కెలామిటీస్ ఫండ్ ఒకటి క్రియేట్ చేశారు. సెంట్రల్ గవర్నమెంటు 75 శాతం ఇస్తే రాష్ట్రం 25 శాతం ఇస్తుంది. ఈ రెండు మ్యాచింగుకొరకు పెట్టుకొన్న డబ్బులు కరువు వచ్చినప్పుడు స్కైక్లోన్ వచ్చినప్పుడు ఫ్లడ్సు వచ్చినప్పుడు ఈ డబ్బులు మనం ఖర్చు పెట్టుకోవాలి. ఒకవేళ అది చాలకపోతే రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవాలి కాని కేంద్రప్రభుత్వం ఏ మాత్రం ఇవ్వదని చెప్పి నేను మీకు తెలియచేస్తున్నాను.

3.50 మ. అందువల్ల, ఈ సంవత్సరం పదవ ఫయినాన్స్ కమీషన్‌లో 1995 నుండి 2 వేల సంవత్సరం నాటికి రు. 653.77 కోట్లు మనకు రావడం జరిగింది. అది 1995–96కు రు. 117.21 కోట్లు, 1996–97కు రు. 124.19 కోట్లు, 1997–98కి రు. 131.05 కోట్లు. 1998–99కి రు. 137.73కోట్లు, 1999–2000కు రు. 143.59 కోట్లు. మొత్తంగా కలిసి రు. 653.77 కోట్లు వస్తుందని తెలియజేస్తున్నాను. 1994–95లో రు. 71.54 కోట్లు వచ్చింది. ఈ సంవత్సరం మన దగ్గరున్నది రు.117.21 కోట్లు. ఈ మొత్తం అంతా కలిసి వుందని తెలియజేస్తున్నాను. ఇప్పటికే మనము ఇటీవల త్రాగునీటికి మీరందరు చెప్పిన తరువాత, 24 కోట్లు రూరల్ ఏరియాకు, అర్బన్ ఏరియాకు 7 కోట్లు ఇవ్వడం జరిగింది. రు.117కోట్లలో సుమారు ఇప్పటికే రు.24 ప్లస్ 7 మొత్తం 31 కోట్లు రిలీజ్ చేశామని తెలియజేస్తున్నాను. ఇదికాకుండా 12 కోట్లు కూడా రిలీజ్ చేశాము. ఎక్కడయితే అయిపోయాయో అక్కడ ఈ రోజే యింకో 12 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. దానిలో ఏమాత్రం బాపిరాజుగారికి అనుమాన ముండవలసిన అవసరం లేదు. ఏ జిల్లాలో అయినాసరే డబ్బులు అయిపోయాయని ఏ కలెక్టరునయినా చెప్పమనండి, ఆ రోజే రిలీజ్ చేస్తాను. సందేహము అవసరం లేదు.

ఇప్పుడుండే డ్రౌట్ మాన్యువల్‌ను మార్చుకుంటే బాగుంటుంది. ఈ డ్రౌట్‌వల్ల లాభ నష్టాలేమిటో కొంత ఆలోచన చేసుకోవలసిన అవసరముంది. మామూలుగా ఇప్పుడున్న డ్రౌట్ మాన్యువల్ ప్రకారం ప్లస్ 20 శాతం రెయిన్‌ఫాల్ బట్టి వుంటుంది. ఈ విధంగాఉంటే డ్రౌట్ క్రింద డిక్లేర్ చేయవచ్చు. ఇదొక కండిషన్. బోడేపూడిగారు చెబుతూ, ఇంకా 40 సంవత్సరాలైనా పాతపద్ధతి, అణాల పద్ధతి పోలేదని అన్నారు. రెవిన్యూ సిస్టంలో అదే గొప్పదనం ఇప్పుడు. ఇంకా పాతపద్ధతి మార్చలేకపోతున్నాము. అందువల్ల ఇవన్నీ మార్చవలెనని ప్రయత్నం చేస్తున్నాము. తొందరగా మార్చుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అరణాలు 50 శాతమునకు తక్కువగా ఈల్డ్ వస్తే, అని రెండవ కండిషన్ పెట్టుకోవడం జరిగింది. మూడవది ప్రయిస్ రేట్స్ ఎబ్‌నార్మల్‌గా పెరిగితే అనే కండిషన్ పెట్టడం జరిగింది. అదేవిధంగా మైగ్రేషన్ ఆఫ్ లేబర్ కానీ, మొరెటాలిటీ అండ్

డిసీజ్ టు హ్యూమన్ అండ్ క్యాటిల్ అని పెట్టుకోవడం జరిగింది. ఈ నాలుగు కండిషన్స్ వుంటే ఆ ప్రాంతాన్ని డ్రౌట్ క్రింద డిక్లేర్ చేయవచ్చు. ఈ రోజు డ్రౌట్ క్రింద డిక్లేర్ చేస్తే వచ్చే లాభాలు – రిలీఫ్ యాక్టివిటీస్ ఒక స్కేల్ వుంటాయి. అవి కాకుండా, ల్యాండ్ రెవిన్యూ వసూలు చేసేదానికి అవకాశం ఉండదు. లోను గానీ, సెస్ గానీ, ఇరిగేషన్ సెస్ గానీ, స్పెషల్ ల్యాండ్ ట్యాక్స్ గానీ, ఆల్ పీరియడ్స్ గానీ రీషెడ్యూల్ అవుతాయి. కొంత పోస్ట్‌పోన్ అవుతాయని తెలియజేస్తున్నాను. చాలామంది అనుకోవచ్చు, ఈ సంవత్సరానికి బర్డెన్ పోతే చాలునని, కనుక డ్రౌట్ క్రింద డిక్లేర్ చేయమని కోరుతూ ఉంటారు. రీషెడ్యూల్ అవుతుంది తప్ప, మాఫీ కాదని సభ్యులకు తెలియజేస్తున్నాను. అగ్రికల్చరల్ లోన్స్, షార్ట్‌టరమ్‌లోన్స్ రీషెడ్యూల్ చేసి, నూతన లోన్స్ ఇచ్చేదానికి అవకాశముంటుంది. అదేవిధంగా కొన్ని ఫ్రెష్‌లోన్స్ యివ్వడానికి అవకాశముంటుంది. న్యూ టరమ్ లోన్స్ ఎకనామిక్ సపోర్టు స్కీముకొరకు ఇవన్నీ ఇవ్వటానికి అవకాశముంటుంది. కొన్ని కొత్త వర్క్స్ తీసుకొనటానికి వీలుంటుంది. దానివల్ల ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కు అవకాశముంటుంది. ఇంతకుముందు చాలామంది సభ్యులు మాట్లాడుతూ, జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొన్నారని, దీనివల్ల చాలా నష్టాలు వస్తున్నాయని దీన్ని మార్చి, మండలాన్ని యూనిట్‌గా తీసుకోవలెనని చెప్పడం జరిగింది. కోదండరెడ్డిగారు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోమని అన్నారు. నేనిక్కడ ఒక విషయాన్ని స్పష్టం చేయదలచుకొన్నాను. మేమింతకు ముందు ఒక కమిటీని వేయడం జరిగింది. ఎ.వి.ఎస్.రెడ్డిగారు కమిటీ రిపోర్టు ఇవ్వాలి. ఆయన మే నెలలో రిపోర్టు ఇస్తారు. మే తరువాత వచ్చే రెయినీ సీజన్ నుండి డ్రౌట్ మాన్యువల్, ఇంప్లిమెంటేషన్‌లోకి వస్తుందని తెలియజేస్తున్నాను. ఈ మాన్యువల్ వస్తే మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకొంటాము. అంతేకాకుండా, మండలంలోని మాయిశ్చర్‌ను కూడా తీసుకొంటున్నాము. ఈ రోజు మండలంలోని రెయిన్ ఫాల్‌ను మాత్రమే తీసుకొంటున్నాము. రాబోయే రోజులలో మాయిశ్చర్‌ను కూడా తీసుకో వలెనని డెసిషన్ తీసుకొన్నాము. కండిషన్ – సాయిల్‌లోగానీ, రెయిన్‌ఫాల్‌లో గానీ రెండు జోన్స్‌గా క్లాసిఫికేషన్ చేసి, చేస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. పీరియడ్స్ – ఏవైయితే డ్రయ్ స్పెల్స్ డాటాస్ వుంటాయో, అవి కూడా ఒక కండిషన్‌గా తీసుకోవలెనని అనుకొంటున్నాము. ఉదాహరణకు–రాయలసీమ, తెలంగాణా ఏరియాలలో రెయిన్ తక్కువగా పడుతుంది. అప్పుడు పర్సెంటేజ్ ఆఫ్ రెయిన్ ఫాల్ తీసుకుంటే, 50 శాతం అంటే 500 ఎం.ఎం. నీరు పడి దానిలో 25 శాతం డేంజర్ అయ్యే అవకాశముంది. అదే వట్టములో 1200– 1000 వర్షము పడితే, 20 శాతం తక్కువ పడినా వారికి పెద్ద ప్రమాదము లేదు. ఎందుకంటే, కేవలం రెయిన్ ఫాల్ కాదు. రెయిన్ ఫాల్‌లో డిఫరెన్సు వచ్చినా పెద్ద తేడా వుండదని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఇంటెన్సిటీ ఎంత పడుతుంది? అది కూడా యావరేజిగా తీసుకొంటాము. కొన్ని రెడ్ సాయిల్స్ వుంటాయి. వాటికి మాయిశ్చర్‌ను ఎబ్‌సార్బ్ చేసే కెపాసిటీ వుంటుంది. అది కూడా కండిషన్ క్రింద తీసుకుంటాము. ఇంతకు ముందు ఈల్డ్ మాత్రమే తీసుకునేవారు. క్రాప్ మీద ఎంత ఇన్వెస్ట్ చేసింది అది కూడా కండిషన్ క్రింద యాడ్ చేయాలనే ఆలోచన చేస్తున్నామని మనవిచేస్తున్నాను. రెయినీ డేలో అండ్ డ్రయ్ అండ్ డ్రై స్పెల్స్‌లో కూడా తీసుకొని, ఈ విధంగా ఒక 5 కండిషన్స్ పెట్టుకొని, రాబోయే రోజుల్లో ఈ డ్రౌట్ మాన్యువల్ తయారుచేస్తారని తెలియజేస్తున్నాను.

కొన్ని మండలాలలో రెయిన్ గేజ్ లేవని అన్నారు. వీలైనంత త్వరలో రెయినీ సీజన్ వచ్చే లోపల అన్ని మండలాలలో మాన్యువల్స్‌ని ఇంప్లిమెంట్ చేస్తున్నాము. కాబట్టి అన్ని మండలాలలో రెయిన్ గేజెస్ పెట్టడానికి ప్రయత్నము చేస్తాము, పెడతామని తెలుపుతున్నాను.

డ్రింకింగ్ వాటర్ గురించి మాట్లాడారు. ఇక్కడ చాలా స్పష్టంగా ఆలోచన చేసుకోవలెను. ఎంతగా డ్రింకింగ్ వాటర్‌కు బోర్స్ వేసినా ఒక ప్రమాదం వుంది. ఈనాడు రాష్ట్రములో 2,13,592 బోర్స్ వున్నాయి. ఇందులో 53 వేల బోర్స్ సీజనల్‌గా డ్రయ్ అవుతున్నాయి. మరల వర్షాకాలంలో కొంతనీరు వస్తున్నది. కొన్నిరిపేర్స్‌లో వున్నాయి. 18,721 బోర్స్ మాత్రం పూర్తిగా కండెమ్ అయినాయి. ఈ బోర్స్ అన్నీరిపేర్ చేయడం కోసము అవసరమైతే మీరంతా ఒప్పుకుంటే, మండలానికి వారమో, పది రోజులలో, నెల, కావాలన్నా అన్నిబోర్స్ మెయిన్‌టెయిన్ చేయడానికి ప్రయివేటు మెకానిక్స్‌ని తీసుకోవడం ఇంకా అనుకొంటే వెహికల్‌ను ప్రొవయిడ్ చేసి, వార్‌ఫుటింగ్‌లో ఏ వూరిలో బోర్ రిపేర్ కావాలన్నా 24 గంటలలో రిపేర్ చేయటానికి, అదేవిధంగా స్పేర్ పార్ట్స్ ప్రొవయిడ్ చేయడం జరుగుతుందని చెబుతున్నాను. రాష్ట్రమంతటా...

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:– జీప్ మెకానిక్స్‌నుకూడా పెడతారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నో ప్రాబ్లమ్. బాపిరాజుగార్కి ఏ అనుమానము వుండక్కరలేదు. వెహికల్–మన డిపార్టుమెంట్సు ఎన్నో వున్నాయి. అవసరమైతే ప్రయివేటు వెహికల్‌నైనా తీసుకొని, దానికి కావలసిన స్పేర్ పార్ట్స్ ప్రొవయిడ్ చేసి ఎప్పటికప్పుడు బోర్స్ రిపేర్ చేయిస్తామని మనవిచేస్తున్నాను. ప్రతివారము అన్ని జిల్లాలనుండి రిపోర్టులు తెప్పించుకొంటాను. కావలసి వస్తే మీకు కూడా కాపీ ఇస్తాను.

గౌరవ సభ్యుడు:– కొత్త బోర్స్ సంగతి ఏమైంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.– వస్తున్నా, అవి కూడా చెబుతాను. బోర్స్ ఏ విధంగానైనా రిపేర్స్ చేయాలనే ఉద్దేశముతోనే అవన్నీ చేసుకొని, ఎక్కడయితే నో సోర్స్ గ్రామాలున్నాయో, ఎక్కడయితే బోర్స్ వేయలేదో అక్కడ బోర్స్ వేయటానికి ప్రయత్నము చేస్తానని మనవిచేస్తున్నాను. మాకు తెలియకుండా కొందరు బోర్స్ వేస్తున్నారని కొందరు ఎం.ఎల్.ఎ.లు కంప్లయింట్ చేశారు. సభ్యులు వారి రెకమెండేషన్స్ కూడా ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

నేను క్లియర్‌గా చెబుతున్నాను. రేపటి నుండి ఇంకా 10 రోజులు ఇక్కడ వుంటున్నాము. 2–3 రోజులలో నాకు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలి. నేను క్లియర్‌గా జిల్లా కలెక్టర్లందరికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, వార్ ఫుటింగ్‌లో పనులు చేయమని చెబుతాను.

(ఇంటరప్షన్స్)

గౌరవసభ్యుడు:- క్రింది స్థాయిలో ఆర్డర్సు సకాలంలో రావడం లేదు. కరెంట్ ఛార్జీలు ఎక్కువ పే చేస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆర్డర్సు రాకపోయినా, రైతులెవరూ ఎక్కువ కట్టక్కరలేదు. 5 హార్స్‌పవర్‌కు 50 రు.లు కడితేచాలు. మీద్వారా మొత్తం ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏప్రిల్ ఫస్టు నుండి రు. 50 లు మాత్రమే కట్టండి. ఎవరయినా అడిగితే ఎక్కువ కట్టవద్దు అని ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సరేనా, ఆ బాధ అవసరం లేదు.

(ఇంటరప్షన్స్)

4.00 స్. మీ దగ్గర నుంచి ఇంకా ఎక్కువ తెలుసుకొని సమస్యలు, ఇవన్నీ పరిష్కారం చేయాలని మేము కీన్‌గాఉన్నాము తప్పకుండా చేద్దాము ఈ సందర్భంగా సభలో సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాము. నెక్స్టు ఇయర్ మళ్లీ ఎండిపోతున్నాయి. ప్రక్కన ఇంకో బోర్ వేస్తున్నాము. దీనివల్ల ప్రతి సంవత్సరం బోర్స్ వేస్తున్నాము. కాని డ్రై అయిపోతున్నాయి. ఈ సభ అంతా ఒప్పుకుంటే ఒక బిల్లు కూడా తెద్దాము. డ్రింకింగ్ వాటర్ గురించి మాట్లాడుతూ రఘేంద్రరెడ్డిగారు ఇంకో విషయం చెప్పారు. ఏమన్నారు అంటే - మామూలుగా గ్రౌండ్ వాటర్ ఎక్స్‌ప్లాయిటేషన్ కమిటీ వేసి ఎంతవరకు ఎక్స్‌ప్లాయిట్ చేయాలో స్టడీచేసి అవసరం అయితే బేన్ పెట్టాలని చెప్పారు. కోదండరెడ్డిగారు, ఇంకా చాలా మంది సభ్యులు చెప్పారు. ఫస్టు మనమందరం ఒప్పుకుంటే రెండు మూడు ప్రపోజల్స్ ఉన్నాయి. (1) ఎక్కడయితే డ్రింకింగ్ వాటర్ సోర్సెస్ ఉండవో 100 ఫీట్ 200 ఫీట్ మనము ఒకటి అనుకొని రీజనబుల్‌గా ఉండే డిస్టెన్స్‌లో వేరే ప్రైవేటు వారు ఎవరూ అక్కడ బోర్ వేయకుండా మనము ఒక లెజిస్లేషన్ మీరందరూ ఒప్పుకుంటే ఈ సెషన్‌లోనే దానికోసం తెస్తామని మీకు తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఓ.కె. చాలా సంతోషం. ఈ సెషన్‌లోనే ఆ బిల్లు కూడా తెస్తామని మనవిచేస్తున్నాను. డ్రింకింగ్ వాటర్‌కుమాత్రమే. డిస్టెన్స్ రీజనబుల్‌గా పెడతాము, మనము డిస్కస్ చేసుకుందాము.

డాక్టర్ డి.ఎల్.రఘేంద్రారెడ్డి:- సాగునీటికి....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అది కూడా మనము ఒక కమిటీ వేసుకుందాము కావాలంటే. ఆ కమిటీని రిపోర్టు ఇవ్వనివ్వండి. ఆ తరువాత ఎగ్జామిన్ చేసి మనము ఏమి చేయాలో చేద్దాము. ఎందుకంటే దీనిమీద రిఫ్లెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి దానిమీద ఒక కమిటీ వేసి రాష్ట్రం అంతా స్టడీచేసి ఒక రిపోర్టు ఇస్తే తరువాత మనము ఫైనలైజ్ చేద్దాము. ఇంకో విషయం కూడా మీరు ఆలోచించండి. రాష్ట్రంలో మొత్తం పర్కులేషన్ టాంక్స్, ఐ.ఎస్.పి. టాంక్స్ ఉన్నాయి. ఇవన్నీ ఉన్నాయి. ఈ రోజు చెరువులలోకి

నీళ్ళు వస్తున్నాయి. కొన్ని చెరువులు కొట్టుకొని పోతున్నాయి. నీళ్ళు కూడా ఒకటి రెండు నెలలు ఉండి మొత్తం వెళ్ళిపోతున్నాయి. దానివల్ల గ్రౌండ్‌వాటర్ క్రిందికి వెళ్ళి పోతోంది. పర్కులేషన్ టాంక్స్ ఎక్కువగా వస్తే బాగుంటుంది. చెక్ డామ్స్ రావాలన్నారు. నేను మిమ్మల్ని అందరిని కోరేది — గౌరవసభ్యులు మీ ఇన్‌ఫ్లూయన్స్ ఉపయోగించి మీ మీ నియోజకవర్గాలలో ఏవయితే పంచాయతీరాజ్ సోర్సెస్ ఉన్నాయో అవన్నీ కూడా పర్కులేషన్ టాంక్స్‌గా కన్‌వర్ట్ చేయడానికి రైతులందరిని ఒప్పిస్తే ఇమ్మీడియెట్‌గా చేస్తామని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అది మీరందరూ ఒప్పుకుంటే బిల్లు తెమ్మన్నా తెస్తాము. రైతు లందరు ఒప్పుకుంటే నాకు ఏమీ అబ్జెక్షన్ లేదని తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఉన్న చెరువులలో సిల్ట్ ఇవన్నీ తీసేసి మనము కాపాడుకోవలసిన అవసరం ఉంది. దానిమీద ప్రత్యేకంగా మీతో డిస్కస్ చేస్తానని తెలియజేస్తున్నాను. అయితే ఈ సంవత్సరం డ్రింకింగ్ వాటర్‌కి, ఈ విషయములో మీకు తెలిస్తే ఇంకా మనము ఎట్లా చేసుకోవాలనే అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం మనము డ్రింకింగ్ వాటర్ కోసం ఎమ్.ఎన్.పి. క్రింద రు.40.56 కోట్లు, ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. క్రింద రు.54.16 కోట్లు ఉంది. అండర్ సబ్‌మెర్షన్స్ రు. 87 కోట్లు వస్తూ ఉంది. నెదర్‌లాండ్ స్కీమ్ క్రింద రు.5 కోట్లు ఒక స్పెషల్ ప్రాజక్టు. ఇది కాకుండా మెయిన్‌టినెన్స్ క్రింద, పంప్స్ ఇవన్నీ క్రింద రు.11.32 కోట్లు. మెయిన్‌టినెన్స్ ఆఫ్ కాంప్రహెన్సివ్ స్కీమ్స్ క్రింద రు.2.16 కోట్లు, మొన్న ఇచ్చిన రు. 24 కోట్లు మొత్తం కలుపుకుంటే రాష్ట్రములో దగ్గర దగ్గరగా రు.230 కోట్లు వస్తుంది మొత్తం. ఈ సంవత్సరం మనము డ్రింకింగ్ వాటర్ మీద రు.230 కోట్లు, రు. 240 కోట్లు ఖర్చు పెడుతున్నామని మీకు తెలియజేసుకుంటున్నాను. మనము ఇంకా ఎక్కడయినా ఫ్లోరయిడ్ కాని, మనకు నో సోర్సెస్ విలేజెస్ ఉంటే మీరు మీ ఇంజనీర్స్‌కి చెప్పండి. స్పెషల్ ప్రాజెక్టు తెప్పిస్తే సెంట్రల్ గవర్నమెంటు కూడా డబ్బులు ఇవ్వడానికి అవకాశం ఉంది. అది వస్తే ఇంకా అడిషనల్‌గా వస్తుందని నేను తెలియజేస్తున్నాను. మనము కేంద్ర ప్రభుత్వం నుండి ఏవిధంగా ఇంకా ఎక్కువ డబ్బులు రాబట్టాలి అనే దానిని కూడా మేము ఆలోచిస్తున్నాము. నేను ఇంతకు మునుపు చెప్పినట్లు కూడా రెండు మూడు రోజులలో మళ్ళీ మీ దగ్గరకు వస్తాను. మనము సెంట్రల్ గవర్నమెంటు కాని మొన్న కమిట్ అయినది అనండి. రు. 800 కోట్లు ఏదయితే 10వ ఫైనాన్స్ కమిషన్ కాకుండా రు. 750 కోట్లు వారు ఒప్పుకోవడం జరిగింది. ప్రణబ్ ముఖర్జీగారు అది ఒప్పుకుంటే ఇంకా రు.100 కోట్లు, రు. 150 కోట్లు డ్రింకింగ్ వాటర్‌కి పెట్టే అవకాశం ఉంటుందని నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఇంకా రాలేదు కమ్యూనికేషన్. వస్తే ఈ హౌస్‌లో మీకు చెప్పేదానిలో అభ్యంతరం ఉండదు. ఒప్పుకోకుంటే మిమ్మల్నందరిని ఢిల్లీకి తీసుకుపోతాను. వస్తారా. మనము ఇంకా క్లియర్‌గా వ్రాశాము. ఆయన కన్‌ఫరమ్ చేయలేదు. చేయగానే మీకు చెపుతాము. బడ్జెట్‌లో పెట్టాము. క్లియర్ చేశాము. విఠల్‌రెడ్డిగారు ఉన్నారు సాక్షి.

(ఇంటరప్షన్స్)

వారిని కూడా తీసుకుపోతాను. వారు కూడా కోపరేట్ చేస్తారు. నో ప్రాబ్లమ్. అదే మాదిరిగా చాలామంది సభ్యులు ఫాడర్ మీద ఆవేదన తెలియజేశారు. ఈ రోజు జిల్లాల్లో రు.2.50 కోట్లు దీనికోసం కేటాయించాము. ఇంకా డబ్బులు ఉన్నాయి. ఏ ఏ జిల్లాలలో అయితే ఫాడర్ బేంక్స్ కావాలో ఎందుకంటే వెంకటేశ్వరరావుగారు ఒక మాట చెప్పారు. ఫాడర్ పేరుతో అది కూడా మిస్‌యూజ్ అయితే చాలా దారుణంగా ఉంటుందని చెప్పడం, వార్నింగు యివ్వడం జరిగింది. ట్రాన్స్‌పోర్టేషన్ కాస్టు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. ఎక్కడయినా ఒక రెండు జిల్లాల్లో తప్ప అవసరం ఉందో లేదో చెప్పేస్తే ఫాడర్ ఇవ్వడానికి మేగ్జిమమ్ ప్రయత్నం చేస్తాము. ఫాడర్ బేంక్స్ ఓపెన్ చేసి ఫాడర్ సప్లయి చేస్తానుని మీకు తెలియజేస్తున్నాను.

చాలామంది సభ్యులు ఎంప్లాయిమెంట్‌కోసం డబ్బులు అడిగారు. నేను ఈ విషయములో కూడా స్పష్టముగా చెప్పాలి. ఈ సంవత్సరం ఎంప్లాయిమెంట్ క్రింద జె.ఆర్.వై. క్రింద రు. 271కోట్లు ఉన్నాయి. ఐ.జె.ఆర్.వై. క్రింద రు.61.18కోట్లు ఉంది. ఇ.ఎ.ఎస్. క్రింద రు.129.37 కోట్లు మొత్తం కలిపి రు.461.55 కోట్లు ఉంది. ఇవే కాకుండా స్టేట్ ఇ.జి.ఎస్. క్రింద రు.29.92 కోట్లు, అదీ కాకుండా రు.35 కోట్లు న్యూ బ్లాక్స్ క్రింద ఇ.ఎ.ఎస్. క్రింద ఇవ్వడం జరిగింది. ఈ ఫండ్స్ ఉన్నాయని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. టోటల్‌గా రు.526.42 కోట్లు ఈ రోజు మనము ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కోసం ఖర్చు పెడుతున్నాము. దీనిలో 60 శాతం లేబర్ కంపోనెంట్ క్రింద ఖర్చు పెట్టి తీరాలి. ఆ విధంగా 60 శాతం పెడతామని మీకు తెలియజేస్తున్నాను. నేను ఈ విషయం మీకు ఎందుకు చెప్పాను అంటే మొత్తం ఎంప్లాయిమెంట్ జనరేషన్ కోసం అడిగారు. డబ్బులు ఉండేవి లిమిటెడే. రు. 3159కోట్లు బడ్జెట్‌లో ఉంది. సెంట్రల్ గవర్నమెంటు నుంచి వస్తే కొంతము అడిషనల్‌గా వస్తుంది. దానిని ఏ విధంగా ఎలోకేట్ చేసుకోవాలో వేసుకోవచ్చు. అన్నీ డిఫరెంట్ హెడ్స్ క్రింద ఇచ్చాము. రు.117కోట్లు మన దగ్గర నేచురల్ కలామిటీస్ ఫండ్ ఉంది. నేను మిమ్మల్ని అందరిని కోరేది. ఈ డబ్బులు ప్రభుత్వం రిలీజ్ చేయడానికి సిద్ధముగా ఉంది. ఇమ్మీడియెట్‌గా రిలీజ్ చేయమంటే అందరు కావాలంటే ప్రపోర్షన్ ప్రకారం రిలీజ్ చేస్తాము. మీరు మీ ప్రాంతములో ఎంప్లాయిమెంట్ జనరేషన్ క్రింద లేబర్ కంపోనెంట్ క్రింద ఈ డబ్బులు మేగ్జిమమ్ ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేయవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను ఎక్కడయితే ఏ జిల్లాలలో ప్రాబ్లమ్స్ ఉన్నాయో దానికి కావాలంటే స్పెషల్‌గా స్టేట్ గవర్నమెంట్ నుంచి ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నామని, ఇస్తామని మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సి.ఎమ్స్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ మన రాష్ట్రములో ఉంది. ఐ.జె.ఆర్.వై. కొన్ని జిల్లాలలో మాత్రమే పరిమితమయింది. ఎక్కడయితే ఐ.జె.ఆర్.వై లేదో అక్కడ సి.ఎమ్స్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ ఇచ్చారు. మీరు అంటున్నది రెండూ స్కీములీటేనియస్ నడుస్తాయా లేకపోతే వేరే వేరేగానా..

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వేరే వేరే. ఈ స్కీమ్స్ మనము మాట్లాడేది కరవు పనుల గురించి. ఎంప్లాయిమెంట్ జనరేషన్ క్రింద మాట్లాడుతున్నాము. ఎక్కడయితే

లేబర్‌కి క్రియేట్ చేయలేకపోతే ప్రాబ్లమ్స్ ఉంటే ఆ ప్రాంతాలకు మాత్రం స్టేట్ గవర్నమెంట్ నుంచి ఫండ్స్ రిలీజ్ చేయడానికి సిద్ధముగా ఉన్నామని మీకు తెలియజేస్తున్నాను.

4.10 సా. అదేమాదిరిగా క్రాప్ ఇన్స్యూరెన్స్ గురించి కూగా చాలామంది చెప్పారు. క్రాప్ ఇన్స్యూరెన్స్‌వల్ల రైతులకు అన్యాయం జరుగుతోంది. ఎక్కడైనా క్రాప్ ఫెయిల్యూర్ అవుతే అక్కడ ఉన్న రెండు మూడు మండలాలను కలిపి చూసి మొత్తం మీద 85% క్రాప్ ఫెయిల్యూర్ అయితేనే క్రాప్ ఇన్స్యూరెన్స్ ఇస్తున్నారని తెలియజేస్తున్నాను. దీని వల్ల రైతులు నష్టపోతున్నారే తప్ప ప్రయోజనం లేకుండా పోతోంది. అందువల్ల దీనిని మనం సీరియస్‌గా టేకప్ చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల ఏవిధంగా చేయాలో గౌరవ సభ్యులు సూచించాలని కోరుతున్నాను. 1994లో క్రాప్ ఇన్స్యూరెన్స్ క్రింద 23.43 కోట్ల రూపాయలు రావడం జరిగింది. అందులో 2/3వ వంతు సెంట్రల్ గవర్నమెంట్ షేర్, 1/3వ వంతు స్టేట్ గవర్నమెంట్ షేర్ ఉంది. 15.62 కోట్లు సెంట్రల్ గవర్నమెంట్, 7.8కోట్లు స్టేట్ గవర్నమెంట్ ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. అదేమాదిరిగా కొందరు టోటల్‌గా ఎంత లాస్ అయిందని అడిగారు. ఆ డిటెయిల్స్ ఇప్పుడు కరెక్ట్‌గా నా దగ్గర లేవు. కాని ఈ రోజు వరకూ సుమారుగా 600 కోట్ల రూపాయల మేరకు రైతులకు నష్టం వచ్చిందని అంచనా వేయడం జరిగింది. ఇది ప్రైమరీ అంచనా మాత్రమేనని మీకు తెలియ జేస్తున్నాను. అదేమాదిరిగా బోడేపూడి వెంకటేశ్వరరావుగారు, రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతూ ముగ్గురు కలక్టర్లు మాత్రమే రిపోర్ట్స్ పంపించారు. మిగతావారు పంపించలేదు. వారికి చర్య తీసుకోవాలని కోరారు. చర్య తీసుకోవడం అని అనను కాని తప్పకుండా వారిని వార్న్‌చేసి తొందరగా రిపోర్ట్స్ తెప్పించుకొని ఇకముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తానని హామీ ఇస్తున్నాను. అదేవిధంగా డ్రాట్ మాన్యువల్‌ను మే నుంచి ఇంప్లిమెంట్ చేస్తామని చెపుతున్నాను. రవీంద్రారెడ్డిగారు డ్రింకింగ్ వాటర్ కొరకు రివర్ బెడ్‌నుంచి సింగిల్ పైప్‌లైన్ వేస్తే బాగుంటుందని అన్నారు. అది మంచి సూచన. ఏ విధంగా అయితే వయబిలిటీ వుంటుందో కాంప్రహెన్సివ్‌గా ఆలోచించి వాటర్ స్కీమ్స్ తీసుకోవచ్చు. ఇక అనంతపురం శాసనసభ్యుడు రామకృష్ణగారు ఎస్.సి., ఎస్.టి.లు వేసుకొనే బోర్లకుగానీ, వెల్స్‌కుగానీ పవర్ కనక్షన్స్ ఇవ్వలేదని చెప్పడం జరిగింది. దానిపై మేము చర్య తీసుకొంటామని హామీ ఇస్తున్నాను. అదేవిధంగా సిద్ధిపేటలో వడగండ్ల వానగురించి రెఫర్ చేశారు. డ్రాట్ మాన్యువల్ ప్రకారం హెక్టారుకు 250 రూపాయలు చొప్పున ఇవ్వమని చెప్పడం జరిగింది. ఎడిషనల్‌గా ఏమైనా ఇవ్వాలంటే సి.ఎం. రిలీఫ్ ఫండ్‌నుంచి ఇవ్వాలి. అది కూడా కన్సిడర్ చేస్తానని తెలియజేస్తున్నాను. ఇక కొందరు గౌరవసభ్యులు పవర్‌గురించి మాట్లాడారు. మా దగ్గర ఏమీ దాపరికం లేదు. మేము వచ్చి నాలుగు మాసాలే అయింది. నాలుగు నెలల్లోనే అన్నీ పరిష్కరించడానికి మా దగ్గర మెస్మరిజం లేదు. అల్లాఉద్దీన్ అద్భుతదీపమూ లేదు. గతంలో ఉన్న ప్రభుత్వం ఏమి కమిట్ అయిందో ఆ ప్రకారమే ఈ రోజు జరుగుతోంది. పవర్ విషయంలో మన ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంలోని సాల్వేగారితో మాట్లాడడం, బయటనుంచి 300 మెగావాట్ల పవర్‌ను కూడా తీసుకోవడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తూ ఒకటి, రెండు పవర్ స్టేషన్స్ ఫెయిల్యూర్ కావడం జరిగింది. తిరిగి ఈ రోజు అన్నీ కమెన్స్ అయ్యాయి. రెండు, మూడు రోజుల్లో అన్ని జిల్లాలకు కంఫర్టబుల్‌గా పవర్ ఇవ్వగలుగు తామని కూడా తెలియజేస్తున్నాను. అయితే చెప్పినట్లు 70 లక్షల రూపాయలు అప్పులు

ఉన్నాయి. మీరు ఇచ్చిన 1.5 కోట్ల రూపాయిలు ఏ మూలకు కూడా చాలవని వారు అన్నారు. ఇచ్చిన డబ్బు ఖర్చుపెట్టాక మిగతా విషయాలు తప్పకుండా కన్సిడర్ చేస్తామని తెలియజేస్తున్నాను. ఇక వాటర్ సప్లయి విషయంలో ట్రాన్స్‌పోర్టేషన్ ప్రాబ్లం ఉందని కొంతమంది గౌరవసభ్యులు చెప్పారు. వెహికల్స్ ప్రాబ్లం ఉండవచ్చు కాని డబ్బులకు ప్రాబ్లం ఉండదు. అన్ని ప్రాంతాలలో ట్రాన్స్‌పోర్టేషన్‌కు డబ్బులు ప్రొవైడ్ చేస్తామని తెలియజేస్తున్నాను. హైదరాబాదుతో సహా కొన్ని ప్రాంతాలలో టాంకర్స్ లేవని కొంతమంది చెప్పారు. మీరు టాంకర్స్ ఎక్కడైనా ఉంటే మాట్లాడి ఇవ్వండి. మాగ్జిమం నెంబర్ ఆఫ్ టాంకర్స్‌తో డ్రింకింగ్ వాటర్‌ను ప్రొవైడ్ చేస్తామని తెలియజేస్తున్నాను. అదేమాదిరిగా కరువు వుంది కాబట్టి టెంపరరీగా పెన్షన్స్ ఇస్తే బాగుంటుందని కొందరు సూచించారు. అదికూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను. ఏ ఏ జిల్లాలలో కావాలో మనకు అవగాహన లేదు. మనం డబ్బును అన్‌ప్రొడక్టివిటీ యాక్టివిటీస్‌కు కాకుండా ప్రొడక్టివిటీ యాక్టివిటీస్‌కు ఉపయోగపడే విధంగా ఉండాలి. చాలామంది గౌరవసభ్యులు చెప్పినట్లు పర్మినెంట్ రీసోర్సెస్ వుండేట్లుగా పర్మినెంట్ ఎసెట్స్ క్రియేట్ చేసేట్లు ఉండాలి. అది కూడా దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తామని మనవిచేస్తున్నాను. అదేమాదిరిగా టేల్ ఎండ్ ప్రాంతాల గురించి బోడేపూడి వెంకటేశ్వరరావుగారు చెప్పారు. ప్రభుత్వం కూడా చాలా కీన్‌గా ఉంది. ప్రభుత్వం డబ్బు పెడితే అది సక్రమంగా ఉపయోగం కావడం లేదు. అందువల్ల గౌరవసభ్యులు ఆయకట్టుదార్లతో ఒక ఎసోసియేషన్‌ను ఏర్పాటుచేసి కాలువల రిపేర్స్, తదితర పనులు చేయించడానికి డబ్బు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాబట్టి గౌరవసభ్యులు ఆ విధంగా మోటివేట్ చేసి వారి వారి ప్రాంతాలలో ఎసోసియేషన్స్ ఏర్పాటుచేస్తే కాలువల మెయింటెనెన్స్‌కు డబ్బు ఇవ్వడం జరుగుతుంది కూడా తెలియ జేస్తున్నాను.

శ్రీమతి పి. భారతి(సత్తెనపల్లి) :– టెండర్స్ పిలిచాము అంటున్నారు...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– టెండర్స్ పిలిచినా కూడా స్క్రాప్ చేయమంటే చేస్తాము. మీరు ఫార్మర్స్‌తో చేయిస్తామంటే ఫస్ట్ ప్రిఫరెన్స్ ఫార్మర్స్‌కు ఇస్తామని మనవి చేస్తున్నాను. అలాగే చంద్రశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ వారి జిల్లా అయిన మహబూబ్‌నగర్ జిల్లా బాధలు చెప్పడం జరిగింది. నేను ఇందాకే చెప్పాను. ఈ రోజు రాష్ట్రంలో బాగా డ్రాట్ వున్న జిల్లాలలో మహబూబ్‌నగర్ జిల్లాది ఫస్ట్ ప్లేస్, సెకండ్ ప్లేస్ అనంతపురం జిల్లాది. రెయిన్‌ఫాల్ చూస్తే ఈ విషయం తెలుస్తుంది. అది వాస్తవం అని కూడా తెలియ జేస్తున్నాను. అక్కడ జూరాల 1 అండ్ 2 మరియు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ గురించి వారు మెన్షన్ చేయడం జరిగింది. నెట్టెంపాడు విషయం కూడా చెప్పారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని నేను హామీ ఇస్తున్నాను. ఏవైతే డ్రాట్ డిస్ట్రిక్ట్స్ ఉన్నాయో వాటిని ఆదుకోవడం మనందరి బాధ్యత అని మనవిచేస్తున్నాను. అయితే ఏ విధంగా ఆదుకోవాలి, ఏ విధంగా ఫండ్స్ తేవాలి, వరల్డ్ బ్యాంక్ డబ్బుతో స్పెషల్ స్కీమ్స్ చేపట్టాలా, ఏమి చేయాలన్నది ఆలోచించి ప్రభుత్వం ప్రత్యేకమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలియజేస్తున్నాను. ఇక అమానుల్లాఖాన్‌గారు, బద్దం బాల్‌రెడ్డిగారు హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ విషయంలో చాలా సీరియస్‌గా చెప్పడం జరిగింది. మాకు ఒకటి, రెండు

నెలలు టైం యివ్వండి. మేము ఏమి చర్యలు తీసుకోబోతున్నామో చూసిన తరువాత దానిని బట్టి మీరు జడ్జ్ చేసి కామెంట్ చేస్తే బాగుంటుంది. అయ్యా, ఆ రోజున అక్కంపల్లి నుంచి డ్రింకింగ్ వాటర్ తేవాలంటే మొదటి ముఖ్యమంత్రి అక్కంపల్లా, గోదావరా అని రెండేళ్ళు కాలయాపన చేస్తే, ఆ తరువాత వచ్చిన రెండో ముఖ్యమంత్రి అటు ఇటు గాకుండా గడిచి కృష్ణానది నుంచి తెస్తామనడం, ఆయన పోవడం, ఆ తరువాత వచ్చిన మూడవ ముఖ్యమంత్రిగారు – ఆయన వచ్చిన వెంటనే కాకుండా పోయేటప్పుడు అక్కంపల్లి దగ్గర ఫౌండేషన్ స్టోన్ వేయాలనుకొన్నారు. మిత్రులు జనార్ధన్‌రెడ్డిగారు అధికారంలో లేకముందు ఐదేళ్ళు కుండల ప్రదర్శన చేయించి అధికారంలోకి వచ్చాక పూర్తిగా మర్చిపోయిన విషయం కూడా గౌరవసభ్యులు గుర్తుపెట్టుకొన్నారని తెలియజేస్తున్నాను. అయితే అధికారంపోయాక ఇమీడియెట్‌గా మళ్ళీ మొన్నటినుంచి ఆందోళన ప్రారంభించారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్‌ను తెలుగుదేశం ప్రభుత్వమే తెస్తుంది, తెచ్చి తీరుతాం, ఇందులో ఎవరికి ఏ అనుమానం అక్కరలేదు. ఆ విధంగా కార్యక్రమాలు రూపొందిస్తామని కూడా తెలియ జేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

శ్రీ డి. నాగేందర్:– నల్లగొండ కూడా ఉంది...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– దానికీ, దీనికి సపరేట్‌గా చేస్తున్నాం. రెండు స్కీములను ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఇక కోదండరెడ్డిగారు మాట్లాడుతూ ఒక సైంటిఫిక్ ఎప్రోచ్‌తో కంప్యూటరైజేషన్ కొరకు విలేజీను ఒక యూనిట్‌గా తీసుకోమన్నారు. ఇప్పట్లో విలేజీను యూనిట్‌గా తీసుకోవడం సాధ్యం కాదు. కాని మండల్ లెవల్లో చేసేది సక్సెస్ అయితే అప్పటి పరిస్థితులను బట్టి ఆలోచించవచ్చు. మండల్ లెవెల్లో వుండే కంప్యూటర్స్‌లో విలేజెస్‌లో వున్న ఇండివిడ్యువల్స్ బేసిక్ డాటాను పెట్టాలనుకొంటున్నాం. ఆ పని చేస్తే రేషనలైజ్ చేయడానికి అవకాశం వస్తుంది. సైంటిఫిక్ ఎప్రోచ్ వస్తుందని తెలియజేస్తున్నాను. ఇక 27వేల గ్రామాలు ఉంటే 22 వేల గ్రామాలలో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ ఉందని గౌరవసభ్యులు చెప్పారు. అయితే నేను మనవిచేసేది రెవెన్యూ విలేజస్ క్రింద హేమ్లెట్స్ ఉంటాయి. ఆ విధంగా రాష్ట్రంలో 70, 80 వేల హేమ్లెట్స్ ఉన్నాయి. అందులో 22 వేల హేమ్లెట్స్‌లో ప్రాబ్లం వుందని మనవిచేస్తున్నాం. అంతే తప్ప 2వేల గ్రామాలలో కాదు.

4.20 సా. వెంకటయ్యగారు, గాంధీగారు, నాగేందర్‌గారు, ప్రతాపరెడ్డిగారు అంతా కూడా మాట్లాడారు. వరదరాజస్వామి ప్రాజెక్టు గురించి మెన్షన్ చేశారు. మేము అధికారంలో ఉన్నా, లేకపోయినా ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉంటారు. ఆ ప్రాజెక్టు కోసం ఒక వ్యక్తి గడ్డం పెంచి, ప్రాజెక్టు వస్తే తప్ప గడ్డం తియ్యను అని తిరిగిన సందర్భం కూడా నాకు గుర్తుంది. ఇప్పుడు కూడా ఉన్నారు. చాలా సంతోషం.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:- హైదరాబాదుకు నీరు ఇచ్చాకే మంత్రిగారు గడ్డం తీసేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 20 శాతం బ్యాలన్స్ ఆఫ్ మైన్టెనెన్స్ వర్క్ ఉంది. కావలసిన ఫండ్స్ ఇచ్చి, తప్పకుండా కంప్లీట్ చేస్తాము. శ్రీకాకుళం లిఫ్టు ఇరిగేషన్ కోసం చేస్తాము. హైదరాబాదుకు...జనార్ధనరెడ్డిగారు తల ఊపుతున్నారు. తప్పకుండా చెప్పింది ఇంప్లిమెంట్ చేస్తాము. హైదరాబాదు సిటీకి డిస్ట్రిబ్యూషన్ కోసం మైన్టెనెన్స్ చాలా ముఖ్యం. అవసరమయితే స్పెషల్ ప్రాజెక్టు తెచ్చి డబ్బు తేవలసిన అవసరముంది. ఆన్ గోయింగ్ వాటికి రు. 1.50 కోట్లు శాంక్షన్ అయింది. ఖర్చు చెయ్యడం జరుగుతుంది. భవిష్యత్తులో ఈ మొత్తం చాలదు. నాకూ తెలుసు. ఇంకా కావాలి. అవసరం అయితే ప్రపంచబ్యాంకు ద్వారానో లేదా ఇంకేదయినా విధానం ద్వారానో మాక్సిమం డబ్బు తెచ్చి, చెయ్యాలి, వేస్టేజీని అరికట్టాలి. దానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటివరకు నాలుగు జిల్లాల నుంచి రిపోర్ట్సు వచ్చాయి. అనంతపురంలో 55 మండలాలు, మెదక్‌లో 47 మండలాలు, కడపలో 41 మండలాలు, చిత్తూరులో 32 మండలాలలో సమాచారం వచ్చింది. మహబూబ్‌నగర్ రిపోర్టు ఇంకా రాలేదు. ఇక్కడ ప్రైమ్‌ఫేసీ చూసిన తరువాత, ఈ జిల్లాలో డ్రౌట్ ఉందని తెలిసింది. ఈ 5 జిల్లాలలోని ఆయా మండలాలలో డ్రౌట్ క్రింద డిక్లేర్ చేస్తున్నాము. మహబూబ్‌నగర్ రిపోర్టు వచ్చిన తరువాత అక్కడ కూడా చేస్తాము. ఏదీ మా దగ్గర దాపరికం లేదు. రెయిన్‌ఫాల్ గురించి చెప్పాము. రెండు, మూడు రోజులలోగా అన్ని జిల్లాల నుంచి రిపోర్ట్సు తెప్పించి ఏ ఏ మండలాలలో డ్రౌట్ క్రింద వస్తున్నాయో సభ్యులందరకూ సర్క్యులేట్ చేస్తాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మాట్లాడని వారికి క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- రెవెన్యూ మంత్రి చంద్రబాబునాయుడుగారు ఒక గంట సేపు జవాబు చెప్పారు. ఇదంతా విన్న తరువాత కొండను తవ్వి ఎలుకను పెట్టినట్లుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- మీకన్నీ అలాగే కనిపిస్తాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఈ 24కోట్లు రిలీజ్ చేశామన్నారు. రు. 12 కోట్లు ఇంతకుముందే రిలీజ్ చేశారు. మిగతా రు. 12 కోట్లు ఈ రోజు రిలీజ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు అసెంబ్లీలో రు. 24 కోట్లు కరువుకి రిలీఫ్ చేస్తామని చెప్పారు. నేను మనవిచేసేదేమంటే ఈ రోజు రాష్ట్రప్రభుత్వం తరఫున రు.24 కోట్లు ఇంతకుముందే శాంక్షన్ అయిందన్నారు. దానికి ఇప్పుడు రిలీజ్ అని చెప్పడం ఎంతవరకూ న్యాయం? నేచురల్ కెలామిటీస్ గురించి కేంద్రప్రభుత్వం నుంచి ఎంత డబ్బు రిలీజ్ అయింది ఇప్పటివరకూ దాంట్లో ఎంత ఖర్చు చేశారు? డిస్ట్రిక్ట్‌వైజ్ రిలీజ్ చేశారా? ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీముక్రింద సెంట్రల్ గవర్నమెంటు నుంచి డబ్బు ఎంత వచ్చింది? స్టేట్ గవర్నమెంటు ఎంత ఖర్చు చేశారు? డిస్ట్రిక్ట్‌వైజ్ ఫిగర్స్ ఇప్పుడు

కాకపోయినా రెండు, మూడురోజులలో టేబుల్ మీద పెట్టండి, ఇప్పుడు టోటల్ ఎమౌంట్ చెప్పండి. మంత్రిగారు మంచి వాకచక్యంగా మాట్లాడారు. అన్నీ మా మీదే వేశారు. చట్టాలు తెచ్చేది మా వంతు ఒప్పుకోవడం వారి వంతు అంటూ చెప్పారు. చట్టాలు తెస్తే మంచి, చెడూ మాని ఒప్పుకుంటామన్నాము. చట్టాలే రాలేదు. లాటరేస్ చట్టం రాలేదు. బోర్‌వెల్స్ చట్టం రాలేదు. తీసుకువస్తామన్నారు. తీసుకురండి. సపోర్టు చేస్తాము. నేను మనవిచేసేది కరువు గురించి డిస్కస్ చెయ్యాలని 21వ తేదీ మార్చి నెల నుండీ అసెంబ్లీ ప్రారంభం నుంచి బి.ఎ.సి.లో చెబుతున్నాము. ఫ్లోర్ లీడర్స్ అందరం అడిగాము. ఈ ప్రభుత్వానికి కరువు మీద ఎంత శ్రద్ధ ఉందో ఈ రిపోర్టు బట్టే తెలుస్తోంది. ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తోంది. ఇప్పటివరకూ మంత్రిగారు రిపోర్టులో మూడే జిల్లాల నుంచి రిపోర్ట్సు వచ్చాయన్నారు. అనంతపురంలో 63 మండలాలకు 55 మండలాలలో చేశామన్నారు.

(ఇంటరప్షన్స్)

అసలు ఈ రిపోర్ట్సు రావడం ఎందుకు ఇంత ఆలస్యం అవుతోంది? ఎందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవడం లేదని అడుగుతున్నాను. నేను మనవిచేసేది ఈ రోజు 3 గంటలు దీని మీద చర్చించిన తరువాత డిస్ట్రిక్ట్‌వైజ్‌గా ఎంత మొత్తం రిలీజ్ చేస్తారు అనేది చెప్పాలి. మహబూబ్‌నగర్ జిల్లావంటి కరువు జిల్లానుంచి రిపోర్టు రాకపోతే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నాకు మైక్ కట్ అయింది. మైక్ ఇవ్వండి. ఉదయం నుంచీ దీని కోసం కూర్చున్నాము. ఒక్క సెకండ్ ఇవ్వండి. రు. 24 కోట్లు ఇంతకుముందే శాంక్షన్ అయిందని సి.ఎం.గారు చెప్పారు. జిల్లాపరిషత్ మీటింగ్‌లో రిలీజ్ చేశామన్నారు. ఈ రోజు అదనంగా ఎంత రిలీజ్ చేస్తున్నారు? 108 పురపాలక సంఘాలున్నాయి. రాష్ట్రంలో 7 నగర పాలక సంస్థలున్నాయి. 1991 జనాభా లెక్కల ప్రకారం 14 కోట్ల 42 లక్షల మంది ఉన్నారు. ఈ చర్చ జరుగుతుంటే మునిసిపల్ మంత్రిలేరు. ఈ ప్రభుత్వానికి, మంత్రులకు ఎంత పట్టు ఉందో? బడ్జెటు లేదు. కరువు మీద శ్రద్ధ లేదు. ఏ విధంగా ఈ సమస్యను పరిష్కరిస్తారు? డబ్బు ఎట్లా రిలీజ్ చేస్తారో చెప్పండి. మాకు అర్థమవు తుంది. మా నియోజకవర్గాలకు వెళ్ళి చెబుతాము. కృష్ణానదీ జలాల గురించి చెప్పారు. మేము ఏం పని చేశాము అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ ముఖ్యమంత్రిగారు అధికారంలో ఉండగా కృష్ణ నీరా, గోదావరి నీరా అంటూ కాలయాపన జరిపి, చివరకు శంఖుస్థాపన చేశారు. దానికి రు. 40 కోట్లు మా ప్రభుత్వం వచ్చినప్పుడు కేటాయించడం జరిగింది. ఈ ప్రభుత్వం ఏమీ కేటాయించలేదు.

4.30 సా. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, నల్గొండ జిల్లాకు సంబంధించి మంత్రిగారిని కొంచెం పరిశీలించమనండి. వారే చెప్పారు ఇక్కడ. 3వ సంవత్సరం 32 శాతం మైనస్ అని, నాల్గవ సంవత్సరం 20 సాతం మైనస్ అని, అయిదవ సంవత్సరం 2 శాతం మైనస్ అన్నారు. ఇలా లెక్కచేశారు? ఖరీఫ్లోనే ఏదయితే నైరుతీ రుతుపవనాలుంటాయో

అందులో 38శాతం మైనస్ అలాగే ఈశాన్యరుతుపవనాలు ప్లస్ఉంటే ఇది అదీ రెండుకలిపి 2శాతం మైనస్ అన్నారు. ఎలా ఉన్నదంటే నదిలో ఒక ఫీటు ఈ ఒడ్డున ఉన్నది మధ్యలో 8 ఫీట్లు ఉంది, 8 ప్లస్ 4 ఫీట్లు అయ్యాయి కనుక మునగదు అన్నట్లుగా ఉంది వేయని పైరు ఈశాన్య రుతుపవనాలలో ఎట్లా వచ్చింది? అది కూడా తుఫాను వచ్చి వాన వస్తే దానిని లెక్క గడితే సంవత్సరం పొడుగునా అని మూడు సంవత్సరాలు వ్రాసుకుని కరువు ఉన్న దానిని లేదూ అంటే ఎంత ఘోరం? మీరు సహకారం ఏమిచేస్తున్నారు? పని రోజులు ఎన్ని కల్పించారు? రైతుకు రావలసిన రాయితీలు అప్పులు వాయిదా పడలేదు. మీరు ప్రకటించలేదు. తమరు గమనించండి. ఈ రెండూ యావరేజ్ చేసి అప్పులు వాయిదా పడలేదు. అదేవిధంగా అప్పుడు క్రాప్ ఇన్సూరెన్సు ఒక శాతం వసూలు చేశారు. కాని కరువు ప్రకటించబడలేదు. కనుక మీ పైరు నష్టపోలేదు, అందుకు మీకు ఇచ్చేది లేదంటే రావలసిన రాయితీలు రాకుండా పోయాయి. మీకు తెలుసు. పోయిన ముఖ్యమంత్రిగారిని అడిగాము. అయ్యా మాకు సహాయం ఏమీ చేయకపోయినా కరువు ప్రకటిస్తే మాకు వచ్చే రాయితీలు వస్తాయి అంటే వారు వీలుంటే చూద్దాం అనే పద్ధతిలో చెప్పారు. అందుకని నల్గొండ జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరిగింది. మూడు సంవత్సరాలనుండి కరువు ఉంటే 32 శాతం నీళ్లు అక్కడ ఉంది. 20 శాతం ఉంది, 38 శాతం ఉంది అంటూ ఎప్పుడో పడ్డ తుఫాను లెక్క కట్టి 2 శాతం తీసుకు వచ్చి కరువు లేదని చెప్పడం ఘోరమైన అన్యాయం. ఇ.ఎ.ఎస్. క్రింద ఖర్చు పెట్టింది ఉందన్నారు. మార్చి 14వ మంజూరు ఇచ్చి 30వ తేదీ లోపల అంతాఖర్చు ఎట్లా అయింది? దయచేసి తమరు గమనించండి. 26 శాతం ఖర్చు అయినట్లు చూపిస్తున్నారు. 10, 15 రోజుల్లో అంత ఖర్చు చేయడం సాధ్యమా? అసలు ఇవన్నీ కూడా అది వరకు ఖర్చుచేసిన దానిని లెక్క చూపించారు తప్ప వాస్తవ లెక్కలు కాదు. దయచేసి విచారించాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులందరూ ప్రధానంగా గమనించ వలసిన విషయం ఒకటి ఉంది. నిజామాబాదు జిల్లా అంటే నిజాంసాగర్ ప్రాజెక్టు జ్ఞాపకం వస్తుంది. కాని నిజామాబాదు జిల్లాలో 4 సంవత్సరాల నుంచి పరిస్థితి ఏ విధంగా ఉన్నదో ఒక్కసారి గ్రహించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఇక్కడ గౌరవ ఆర్థిక శాఖామాత్యులు చంద్రబాబునాయుడుగారు చెప్పినట్లు 1990-91, 1991-92, 92-93, 94-95 వరుసగా అంతా మైనస్ రెయిన్ఫాల్. ఎక్కడ కూడా ప్లస్ లేదు. 4 సంవత్సరాలు దుర్భిక్ష పరిస్థితి ఉంది. నిజాంసాగర్ ఆయకట్టు ఒక్కటే నిదర్శనము. నిజాంసాగర్ ప్రాజెక్టు నిండాలంటే ఏక్నైక నిదర్శనం సింగూరు ప్రాజెక్టు నిండిన తరువాత నీళ్లు నిజాం సాగర్లోకి వస్తాయి. ఎప్పుడయితే సింగూరు ప్రాజెక్టు నిండలేదో అప్పుడు జంటనగరాలకు నీళ్లు రావు. సింగూరు ద్వారా జంటనగరాలకు నీరు సరఫరా చేసే విధానం ఏదయితే సంపూర్ణంగా లేదో అది ఒక్కటే నిదర్శనము. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీళ్లు రాకపోవ డానికి అది ఒక్కటే కారణం. నిజాంసాగర్ ప్రాజెక్టు నిండకపోవడంవల్ల 2 లక్షల 50 వేల ఎకరాల ఆయకట్టు దెబ్బ తిన్నది.

(బెల్)

నాకు మాట్లాడడానికి అవకాశం రాలేదు. దయచేసి నన్ను చెప్పనివ్వండి. నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద ఆయకట్టులో 2 లక్షల 50 వెల ఎకరాలలో 6 వేల ఎకరాలకు వరి పంట పండడానికి ఒక టి.ఎం సి. నీరు ఇస్తున్నారు. 40 టి.ఎం సి.ల నీరు అవసరం ఉంటుంది. 1992-93లో కేవలం 5 టి.ఎం.సి.లు మాత్రమే ఇచ్చారు. 1993-94లో 4 టి.ఎం.సి లు 1994-95లో 3 టి ఎం సి. మాత్రమే నీరు రావడం జరిగింది. అడపా దడపా వచ్చే వర్షాల వల్ల నాట్లు వేసుకుంటే 50, 70 వేల ఎకరాల్లో పంట ఎండిపోయింది. మీరు చెప్పిన నార్మల్ నీటికంటే తక్కువ నీరు రావడం జరిగింది. ఇది కాకుండా జిల్లాలో నైరుతీ రుతుపవనాలు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి.

శ్రీమతి పి. అరుణ(గజపతినగరం).- అధ్యక్షా, విజయనగరం జిల్లాలో ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీము మొత్తం కాన్సిల్ చేశామని కలెక్టరు, పంచాయతీరాజ్ డిపార్టుమెంటు వాళ్ళు చెప్పడం జరిగింది రోడ్లు, ట్యాంకులు కూడా అన్నీ సగం సగం వేసి ఆగిపోయాయి. గౌరవ మంత్రిగారు అవి కూడా ఇస్తామన్నారు. మిగిలిపోయినవి ఇమిడియెట్‌గా పూర్తిచేయాలని కోరుతున్నాను. అసలు రహదారులు లేని గ్రామాలకు రోడ్లు ఇవ్వడం జరిగింది. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ క్రింద అలాంటి ఇన్‌కంప్లీట్ రోడ్లు ఇమీడియట్‌గా స్టార్ట్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇంకో విషయం. ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ అన్ని కూడా రాజకీయంగా కొన్ని గ్రామాలలో ఆగిపోయాయి. చేవపల్లి, మంటాడ గ్రామాల్లో రాజకీయంగా ఆగిపోయాయి. అవి కూడా ఇమీడియట్‌గా పూర్తిచేయమని మీద్వారా కోరుతున్నాను. ఇంకో విషయం హౌసింగు కాలనీస్‌లో బోర్స్ వేస్తున్నారు. రిపేర్స్ వచ్చినప్పుడు పంచాయతీరాజ్ డిపార్టుమెంటును చేయమంటే మాది కాదు హౌసింగు బోర్డువారు చేయాలంటున్నారు. హౌసింగు బోర్డువారిని అడిగితే మాకు సంబంధము లేదంటున్నారు. బోర్స్ వేసేంతవరకే మా బాధ్యత వేసిన తరువాత దానితో మాకు సంబంధం లేదని ఒకరిపై ఒకరు చెబుతుంటే రెండింటికి చెడ్డ రేవడిలాగా పరిస్థితి ఉంది. హౌసింగు కాలనీలో బోర్స్ అన్నీ మరమత్తు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):- అధ్యక్షా, కరువు ప్రాంతంగా ప్రకటించని వాటిని త్వరలో ప్రకటిస్తామన్నారు. ధన్యవాదాలు. కాని రిపోర్టులు తెప్పుకునే లోపల - ఇప్పటికే చాలా గ్రామాలలో కో ఆపరేటివ్ లోన్స్ చాలా గట్టిగా వసూలుచేస్తున్నారు. చాలా మంది ఇళ్ళనుంచి సామానులు బయట పారేస్తున్నారు. రిపోర్టు తెచ్చి డిక్లరేషన్ చేసేంతవరకు ఆ జిల్లాల్లో ఈ కోఆపరేటివ్ లోన్స్ నిర్బంధ వసూళ్ళు ఆపవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పశువులకు నీళ్ల సమస్య ఉంది. గౌరవసభ్యులు ముందుకు వచ్చే సందర్భంలో 50 శాతం కంట్రిబ్యూషన్ వేసుకున్న చోట మీరు ట్యాంక్స్ కట్టించినట్లయితే పశువుల నీళ్లకు అవకాశం కలుగుతుంది. దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. [illegible]రెడ్డి:– అధ్యక్షా, అనంతపురం, మెదక్, కడప [illegible] ప్రకటించారు. జాతీయ బ్యాంకులు, కో ఆపరేటివ్ బ్యాంకులు అప్పులు ఇచ్చారు కదా? వాటిని రీ షెడ్యూల్ చేస్తారు కదా? అలాంటప్పుడు ఇంటరెస్టు కంప్లీట్‌గా మాఫీ చేస్తారా? మీరు స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది. మీరు రీ షెడ్యూల్ చేసుకుంటూ పోతే ఇంటరెస్టు ప్లస్ అసలు కలిపి రైతుకు విపరీతంగా లోను పెరుగుతుంది. కాబట్టి రీ షెడ్యూల్ ఎప్పుడు చేస్తారు? మొత్తం ఇంటరెస్టు మాఫీ కావాలి. అది కూడా చెప్పాలి. కరువుగా ప్రకటించిన 3 జిల్లాల్లో వెంటనే కరువు పరిస్థితి ఎదుర్కోవడానికి నిధులు ఎన్ని విడుదల చేశారు? ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ కొన్ని జిల్లాల్లో తీసుకున్నారు కదా: ఆ జిల్లాల్లో డబ్బులు రావడం లేదు. ఆ డబ్బులు రిలీజ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా? గ్రామీణ ప్రాంతాలలో బోర్స్ వేసి కొంతమంది వ్యవసాయానికి తీసుకుపోతున్నారు. దానిని మొత్తం ఆపవలసిందిగా ఆర్డినెన్సు తెచ్చి వారిని అరెస్టు చేయడానికి, సీజ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా?

4.40 సా. శ్రీ గద్దె రామమోహన్(గన్నవరం):– అధ్యక్షా, కృష్ణాజిల్లాలోని గన్నవరం మండలాన్ని డ్రాట్‌ప్రోన్ ఏరియాగా ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. గత మూడు సంవత్సరాలుగా గన్నవరంమండలంలో వర్షాలులేక త్రాగునీటి కొరత ఏర్పడింది. ఈ సంవత్సరం అయినా కనీసం రోజుకు రెండు, మూడు వాటర్ ట్యాంకర్స్ అయినా పంపించి త్రాగునీటి సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాను. గత రెండు మూడు సంవత్సరాలుగా స్వంత డబ్బును వెచ్చించి వాటర్ ట్యాంకర్స్ తెప్పించుకుంటున్నాము. డ్రాట్ ప్రాంతాలలో కృత్రిమ ధాణాను సబ్సిడీ రేటుకు యిప్పిస్తారా?

శ్రీ యం. కాశిరెడ్డి:– అధ్యక్షా, మీ నియోజకవర్గానికీ, మా నియోజక వర్గానికి మధ్య నల్లమల కొండే అడ్డం. మాది ఎంత కరువు ప్రాంతమో మీకు తెలుసు. కరువు ప్రాంతం నుండి వచ్చిన మాకు మాట్లాడే అవకాశం కూడా యివ్వడం లేదు. [illegible] వెలిగొండ ప్రాజెక్టు అత్యంత కీలకమైనది. దాని కొరకు [illegible] కమ్యూనిస్టులు ఉద్యమాలు [illegible]. గాని [illegible] బాగా [illegible] ప్రకాశం జిల్లాలోని కంభం, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఉదయగిరి, నెల్లూరు జిల్లాలోని బద్వేలు ఇవన్నీ సిస్టర్ కానిస్టిట్యూయెన్సీలు, ఈ నియోజకవర్గాల్లో తీవ్రమైన మంచినీటి కొరత ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో ఫ్లోరైడ్ కంటెంట్ వున్న నీరు త్రాగడం వల్ల ప్రజలు ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ నియోజకవర్గాల్లో మంచినీటి వసతి కొరకు సాగునీటి వసతికొరకు కనీసం రు. 200కోట్లు వరకు అవసరం ఉంటుంది. వీటన్నింటికీ పర్మనెంట్ సొల్యూషన్ వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం. రెవెన్యూ, ఆర్థిక శాఖల మంత్రిగారు అత్యంత అవసరమైన ఈ యొక్క విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెలిగొండ ప్రాజెక్టు కొరకు రు. 25 కోట్లు బడ్జెటులో కేటాయించవలసిందిగా కోరుతున్నాను. బడ్జెట్ ద్వారా రు. 3 కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రతి సంవత్సరం ఎండాకాలంలో మా ప్రాంతంలో గ్యాస్ట్రోఎంటరైటీస్ వ్యాధి వస్తోంది. బావులలో కలుషితమైన, మట్టితో కూడిన నీరు రావడం వల్ల ఈ విధంగా కలరా, గ్యాస్ట్రోఎంటరైటీస్ వ్యాధులు వస్తున్నాయి.

అందువల్ల ఆయా బావులలోని నీటిని క్లోరినేషన్ చేయవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా పరిసరాలలో కూడా బ్లీచింగ్ పౌడర్ వేసి, బ్లీచింగ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, డ్రౌట్‌మీద ఎంత చర్చ జరిగినా తరువాత, ఈ పరిస్థితులలో కరువు గ్రామాలలో మంచినీటి సౌకర్యం, ఇతర వసతులతో బాటు మారుమూల గ్రామాలలో తినడానికి తిండి గింజలు లేక బాధపడుతున్న ప్రజలను గురించి కూడా అత్యంత అవసరంగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. అధ్యక్షా, తమద్వారా ఒక విషయం మనవిచేస్తున్నాను. ఇటువంటి జిల్లాలను కొన్నింటిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో 'రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్' అనే పథకాన్ని ప్రారంభించారు. ఒక ఫేజుకు డబ్బును మంజూరు చేయడం కూడా జరిగింది. రెండవ, మూడవ ఫేజులను కూడా గుర్తించి, రెండవ ఫేజుకు పని కూడా చేయించడం జరిగింది. ఈ ప్రోగ్రామ్ ప్రకారం లేబరర్స్ పని చేసిన దానికి సాయంత్రం తిండిగింజలు లేదా డబ్బు యివ్వవలసి ఉంటుంది. రెండవ ఫేజు క్రింద పనిచేసిన దానికి యింకా డబ్బు బాకీ ఉంది ప్రభుత్వం. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ స్కీమ్‌ను పూర్తిగా ఆపివేసింది. ఇంత చర్చ జరిగిన తరువాత, ఉపశమనం కోసం అయినా ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమును కొనసాగించి, జిల్లాలవారీగా నిధులను విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా జిల్లాలను గుర్తించి వెంటనే నిధులను విడుదల చేస్తారా? ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీము అంటే పని అయిపోయిన 15 రోజులలోపల రైతు కూలీలకు ఉపాధి కల్పన చూపించాలి. 15 రోజుల లోపల ఉపాధి కల్పన చేయలేకపోతే యిన్ని కిలోల బియ్యం కూలీలకు యివ్వాలనే పద్ధతి మహారాష్ట్రలో వుంది. అదే స్కీము మనరాష్ట్రంలో పెట్టారు. ఆంధ్రలో ఆ విధంగా లేదు. కానీ దానికి సవరణ చేస్తామని చెప్పారు. సంబంధించిన జీవోయిస్తామని చెప్పారు. మీరు జీవో జారీచేసి తగువిధంగా ఉత్తర్వులు చేయవలసిందిగా కోరుతున్నాను. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యివ్వాలి. అంతే కాకుండా రెండవ ఫేజ్‌కు నిధులు విడుదల చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, మేము ఎ.సి. హాలులో కూర్చుని ఆర్థిక మంత్రిగారు మాట్లాడింది వింటూ వుంటే చాలా ఫల్లగా వున్నట్లుగా (మాట్లాడింది) అనిపిస్తోంది. మా జిల్లాకు పోతే రు. 12 కోట్లు మాత్రమే ఎనౌన్స్ చేసినట్లుగా తెలిసింది. మా జిల్లా కలెక్టరుగారిని అడిగితే రు. 20 లక్షలు మాత్రమే వచ్చాయని, డబ్బు లేనిదే ఏమీ చేయలేమని అంటున్నారు. మంజూరు అయిన డబ్బు పూర్తిగా శాంక్షన్ కాకుండానే రు.7 కోట్లు ఎనౌన్స్ చేశారు. కర్నూలుకు ప్రక్కనే నంద్యాల నియోజకవర్గం వుంది. కర్నూల్, నంద్యాల పట్టణాలలో ఆల్టర్‌నేట్ డేస్ నీరు యిస్తున్నారు. అక్కడ నీటి కొరత ఎక్కువగా ఉంది. ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాలలో కూడా నీటికొరత ఉంది. యల్‌యల్‌సి, కెసి కెనాల్స్‌లో నీరు లేక తీవ్ర కొరతగా ఉంది. జిల్లా పరిషత్తు వారు అడిగినట్లుగా కనీసం రు. 10 కోట్లు అయినా యివ్వకపోతే నీటికొరత తీర్చడం కష్టం అవుతుంది. మంత్రిగారు వీటన్నింటినీ గమనించారా? ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? పట్టణ ప్రాంతాలలో ముఖ్యంగా నంద్యాల, కర్నూలు కార్పొరేషన్స్‌లో త్రాగునీరు లేదు.

ఇంతవరకు ట్యాంక్స్ కూడా పంపడం లేదు. పట్టణాలలో కూడా త్రాగునీటిని కొరకు మూడు కిలోమీటర్ల దూరం పోవలసివస్తోంది. మున్సిపల్ కార్పొరేషన్ వారిని అడిగితే కనీసం రు. 60 లక్షలు కావలసి వుండగా రు. 5 లక్షలే యిస్తామని ప్రభుత్వం చెబుతోందని, ఆ డబ్బుతో నీటి కొరత తీర్చడం కష్టమనే చెబుతున్నారు. మేము మా నియోజక వర్గాలకు వెళ్లినప్పుడు సమస్యలను ఫేస్ చేయవలసి వస్తోంది. ప్రజలకు అవాస్తవాలు తప్పించుకోలేము. అంతే కాకుండా శాశ్వత కరువు నివారణ చర్యలు కూడా చేపట్టడం ఎంతో అవసరం. బిచ్చగాళ్లలాగా అడుక్కొనే పరిస్థితి ముఖ్యంగా మా రాయలసీమ ఎం.ఎల్.ఏ.లను పట్టింది. శాశ్వత కరువు నివారణకొరకు వాటర్ షెడ్స్ నిర్మిస్తామన్నారు. వాగు వంకలలో నీరు నిల్వ చేస్తే తప్ప సాగునీరు, త్రాగునీరు లభ్యం కాదు. వాటర్ షెడ్స్ నిర్మాణం కొరకు ప్రత్యేక ప్రణాళికద్వారా అయినా సరే నిధులు యిస్తారా? అధ్యక్షా, రాయలసీమ పరిస్థితి తమకు తెలుసు. కరువు అనేది ప్రకృతి శాపం కాదు. పాలకుల వైఫల్యమే కారణమని చెబుతున్నాను. రాయలసీమలోని ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేయడం కోసం రు.5 వేల కోట్లు ఖర్చు చేసినట్లయితే రాయలసీమ ప్రాంతానికి కాకుండా, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకుకూడా నీరు యివ్వవచ్చు. ప్రభుత్వం వారు వరల్డ్ బ్యాంక్ నుండో మరెక్కడి నుండో నిధులు తెస్తామని అంటున్నారు. సంవత్సరానికి కనీసం రు.1,000 కోట్ల నిధులను సమీకరించి ప్రభుత్వం దృఢ చిత్తంతో పని చేసినప్పుడు ఈ నీటికొరత శాశ్వతంగా దూరం అవుతుంది. ఆ విధంగా ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో వున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టును చూసిన పాలకులు ఆ జిల్లాలో కరువు లేదని అనుకుంటూ వుండవచ్చు. కరీంగనర్ జిల్లాలో 20 మండలాలలో కరువు విలయతాండవం చేస్తోంది. ఆ ఇరవై మండలాలను కరువు ప్రాంతంగా గుర్తించగలరా? 10వ ఫైనాన్స్ కమిషన్ మన బడ్జెటులో ఒక శాతాన్ని కరువు కొరకు కేటాయించాలని సూచించింది. కానీ మన ప్రభుత్వం కనీసం అర శాతం కూడా కేటాయించడం లేదు. ఆ విధంగా కేటాయించి, కరువు నివారణ కొరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలను తీసుకుంటుందా? ఎండిపోయిన బావులు, బోర్స్‌కు కూడా కరెంటు బిల్లులు వసూలు చేస్తున్నారు. రైతాంగం ఎంతో బాధపడుతోంది. అటువంటి ఎండిపోయిన బావులు, బోర్ వెల్స్‌కు కరెంటు బిల్లుల వసూలు రద్దు చేస్తారా? రైతులు తీసుకున్న రుణాల మీద వడ్డీ కూడా మాఫీ చేయవలసిందిగా కోరుతున్నాను. మా దగ్గర కాంప్రెహెన్సివ్ సి.డబ్ల్యు.సి. స్కీమ్స్ తప్ప, బోర్‌వెల్స్ ఎండి పోతున్నాయి. ఇందుర్తి, సిరిసిల్లా ప్రాంతాలలో కాంప్రెహెన్సివ్ స్కీములను అమలుచేయడం ద్వారా మంచినీటి కొరత నివారణకు ప్రయత్నం చేస్తారా? శాశ్వత నీటిసమస్య నివారణ కొరకు శ్రీరాంసాగర్ వరద కాల్వకు శంఖుస్థాపన చేశారు. దాన్ని పూర్తి చేసి శాశ్వత కరువు నివారణ చేస్తారా?

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి:- అధ్యక్షా, గత ప్రభుత్వ కాలంలో కొన్ని నీటిపారుదల స్కీమ్స్ శాంక్షన్ చేయడం జరిగింది. గ్రామ పంచాయతీల నుండి లేదా ప్రజల నుండి కాంట్రిబ్యూషన్ తీసుకొని కొన్ని స్కీములను కొంతవరకు పూర్తి చేయడం జరిగింది.

ప్రస్తుతం ఆ గ్రామాల్లో నీటి చుక్క కబ్బలేని పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం తరపున డబ్బు కట్టి ఆ స్కీములను పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. రాజీవ్ టెక్నాలజీ క్రింద బంగుటూరు దగ్గర రు. 2 కోట్లతో ఒక స్కీమును శాంక్షన్ చేశారు. ఆ స్కీమును తరువాత రివైజ్ చేయడం వల్ల మరో కోటి 50 లక్షల రూపాయలు పెరిగింది. దాన్ని అమలు చేసినట్లయితే 12 గ్రామాలకు ఎటువంటి నీటి యిబ్బంది లేకుండా వుంటుంది. మేజరీ గ్రామ పంచాయతీల విషయంలో, 50 శాతం డబ్బు గ్రామ పంచాయతీలు కడితే కొన్ని స్కీములను చేపడతామని అన్నారు. ఆ రకంగా బేతంచర్ల గ్రామపంచాయతీని రు. 12 లక్షలు కట్టవలసిందిగా కోరారు. వారి దగ్గర అంత డబ్బు లేదు. దానికి కూడా ఎగ్జమ్షన్ యిచ్చి అక్కడ వాటర్ స్కీమ్స్ చేపట్టవలసిందిగా కోరుతున్నాను. రాయలసీమ ప్రాంతానికి నీటిసౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి (రాపూర్):- అధ్యక్షా, జిల్లా కలెక్టర్‌గారు తమ నివేదికలో నెల్లూరు జిల్లాలో ఎటువంటి అనావృష్టి పరిస్థితులు లేవని, నీటి ఎద్దడి లేదని పేర్కొనడం జరిగింది. నెల్లూరు జిల్లాలోని అనేక గ్రామాలలో మంచినీటి ఎద్దడి వున్నది. రాపూరు నియోజకవర్గంలోని వెంకటాచలమండలం, పొదలకూరు, ఉదయగిరి నియోజక వర్గంలోని హరిపురం, మర్రిపాడు, సీతారామపురం మొదలగు మండలాలలో నీటి ఎద్దడి ఉంది. జిల్లా కలెక్టరుగారు తమ నివేదికలో త్రాగునీటి ఎద్దడి లేదని అన్నారు. ఈ విషయం మరొకసారి పరిశీలించి, నెల్లూరు జిల్లా కలెక్టరు ద్వారా మరలా నివేదిక తెప్పించ వలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫైనాన్స్ మినిస్టర్‌గారు, రిప్లయ్ ఇవ్వండి.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా సభ్యులు ఎవరూ మాట్లాడ లేదు. వారికి అవకాశం ఇవ్వండి.

4.30 సా. శ్రీ యస్. [illegible]:- పెద్దలు బోడేపూడి వారు కూడా అర్థం చేసుకోకపోతే ఎలా?

శ్రీ అసదుద్దీన్ ఒవైసీ:- వాట్ ఈజ్ దిస్?

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:- అధ్యక్షా

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి. ఇప్పటికే చాలా సమయం తీసుకున్నారు.

(బెల్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇంకా చాలా డిమాండ్స్ వున్నాయి. ఎవరి పార్టీలను ఆ పార్టీల నాయకులు కంట్రోల్ చేసుకుంటే బాగుంటుంది. తమరు ఎంతో లిబరల్‌గా టైమ్ యిచ్చారు.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, ఇది కాంట్రోవర్సీకాదు. ఒక్క నిమిషం సమయం ఇవ్వండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫైనాన్స్ మినిస్టర్‌గారూ, కానీయండి.

(ప్రతిపక్ష సభ్యులనుండి అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ప్రకాశం జిల్లా కరువు జిల్లా. అక్కడి ఎం.ఎల్.ఏ.లకు అవకాశం యివ్వండని చెప్పాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బోడేపూడి వారూ, ఖమ్మం జిల్లా వాగానే వుంది. మీరు కూర్చోండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి సభ్యులందరూ కూర్చోండి. లేనట్లయితే హౌస్ ఎడ్జర్న్ చేసి పోతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- టైమ్‌కు కరువు వచ్చినట్లు ఉంది. చాలా ఓపికగా డిస్కస్ చేశాము. దయచేసి సభ్యులు కూడా సహకరించాలి. ఈ సబ్జెక్టుపైన దాదాపు ఏడుగంటలసేపు మాట్లాడాము. కావాలంటే పర్సనల్‌గా మాట్లాడుకుందాము. గౌరవ సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకా ఎవరైనా ఏదైనా చెప్పాలనుకుంటే రిటన్‌గా యిస్తే, వాటిని కూడా మేము కన్సిడర్ చేస్తాము.

(ఇంటరప్షన్స్)

జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ రు. 24 కోట్లు యింతకుమునుపే యిచ్చినట్లుగా చెప్పారు. ఈనాడు యివ్వలేదని వారంటూ, సిన్సియారిటీ వుంటే ఈ ప్రభుత్వం డబ్బు యివ్వాలని చెప్పడం జరిగింది. అధ్యక్షా, తమద్వారా ఒక్క విషయం తెలియజేస్తున్నాను. ఇదే శాసనసభలో యింతకుముందు కూడా డ్రౌట్ పైన డిస్కస్ చేయడం జరిగింది. అసెంబ్లీలో మేము డిమాండ్ చేస్తే ఒక్క పైస కూడా అసెంబ్లీలో ఎనౌన్స్ చేసిన పాపాన పోలేదు. మేము ప్రతిపక్షంలో వుండి పోరాడాము. ఎప్పుడూ యివ్వలేదని తెలియ జేస్తున్నాను. మా మిత్రులందరు కూడా అడిగారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మేము రు. 24 కోట్లు యిచ్చాము. వారు ఏమి చేశారో చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఏది చేస్తున్నామో అదే చెబుతున్నాము. రూరల్ ఏరియాస్‌కు రు. 24కోట్లు, అర్బన్ ఏరియాస్‌కు రు. 7 కోట్లు

యివ్వడం జరిగింది. అది మీరు ఖర్చు పెడితే, మీరు టిఎసి మీటింగ్‌లో చెబితే మరలా ఎలాట్ చేసుకుందాము. శాసనసభలో యింకా పదిరోజులు వుంటున్నాము. డ్రింకింగ్ వాటర్ కొరకు డబ్బును కేటాయించే విషయంలో ఈ ప్రభుత్వం ఏ మాత్రం అజాగ్రత్త చూపదు.

(అధికార పార్టీ సభ్యులనుండి హర్షధ్వానాలు).

అవసరమైతే ఎంత డబ్బయినా ఖర్చు పెడదాము. ఈనాడు మీరందరూ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. రెవిన్యూ రిసోర్స్ లిమిటెడ్‌గా వున్నాయి. ఆదాయం ఎంత రావాలో అంతే వస్తుంది. మేక్సిమమ్ ట్రై చేస్తున్నాము. ఆ డబ్బులు రేషలకేట్ చేయడానికి మీ అందరి సజెషన్స్ తీసుకుంటాము. ఎక్కడ ఎక్కువ డబ్బు పెట్టాలో చెప్పండి. తప్పకుండా చేస్తామని చెబుతున్నాను.

శ్రీ డి. నాగేందర్:- డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్స్‌లో డ్రైనేజ్ వాటర్ వస్తోంది అధ్యక్షా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను చెప్పేది వినమనండి. నాగేందర్‌గారూ, రు. 150 కోట్లు పెట్టాము. డ్రింకింగ్ వాటర్ కోసం ప్రత్యేకంగా మొత్తం డిస్ట్రిబ్యూషన్ లైన్స్‌కొరకు వరల్డ్‌బ్యాంక్ సహాయం కోరవలసిందిగా శ్రీ యం. కోదండరెడ్డి సూచించారు. ఆర్థిక శాఖా మంత్రిగా నేను తప్పక ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను. ఏ విధంగా చేయాలో, అన్ని విధాలా ప్రయత్నం చేస్తానని హామీ ఇస్తున్నాను. రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. ఎన్ని జిల్లాలలో డ్రౌట్ వున్నదీ చెప్పలేదని వారన్నారు. అన్ని జిల్లాల నుండి 10 రోజులలో నివేదికలు తెప్పించి, ఈ శాసనసభా సమావేశంలోనే ఈ హౌస్‌లో పెట్టిస్తానని తెలియజేస్తున్నాను.

(అధికారపార్టీ సభ్యులనుండి హర్షధ్వానాలు).

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- వీటికి కంప్యూటర్లు లేవా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అయ్యా, జనార్ధనరెడ్డిగారూ, మీరు విన్నారో లేదో గాని, ప్రైమ్ మినిస్టర్‌గారుకూడా తమ బెడ్ రూమ్‌లో కంప్యూటర్ పెట్టుకొని ఆపరేట్ చేస్తున్నారు. ఆ విషయం పేపర్లలో వచ్చింది. మేము మండలాలలో పెడతామని అంటున్నాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- మొన్నటిదాకా వారు యిచ్చి నోయింది ఎక్కడ వేశారు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అది రాఘవరెడ్డిగారికే తెలుసు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను అనుకుంటున్నాను. జనాలందరూ సహకరిస్తే ఎం.ఎల్.ఏ. లందరికీ కంప్యూటర్లు యిచ్చి ఆయా కాన్స్టిట్యుయెన్సీలకు సంబంధించిన విషయాలన్నీ మానిటర్ చేయాలనే ఆలోచన ఉంది. మీరందరూ కంప్యూటర్స్ మానిటర్ చేసే రోజు వస్తుంది. అందుకు సందేహం లేదు. ఇప్పుడు పార్లమెంట్ సభ్యులకు ఎట్లాగూ

యిచ్చారు. ఎం.ఎల్.ఏ.లకు కూడా యిచ్చి మండలాలవారీగా అన్నీ కంప్యూటరైజ్ చేసినట్లయితే, ఆయా మండల హెడ్ క్వార్టర్స్‌లో కూర్చొని ఏ పనులకు ఎంత డబ్బు కేటాయించింది, పనులు ఎంత వరకు జరిగిందీ మొదలగు వివరాలు కంప్యూటర్ల ద్వారా తెలుసుకోవచ్చు. అందువల్ల ఎఫిషియెంట్‌గా పనిచేసే అవకాశం వస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నేను సీరియస్‌గా చెబుతున్నాను. నివేదికలు త్వరగా తెప్పించవలసిందిగా చెబుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను ఈ సభకు హామీ ఇస్తున్నాను. వీలైనంత త్వరలో రిపోర్ట్సులు తెప్పించి వీలైతే ఒక రోజులోనే తెప్పిస్తాము - యిదే హౌసులో మీ ముందు పెడతాను. ఇందులో సందేహపడవలసిన అవసరం లేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, కంప్యూటర్ సమస్య గురించి చెప్పారా యిప్పుడు వారు కంప్యూటర్స్ ప్రక్కకు పెట్టండి. ఉన్న సమస్య గురించి చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇప్పుడు కంప్యూటర్స్ విషయం చెప్పలేదు. వారు అడిగారు కాబట్టి చెప్పాను. అధ్యక్షా, రాఘవరెడ్డిగారు ఒక విషయం చెప్పారు. వారి జిల్లాలో పనులన్నీ కేటాయించిన డబ్బును 15 రోజుల్లోనే ఖర్చు పెట్టినట్లుగా వారు చెప్పారు. ఈ విషయంలో స్పెసిఫిక్‌గా యాక్షన్ తీసుకుంటాను. ట్రెజరీస్ డిమాండ్ వచ్చినప్పుడు ప్రభుత్వం ఎక్స్‌పెండిచర్‌ను ఏ విధంగా మానిటర్ చేయబోతున్నది డిటెయిల్డ్‌గా చెబుతామని తెలియజేస్తున్నాను. శ్రీ పి. శ్రీనివాసులురెడ్డిగారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కంటిన్యుయస్‌గా డ్రౌట్ ఉందని, నిజాంసాగర్ నీరు వుందనే ఉద్దేశంతో డ్రౌట్ వున్నట్లుగా డిక్లేర్ చేయలేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రిపోర్ట్సును తెప్పించి ఈ సభలో పెడతామని తెలియజేస్తున్నాను.

5.00 సా. | అరుణమ్మగారు మాట్లాడుతూ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ స్కీమ్స్ విషయం అడిగారు. హౌసింగ్ కాలనీలో బోర్లు వేయలేదని కూడా చెప్పడం జరిగింది. మామూలుగా హౌసింగ్ కాలనీ కడితే హౌసింగ్ డిపార్ట్‌మెంట్ బోర్లు వేయాలి. మెయిన్‌టెనెన్స్ పంచాయతీరాజ్ చేస్తుంది. అంతేగాకుండా ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కింద స్కీములు ఉన్నాయి. అవి మధ్యలో నిలిపివేశారని చెప్పడం జరిగింది. ఇవి కంప్లీట్ చేయిస్తామని తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా డిచ్‌పల్లి వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ కో ఆపరేటివ్ లోన్స్ అన్నీ కూడా ఫోర్సబుల్‌గా వసూలు చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఈ డ్రౌట్ రిపోర్టు వచ్చేవరకు ఫోర్సబుల్ కలెక్షన్ వుండదు.

మిత్రులు విఠల్‌రెడ్డిగారు మాట్లాడుతూ ప్రిన్సిపల్ అమౌంట్ ఇంటరెస్టు మాఫీ చేయాలని కోరారు. ఇది మాత్రం సాధ్యం కాదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- దానితో అప్పులు పెరిగిపోతాయి. మరల అప్పులు తీసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. కో ఆపరేటివ్ సొసైటీలలో మనం మార్పులు తీసుకువస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అయ్యా విఠల్‌రెడ్డిగారు నేను ముందుగానే చెప్పాను. మార్పులు తీసుకురావడానికి డబ్బులు కూడా వుండాలి. విఠల్‌రెడ్డిగారి జేబులో నుంచి, నా జేబులో నుంచి ఇచ్చినా సరిపోదు. నాబార్డ్ రూల్స్ ప్రకారం మనం ఏమీ రీ షెడ్యూల్ చేయలేము. ఈ సంవత్సరం కట్టే అప్పులు పోస్టుఫోన్ చేసుకుంటున్నాము కానీ మాఫీ మాత్రం సాధ్యం కాదని ముందుగానే చెప్పడం జరిగింది. కాబట్టి డబ్బులు కట్టడమే బెటర్.

శ్రీ కె. బాపిరాజు:- నాబార్డ్స్ రూల్స్ ప్రకారం డబ్బులు కట్టాలే తప్ప రైతు కట్టినా ఫరవాలేదు. ప్రభుత్వం కట్టినా ఫరవాలేదు. ఇప్పుడు ప్రభుత్వం కట్టవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అయ్యా, నాబార్డ్స కేంద్ర సంస్థ కాబట్టి వారు కేంద్రంలో చెప్పి ఆ డబ్బులు కట్టిస్తే చాలా సంతోషం. మేము చెప్పినవన్నీ కూడా ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఏదయినా కానీ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆ పాయింట్ పెట్టి వారు ఇప్పిస్తే నాకు చాలా సంతోషం. ప్రజలు కూడా ఆనందపడతారు.

శ్రీ కె. బాపిరాజు:- అదీ, ఇదీ ప్రజా ప్రభుత్వమే. కేంద్రంలోను, రాష్ట్రంలోను ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా అది ప్రజా ప్రభుత్వమే.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీము గురించి విద్యాసాగరరావుగారు మాట్లాడడం జరిగింది. ఇ.ఎ.ఎస్. కానీ, జె.ఆర్.వై. కానీ ఇవన్నీ ఇంప్లిమెంట్ కాకపోతే ఆ ప్రదేశములలో ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీము క్రింద డబ్బులు రిలీజ్ చేస్తాము. అక్కడ మాత్రం వర్క్స టేకప్ చేస్తామని కూడా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- డబ్బు రిలీజ్ చేయడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నార్మ్స ప్రకారం డ్రౌట్ వున్న చోట ఈ స్కీమ్స లేని పక్షంలో డ్రౌట్ అని డిక్లేర్ చేసిన తరువాత ఆ ఏరియాలలో ఈ స్కీమ్స టేకప్ చేస్తామని మనవిచేసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆల్‌రడీ స్కీము ఉన్నది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- స్కీము ఉన్నది. మేము చెప్పేది ఏమిటంటే, ఎక్కడ డ్రౌట్ వున్నదో అక్కడ మాత్రం ఇంప్లిమెంట్ చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి.- ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమును విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మొదలు పెట్టారు. తొమ్మిది జిల్లాల్లో జె.ఆర్.వై. స్కీము ఉన్నది. 14 జిల్లాల్లో ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమును అప్పటి ముఖ్యమంత్రిగారు మొదలు పెడితే దానిని ఇమీడియట్‌గా స్టాప్ చేశారు. దానిని ఎప్పుడు కమెన్స్ చేస్తారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- థాంక్యు వెంకటరెడ్డిగారు. దానికి ఫైనాన్షియల్ కమిట్‌మెంట్స్ వున్నాయి. అవి ఎగ్జామిన్ చేస్తున్నాము. ఆ డబ్బులనుబట్టి ఏ ఏరియాలో టేకప్ చేయవలయునో అక్కడ టేకప్ చేస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పనులు ఆగిపోయాయి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పనులు లేకపోయినా ఇక్కడ డబ్బులు కూడా లేవు. కాంగ్రెస్‌వారు చేసిన పనులన్నీ ఆగిపోయాయి. ఇప్పుడిప్పుడే మొదలు పెట్టాలి. అయ్యా, కాంగ్రెస్‌వారు చేసిన అప్పులు కట్టడానికే మా పని ఇప్పటివరకు సరిపోతున్నది. కాశిరెడ్డిగారు వెలుగోడు ప్రాజెక్టు గురించి చెప్పారు. దానిని కంప్లీట్ చేయాలని వున్నది. మొత్తం రీసోర్సెస్ అన్నీమనం మ్యానేజ్ చేసుకుని చేయాలి. కానీ ఇప్పటికే అల్‌రడీ చేశాము. ఇదే ప్లాన్‌లో పెట్టమంటున్నారు. ఇదంతా రీ ఎలొకేషన్ వచ్చినప్పుడు చూసి తప్పకుండా వీల్నైనంతవరకు సహాయం చేస్తామని తెలియజేస్తున్నాను. కర్నూల్ నుంచి ఎన్నికయిన గఫూర్‌గారు మాట్లాడుతూ డ్రింకింగ్ వాటర్ గురించి చెప్పారు. శాంక్షన్ అయిన 12 కోట్ల రూపాయలలో 50 శాతం రిలీజ్ చేశాము. రేపు మార్నింగ్ ఇంకో 12 కోట్లు రిలీజ్ చేయమంటే చేస్తాము. టోటల్ మనీ జిల్లా కలెక్టర్స్ ఆధ్వర్యంలో వుంటుంది. ఎంత ఖర్చు పెట్టినా తరువాత మరల రివ్యూ చేసుకుంటామని తెలియజేస్తున్నాను.-

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- దీనిలో హైదరాబాద్ జిల్లాకు యివ్వడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- హైదరాబాద్ జిల్లాకు కూడా ముఖ్యమంత్రిగారు 400 బోర్లు యిస్తామని కమిట్ అయ్యారు. 400 బోర్ల లిస్టు యివ్వండి. ఇమీడియట్‌గా పని మొదలుపెడతాము.

శ్రీ డి. నాగేందర్:- అవి సరిపోవని చెబుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ముందు వేయనీయండి తరువాత మరల కావాలంటే ఇస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధికారాలు జిల్లా కలెక్టర్లకు యివ్వమని చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జిల్లా కలెక్టర్లకే ఇస్తాము. వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ గురించి చెప్పారు. రు. 5 వేల కోట్లు తెప్పించి రాయలసీమనంతా డెవలప్ చేస్తే బాగుంటుంది. అలా గాకపోయినా డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాసను డెవలప్ చేస్తే బాగుంటుంది. ఇరిగేషన్ గురించి ఆలోచిస్తే హిస్టరీలో ఎప్పుడు పెట్టనివిధంగా ఇరిగేషన్‌కు రు.1240కోట్లు పెట్టడమే గాకుండా మైనర్ ఇరిగేషన్‌కు రు.140 కోట్లు ఈ సంవత్సరం పెట్టడం జరిగింది. నేను ఒక్కటే చెబుతున్నాను. రీసోర్సెస్‌ను మొబిలైజ్ చేయడంలో కూడా అందరు కో ఆపరేట్ చేయాలి. మేము కూడా మాగ్జిమమ్ ప్రయత్నం చేస్తాము. ఏ మాత్రం వెనక్కు పోవడం అనేది లేదు. అన్నీ పూర్తి చేయడానికి ఆలోచిస్తాము.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:— త్రాగునీరు సరిపోవడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ఖర్చు పెట్టండి. చాలకపోతే మరల ఇప్పిస్తాము. ఏదయినా ఇవ్వలేని పరిస్థితులు అయితే ఇవ్వలేమని చెబుతున్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ఏది అడిగినా ఇస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— విద్యాసాగరరావుగారు ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీము గురించి అడిగారు. నేను ఇవ్వను అని చెప్పాను. దీనిలో ఎలాంటి సందేహం అవసరం లేదు. యివ్వకపోతే యివ్వలేమని చెబుతున్నాం. కరెక్ట్‌గా చెబుతున్నాము. రాంభూపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ రాజీవ్ టెక్నాలజీ గురించి ఒక స్కీము శాంక్షన్ అయింది. ఒకటిన్నర కోటి రూపాయలు కావాలని, అది యివ్వమని అడుగుతున్నారు. చాలా సంతోషం. ఎందుకంటే ఇటీవల నేను పత్రికలో చూసాను. రాజీవ్ టెక్నాలజీ ఫౌండేషన్ గురించి డబ్బులు చాలా వచ్చాయి. వారు అక్కడ కూడా ప్రయత్నం చేస్తే మంచిది. ఇక్కడ వీల్లైతే ఇస్తాము. ఇవ్వము అని చెప్పము. దీనిని ఎగ్జామిన్ చేస్తాము. వారు అక్కడ కూడా ప్రయత్నం చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:— ఎస్.ఆర్.బి.సి.కి డబ్బులు కేటాయించే విషయం ఆలోచించండి. అది లేకపోతే రాయలసీమకు సాగునీరు లభ్యంకాని పరిస్థితి ఏర్పడుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— మాట్లాడుదాము. చేద్దాము డ్రౌట్‌లో కాదుగదా? అది వేరే గదా. బడ్జెట్‌లో నిధులు కేటాయించాము. మరల అడిషనల్‌గా వచ్చినప్పుడు మనం చేద్దాము. పనులు చేసి పెండింగ్‌లో వున్న బిల్స్ అన్నీ క్లియర్ చేశాము. ఇరిగేషన్‌కు సంబంధించి బిల్స్ పెండింగ్‌లో వుంటే చెప్పండి. క్లియర్ చేయిస్తాము. చంద్రమోహన్ రెడ్డిగారు మాట్లాడుతూ కలెక్టర్ మాత్రం అంతా డ్రౌట్ లేదని రిపోర్టు వ్రాసారని చెప్పారు. ఆ విధంగా అన్యాయం జరుగుతున్నదని బాధపడుతున్నారు. నేను తప్పకుండా మరల కావాలంటే రిపోర్టు తెప్పిస్తాను. డ్రింకింగ్ వాటర్ గురించి డబ్బులు సపరేట్‌గా ఇస్తాము. ఇంతకుమునుపే ఇచ్చాము. మరల ఇస్తామని తెలియజేస్తూ, నేను చాలా క్లారిఫికేషన్స్ ఇచ్చాను.

శ్రీ డి. చినమల్లయ్య:— కరీంనగర్ జిల్లాలో బావులు, బోర్లు ఎండిపోయిన దానికి కరెంట్ బిల్లు మాఫీ చేయించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ఇంకా డిమాండ్స్ వచ్చినప్పుడు మాట్లాడుకోవచ్చు. దయచేసి గౌరవసభ్యులు కూడా ఆలోచించాలి. డబ్బులు ఎక్కడనో చెట్లకు కాయలేదు. ప్రజల దగ్గర నుంచే మనం వసూలు చేస్తున్నాము. మరల ప్రజలకోసమే మనం ఖర్చు పెడుతున్నాము. ఆ విషయం అందరు మరిచిపోకూడదు. అన్నీ మాఫీలు అంటే మనం చేయగలిగేది ఏమీ వుండదు. దయచేసి కో ఆపరేట్ చేయండి. ఈ రోజు ఎ.పి.ఎస్.ఇ.బి. ఏ పరిస్థితులలో వున్నది వారికి తెలుసు. హార్స్‌పవర్‌కు రు.50 లు వసూలు చేస్తున్నాము. రు. 50 లు కూడా కలెక్టు చేయవద్దు అనడం చాలా దారుణం. అన్యాయం. కాబట్టి

(..)

దయచేసి కో ఆపరేట్ చేయండి. అనంతపురం, కడప, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి డ్రౌట్ రిపోర్ట్సు తెప్పిస్తాము. కొన్ని మండలాలను డిక్లేర్ చేయడం జరిగింది. చిత్తూరులో 32 మండలాలను డిక్లేర్ చేయడమే గాకుండా, వీలైనంత త్వరలో అన్ని జిల్లాల కలెక్టర్ల దగ్గర నుంచి రిపోర్ట్సు తెప్పించి, ఏ ఏ మండలాల్లో కరువు వున్నదో ఆ మండలాలను కూడా డిక్లేర్ చేయడం జరుగుతుందని తెలియజేసుకుంటూ ఇప్పటికే చాలా అడిగారు కాబట్టి ఇంతటితో ఈ సబ్జక్టును క్లోజ్ చేయాలని సభ్యులందరిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సోషల్ వెల్ఫేర్ డిమాండ్. రెడ్యానాయక్‌గారు మాట్లాడండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- ఇక ఇప్పుడు ఏమి మాట్లాడుతారండి. ఇప్పటికే సమయం ఎక్కువ అయింది. ఈ పద్ధతి మంచిది కాదు. మేము ఈ డిమాండ్స్ మీద ఇప్పుడు చర్చలో పాల్గొనము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మేము కూడా పాల్గొనము. వెళ్ళిపోతాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇప్పుడు టైమ్ ఎంతయిందో చూడండి.

5.10 సా. (అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఈ రోజుకి ఇక వాయిదా వేయండి. రేపు డిమాండ్స్‌పై డిస్కస్ చేసుకొందాము. మీరు కంటిన్యూ చేస్తామంటే మేము వెళ్ళిపోతాము.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ రోజుకి వాయిదా వేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- గౌరవసభ్యులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఫ్లోర్ లీడర్స్ అంతా బి.ఎ.సి.లో యాక్సెప్ట్ చేశాము. ఈ రోజు అంతా చర్చించుకోవాలని.

శ్రీ కె. బాపిరాజు:- నో, నో.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేము డిస్కస్ చేద్దాము అంటే వద్దు అంటున్నారు. ఇది అన్యాయం. సమయం సరిపోదని 5వ తేదివరకు టైమ్ పెంచుకొన్నాము. కనీసం ఉన్న సమయంలోనైనా డిస్కస్ చేసుకొందాము. ఏ సబ్జక్టు గిలెటిన్ కాకూడదని అనుకొంటున్నాను. మీరు కాదు అంటే గిలెటిన్ చేస్తాము.

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House adjourned at 5.15 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 21st of April, 1995.)

-x-

పేజి నెం.

7. సభా కార్యక్రమము. .. 42

8. 1995-96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన. .. 42

అభ్యర్థన నెం. XXI పట్టణాభివృద్ధి

అభ్యర్థన నెం. XLIX స్థానిక సంస్థలకు పంచాయతీరాజ్య సంస్థలకు నష్టపరిహారములు మరియు కేటాయింపులు.

(ప్రతిపాదించబడినవి).

అభ్యర్థన నెం. XXXVI గ్రామీణాభివృద్ధి (ప్రతిపాదించబడినవి)

9. లఘుచర్చ:

రాష్ట్రంలోని కరువు పరిస్థితి మరియు త్రాగునీటి కొరతప్తై. .. 57